ఈనాడు
పశ్చిమగోదావరి

ఆదివారం 7 జనవరి 2018 | 16 పేజీలు

తప్పుడు ఫిర్యాదులతో తలనొప్పి

- ఇంటింటికీ తెదేపాలో దరఖాస్తుల వెల్లువ
- పరిశీలనకు దొరకని చిరునామాలు

ఇంటింటికీ తెదేపా ప్రారంభం	గుర్తించిన కుటుంబాల సంఖ్య
10-09-2017	12.24 లక్షలు
ఇప్పటి వరకు అందిన ఫిర్యాదులు	పరిష్కారంగా చూపినవి
7,51,677	7.28 లక్షలు



ఫిర్యాదుదారులకు ఫోన్ చేసి విచారిస్తున్న సిబ్బంది

నిఘా విభాగం, న్యూస్‌టుడే

ఇంటింటికీ తెదేపా కార్యక్రమంలో ప్రజల నుంచి విస్తృతంగా దరఖాస్తులు వచ్చాయి. ప్రస్తుతం ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు దరఖాస్తుదారులకు ఫోన్ చేసి ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేసేందుకు ప్రయత్నిస్తున్న అధికారులకు కొత్తరకం తొలనొప్పులు ఎదురవుతున్నాయి. దరఖాస్తులలో ఇచ్చిన ఫోన్ నెంబర్లు నకిలీవిగా తేలుతున్నాయి. దీంతో ఏం చేయాలో అర్థంకాక అధికారులు తలలు పట్టుకుంటున్నారు.

సమాధానం చెప్పలేకపోతున్నామండి

☛ పెచ్చెట్టి గౌరమ్మ పేరున భీమవరం పట్టణంలో చెత్త డబ్బాల్లోని చెత్త తొలగించడంలేదని ఫిర్యాదు అందింది. ఆమె చరవాణి నంబర్‌గా 99598 44448 నమోదు చేశారు. ఇదే నంబర్‌పై 20 ఫిర్యాదులు వేర్వేరు చిరునామాలపై ఉన్నాయి. సమస్యను పరిష్కరించేందుకు సంబంధిత సంఖ్యకు ఫోన్ చేస్తే అది భీమవరం గ్రామీణ మండలం వెంప గ్రామానికి చెందిన పి. శ్రీనివాసరాజుది. ఇప్పటి (మిగతా 2లో)

తెల్లబోతోంది ఎందుకంటే..!

- ☛ పింఛను కోసమే పెరిగిన దరఖాస్తులు
- ☛ 33 వేలలో 22 వేలు మార్పుల కోసం
- ☛ 11 వేల మందికే కొత్త రేషన్ కార్డులు



వివిధ రకాల పింఛన్ల కింద జిల్లాలో ప్రతినెలా రూ.18 కోట్ల వరకూ పంపిణీ చేస్తున్నారు. దీని వల్ల వృద్ధులు ఆత్మగౌరవంతో బతుకుతున్నారు. ఇది నాణేనికి ఒకవైపు. మరోవైపు ఇంట్లో ఇద్దరు వృద్ధులు... అంటే తల్లీదండ్రీ ఉంటే వారిద్దరికీ పింఛను కోసం కొంతమంది రకరకాలుగా ప్రయత్నిస్తున్నారు. జిల్లాలో ఇటీవల రేషన్‌కార్డు దరఖాస్తులను పరిశీలించినప్పుడు అధికారులకు విస్తుపోయే వాస్తవాలు వెలుగుచూశాయి. వాస్తవానికి రేషన్‌కార్డు అవసరంలేకపోయినా కేవలం పింఛను కావాలనే ఉద్దేశంతో వీరు ఈవిధంగా దరఖాస్తు చేశారనే విషయాన్ని గుర్తించారు.

ఈనాడు, ఏలూరు

జిల్లాలో ఈనెల 2న ప్రారంభమైన జన్మభూమి ఈనెల 11 వరకు నిర్వహించనున్నారు. ఈ జన్మభూమిలో రేషన్‌కార్డులు కూడా అందజేయాలని నిర్ణయించారు. అయితే దరఖాస్తులను పరిశీలిస్తే... ఏకంగా 33 వేలు వచ్చాయి. జిల్లాలో ఇప్పటికే 12.10 లక్షల రేషన్‌కార్డులు ఉంటే ఇంకా ఇంతమంది ఏవిధంగా వచ్చారని ఉన్నతాధికారులు ఆరా తీశారు. దరఖాస్తుదారుల్లో చాలామంది 60 ఏళ్లు పైబడిన వృద్ధులు ఉండటం మరింత కలవరానికి గురిచేసింది. వీరికి రేషన్‌కార్డులు లేవా అని వాకబు చేస్తే ఉన్నాయని తేలింది. మరెందుకు దరఖాస్తు చేశారని పరిశీలిస్తే.. వీరంతా పింఛన్ కోసం (మిగతా 2లో)

కొనసాగింపా? ఎన్నికలా?

డోలాయమానంలో సహకార సంఘాలు

ఈనాడు డిజిటల్, భీమవరం

జిల్లాలో 256 సహకార సంఘాలు ఉన్నాయి. 23 మంది డీసీసీబీ డైరెక్టర్లు ఉన్నారు. ముగ్గురు మినహా మిగిలినవారు తెదేపా మద్దతుదారులే. జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఛైర్మన్‌గా ముత్యాల వెంకటేశ్వరరావు ఉన్నారు. 2013 జనవరి 31, ఫిబ్రవరి 4వ తేదీల్లో ఎన్నికలు జరిగాయి. ఈ నెలాఖరుకు కొన్ని సంఘాలకు, ఫిబ్రవరి 4వ తేదీతో ఇంకొన్ని సంఘాలకు పదవీ కాలం ముగియనుంది.

సహకార సంఘాల పాలకవర్గాల పదవీ కాలం 25రోజుల్లో ముగియనుంది. అయితే (మిగతా 2లో)



స్పిల్‌వే పనులు పరిశీలిస్తున్న సీపీఐ సీనియర్ నేత పువ్వాడ నాగేశ్వరరావు

పోలవరం వేగంగా జరగడం సంతోషం

పోలవరం, న్యూస్‌టుడే: దశాబ్దాల తరబడి ప్రజలు ఎదురు చూస్తోన్న పోలవరం ప్రాజెక్టు పనులు వేగంగా జరగడం చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉందని సీపీఐ సీనియర్ నేత పువ్వాడ నాగేశ్వరరావు అన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతాన్ని శనివారం ఆయన సందర్శించారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ఎంతో అవసరమని, ఇది పూర్తయితే ఎంతో ఉపయోగం అన్నారు. ప్రాజెక్టు నిర్మాణం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న కృషిని పువ్వాడ అభినందించారు. ఆయనకు డీఈ బాలకృష్ణ పనుల గురించి వివరించారు. తొలుత ప్రాజెక్టు ఎస్‌ఈ వీఎస్ రమేష్‌బాబు ఆయనను కలుసుకున్నారు.

తప్పుడు ఫిర్యాదులతో తలనొప్పి

(మొదటిపేజీ తరువాయి) వరకు 20 మంది ఫోన్ చేశారండి.. మీకేం కావాలో చెప్పండి బాబు.. నేను అసలు ఫిర్యాదు చేయలేదు. నన్ను ఎందుకు ఇలా విసుగిస్తున్నారంటూ అసహనం వ్యక్తం చేస్తున్నారు. సమస్య పరిష్కారం అయ్యిందా? లేదా అని 1100 నుంచి అడగ్గా అసలు నేను ఫిర్యాదు చేయలేదని, ఇదెవరో తప్పుగా ఇచ్చారని ఆయన చెప్పారు.

☛ ఓ సమస్యపై 96030 54365 సంఖ్యకు ఫోన్ చేస్తే భీమవరం గ్రామీణ మండలం వెంప గ్రామానికి చెందిన ఇంజేటి రవికి వెళ్లింది. గత కొన్ని నెలలుగా తనను చంపేస్తున్నారంటూ అసహనం వ్యక్తం చేయడంతో అధికారులు అవాక్కయ్యారు. ఇదే నంబరుపై 26 ఫిర్యాదులు అందాయి.

☛ పాలకొల్లులో ఒక ప్రైవేటు కంపెనీకి చెందిన కాల్ సెంటర్ పేరుపై నాలుగు చిరునామాలతో ఫిర్యాదు ఇచ్చారు. తాగునీటి సమస్యపై ఫిర్యాదు ఉండటంతో పరిష్కారం నిమిత్తం అక్కడి సిబ్బంది వివరాలు కోరగా కాల్ సెంటర్ అని చెప్పడంతో కంగుతిన్నారు.

☛ నరసాపురంలో 540 ఫిర్యాదుల్లో అత్యధికం ముంబయి, బెంగళూరు, తెలంగాణ ప్రాంతాలకు చెందినవే. నరసాపురం ముఖ్యకూడలిలో డ్రెయిన్ శిథిలమైందనే ఫిర్యాదును పరిశీలించేందుకు వివరాలు కోరితే ఆ సంఖ్య ముంబయికి చెందిన వ్యక్తిది. కాగా మరాఠి భాషలో మాట్లాడుతుంటే ఇక్కడి సిబ్బంది సమాధానం చెప్పలేక హిందీలో వివరించి శాంతపరిచారు.

☛ ఇంటింటికీ తెదేపాలో భాగంగా జిల్లాలోని పురపాలక సంఘాల్లో 77,558 ఫిర్యాదులు అందగా అత్యధిక తప్పుడు ఫిర్యాదులే. నిజమైన ఫిర్యాదులను 15 రోజుల వ్యవధిలో పరిష్కరించకపోతే రూ.1000 వరకు జరిమానా హెచ్చరించడంతో సిబ్బంది చాలా వరకూ పరిష్కరింపజేశారు. పట్టణాలే కాదు, గ్రామాల్లోను చరవాణి సంఖ్య ఒకరిది.. చిరునామా మరొకరి పేరు మీద ఫిర్యాదులు నమోదు చేసినట్లు అధికారులు గుర్తించారు. నెలన్నర రోజుల పాటు ఉదయం నుంచి రాత్రి 11 గంటల వరకు చిరునామా ఆధారంగా సమస్యను పరిష్కరించేందుకు ఫిర్యాదులో నమోదైన నంబరుకు ఫోన్ చేయడం.. తప్పు అని చెప్పడం జరిగింది. అలాంటి వాటిని పరిష్కారంలో చూపించారు.

☛ భీమవరం పట్టణంలో 46 వేల ఫిర్యాదులు వచ్చాయి. వాటిలో 43 వేలు ఎవరు, ఎక్కడి నుంచి, ఎందుకు ఫిర్యాదు చేశారో తెలియదు. ఇందులో 12 వేల ఫిర్యాదులు కేవలం చెత్త డబ్బాల్లోని చెత్త తీయడం లేదని ఉన్నాయి.

☛ పాలకొల్లులో 1476 ఫిర్యాదుల్లో 370 వరకు గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారు ఇచ్చినట్లు అక్కడి అధికారులు గుర్తించారు.

రేటింగ్ కోసమా..?

జిల్లాలో 12.24 లక్షల గృహాలు ఉన్నాయని తెదేపా వర్గాలు గుర్తించాయి. సెప్టెంబరు 10న చేపట్టిన ఇంటింటికీ తెదేపా కార్యక్రమం త్వరగా పూర్తి చేయాల్సి ఉండగా- శాసనసభ సమావేశాలు, ఇతర రత్రా వేడుకల నడుమ వాయిదా పడుతూ కొన్ని నియోజకవర్గాల్లో ఇంకా కొనసాగుతూనే ఉంది. కొందరు నాయకులు మెరుపుతీగల్లా కనిపించి వెంటనే వెళ్లిపోవడంతో స్థానిక కార్యకర్తలు ఇంటింటా తిరిగి ఆ ఇంటి యజమాని ఆధార్‌ను తీసుకుని వారి ఇంటిని సందర్శించి వివరాలు అడిగినట్లు ట్యాబ్‌ల్లో ఏదో సమస్యను నిక్షిప్తం చేశారు. ఇంతకీ.. ఆ సమస్య ఏమిటో ట్యాబ్‌లో నిక్షిప్తం చేసిన వారికే తెలియదు. ఇవన్నీ చూస్తే రేటింగ్ కోసం కొందరు నాయకుల అగచాట్లుగా వెల్లడవుతుంది. డెల్టా ప్రాంతంలోని ఒక నియోజకవర్గంలో శాసనసభ్యుడు లేకపోతే అతని కుటుంబ సభ్యులే తిరిగి మమ అనిపించారు.

నిత్యం హడావుడి చేసే ఓ శాసనసభ్యుని నియోజకవర్గంలో కేవలం ద్విచక్ర వాహనాల ప్రదర్శన, సమావేశాలతో కాలం గడిపేశారు. మరో నియోజకవర్గంలో స్థానికులు మీకోసం ఎదురుచూస్తున్నారు తప్పదు రండంటూ నాయకులు అక్కడి శాసనసభ్యుడిని తీసుకెళ్లారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఇంతకీ వెళ్లిన తర్వాత వెంటనే తిరిగి వచ్చేయడంతో కార్యకర్తలే విస్తుపోయారు. తెదేపా కంచుకోటగా ఉన్న నియోజకవర్గంలో ఒక గ్రామంలో ఆ పార్టీ మద్దతుదారులను కలిసి ఏం చేస్తున్నారంటూ అక్కడి శాసనసభ్యుడు వెనుతిరిగారు. ఇప్పటికీ ఆగ్రామంలో రహదారులు, మురుగుకాలువలు, వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

జన్మభూమిలోనైనా మోక్షం కల్పిస్తారా?

ప్రస్తుతం జన్మభూమి సభలు జరుగుతున్న తరుణంలో పర్యవేక్షణతో పాటు పథకాలు అర్హులకు చేరేలా చూడాలి. సమస్యలు ఏ ప్రాంతానివో పూర్తి స్థాయిలో అర్జీలో పేర్కొనేలా చూస్తే బాగుంటుంది. లేకుంటే సభలు ముగిసిన తర్వాత మరో నెల రోజులు ఆ సమస్య ఎక్కడుందో తెలుసుకోవడానికి సరిపోతుందని ప్రభుత్వ శాఖల సిబ్బంది వాపోతున్నారు. సమయం వృథా కావడం వల్ల సమస్యలు దస్త్రాలకే పరిమితం అవుతున్నాయని, అవి సకాలంలో పూర్తి చేయకపోవడంతో ప్రజల నుంచి ఆగ్రహావేశాలకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కొనసాగింపా? ఎన్నికలా?

(మొదటిపేజీ తరువాయి) పదవీ కాలం ముగిస్తుందంటే సాధారణంగా ఎన్నికలకు వెళ్లాలి. నెలరోజులు కూడా సమయం లేని కారణంగా ఇప్పటికిప్పుడు ఎన్నికలు నిర్వహించే అవకాశం లేదు. ఎన్నికలు నిర్వహించాలంటే 60రోజుల ముందునుంచే ప్రక్రియ ప్రారంభించాల్సి ఉంది. ప్రస్తుతం ఆ హడావిడి లేదు. ఉన్న పాలకవర్గాల్నే కొనసాగించే అవకాశం ఉందని అధికార వర్గాల ద్వారా తెలుస్తోంది.

ముందున్న మార్గాలివే

పదవీకాలం ముగిస్తే ఎన్నికలు నిర్వహించాలి. అయితే ప్రస్తుతం ఎన్నికలకు వెళ్లే ఆలోచన లేనట్లు తెలుస్తోంది. ఇలాంటి సమయంలో ఉన్న పాలకవర్గాలను పర్సన్ఇన్‌ఛార్జులుగా కొనసాగిస్తారు. లేదంటే సహకార శాఖ అధికారులను సంఘాలకు పర్సన్ఇన్‌ఛార్జిలుగా నియమించి కార్యకలాపాలు నిర్వహిస్తుంటారు. ఎన్నికలు జరపాలంటే 60 రోజుల ముందు నుంచే ప్రక్రియ ప్రారంభించాలి. ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి ఎటువంటి సూచనలు, మార్గదర్శకాలు రాలేదు. పదవీ కాలాల ముగింపునకు 25 రోజుల సమయమే ఉన్నందునే ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగే అవకాశం లేదు.

ప్రస్తుత పాలకవర్గాలను కొనసాగింపే

ప్రస్తుతం పరిణామాలను బట్టి ప్రస్తుతమున్న పాలకవర్గాలను ఆరునెలలపాటు కొనసాగించే అవకాశం ఎక్కువగా కనిపిస్తోంది. అయితే జిల్లాలో తెదేపా మద్దతుదారులు సంఘాధ్యక్షులుగా ఉన్నా రాష్ట్రవ్యాప్తంగా చూస్తే వైకాపా, ఇతర పార్టీల మద్దతుదారులు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఎన్నికలకు పోతే మంచిదనే భావన ఉందని ప్రభుత్వంలో చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. అయితే పర్సన్ఇన్‌ఛార్జిలను నియమించాలనే ఆలోచన కూడా ఉంది. పర్సన్ ఇన్‌ఛార్జులుగా సహకార శాఖలో ఉండే సీనియర్ ఇన్‌స్పెక్టర్లు, సీనియర్ రిజిస్ట్రార్లను నియమిస్తుంటారు. మళ్లీ ఎన్నికలు జరిగేవరకు పీఐసీల ఆధ్వర్యంలోనే సహకార సంఘాల కార్యకలాపాలు నిర్వహిస్తుంటారు. ఈ రెండింటిలో ఏదైనా జరిగే అవకాశం ఉన్నట్లు సహకార శాఖాధికారులు చెబుతున్నారు.

● గతంలో 2013లో ఎన్నికలు జరిగాయి. ఈ పాలకవర్గాలు కొనసాగుతున్నాయి. అంతకుముందు 2005లో ఎన్నికలు జరిగాయి. అప్పట్లో ఐదేళ్ల తరవాత కూడా ఆ పాలకవర్గాల్నే కొనసాగించారు. అప్పట్లో కోర్టు ఆదేశాల మేరకు 2013లో ఎన్నికలు జరిగాయి. వైద్యనాథన్ కమిటీ సూచనల మేరకు పదవీకాలం ముగిసేలోపు ఎన్నికలు నిర్వహించాలనే నిబంధన ఉంది. అయితే ప్రత్యేక కారణాలతో ఆరునెలల నుంచి 2ఏళ్లపాటు పర్సన్ఇన్‌ఛార్జులను నియమించుకునే అవకాశం ఇచ్చింది. అధికారులను పీఐసీలుగా నియమిస్తారా? ఇప్పుడున్న పాలకవర్గాలకే అవకాశం ఇస్తారా? అనే విషయమై కొలిక్కి రాలేదు. ఇప్పుడున్న పరిణామాలను బట్టి పాలకవర్గాలనే కొనసాగించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

జిల్లాలో ప్రాథమిక వ్యవసాయసహకార సంఘాల్లో తెదేపా మద్దతుదారులే ఉన్నట్లు తెలుస్తోంది. అయితే రాష్ట్రవ్యాప్తంగా చూస్తే అప్పట్లో కాంగ్రెస్, ఇతర పార్టీల మద్దతుదారులు గెలిచారు. డీసీసీబీ ఛైర్మన్లు గత ఎన్నికలకు ముందు, తరవాత తెదేపాలో చేరారు. సహకార సంఘాల అధ్యక్షులు ఇతర పార్టీల మద్దతుదారులే ఉన్నట్లు తెలుస్తోంది. డీసీసీబీ ఛైర్మన్లు సీఎంను కలిసి పదవీ కాలాన్ని కొనసాగించాలని కోరినట్లు తెలుస్తోంది.

తెల్లబోతోంది ఎందుకంటే..!

(మొదటిపేజీ తరువాయి) ఈ విధంగా చేశారని గుర్తించారు.

రేషన్‌కార్డుకు, పింఛనుకు సంబంధమేమిటంటే...

ఇప్పటివరకూ ప్రభుత్వం ఎన్నిచేసినా అల్పాదాయ వర్గానికి చెందినవారా? కాదా? అని నిర్ధారించడానికి తెల్ల రేషన్‌కార్డును ఆధారంగా చూస్తున్నారు. దీంతో ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంటు, పింఛను, ఇలా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమం ఏదిపొందాలన్నా కూడా తెల్ల రేషన్‌కార్డు ప్రధాన ఆధారంగా మారింది. ఈ నేథ్యంలోనే పింఛను మంజూరుకు కూడా అధికారులు రేషన్‌కార్డును ప్రాతిపదికగా తీసుకుంటున్నారు. ప్రస్తుతం పైన పేర్కొన్న 33 వేల మంది తెల్లరేషన్‌కార్డు నిమిత్తం దరఖాస్తు చేశారు. వీరిలో 22 వేల మంది తమ పేరును కార్డులోంచి తొలగించాలని, తాము ప్రస్తుతం ఒంటరిగా ఉంటున్నామని కోరుతూ తమ పేరున కొత్తకార్డు ఇవ్వాలని కోరుతున్నారు. ఇప్పటికే కార్డు ఉండి దీనిలో భార్యాభర్త పేర్లు ఉంటే భార్య తనవద్ద ఉండటంలేదని, తన కుమారుడి వద్దకు వెళ్లిపోయిందని, కార్డులో భార్యపేరు తొలగించి తనకు కొత్తకార్డు ఇవ్వాలని కొంతమంది దరఖాస్తు చేశారు. ఇలా కొత్తకార్డు పొందాకా వీరు వృద్ధాప్య పింఛన్ పొందడానికి ప్రయత్నించనున్నారు. ఈ విషయం అధికారులు గుర్తించారు. ఇలా పేర్లుమార్పు, తొలగింపునకు మీసేవలో అవకాశం ఉందని, ఇలాంటి దరఖాస్తులు కొత్త రేషన్‌కార్డులు కావాలనే వాటిగా పరిగణించలేమని చెబుతూ వీటిని తిరస్కరణ జాబితాలో ఉంచారు. మిగిలిన 11 వేల మందికి మాత్రం కొత్త రేషన్‌కార్డులు ఇవ్వాలని నిర్ణయించారు. పేర్లు, ఇతర మార్పుల జరిగాక వారు నిజంగా ఒంటరిగా ఉన్నారని తేలితే వారికి పింఛన్ ఇవ్వాలా? వద్దా? అనే అంశం ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని తేల్చారు. ఇదంతా కాకుండా ఇప్పటికే ప్రభుత్వం సాధికారిక సర్వే జరిపినందున దానిని పరిగణనలోకి తీసుకుని అల్పాదాయ వర్గాన్ని నిర్ణయించే అవకాశాలను కూడా పరిశీలిస్తున్నారు.

నరసాపురం.. ఇక స్వచ్ఛపురం

☛ పారిశుద్ధ్యం మెరుగుకు అవకాశం ☛ తొలి మలశుద్ధి నిర్వహణ కేంద్ర నిర్మాణం

నరసాపురం పురపాలకం, న్యూస్‌టుడే

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల స్వచ్ఛ భారత్, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలతో రోజు రోజుకు ప్రగతి కనిపిస్తోంది. అపరిశుభ్రత, కాలుష్యం బారిన పడిన పట్టణాలను స్వచ్ఛంగా తీర్చిదిద్దేందుకు చేపట్టిన ప్రణాళికతో మార్పు గోచరిస్తోంది. జిల్లాలోని పట్టణాల్లోని మల వ్యర్థాలు, మురుగుతో గోదావరి నది, పంట కాలువలు కాలుష్య కోరల్లో చిక్కుకోవడాన్ని గమనించిన పాలకులు, అధికారులు స్వచ్ఛ స్ఫూర్తితో చేపట్టిన కార్యాచరణ సత్ఫలితాలనిస్తోంది. ముఖ్యంగా నరసాపురంలో ఎమ్మెల్యే బండారు మాధవనాయుడి కృషితో నెలకొల్పిన మల వ్యర్థ శుద్ధి నిర్వహణ కేంద్రంతో పట్టణం పరిశుభ్రంగా మారనుంది. స్వచ్ఛపురంగా గుర్తింపు పొందనుంది.

బిల్‌గేట్స్ ఫౌండేషన్ సాయంతో

నరసాపురం పట్టణంలోని గోదావరి తీరంలో ఏర్పాటుచేసిన ఈ కేంద్రాన్ని బిల్‌గేట్స్ ఫౌండేషన్ నిధులు రూ.1.50 కోట్లతో నిర్మించారు. 20 వేల లీటర్ల సామర్థ్యంతో విదేశీ పరిజ్ఞానంతో దేశంలోనే తొలిసారిగా దీన్ని నిర్మించారు. కేంద్రం నిర్మాణంతో పాటు రెండేళ్ల నిర్వహించేలా స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్, బిల్‌గేట్స్ ఫౌండేషన్‌లు ఒప్పందం కుదుర్చుకున్నాయి.

జిల్లాలోని ప్రధాన పట్టణాల మల వ్యర్థాలు, మురుగునీళ్లు ఎక్కువగా గోదావరి నదిలో కలుస్తున్నాయి. ఈకారణంగా నది, పంట కాలువలు కాలుష్యం కోరల్లో చిక్కుకుంటున్నాయని, వాటి ప్రక్షాళనకు చర్యలు చేపట్టాలని నరసాపురం శాసనసభ్యుడు మాధవనాయుడు అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించారు. కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు నదీ జలాలు కలుషితం కాకుండా చూడటం, పట్టణాలను స్వచ్ఛతలో ఆదర్శంగా తీర్చిదిద్దడానికి చర్యలు చేపట్టాలని విన్నవించారు. ప్రభుత్వం రాష్ట్రంలోని పలు పట్టణాలను స్వచ్ఛతగా తీర్చిదిద్దడానికి సంకల్పించింది. అందులో భాగంగా జిల్లాలోని నరసాపురం, పాలకొల్లు, కొవ్వూరు పట్టణాలను స్వచ్ఛ పురాలుగా ఎంపిక చేసింది. వీటిల్లో మల వ్యర్థాలు, కలుషిత నీటిని శుద్ధి చేసేలా మల వ్యర్థ శుద్ధి నిర్వహణ కేంద్రాలను ఏర్పాటుచేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. ఎమ్మెల్యే కృషితో నరసాపురంలో తొలి మల వ్యర్థ శుద్ధి నిర్వహణ కేంద్రం ఏర్పాటుచేశారు. దీనిని ఐటీ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి లోకేష్ ప్రారంభించారు.



కేంద్రం పనితీరును మంత్రి లోకేష్‌కు వివరిస్తున్న ఎమ్మెల్యే మాధవనాయుడు

పనితీరు ఇలా..

పట్టణంలోని మల వ్యర్థాలను సేకరించి ఈ కేంద్రంలో శుద్ధి చేస్తారు. దీనిలో వచ్చిన బురదను డ్రయర్‌లో వేసి కాల్చి పౌడరుగా మారుస్తారు. వ్యర్థ నీటిని శుద్ధి చేసి పార్కులో మొక్కలు పెంచడానికి ఉపయోగిస్తారు. కేంద్రంలోని సెప్టేజ్ రిసీవింగ్ స్టేషన్(ఎస్ఆర్ఎస్)లో స్క్రీనింగ్ ఛాంబర్, గ్రిడ్ ఛాంబర్‌లు ఉంటాయి. స్క్రీనింగ్ ఛాంబర్‌లోకి మల వ్యర్థాలను పంపినప్పుడు వాటిలోని చెత్తా చెదారం, ప్లాస్టిక్ తదితర వస్తువులను తొలగిస్తుంది. గ్రిడ్ ఛాంబర్ ఇసుక, రాళ్లను తొలగిస్తుంది. అనంతరం హోల్డింగ్ ట్యాంకులో స్టోరేజీ చేస్తారు. సామర్థ్యాన్ని బట్టి మల వ్యర్థాలను పాశ్చురైజేషన్ యూనిట్‌లోకి పంపించి 30 సెకన్ల పాటు 80 డిగ్రీల సెంటిగ్రేట్‌లో వేడి చేస్తారు. అనంతరం డీవాటరింగ్ యూనిట్లో మల వ్యర్థాలలో బురద 5 శాతం, నీరు 95 శాతం వస్తుంది. 5 శాతం బురదను డ్రయర్‌లో వేసి తడి మట్టిని పొడిగా చేస్తారు. ఈ పొడిని పైరోలసిస్‌లోకి పంపించి 550 నుంచి 700 డిగ్రీల వేడిలో కాల్చుతారు. దీనిద్వారా ఉత్పత్తి అయ్యే ఉష్ణశక్తితోనే పాశ్చురైజేషన్, డ్రయర్లు పనిచేస్తాయి. విద్యుత్తు వాడటం లేదు. ఈ పొడిని ఎరువుగా ఉపయోగిస్తారు. నీటిని శుద్ధి చేసి పార్కులోని మొక్కలకు ఉపయోగిస్తారు. ఇలా చేయడం ద్వారా పట్టణాన్ని పారిశుద్ధ్యంలో ఆదర్శంగా తీర్చిదిద్దనున్నారు.



నరసాపురంలో నిర్మించిన మలవ్యర్థ శుద్ధి నిర్వహణ కేంద్రం

పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

నరసాపురం పట్టణాన్ని స్వచ్ఛపురంగా తీర్చిదిద్దడంతో పాటు అన్ని విధాలా అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతా. దేశంలోనే తొలి శానిటేషన్ రిసోర్స్ పార్కు నిర్మాణంతో నరసాపురం ఆదర్శంగా నిలుస్తుంది. నియోజక వర్గంలోని గ్రామాల్లో, పట్టణంలో కూడా మంత్రి నారా లోకేష్ సహకారంతో భూగర్భ మురుగుకాల్వల వ్యవస్థను ఏర్పాటు చేస్తా. స్వచ్ఛాంధ్ర ఉద్యమంలో ప్రతి ఒక్కరిని భాగస్వాములను చేయడానికి కృషి చేస్తా.

-బండారు మాధవనాయుడు, ఎమ్మెల్యే, నరసాపురం

ఈనాడు-ఈటీవీ ఆంధ్రప్రదేశ్ నిర్వహిస్తున్న ముత్యాల ముగ్గుల పోటీ జనవరి 5, 2018 విజేతలు

1. బి. రోహిత, గుర్రంగూడ, హైదరాబాద్; 2. డి. రామదుర్గ, గుంటూరు; 3. పి.ఎన్.వి.లక్ష్మి, రాజమహేంద్రవరం; 4. లక్ష్మి, ఒంగోలు; 5. ఎన్. భూలక్ష్మి, కొండ్రుపాడు, ఖమ్మం; 6. ఎం. లక్ష్మి, అనంతపురం; 7. ఆర్. ప్రవీణ, చిన్నవాల్తేరు, వైజాగ్; 8. వి. సునీత, విజయవాడ; 9. కె. అరుణ, నెల్లూరు; 10. ఎన్. రోజా, చిన గంట్యాడ, గాజువాక. విజేతల వివరాలు, ఫొటోలు ఈనాడు డాట్‌నెట్‌లో చూడవచ్చు.

8న 'మీకోసం' రద్దు

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈనెల 8న నిర్వహించాల్సిన 'మీకోసం' కార్యక్రమం రద్దయిందని జిల్లా రెవెన్యూ అధికారి కె. హైమావతి తెలిపారు. జిల్లాలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమం జరుగుతున్నందున 8న 'మీకోసం'తో పాటు 'డయల్ యువర్ కలెక్టర్' కార్యక్రమాన్ని, జిల్లా అధికారుల సమన్వయ కమిటీ సమావేశాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి సభకు భారీ ఏర్పాట్లు

పరిశీలించిన కలెక్టరు భాస్కర్

తాళ్లపూడి, న్యూస్‌టుడే: తాళ్లపూడిలో ఈనెల 8న నిర్వహించే జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రానున్న నేపథ్యంలో పలు శాఖల అధికారుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏర్పాట్లను కలెక్టరు భాస్కర్ శనివారం పరిశీలించారు. సభాప్రాంగణం, హెలీపాడ్, స్టాల్స్ పెట్టే ప్రదేశాలను ఆయన చూశారు. ఈ సందర్భంగా కలెక్టరు భాస్కర్ మాట్లాడుతూ ట్రాఫిక్, వాహనాల నిలుపుదల తదితర వాటిపై పోలీసులు దృష్టిసారించాలన్నారు. రాకపోకలకు అనువుగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా కొవ్వూరు డీఎస్పీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పోలవరం నుంచి వచ్చే బస్సులను ప్రక్కిలంక ఇసుకర్యాంపు వద్ద, గోపాలపురం నుంచి వచ్చే బస్సులను ప్రక్కిలంక విద్యుత్తు ఉపకేంద్రం వద్ద, నిడదవోలు, కొవ్వూరు నుంచి వచ్చే వాహనాలను వేగేశ్వరపురం లూథరన్ చర్చి వద్ద నిలుపుతామన్నారు. ద్విచక్రవాహనాలను తాళ్లపూడి పంచాయతీ ఎదురుగా ఉన్న స్థలంలో ఉండేలా దృష్టిసారించామన్నారు. ఆయా ప్రదేశాల నుంచి సభాప్రాంగణానికి వస్తారని కలెక్టరు భాస్కర్‌కు వివరించారు. కలెక్టరు భాస్కర్ మాట్లాడుతూ వ్యవసాయ, ఉద్యాన, మత్స్య తదితర శాఖలు ప్రదర్శించే స్టాల్స్‌ను రైతులకు అర్థమయ్యేలా ఉండాలన్నారు. ఆరు వేల మంది రైతులు వస్తారని తెలియజేశారు. ఆర్గానిక్ పంటల స్టాల్స్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. సభాప్రాంగణం అంతా పలు రకాల మొక్కలతో పచ్చదనం పరచుకోవాలని తెలిపారు. తాళ్లపూడి మండలంలో పింఛన్లు, రేషన్‌కార్డులు విషయంలో తప్పనిసరిగా సమాచారం ఉండాలన్నారు. కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్-2 షరీఫ్, ఆర్డీవో సత్యనారాయణరావు, ఏడీఏ రామ్మోహనరావు, ఏడీఈ కృష్ణనాయక్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టరు భాస్కర్



సభాప్రాంగణంలో పనుల దృశ్యం

దెందులూరు

అభ్యసన సామగ్రి అందజేత

వసంతవాడ (పెదపాడు), న్యూస్‌టుడే: వసంతవాడలోని ఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థులకు జడ్పీ ఛైర్మన్ ముళ్లపూడి బాపిరాజు అందించిన అభ్యసన సామగ్రిని పెదపాడు జడ్పీటీసీ సభ్యురాలు కూరపాటి మార్తమ్మ శనివారం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కష్టపడి చదవడం ద్వారా అందరూ ఉత్తీర్ణులు కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శైలజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ప్రభావతిని సన్మానిస్తున్న యూటీఎఫ్ నాయకులు

అవార్డు గ్రహీతకు సన్మానం

పెదపాడు, న్యూస్‌టుడే: సావిత్రిబాయి పూలే అవార్డు పొందిన ఎంపీపీ వెంకటాపురం ఉపాధ్యాయిని ఎస్.జె. ప్రభావతిని యూటీఎఫ్ పెదపాడు శాఖ ఘనంగా సన్మానించింది. పెదపాడులోని మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో ప్రధానోపాధ్యాయుల సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అవార్డు పొందిన ఆమెను యూటీఎఫ్ నాయకులు జి.వి.రంగమోహన్ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖాధికారి పి.సురేష్, ప్రధానోపాధ్యాయులు గౌస్ మొహిద్దీన్, రోజలిన్, శైలజ తదితరులు సన్మానించారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



వాహనాల తనిఖీల్లో పాల్గొన్న డీఎస్పీ రజనీ, అధికారులు

వాహనాల తనిఖీల్లో రూ. 4.44 లక్షల అపరాధ రుసుం వసూలు

శింగవరం (దెందులూరు) న్యూస్‌టుడే: పదహారో నెంబరు జాతీయ రహదారిపై దెందులూరు మండలం శింగవరం కూడలిలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంటు అధికారులు వాహనాల తనిఖీలు నిర్వహించి రూ. 4,44,010 అపరాధ రుసుంగా శనివారం వసూలు చేశారు. డీఎస్పీ రజనీ ఆధ్వర్యంలో పలుశాఖల అధికారులు పాల్గొన్నారు. సరకు రవాణా పత్రాలు సవ్యంగా లేని వాహన చోదకుల నుంచి ఈ మొత్తాన్ని వసూలు చేశారు. ఎస్ఐ ఏసుబాబు, ఏఎంవీఐ ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.



స్టడీ మెటీరియల్ అందిస్తున్న నారాయణప్రసాద్, తదితరులు

నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలి

గోపన్నపాలెం (దెందులూరు), న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలని తెదేపా మండల శాఖ అధ్యక్షుడు మాగంటి నారాయణప్రసాద్ (మిల్లుబాబు) అన్నారు. దెందులూరు మండలం గోపన్నపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు జిల్లా పరిషత్ వారు సమకూర్చిన అభ్యసన సామగ్రి ని శనివారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మధ్యాహ్న భోజనం, ఏక రూప దుస్తులు, ఉచిత విద్యను అందిస్తోందన్నారు. నూరుశాతం ఉత్తీర్ణత సాధించి ప్రభుత్వానికి కానుకగా ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కెఎన్‌వీ గణేష్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ పసుమర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు జన్మభూమి మాఊరు

పెదవేగి, న్యూస్‌టుడే: నేడు పెదవేగి మండలం దుగ్గిరాల, పినకడిమి, భోగాపురం, అమ్మపాలెం, పెదకడిమి, కొప్పాక, అంకన్నగూడెం, బి శింగవరం, జానంపేట, జగన్నాథపురం గ్రామాలలో జన్మభూమి మాఊరు కార్యక్రమం నిర్వహిస్తామని పెదవేగి ఎంపీపీ బక్కయ్య తెలిపారు.

మినుములో తెగుళ్లతో జాగ్రత్త

వ్యవసాయాధికారి సూచనలు

పెదపాడు, న్యూస్‌టుడే

రెండో పంటగా రబీలో సాగుచేసిన మినుము పైరుకు తెగుళ్ల బెడద అధికంగా కన్పిస్తోంది. ఈ ఏడాది పెదపాడు మండలంలో రెండో పంటగా దాదాపు 10 వేల ఎకరాల్లో మినుము సాగు చేస్తున్నారు. మరో 3 వేల ఎకరాల్లో పెసలు సాగు చేపట్టారు. పంటలో గత ఏడాది మాదిరిగా మండలంలోని పలు గ్రామాల్లోని అపరాల పైరుకు తలమాడు తెగులు సోకిందని రైతులు పేర్కొంటున్నారు. ఈ విషయమై మండల వ్యవసాయాధికారి జి.రమేష్ మాట్లాడుతూ తలమాడు లేదా మొవ్వకుళ్లు తెగులు బడ్‌నెక్రోసిస్ వైరస్ వల్ల వస్తుందని, ఇది తామర పురుగుల ద్వారా ఒక మొక్క నుంచి మరో మొక్కకు వ్యాపిస్తుందని తెలిపారు.

లక్షణాలు :

- ఆకుల రసాన్ని పురుగులు పీల్చడంతో మొక్కల తల భాగం గిడసబారి ఎండిపోతాయి.
- ఆకులు పెలుసుగా మారతాయి. ఆకుల అంచులు ముడుచుకొని గిడసబారిపోతాయి.
- ఆకుల ఈనెలు ఎరుపురంగులోకి మారతాయి. తెగులు సోకిన మొగ్గలు, పూలు కాయలుగా మారవు.

నివారణకు చర్యలు

- తెగులు వ్యాప్తిని అరికట్టడానికి ముందుగా తామరపురుగును నియంత్రించాలి. నీలం రంగు గ్రీజు పూసిన అట్టలను ఎకరానికి నాలుగైదు ఉంచడం వల్ల ఉధృతిని అంచనావేసి నివారణ చర్యలు చేపట్టవచ్చు.
- వేప కషాయాన్ని దఫదఫాలుగా పిచికారి చేయడం వల్ల తామర పురుగును అదుపు చేయవచ్చు.
- వేప సంబంధిత అజాడిరాక్టిన్ మందును ఎకరాకు 500 మిల్లీ లీటర్లు చొప్పున పిచికారి చేసి పురుగును నివారించవచ్చు.
- ఎకరానికి ఎసిఫేట్ 200 గ్రాముల మందును పిచికారి చేసి తామర పురుగును పూర్తిగా నిర్మూలించవచ్చని మండల వ్యవసాయాధికారి సూచిస్తున్నారు.



వట్లూరు:తెగులుతో చనిపోతున్న మినుము పైరు

రంగవల్లులకు ఆహ్వానం

ధనుర్మాసం వచ్చిందంటే చాలు ఇంటి ముంగిట వేసే రంగవల్లుల్లో ప్రావీణ్యాన్ని చూపించాలని ప్రతి ఒక్కరు ఆరాటపడుతుంటారు. అలా మీరు వేసిన ముగ్గును ముద్రణలో చూడాలని అనుకుంటున్నారా..! ఆ అవకాశం మీకు 'ఈనాడు' కల్పిస్తోంది. చేయాల్సిందల్లా.. ఇంటి ఆవరణలో మీరు వేసిన ముగ్గుతోపాటు ఫొటో దిగి.. మీ పేరు, ఊరు, మండలం జతపరిచి వాట్సాప్‌లో కింది ఇచ్చిన నంబరుకు పంపించడమే. ఫొటో ప్రచురణ తుది నిర్ణయం నిర్వాహకులదే.

వాట్సాప్ నంబరు

96186 78906



ఎన్. లావణ్య, విజయరాయ్



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ సోము వీర్రాజు

రాజకీయాల నుంచి దుష్టులను బయటకు పంపేవరకు కృషిచేయాలి

దెందులూరు, న్యూస్‌టుడే: దుష్టులను రాజకీయాల నుంచి బయటకు పంపేవరకు నిరంతరం కృషిచేయాలని ఎమ్మెల్సీ సోము వీర్రాజు అన్నారు. భారతీయ జనతా పార్టీ దెందులూరు నియోజకవర్గ పోలింగ్ బూత్-శక్తి కేంద్రాల ప్రతినిధుల సమావేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చౌటపల్లి విక్రం కిషోర్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శక్తి కేంద్రాలు కృషితోనే భారతీయ జనతాపార్టీ 14 రాష్ట్రాల్లో అధికారంలోకి వచ్చిందన్నారు. ప్రస్తుత రాజకీయాల్లో కులం ప్రధానమైన పాత్ర పోషిస్తోందన్నారు. కులంతో సంబంధం లేకుండానే భాజపా చాలా చోట్ల అధికారంలోకి వచ్చిందన్నారు. వేలి ముద్రలు వేసి బియ్యం తీసుకోవడం వల్ల రూ. 50 వేల కోట్లు, గ్యాస్ ద్వారా రూ. 45 వేల కోట్ల వంతున మిగులుతోందన్నారు. ఓటర్ల జాబితాను నిరంతరం పరిశీలించి తటస్థులను తీసుకురావడం ద్వారా పార్టీ బలోపేతానికి శ్రమించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు భూపతిరాజు శ్రీనివాస్‌వర్మ, ప్రధానకార్యదర్శి కోర్ల సుధాకరకృష్ణ, ఐటీ సెల్ కన్వీనరు గణపతిరాజు, జిల్లా విస్తారక్ గాజుల వెంకయ్యనాయుడు, కొత్త సాంబశివరావు, నాలుగు మండలాల అధ్యక్షులు, శక్తి కేంద్రాల ఇన్‌ఛార్జులు పాల్గొన్నారు.

బ్యాంకు కార్యకలాపాలపై అవగాహన సదస్సు



కార్యక్రమంలో ప్రసంగిస్తున్న బ్యాంకు మేనేజర్

విజయరాయి (పెదవేగి), న్యూస్‌టుడే: ప్రతీ ఒక్కరూ బ్యాంకు ఖాతా కలిగి ఉండి, బ్యాంకు లావాదేవీలపై అవగాహన కల్పించుకోవాలని చైతన్యగోదావరి గ్రామీణ బ్యాంకు మేనేజర్ చింతమనేని శ్రీనివాస్ పేర్కొన్నారు. రిజర్వుబ్యాంకు ఆదేశాల మేరకు నాబార్డ్ సౌజన్యంతో పెదవేగి మండలం విజయరాయిలో బ్యాంకు లావాదేవీలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ సేవింగ్స్‌ఖాతా తెరవాలని సూచించారు. ఏటీఎం, నగదురహిత లావాదేవీలపై అవగాహన కల్పించారు. అనంతరం రిజర్వు బ్యాంకు రూపొందించిన 11 ఆర్థిక అంశాల గురించి విశదీకరించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయురాలు మీనాకుమారి మాట్లాడుతూ విద్యార్థులు ఆర్థిక అంశాలను ఆకళింపు చేసుకుని వారి తల్లిదండ్రులకు వివరించాలని సూచించారు.

బైండోవర్ కేసుల నమోదు

కొత్తూరు, అప్పనవీడు (పెదపాడు), న్యూస్‌టుడే: కోడి పందేలు అడ్డుకునే క్రమంలో భాగంగా కోడికత్తులు కట్టే ముగ్గురు వ్యక్తులపై శనివారం బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు పెదపాడు ఎస్సై కె.రామకృష్ణ తెలిపారు. పోలీసుల కథనం మేరకు కొత్తూరుకు చెందిన దన్నే కిషోర్, గవర సుబ్బారావు, అప్పనవీడుకు చెందిన కొత్తూరు శ్రీనులు కోడిపుంజులకు కత్తులు కడుతుంటారు. ముందస్తు చర్యల్లో భాగంగా వారిని అదుపులోకి తీసుకొని సొంత పూచికత్తుపై వారిని విడుదల చేసినట్లు ఎస్సై వెల్లడించారు.



కబడ్డీ పోటీల్లో గెలుపొందిన పోతునూరు జట్టు



పోటీల్లో గెలుపొందిన గోపన్నపాలెం, మేదినరావుపాలెం జట్లు

మండల స్థాయి కబడ్డీ పోటీల్లో పోతునూరు, గోపన్నపాలెం జట్లు

దెందులూరు, న్యూస్‌టుడే: ఐదో విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా మండల స్థాయిలో కబడ్డీ పోటీలను దెందులూరు ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించారు. పురుషుల విభాగంలో పోతునూరు, గోపన్నపాలెం పంచాయతీల మధ్య జరిగిన పోటీల్లో పోతునూరు జట్టు విజయం సాధించింది. మహిళల విభాగంలో గోపన్నపాలెం, మేదినరావుపాలెం జట్టు మధ్య జరిగిన పోటీల్లో గోపన్నపాలెం జట్టు విజయం సాధించింది. ఆయా జట్టు మధ్య హోరా హోరీగా పోటీలు జరిగాయి. విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు ఎం.బాపినీడు, వ్యాయామ ఉపాధ్యాయులు కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

సినిమా

ఏలూరు

విజయలక్ష్మి మినీ1	హలో
విజయలక్ష్మి మినీ2	ఇన్సీడియస్
అంబిక లిటిల్	టైగర్
అంబిక డీలక్స్	అడ్వెంచర్
అంబికామినీ	జుమాంజీ
సత్యనారాయణ మినీ	ఒక్క క్షణం
సత్యనారాయణ	ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయ్)
సాయిబాలాజీ	2 కంట్రీస్
బాలాజీ	ఖాకి
క్రాంతి	మరణ శాసనం

దెందులూరు



మాట్లాడుతున్న సివిల్ సీనియర్ న్యాయమూర్తి ఆర్.శైలజ

పేకాట, జూదం ఆడితే నేరమే

కలపర్రు (పెదపాడు), న్యూస్‌టుడే: పండుగలు, సంప్రదాయాల పేరిట కోడిపందేలు, జూదం ఆడితే అది నేరంగానే పరిగణిస్తామని సివిల్ సీనియర్ న్యాయమూర్తి ఆర్.శైలజ పేర్కొన్నారు. కలపర్రు ఉన్నత పాఠశాలలో న్యాయవిజ్ఞాన సదస్సును శనివారం నిర్వహించారు. కలపర్రు సర్పంచి నూకల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సదస్సులో ఆమె మాట్లాడారు. కోడిపందేలు, పేకాట పేరుతో నిర్వహించే జూదాలను ఇకనైనా ప్రజలు మానుకోవాలని కోరారు. పండుగల్లో మంచి కార్యక్రమాలు నిర్వహించేందుకు యువత, సామాజికవేత్తలు ముందుకు రావాలని ఆమె కోరారు. పెదపాడు ఎస్సై కె.రామకృష్ణ మాట్లాడుతూ యువత సన్మార్గంలో నడవాలని కోరారు. కోడిపందేలు నిర్వహిస్తే రౌడీ షీట్ తెరిచేందుకు వెనుకాడమన్నారు. అందరూ చట్టాలను గౌరవించాల్సిందేనన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ రంజిత్‌కుమార్, కలపర్రు వీఆర్వో కోటేశ్వరరావు, పలువురు న్యాయవాదులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



మానవ హారంగా ఏర్పడ్డ ఉన్నత పాఠశాల విద్యార్థులు

దురాచారాన్ని అరికట్టాలి

వసంతవాడ (పెదపాడు), న్యూస్‌టుడే: బహిరంగ మలవిసర్జన దురాచారాన్ని అరికట్టాలని కోరుతూ వసంతవాడ ఉన్నత పాఠశాల విద్యార్థులు మానవహారం నిర్వహించారు. ఉన్నత పాఠశాల నుంచి విద్యార్థులు ర్యాలీగా బయలుదేరి రాజుపేట రహదారి, గోగుంట రహదారి వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారంగా ఏర్పడి బహిరంగ మలవిసర్జనవల్ల కలిగే అనర్థాల గురించి వివరించారు. మరుగుదొడ్లు వినియోగించాలని వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో వసంతవాడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని శైలజ, పంచాయతీ కార్యదర్శి వి.వి.ఎస్.కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కార్యదర్శి గంగన్న, హాజరైనవారు

వ్యక్తిగత మరుగుదొడ్లు వాడుకోవాలి

పోతునూరు (దెందులూరు), న్యూస్‌టుడే: ప్రతీ ఒక్కరు వ్యక్తిగత మరుగుదొడ్లు వాడటం ద్వారా సంపూర్ణ పారిశుద్ధ్యం నెలకొనేలా చూడాలని కార్యదర్శి గంగన్న అన్నారు. దెందులూరు మండలం పోతునూరులో డ్వాక్రా మహిళలతో ఆత్మగౌరవ దీక్ష కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రదర్శన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అంటురోగాలు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆరుబయట మల విసర్జన వల్ల రోగాలు వచ్చే ప్రమాదం ఉందన్నారు. అనంతరం అంతా ప్రతిజ్ఞ చేశారు.

'ముందస్తు నోటీసు ఇవ్వకుండా గైర్హాజరయ్యారు'

శింగవరం (దెందులూరు), న్యూస్‌టుడే: దెందులూరు మండలం శింగవరంలోని తిరుమల మిల్క్ ప్రోడక్ట్సు ప్రైవేటు లిమిటెడ్‌లో పనిచేస్తున్న డ్రైవర్లు, క్లీనర్లు 14 మంది ముందస్తు నోటీసు ఇవ్వకుండా విధులకు గైర్హాజరయ్యారని యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది. పాల వస్తువులు అత్యవసర వస్తువుల సేవల కిందకు వస్తాయని తెలియకుండా మూకుమ్మడిగా విధులకు రాకపోవడం వల్ల సంస్థ కార్యకలాపాలు నిలిచిపోయాయన్నారు. ఈ నెల 3వ తేదీ నుంచి మహిళా కార్మికులను రెచ్చగొట్టి వారిని విధులకు రానీయకుండా సమ్మెలో కూర్చోబెడుతున్నారన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సంస్థకు పాల సరఫరా నిలిచిపోయి రూ. లక్షల్లో నష్టం వాటిల్లిందన్నారు. ఉత్పత్తి ఆగిపోవడం వల్ల సంస్థలో పనిచేస్తున్న మిగిలిన కార్మికులు ఉపాధి కోల్పోయే పరిస్థితి నెలకొందన్నారు.

కోడి పందేల స్థావరంపై దాడి

నారాయణపురం (ఉంగుటూరు), న్యూస్‌టుడే: నారాయణపురంలోని ఎన్టీఆర్ కాలనీలో కోడి పందేలు జరుగుతున్న స్థావరంపై చేబ్రోలు ఎస్సై తాడి నాగ వెంకటరాజు శనివారం దాడిచేశారు. పందేలు నిర్వహిస్తున్న వారి వద్ద నుంచి రూ.9,630 నగదు, రెండు కోడి పుంజులు స్వాధీనం చేసుకున్నామని ఆయన తెలిపారు.

ప్రతిపాదనలకు పరిమితమవుతున్న వంతెనలు

ఏలూరు గ్రామీణ న్యూస్‌టుడే

ప్రధాన రహదారుల్లో శిథిలావస్థకు చేరిన వంతెనలు ఏళ్ల తరబడి నిర్మాణాలకు నోచుకోకుండా ప్రతిపాదనలకే పరిమితమవుతున్నాయి. పాలకులు, అధికారులకు ఆయా ప్రాంతాల ప్రజలు పలుమార్లు విజ్ఞప్తులు చేసినా పట్టించుకున్న నాథులే కరవవుతున్నారు. ఏలూరు మండలం పరిధిలో తమ్మిలేరుపై ప్రధానంగా మూడు వంతెనలు ఉన్నాయి. ఇవి బ్రిటీషుకాలంలో నిర్మించారు. ఈ వంతెనలు ప్రస్తుతం శిథిలావస్థకు చేరాయి. ప్రధానంగా ఏలూరు నుంచి కైకలూరు వెళ్లే దారిలో శ్రీపర్రు వంతెన, పోణంగిరోడ్డులో వైయస్‌ఆర్‌కాలనీ వంతెన, ఏలూరు నుంచి శనివారపుపేట వెళ్లే దారిలో శనివారపుపేట వంతెనలు ప్రమాదకరంగా మారాయి. నిత్యం ఈ రహదారిలో వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఆయా ప్రాంతాల్లోని నివాసితులతోపాటు ప్రయాణికులతో రద్దీగా ఉంటాయి. కొద్దిపాటి వర్షాలకు ఎగువ నుంచి వరద ఉద్ధృతి ప్రవాహానికి వంతెనలు నీటమునుగుతాయి. ఆ సమయంలో రోజుల తరబడి వాహనాల రాకపోకలు నిలిచిపోతుంటాయి. ఈ వంతెనలకు ఇరువైపుల రక్షణగా ఎటువంటి ఇనుపగ్రిల్స్‌గాని ఏమీ లేకపోవటంతో వరదల సమయంలో ప్రమాదాలు జరిగిన సంఘటనలు అనేకం ఉన్నాయి. నాలుగేళ్ల కిందట శ్రీపర్రు వంతెనపై వరద ప్రవహిస్తుండగా ఓ చిన్నకారు అదుపుతప్పి తమ్మిలేరులో పడిపోయి నలుగురు మృతిచెందారు. వరద ఉద్ధృతికి నాలుగేసి రోజులపాటు ఏలూరు నుంచి నరసాపురానికి రాకపోకలు నిలిచిపోయేవి. దీనికితోడు ఈ వంతెన మలుపు ప్రమాదకరంగా ఉంది. ఈ మలుపులో ఎటువంటి వేగనిరోధకాలు లేకపోవటంతో ప్రమాదాలకు నెలవుగా మారింది. పోణంగివెళ్లే రోడ్డులోని వంతెన కూలిపోయే స్థితిలో ఉంది. గతంలో వైఎస్‌ఆర్‌కాలనీ ముంపునకు గురైన సమయంలో కేంద్ర, రాష్ట్ర మంత్రులు కాలనీని సందర్శించిన సమయంలో వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని చెప్పారు. శనివారపుపేట వంతెనమీదుగా ఏలూరు నుంచి నూజివీడు వెళ్లేందుకు దగ్గరి మార్గం. దీనికితోడు ఇటీవల ఈ రహదారి విస్తరణ పనులు కొనసాగుతున్నాయి. జన్మభూమి వంటి సభలు సమావేశాలు నిర్వహించినపుడు ఆయా ప్రాంతల ప్రజలు వంతెనలు నిర్మించాలని పాలకులకు, అధికారులకు విజ్ఞప్తులు అందచేయటం పరిపాటిగా మారుతోంది. వంతెనల నిర్మాణాలకు అధికారులు ఇప్పటికి పలుమార్లు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. అవి ప్రతిపాదనలకే పరిమితమవుతున్నాయి గానీ నిర్మాణానికి నోచుకోవటంలేదని స్థానికుల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా యంత్రాంగం, పాలకులు స్పందించి వంతెనల నిర్మాణాలు చేపట్టాలని కోరుతున్నారు.



పోణంగి వంతెన



శ్రీపర్రు వంతెన

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

మంత్రి నక్కా ఆనందబాబు

వంగూరు, కవ్వగుంట, గార్లమడుగు, లక్ష్మీపురం, రాట్నాలకుంట, రాయన్నపాలెం, కొండలరావుపాలెం, విజయరాయి, నడిపల్లి, బాపిరాజుగూడెం (పెదవేగి), న్యూస్‌టుడే: రాష్ట్రంలో అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖామాత్యులు నక్కా ఆనంద్‌బాబు పేర్కొన్నారు. పెదవేగి మండలం రాయన్నపాలెం, కొండలరావుపాలెం గ్రామాల్లో శనివారం నిర్వహించిన జన్మభూమి మా ఊరు కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ప్రసంగిస్తూ విభజనానంతరం రాష్ట్రంలో ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. రాష్ట్రంలో 50 లక్షల మందికి ఫించన్లు ఇస్తున్నామన్నారు. సాంఘిక సంక్షేమ విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించామని తెలిపారు. దళితవాడల్లో మౌలిక సదుపాయాలు కల్పించామని, అంతర్గత రహదారులను సీసీ రహదారులుగా మార్చామన్నారు. ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులన్నీ పరిష్కరిస్తున్నామని తెలిపారు. అర్హులందరికీ పింఛన్లు, గృహాలు, రేషన్‌కార్డులు మంజూరు చేశామన్నారు. ఎస్సీ, ఎస్టీ, కాపు కార్పొరేషన్ల ద్వారా రుణాలు అందించామని తెలిపారు. ఎస్సీలకు 75యూనిట్ల లోపు ఉచిత కరెంట్ ఇస్తున్నామని తెలిపారు. మండలంలోని అన్ని రహదారులను త్వరలో నిర్మిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కొండలరావుపాలెం గ్రామంలో ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మాణానికి మంత్రి ఆనంద్‌బాబు శంకుస్థాపన చేశారు. రైతురథం పథకం ద్వారా మంజూరైన ట్రాక్టర్లు, ఎస్సీ, బీసీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన ఆటోలు, ఇళ్ల స్థలాలు, పింఛన్లను పలువురు లబ్ధిదారులకు అందిచేశారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి డీఈవో రేణుక, ఆర్డీవో చక్రధరరావు, రాయల భాస్కరరావు, మాగంటి సురేంద్రనాథ్, వివిధ మండలాల ఎంపీపీలు, జడ్పీటీసీ సభ్యులు, పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



ఓవర్‌హెడ్‌ట్యాంకు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి నక్కా ఆనంద్‌బాబు

మధ్యాహ్న భోజనం పరిశీలన


లక్ష్మీపురం (పెదవేగి), న్యూస్‌టుడే: పెదవేగి మండలం లక్ష్మీపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని జిల్లా విద్యాశాఖాధికారిణి రేణుక పరిశీలించారు. జన్మభూమి మాఊరు కార్యక్రమానికి ప్రత్యేక అధికారిగా విచ్చేసిన ఆమె స్థానిక ప్రాథమిక పాఠశాలలో వండుతున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో మాట్లాడారు. భోజనం సక్రమంగా పెడుతున్నారా, వారానికి గుడ్లు ఎన్ని ఇస్తున్నారు అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. భోజన కేంద్రం నిర్వహణ పట్ల ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు.



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న డీఈవో రేణుక

CLASSIFIEDS

BUSINESS SERVICES



WANTED DEALERS/AGENTS



WANTED DISTRIBUTORS
Alphabets
(A NASSCOM Registered Co.)
Introducing
3D TECHNOLOGY TEXTBOOKS & NOTE BOOKS WITH AUGMENTED REALITY FOR SCHOOLS
A REVOLUTIONARY CHANGE IN TEACHING METHODOLOGY
99489 33369
87904 39969

BUSINESS OFFER

షేర్ మార్కెట్: నాలెడ్జ్: షేర్స్, ఫ్యూచర్స్, ఆప్షన్స్, కరెన్సీ, కమొడిటీస్ 10 రోజులలో ట్రైనింగ్ ఇవ్వబడును. Fundamental & Technical Analysis Material ఇవ్వబడును. ఫీజు: 1500/- Opportunity for New Franchisees. సంప్ర॥ శ్రీమన్నారాయణ కన్సల్టెన్సీ. ✆ 9440190971.

గొప్ప బిజినెస్ ఆఫర్: చాయ్ బాబు చాయ్ కంపెనీకి డిస్ట్రిబ్యూటర్స్ & టీస్టాల్స్ కొరకు సంప్ర॥ ✆ 93935 25252, 99855 55532, 70137 14142, 90141 42345.

EDUCATION

For Discontinued 10th/ Inter/ B.A/ B.Com/ B.Sc/ M.Sc/ MA/ Diploma/ B.Tech/ MBA/ MCA. Rajiv Academy, Since 33 yrs, NTR Circle, VJA. ✆ 93927-62257/ 96189-41525

శ్రీ వెంకటేశ్వర ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్ ఫైర్ & సేఫ్టీ, ల్యాండ్ సర్వే, JCB, ప్రొక్లైయిన్, క్రేన్, ఫోర్క్ లిఫ్ట్, వెల్డింగ్, A/C మెకానిక్, ఆపరేటర్ ట్రైనింగ్స్. కోర్సు తర్వాత జాబ్ లభించును. హాస్టల్, ఫుడ్ కలదు. రైల్వేస్టేషన్ రోడ్, ఆంధ్రాబ్యాంక్ ATM పైన రాజమండ్రి. ✆ 99668 41177.

REAL ESTATE

FLAT FOR SALE

2BHK Flat for Sale. ఏలూరు సత్రంపాడులో 2 బెడ్‌రూమ్ ఫ్లాట్ కేవలం 22 లక్షలకే. అమ్మబడును. ✆ 70758 25805.

ఏలూరు– అశోక్‌నగర్ - SBI e కార్నర్ దగ్గర 2BHK డీలక్స్ ఫ్లాట్స్ రడీ టూ ఆక్యూపై. బ్యాంక్ లోన్ సౌకర్యం. ✆ 98859 98101, 99667 61122.

రూ.50 వేలకే నవ్యాంధ్ర రాజధాని అమరావతి నందు 1BHK 10 లక్షలు, 2BHK 14 లక్షలు, 15లక్షలు 18 లక్షలకే మీ సొంతం చేసుకోండి. ✆ 79979 93837, 97005 86161.

రూ.15 లక్షలకే 1BHK, 18 లక్షలకే 2BHK ఫ్లాట్స్ రాజధాని అమరావతిలో 50 వేలు చెల్లించి ఫ్లాట్ బుక్ చేసుకోండి. ఈ ఆఫర్ జనవరి 15 వరకే. ✆ 89787 77223, 89788 80223.

LAND FOR SALE

ఎడుకాడు, ఊటీ (ooty) దగ్గర 250 ఎకరాలు T- Plantation అగ్రికల్చరల్ ల్యాండ్ మొత్తంగా గానీ! విడివిడిగా గానీ అమ్మబడును. వివరాలకు : 095001 08888.

అమరావతికి 2kmల దూరంలో మెయిన్‌రోడ్ ఫేస్ 12 ఎకరముల పొలం గుంటూరురోడ్‌లో అమ్మకమునకు కలదు. ✆ 93900 97114.

PLOT FOR SALE

ఊటీ (ooty)లో ఆహ్లాదకరమైన వాతావరణంలో 25 సెంట్లుతో కూడిన ప్లాట్లతో తక్షణం గెస్ట్‌హౌస్‌లు నిర్మించుకొనుటకు అనువైనవి అమ్మబడును. వివరములకు ✆ 095001 08888.

రాజధాని అమరావతి పరిధిలో
CRDA PLOTS
అమ్మబడును
మార్కెటింగ్ చేయుటకు
మార్కెటింగ్ ఏజెంట్లకు అవకాశం
99636 43786

JOBS

Wanted Teachers English Telugu, Science, Social Teachers for Primary School and Kindergarten, Should have good English Speaking skills. Salary High in Industry Accommodation available. Saraswathi Vidyalai. Alampuram, Pentapadu (M). 96036 45678.

స్వాతి శర్మ హోమియో హాల్ నందు పనిచేయుటకు సేల్స్‌బాయ్స్ & గర్ల్స్ కావలెను. అర్హత: ఇంటర్ ఆపైన. ఏలూరు వారు మాత్రమే సంప్రదించగలరు. సెల్ నెంబర్: ✆ 93983 23908.

హోమ్‌మేడ్/పనిమనిషి కావలెను. సింగపూర్‌లో ఇంటిపని/ 7 సం॥ బాబును చూసుకొనుటకు 23-35 సం॥, పాస్‌పోర్టు కల్గిన వారు సంప్ర॥ ✆ 097407 38024.

Walk in Interview మీరు డిగ్రి లేదా బి.టెక్ చదివి నిరుద్యోగులుగా ఉన్నారా అయితే మీకే సదావకాశం. నెలకి 5000/- స్టయిఫండ్ మరియు పెట్రోల్ ఎలవెన్స్‌తో 2 నెలల పాటు రియల్ ఎస్టేట్ మార్కెటింగ్ రంగంలో శిక్షణ ఇచ్చి మీ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోండి.. శని, సోమ సంప్ర: 90306 05449, 92485 15509.

అమెరికా వెళ్ళుటకు విజిటింగ్ వీసా కలిగిన మహిళ, ఇంట్లో పని, ఇద్దరు పిల్లలను చూసుకొనుటకు కావలెను. ఫోన్: 9652432483

కో–ఆపరేటివ్ సొసైటీ నందు ఉద్యోగ అవకాశాలు కలవు. అ: 10-మాస్టర్ డిగ్రీ. Techno Finit Solutions, లక్ష్మీపురం, గుంటూరు. ✆ 90303 15618, 90303 15620.

రాజమండ్రి/ విజయవాడలో ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీకి మీ మండలం లోనే ఉండి పార్టు/ ఫుల్‌టైం పనిచేయడానికి ఉద్యోగులు/ గృహిణులు/ మార్కెటింగ్ మేనేజర్లు/ టెలీకాలర్స్ కావలెను. ✆ 94403 73453.

ప్రముఖ ఇన్సురెన్స్ కంపెనీనందు వర్క్ చేయుటకు మేనేజర్స్ కావలెను. Q: డిగ్రీ, జీతం: 5,00,000 వరకు (సం॥నకు), సెల్: 80747 33579.

AGRIBUSINESS


రొయ్యలు (ఓనామి) ఏకౌంట్ అయిన స్పాట్ క్యాష్‌కి కొనబడును. రైతులు, మీడియేటర్స్, మేత (Feed) కెమికల్స్ వ్యాపారస్తులకు పెట్టుబడి సౌకర్యం కలదు. 7306233333



AUTOMOTIVE

విజయ్ కార్ సేల్స్: అన్ని కంపెనీల లగ్జరి కార్లు కొన/అమ్మబడును. కార్‌వాష్, ఇంటీరియర్ క్లీనింగ్, టెఫ్లాన్ పాలిష్. సినిమా రోడ్, Kkd, J.N.రోడ్, Rjy. ✆ 9348 555 188.

మీ కారు అమ్మాలనుకుంటున్నారా? అయితే దానికి సరియైన ధర ఇవ్వగలము మరియు ఎక్స్చేంజ్ కూడా చేస్తాము మీ కారు అమ్మాలన్నా కొనాలన్నా. సం॥ 9866319454



VEHICLES FOR SALE

Sale-A Brand New-2016 Model Eicher Body Type Bag Cement Vehicles-Reg. In Andhra Pradesh. Ct: 9912395688

TATA Indigo ECS 2011 & 2012 Model for Sale. ✆ 95531 16789, 93989 89197.

1) Tata Indica CR4eV2 Good Condition, 2014 Model, White Colour, 2) Eicher Jumbo 20.16, Good & Excellent Condition are for Sale. Interest Person Can Send their Offer to prabirbanik@sugunafoods.co.in Ph: 76809 01127, 040-30923000

Honda City-17, 15, 14, 12, XUV 12, 13, 14, 15 Bollero-ZLX Creta-15 2 No's Duster-14, 12, Superb-14, 13, Rapid-16, 15, I-20 Elite-15, Fortuner-14, 15, Scorpio-14, Eco Sports-14, Endeavor-16, Ph: 9866319454

Audi-Q1 -12, 08, Q5-13, 11Q3-17, 15, 14, BMW- X6, X5, X3, X1-5Nos, BMW-320D 13, 12, Audi-2010-A6, For Tuner-15, 14, Koles-13, Superb-14, 13, Pajero-15, Discovery-15, Rangerover-Evoc-14, Benz-C220-16, E250-11, XUV-15, 14,13 12ETIOS-Cross-14, Duster-14, 13, 12 Endeavor-16 ✆ 9866319454

TATA MARCOPOLO 42 Seaters School Buses 2010- 6,25,000/-. 2012- 8,75,000/-. 2013- 9,75,000/-. 2014- 11,00,000/-, 2015- Eicher Skyline 12,50,000/-. 75% Finance. ✆ 95333 31111.

2007-NOV-మోడల్ 10టైర్స్ టాటా హైవా టిప్పర్ సూపర్ కండిషన్‌తో, కొత్త టైర్లు, సంవత్సరం రికార్డ్‌తో అమ్మకము. ✆ 98482 34455, 86881 91116.

టాటా టిప్పర్ 2518 2011 మోడల్ AP31TB 4416 అమ్మకంనకు కలదు. M/s. సుందరం ఫైనాన్స్ లిమిటెడ్, తణుకు, W.G.Dt. కాంటాక్ట్ సెల్: 94935 45702, 94409 09782.

రవితేజ కార్స్: 15 హోండా జాజ్(P), 15 గ్రాండ్ i10, 12 హోండా ఇయాన్, 12 స్కోడా రాఫిడ్, 12 నిషాన్ మైక్రా, 10 వోక్స్ వేగన్ పోలో(P), 11 హోండా i10 కార్లు అమ్మకం. Rjy, ✆ 99126 36701.

టెంపో ఫోర్స్ A/c 2011 ఆల్ పేపర్ కరెంట్, భీమవరం. సంప్రదించగలరు. 98840 12340, 98416 31874.

2014 మోడల్ హ్యాపి ట్రక్ ఆటో అన్ని పేపర్స్ ఫోర్స్‌లో ఉన్నవి మంచి రన్నింగ్ కండీషన్ గలది ఏలూరులో అమ్మకమునకు కలదు. సంప్రదించండి. 99511 27244.

VEHICLES WANTED

TEN TYRES Rockbody 2014-17 Tippers-6 Leaseకి కావలెను. 6 Units 2016-17 Model 5 Tippers Earth workకి కావలెను. 200 మెషిన్ కావలెను. ✆ 96427 71999.

AUTO FINANCE

HDFC Bank Car Loans upto 100% finance Used and New Low Interest Rates. ✆ 9246614192.

BUSINESS SERVICES

"Pioneers" ఫైనాన్షియల్ సర్వీసెస్ యొక్క నూతన బ్రాంచ్ కొరకు Working Partners కావలెను. Q: 10+2, Investment అవసరం లేదు. ✆ 8297851663.

WANTED DEALERS/AGENTS

Wanted Dealers for Automobile Equipment (for Mileage) Neoplatron India Pvt. Ltd. Contact Ph: 7337441146.

Wanted Distributors For New Andhra Coffee Industrial Leading in Hyderabad Since-25 Years ✆ 9394957575/ 9394930008

Wanted Distributors. ప్రముఖ కూల్‌డ్రింక్స్ పంపిణీ చేయుటకు పట్టణముల వారీగా/ ఏరియాల వారీగా డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. ✆ 8125787353, 9849777717.

మనీ ట్రాన్సర్స్, టికెట్ బుకింగ్స్, ఇతర ఆన్‌లైన్ సర్వీసులు, ఇవ్వబడును. తక్కువ పెట్టుబడితో లాభం, జిల్లావారీగా నెట్వర్క్ కలిగిన డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. ✆ 7286030004/ 7286030005.

BUSINESS OFFER

Work With Global Garner App In Your Home Town & Earn Monthly Income. Contact: 9100050814

Wanted Finance for well Established Organization in Hyderabad for Monthly Interest Basis ✆ 9581435689/ 9441395689.

Are You a B.Com/ M.Com/ MBA Graduate, Want to Earn 50,000+ PM by starting an Accounts Institute in your Area. ✆ 7095888895.

Looking for Business Partners/ Investors (Shot- Team/ Long-Team) for Business Expansion of a Pvt. Ltd. Co., (Engineering Services) Catering to the overseas and Indian Markets. Immediate and Fiexible Investment Returns Ph: +91 9849754444

Are You Looking for Investors to Develop your Business we will do Agents also Contact Call: 8838928406

శ్రీ అన్నయ్ క్యాండిల్స్ ట్రైనింగ్ ఉచితం కొవ్వొత్తులు చేస్తూ రోజూ మంచి ఆదాయం. అచ్చు, మైనము మేమే ఇస్తాము. No Charges. 09791195576, 097908 52975.

★ రూ.75,000/-లకే పేపర్ ప్లేట్స్ మెషిన్లు కలవు. రా మెటీరియల్ సప్లై చేస్తాం, గవర్నమెంట్ రిజిస్టర్డ్ కంపెనీ. సంప్ర॥ 91548 29851.

రిసార్ట్స్, రియల్ ఎస్టేట్ & టూరిజం ద్వారా (M/F) ఎవరైన విద్యా వయస్సుతో నిమిత్తం లేకుండా స్వల్ప పెట్టుబడితో ప్రతిరోజూ ఆదాయం పొందండి. సం॥ 9989737838/ 9603255581.

మంచి ఆదాయం సంపాదించండి. కాగితం ప్లేట్లు/ కప్పులు తయారీ ద్వారా తిరిగి కొనుగోలు. ముడి పదార్థం ఉచితం. కొత్త సంవత్సరం డిస్కౌంట్ అందుబాటులో ఉంది. వాసు ఎంటర్‌ప్రైజెస్. ✆ 8587844784, 9899108864.

2 లక్షల పెట్టుబడితో మీ ఆఫీసు/ఇంటివద్దే కోల్డ్ ప్రెస్డ్ టెక్నాలజీ(మెషినరీ) ద్వారా అన్ని రకాల వంటనూనెలు తయారు చేసి మాకు రెగ్యులర్‌గా సప్లైచేయడానికి స్త్రీ/పురుష జాబ్‌వర్క్ కాంట్రాక్టర్లు/ బిజినెస్ అసోసియేట్స్ కావలెను. ఫిక్స్‌డ్ జీతం+ మేకింగ్ ఛార్జెస్ ఇవ్వబడును. సంప్ర: 79939 81306/ 98854 94846/ 94939 67959/ 9493966328.

సోయా మిల్క్, పన్నీర్ తయారీ ట్రైనింగ్ ఇవ్వబడును మరియు మిషనరీస్ సప్లై చేయబడును. సంప్ర: 73968 71871, 93947 71871. Web: www.hindustansoya.org

కార్తికేయ ఏజెన్సీస్, ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే హ్యాండ్ మౌల్డింగ్ & హైడ్రాలిక్ మిషన్లు కలవు. ముడిసరుకు మేమే ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం. RJY., ✆ 94918 55236, 94914 57236.

సొంతంగా ఫైర్ & సేఫ్టీ ఇనిస్టిట్యూట్ పెట్టాలనుకునేవారికి మంచి అవకాశం తక్కువ ధరకే ఫ్రాంచైజీ లైసెన్స్, సపోర్ట్ ఇవ్వబడును. ✆ 96666 96796 / 9666696085.

నూతనంగా ప్రారంభించిన MLM మార్కెటింగ్ వీక్లీ అధిక ఆదాయం సంపాదించుకొనే అవకాశం. హోం, కిచెన్ హెల్త్, శారీస్, 1 గ్రా॥ గోల్డ్ లభించును. ✆ 70939 62769, 70135 00946.

Wanted Stockists Town Wiseగా మురుగన్ బ్యాండ్ అప్పడములు, సాదా & మసాలా పాపడ్స్ కొరకు VJA. సంప్ర: 91009 00829.

శ్రీ లక్ష్మీగణపతి ఎంటర్‌ప్రైజెస్, మావద్ద ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు హైడ్రాలిక్ & హ్యాండ్ మౌల్డింగ్ మెషిన్లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి కొంటాం. Rjy, ✆ 95054 06246, (నో ఛార్జెస్).

BUILDING & CONSTRUCTION

శ్రీపురం కనస్ట్రక్షన్స్ వారి సంక్రాంతి శుభాకాంక్షలు బిల్డింగ్ మెటీరియల్‌తో బిల్డింగ్ కట్టించ ఇవ్వబడును. 100 % క్వాలిటీ కనస్ట్రక్షన్ చేసి ఇవ్వబడును. ✆ 97042 03802.

WATER PROOFING

లీకేజీ సమస్యలా 15 సం॥ల అనుభవంతో మీ గృహములోని బాత్రూమ్ స్లాబ్ లీకేజీని అత్యాధునిక పద్ధతుల ద్వారా సత్వరమే నివారించబడును. సంప్ర॥ ✆ 95817 33666, 95533 07221.

గృహములోని బాత్‌రూమ్స్ పగలగొట్టకుండా శ్లాబ్స్, వాటర్ ట్యాంక్స్, గోడపగులు అత్యాధునిక పద్ధతుల ద్వారా వెంటనే నివారించబడును. ✆ 94921 69483.

EDUCATION

అందరికి ఉచితముగా బైబిలు ట్రైనింగ్ ఇవ్వబడును. స్త్రీలకు, పురుషులకు, దంపతులకు. ఉచితముగా సంప్రదించండి. ✆ 98481 20346.

దూరవిద్య ద్వారా BA/ B.Com, ప్రవేశ పరీక్షకు కోచింగ్ ఇవ్వబడును. సంప్రదించండి: 94922 40592, దేవి ట్యుటోరియల్స్, సత్రంపాడు, ఏలూరు.

స్కూల్స్ / కాలేజ అమ్మకం
తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో మంచి రన్నింగ్ గల స్కూల్స్ అమ్మకం.
98496 70330

HOME TUITIONS

హోమ్ ట్యూటర్ కావలెను. ఏలూరు - సత్రంపాడులో 2nd క్లాస్‌కు బోధించుటకు కావలెను. సెల్: 73864 77879, 88854 24303.

DISTANCE EDUCATION

BNYS, BPT, B.Sc, MLT, DMLT, all Para Medical Cources and all Degrees & P.G 100% pass ✆ 89773 59598.

JOB TRAINING

Solar Power Jobs-on Job Training with Employment ITI/Diploma/B.Tech. All Sreams Eligible. ✆ 73964 94115, 91339 57644.

FINANCIAL SERVICES

FINANCIAL PLANNER

CIBIL Issue Clearance Is Possible Contact: FCS, 89778 00014, 040-4002 0011. www.fortunecreditservices.com

HEALTH CARE


AYURVEDIC

PMP, RMP మెడికల్ ప్రాక్టీషనర్స్‌కి ఉచితంగా హోమియో, ఆయుర్వేద చిట్కాల బేసిక్ నాలెడ్జి కావాలనుకునేవారు MSR పతంజలి స్టోర్స్, కొత్తరోడ్, తూర్పువీధి, ఏలూరు-1లో సంప్ర॥ 96183 41676.

YOGA & MEDITATION

AP స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఆయుర్వేద పంచకర్మ మరియు ఉచిత యోగ శిక్షణా తరగతులు భీమవరం, ద్వారకా తిరుమలలో నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశం కల్పించబడును. Contact: 94411 50059 లేదా job-skills.apssbc.in లో నమోదు చేసుకోగలరు. స్వామి వివేకానంద సొసైటీ, భీమవరం.

WEIGHT LOSS CENTER



HOME NEEDS

MOSQUTTO SCREENS

దోమలు రాకుండా అల్యూమినియం ఫ్రేమ్‌తో S.S.మెస్‌తో డోర్స్ & విండోస్, వాల్ పేపర్స్ అన్నిరకాల విండో బ్లైండ్స్ చేయబడును. Cell: 98668 33457, Rjy.

PEST CONTROL

తరుణ్ పెస్ట్ ★ 25 సం. అనుభవం, 5 సం. గ్యారంటీ ★ వాసనలేని ★ మరకలుపడని బేయర్ కెమికల్స్‌తో చెదలు ★ బొద్దింకలు నివారణ. ✆ 94940 02285/ 99516 07504.

INDUSTRY


MACHINERY FOR SALE

BEML-D-355 Dozer Fitter with Automatic Ripper Excellent Condition for Lease/ Sale Contact: 9908691735/ 8309724104.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

శ్రీ ఆంజనేయం జ్యోతిష్యాలయం కలిసి వచ్చేవారే నన్ను కలుసుకుంటారు. పరిష్కారంలేని సమస్యలు వుండవు. తాడేపల్లిగూడెంలో స్థిరముగా వుంటున్నారు. మీ బొటన వేలు ముద్ర, హస్తరేకలు భవిష్యం చూసి చెప్పబడును. స్త్రీ/పురుషులకు ఎటువంటి సమస్యలైన ఏడు రోజులలో పరిష్కారం చేయదురు. సంప్ర॥ 94931 55440.



OLD AGE HOME

చేయూత హోంకేర్ & ఓల్డేజ్ హోమ్ వృద్ధులకు, మంచాన వున్న వార్కి 24 గం॥ నర్సులు, ఆయాలు, అటెండర్స్‌తో సేవలు & మీ ఇంటి వద్దకే సేవలు,. ✆ 89779 27555, 94936 36855.

సత్యనారాయణ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవచేయుటకు ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 96035 47766, 96035 87766.

విజయ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు ఆయా/ అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99121 73322, 99124 53322.

భవాని ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99120 68855, 99121 08855.

అమరావతి ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు ఆయా/ అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 97057 89955, 97058 69955.

వృద్ధులను, పక్షవాతం, పేషెంట్లను మా Old Age Homeలో అనుభవం కలిగిన నర్సుల పర్యవేక్షణలో చేర్చుకొనబడును. మీ ఇంటివద్దకు కేర్ టేకర్స్‌ను పంపబడును. రాజమండ్రి, ✆ 83175 59228.

శ్రీ సౌత్ ఇండియా గ్రూప్ ఓల్డేజ్ హోమ్ & హోమ్ కేర్ సర్వీస్. చివరి దశలో ఉన్న పేషెంట్స్‌ను మా హోమ్‌లో జాయినింగ్ & అటెండర్‌లను మీ ఇంటికి పంపబడును. రాజమండ్రి, ✆ 99851 25809.



తాడేపల్లిగూడెం పరిసరప్రాంతాలలో స్థలములు అమ్మాలన్నా! కొనాలన్నా, ఖాళీ స్థలములు మట్టి గ్రావెల్స్‌తో పూడ్చాలన్నా సంప్ర॥ శ్రీ సువర్ణ భూమి ఎర్త్‌మూవర్స్, సెల్: 86881 11188, 86881 11199.

రాజమండ్రి రూరల్, కవలగొయ్యి, లాలాచెర్వు, పోలీస్ క్వార్టర్స్ వెనుక స్థలములు కొనబడును, అమ్మబడును. Contact Cell: 98664 82997, 91107 24678.

విశాఖపట్నంలో ఇండ్లు / స్థలాలు / Flats కొనాలన్నా / అమ్మాలన్నా, అద్దెకు ఇవ్వాలన్నా / తీసుకోవాలన్నా కన్‌స్ట్రక్షన్ & ఇంటీరియర్ వర్క్స్ కొరకు సంప్ర. @ Sunil ✆ 7993034455.

FLAT FOR SALE

కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి పాదపద్మముల చెంత తిరుపతిలో బస్టాండ్‌కి 8 1/2 కి॥మీ॥ దూరంలో అన్ని వసతులు కలిగిన ఫ్లాట్లు అమ్మకమునకు కలవు. మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర॥ 93939 32718, 70135 29951.

రాజమండ్రి, మోరంపూడి, సాయినగర్-2లో Veertulsi అపార్ట్‌మెంట్ నందు నార్త్/ఈస్ట్ ఫేసింగ్‌తో 1st & 2nd & 3rd ఫ్లోర్‌లో 3B/R 6 ఫ్లాట్స్ అమ్మకం. నో బ్రోకర్స్. ✆ 89192 21277.

తణుకు-నరేంద్ర థియేటర్ దగ్గర న్యూ విజయ మెస్ సందులో నిర్మాణంలో ఉన్న 2 బెడ్‌రూమ్ ఫ్లాట్ 100% వాస్తు తూర్పు, ఉత్తర, ఈశాన్యం ప్లాట్లు అమ్మకమునకు కలవు. ✆ 94405 23525.

ఏలూరు శాంతినగర్ 4, 7 వ రోడ్‌లో విజయశ్రీ అపార్ట్‌మెంట్ చైతన్య టెక్నో స్కూల్ ప్రక్కన ఫస్ట్ ఫ్లోర్ 2BHK, 3BHK గృహ ప్రవేశమునకు సిద్ధముగా అతి తక్కువ ధరల్లో అమ్మకమునకు కలవు. ✆ 98493 47829.

ఏలూరు తూర్పువీధిలో విజయశ్రీ అపార్ట్‌మెంట్స్ చైతన్య టెక్నో స్కూలు ప్రక్కన తూర్పు, ఉత్తర గుమ్మాలతో 2BHK గృహ ప్రవేశమునకు సిద్ధంగా అతి తక్కువ ధరల్లో అమ్మకము. ✆ 98493 47829.

ఏలూరు R.R.పేట కట్టా సుబ్బారావు వీధిలో సాయిచిట్టీ రెసిడెన్సీ నందు 2 BHK ఫ్లాట్ (2nd ఫ్లోర్) అన్ని వసతులతో కార్ పార్కింగ్‌తో అమ్మబడును. సంప్రదించగలరు. ✆ 98661 72035.

Eluru, విద్యానగర్, సాయిబాబా మందిరం ప్రక్కన గ్రీన్‌టైమ్ ప్రాజెక్ట్స్ నందు 2BHK Dlx ఫ్లాట్స్, కార్ పార్కింగ్, జనరేటర్, లిఫ్ట్ మరియు అన్ని సదుపాయాలతో అమ్మకమునకు గలవు. అన్ని వసతులతో Occupy చేయుటకు సిద్ధముగా గలవు. 100% లోన్ సౌకర్యం. Ph: 7306981954/ 9948247043/ 9391011234.

ఏలూరు పత్తేబాద హేలాపురి ఫార్ట్యూన్ అపార్టుమెంట్ నందు 3BHK ఫ్లాట్ (1531 Sft) అన్ని వసతులతో అమ్మబడును. సంప్రదించగలరు. ✆ 98660 62464, 95157 05088.

కొవ్వూరు -ఓల్డ్ విజయా బ్యాంక్ వీధిలో 2BHK (900 Sft) కారు పార్కింగ్‌తో సహా ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. ✆ 89196 19582.

వెంకటసాయి గ్రూప్ హౌస్: 2BHK ఫ్లాట్స్ రూ. 18 లక్షలు/రూ. 22 లక్షలు మాత్రమే. అన్ని తూర్పు ఫేసింగ్. గృహ ప్రవేశానికి సిద్ధంగా వున్నవి అమ్మకం. సంప్రదించగలరు. ఏలూరు. ✆ 97045 14186.

ఏలూరు తంగెళ్ళమూడి M.R.C. కాలనీ ఎదుట 100 చ॥అ॥ మెయిన్ రోడ్డును ఆనుకుని గ్రూప్ హౌస్‌లో తూర్పు ఫేసింగ్ 1078 Sft గల 2BHK ఫ్లాట్స్ అమ్మబడును. లిఫ్ట్, కార్ పార్కింగ్, 80% బ్యాంక్ లోన్ సౌకర్యంతో అమ్మబడును. సంప్ర: ✆ 98492 11141.

భీమవరం నరసయ్య అగ్రహారం నందు పడమర ఫేసింగ్ డబుల్ బెడ్‌రూం ఫ్లాట్ 1058 s/f అన్ని సదుపాయలతో అమ్మకమునకు కలదు. సంప్ర॥ 94909 10629.

HCL, L&T, IT పార్క్, గన్నవరం ఎయిర్‌పోర్ట్‌కు అతిదగ్గర్లో NH5 0.2 KM దూరంలో 432 ఫ్లాట్లుతో క్లబ్‌హౌస్, స్విమ్మింగ్‌పూల్, సూపర్ మార్కెట్, మొ॥ సౌకర్యాలతో గృహప్రవేశానికి సిద్ధమవుతున్న 2&3 BHK ఫ్లాట్లు లోన్ సౌకర్యంతో కలవు, ✆ 74161 61515.

ఏలూరు- విద్యానగర్ సాయిబాబా గుడి వద్ద అన్నపూర్ణ రెసిడెన్సీలో 3 BHK ఫ్లాట్స్‌లో POP, వాల్‌కేర్ మరెన్నో టాప్ క్లాస్ ఎమినిటీస్‌తో గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్నవి. ✆ 98495 49535.

ఏలూరు- విద్యానగర్ బొమ్మరిల్లు అపార్టుమెంటు 2nd ఫ్లోర్‌లో 2 బెడ్‌రూం ఫ్లాటు, గ్జేవియర్ నగర్ బాయ్స్ కాన్వెంట్ వెనుక 5 షాపులు (100 చ॥గ॥) ఫర్ సేల్. సంప్ర॥ 94907 45272.

ఏలూరు- శ్రీరామ్‌నగర్ 6వ రోడ్డులో 1050 sft 2 BHK ఫ్లాట్స్, ఫ్లైవుడ్, కబోర్డ్స్ POP వాల్‌కేర్ కంప్లీట్ బ్రాండెడ్ మెటీరియల్ ఇంకా మరెన్నో టాప్ క్లాస్ ఎమినిటీస్‌తో గృహప్రవేశానికి సిద్ధముగా వున్నవి కొద్ది ఫ్లాట్స్ మాత్రమే కలవు. ✆ 79891 05455.

ఏలూరు అశోక్‌నగర్ 3వ రోడ్ రాజ్యలక్ష్మి హెవెన్స్‌లో 2100 sft గల ఈస్ట్, నార్త్ ఫేస్ గల 3 BHK ఫ్లాటు అన్ని వసతులు గలది అమ్మకము. సెల్: 94401 88188, 95539 66666.

ఏలూరు- రామకృష్ణపురం మినీ బైపాస్ రోడ్ K.K. రాజు గ్రీన్ సిటీలో రక్షిత రెసిడెన్సీలో 3 BHK 1475 sft, అక్షయ ఎవెన్యూలో 2 BHK 1225 sft ఫ్లాట్స్ అమ్మకము. ✆ 94401 88188, 95539 66666.

ఏలూరు- చింతలపూడి మెయిన్‌రోడ్డు ఆనుకొని పుష్పలీలా నగర్‌లో ఆంధ్రాబ్యాంక్ వద్ద నిర్మాణంలో వున్న SLV ప్యారడైజ్ అపార్ట్‌మెంట్‌లో 2 & 3 BHK ఫ్లాట్స్ అమ్మకము. ✆ 94419 65187.

చ॥అ॥ 2800 లకే ఏలూరు నగర మధ్య గిలకల గేటు దాసరి వారి వీధిలో వెస్ట్ & ఈస్ట్ ఫేస్ డీలక్స్ ఫ్లాట్స్ రడీటు ఆక్యూపై కలవు. ✆ 99859 33866, 73869 36789.

HOUSE FOR SALE

648 SqYd (60ft X 97ft Approx) East Facing Old House For Sale In Sankarmatham Street, R.R.Pet, Eluru. Only For Serious Buyers. Brokers Excuse. Contact: 9491199810/ 9490178977 For Details.

3BHK pent house (2011). 2400 sq.ft., Satrampadu Main Road, East facing Contact: 8330900700

తాడేపల్లిగూడెం, సత్యవతినగర్, రాకెట్‌పార్క్ దగ్గర, 266 చ.గ.లో గల గ్రౌండ్ మరియు మొదటి అంతస్థుగల బిల్డింగ్ అమ్మకమునకు కలదు. సంప్ర: 084519 08877, 094919 68971.

ఏలూరు దక్షిణపు వీధిలో 191 చ॥గ॥లో దక్షిణం ఫేసింగ్ గల గ్రౌండ్ ఫ్లోర్+ఫస్ట్ ఫ్లోర్ అమ్మకమునకు కలదు. నోబ్రోకర్. సంప్ర॥ 91331 55916, 89850 45916.

ఏలూరు హనుమాన్‌నగర్ వాటర్ ట్యాంక్ ప్రక్కన 160 చ॥గ॥ స్థలం అందుగల బిల్డింగ్ అమ్మకం. నోబ్రోకర్స్. తూర్పు, దక్షిణం ఫేసింగ్ రోడ్డు 94410 41122, 96667 46707.

ఏలూరు లక్ష్మీవారపుపేటలో ప్రశాంత కుమారి హాస్పిటల్ ప్రక్కన 288 చ॥గ॥లో అన్ని వసతులు గల 3 స్టేర్ బిల్డింగ్ అమ్మకమునకు కలదు. ✆ 83674 11411, 93919 57040.

తాడేపల్లిగూడెం బస్టాండ్ దగ్గరలో గాయత్రి గుడి దగ్గర వీకర్స్ కాలనీలో తూర్పు, ఉత్తరం రోడ్డు ఈశాన్యంలో 120 చ॥గ॥లో గల ఇల్లు అమ్మబడును. నో బ్రోకర్స్. ✆ 88860 12745.

భీమవరం బేతనిపేటలో అన్ని సౌకర్యాలతో 180 చ.గలో ఉత్తరము & దక్షిణపు ద్వారాలు గల రెండు అంతస్తుల బిల్డింగ్ (రెండు కార్లు పార్కింగ్) అమ్మబడును. ✆ 88973 12363.

భీమవరం గునుపూడి రైల్వే జంక్షన్ రోడ్‌లో తూర్పు ఫేసింగ్ కలిగిన బిల్డింగ్ ఫస్ట్‌ఫ్లోర్ మరియు అన్ని సదుపాయలతో అమ్మకమునకు కలదు. సంప్ర: 90329 10221.

ప॥గో॥జిల్లా దేవరపల్లి గ్రామంలో వ్యాపారానికి అనుకూలమైన 253 గ॥ West Facing గల పెంకుటిళ్ళు అమ్మబడును. 94945 45577.

ఏలూరు, చాటపర్రు రోడ్ గుడ్ షెపర్డ్ స్కూల్ దగ్గర లూనాని వెంచర్‌లో 150 గ॥లలో రెండు న్యూ బిల్డింగ్స్ అమ్మకమునకు కలవు. ✆ 97015 55575.

తణుకు- కొమరవరం పంచాయితీలో 178 చ॥గ॥లలో వున్న తూర్పుఫేసింగ్ ఇండివిడ్యువల్ బిల్డింగ్ అమ్మకం. కాంటాక్ట్: 98493 23297, 73826 78679.

ఏలూరు తూర్పువీధిలో మోరంపూడి సత్యనారాయణ కళ్యాణ మండపం ప్రక్కన తూ॥ఫే॥ గల డాబా ఇల్లు అమ్మబడును. ✆ 92916 47786.

భీమవరం ఉండి రోడ్డులో 8 సెంట్లు ఖాళీస్థలం మరియు 18వ వార్డులో రెండు పోర్షన్ల బిల్డింగ్ అమ్మకం. సంప్ర॥ 94903 47086.

తాడేపల్లిగూడెం సుబ్బారావుపేట బత్తులవారి వీధిలో 350 చ॥గ॥ స్థలంలో నార్త్ ఫేసింగ్ రోడ్‌గల సెల్లార్ బిల్డింగ్ అమ్మకం. 94410 60462, 08821 - 226277.

LAND FOR SALE

అన్నిరకాల ల్యాండ్స్ & ప్రోపర్టీస్ అవసరాలకు ఒకే కన్సల్టెన్సీ వేదిక. (Lands upto 100's in Acres, Properties upto 100's in Crores) A.P. & Hyd. @ 9063399660/1.

నిడదవోలు మండలం పురుసోత్తపల్లి విలేజ్‌లో 2.3 Acres వ్యవసాయ భూమి పుంత రోడ్డు ఆనుకొని వాటర్ బోర్ & బెల్లం తయారీ షెడ్ అమ్మకానికి కలదు. ✆ 7702321114

ద్వారకాతిరుమల మండలం దొరసానిపాడు గ్రామములో 5 ఎకరముల పామాయిల్ తోట బోరుతో అమ్మకానికి కలదు. సంప్రదించండి. ✆ 83338 06524.

పెదవేగి మండలం రాయన్నపాలెం మెయిన్‌రోడ్డు దగ్గరలో బోరు వసతితో 1 ఎకరం నిమ్మతోట వ్యవసాయానికి, ఇళ్ళ స్థలాలకు అనువైనది అమ్మకమునకు కలదు. 99591 62516.

ఎకరం పొలం ఇళ్ళ స్థలాలకు అనువైనది అమ్మకం. ఏలూరు, కొత్తూరు జూట్ దగ్గర గణేష్‌నగర్‌ను ఆనుకుని, సంప్రదించగలరు. ✆ 94908 26518.

PLOT FOR SALE

Rajahmundry 288Sq.Yds S/F Plot clear title on Danavaipeta Main Road in between Shops Twills & Arrow. Near to Commercial Tax Office (Jetty Towers). Direct Parties only. No Brokers ✆ 7989342550.

Sri Ramapuram Karanamgari Street, Bhimavaram, 159 sqyd, W/F Open plot for sale.✆ 9866473843, 8500570450, 7981668935.

"Vizag": VUDA Plots & 2 BHK @ Anandapuram - R. Talavalasa in GVMC Limits with full Development. Ready to Construct House. ✆ 9866844433.

పశ్చిమ గోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం, 2వ ఫ్లైఓవర్ దగ్గరలో, RTO ఆఫీసురోడ్డు, కడకట్ల, 211 చ॥గ॥ ప్లాటు రెడీ ఫర్ బిల్డ్ ప్లాటు అమ్మకానికి కలదు. సెల్: 8712833393, 9866294888.

తాడేపల్లిగూడెంలో విజయటాకీసు కమర్షియల్ స్థలం సుమారు 2000 చ॥గ॥ E/F 100' రోడ్డు ఫేసింగ్‌తో అమ్మకమునకు కలదు. 9885438399.

RJY GSL మెడికల్ కాలేజ్‌కి ఎదురుగాను నన్నయ్య యూనివర్శిటీ ప్రక్కన DTCP స్థలములు అమ్మకం. Cont: 94937 48127.

శంషాబాద్, షాద్‌నగర్, కొత్తూర్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, జడ్చర్ల, మహబూబ్‌నగర్ ప్రాంతాల్లో Open Lands, Plots అమ్మబడును/ కొనబడును. ✆ 9848589182/ 9392303122

ఏలూరు సత్రంపాడు SBI కాలనీ ఆనుకుని తూ॥ద॥ఫే (30, 40 ft రోడ్) DTCP అప్రూవ్డ్ 498 చ॥గ॥ స్థలం (E/W-55 N/S-82) ఏకంగా/విడిగా అమ్మకం. ✆ 92465 32124.

ఏలూరు దొండపాడు సాయిబాబా గుడి దగ్గర 5 బిల్డింగ్స్ సిమెంట్ రోడ్డులో 210 చ॥గ॥ 37.6 X 50 నార్త్, వెస్ట్ ఫేస్ కార్నర్ స్థలము అమ్మకము. ✆ 94416 11483. నోబ్రోకర్స్.

భీమవరానికి 6KM పెన్నాడ మెయిన్ రోడ్డు దగ్గరలో 202 చ॥గ॥ DTCP లేఅవుట్ తూ॥ఫే॥ ప్లాట్ నెం. 29 అమ్మబడును. Cont: 93986 82475.

హైదరాబాద్ హయత్‌నగర్ (మండలం) పెద్దఅంబర్‌పేట, కోహెడ, పసుమాముల జనచైతన్య, తొర్రూర్, మునగనూరులలో ప్లాట్లు అమ్మాలన్నా/ కొనాలన్నా ✆ 9848775981, 9391775981.

హైదరాబాద్ పెద్దఅంబర్‌పేట్, హయత్‌నగర్, కొహెడ, జనచైతన్య, శ్రీమిత్ర, అ॥మెట్, బాటసింగారం, తుర్కయాంజాల్, శంషాబాద్‌లో ప్లాట్లు కొనబడును. ★ రవి 9347454990/ 9849454990

వేల్పూరు తణుకు మండలం కామధేనునగర్ అప్రూవ్డ్ లేఅవుట్‌లో 4 ప్లాట్లు తూర్పు, పడమర ఫేస్ 183, 166 చ॥గ॥ అమ్మకమునకు కలవు. ✆ 97018 56245.

రాజమహేంద్రవరంలో అల్లూరిమా ఇన్‌ఫ్రా వారి నూతన DTCP వెంచర్ నేషనల్ హైవేకు దగ్గరలో GIET, నన్నయ యూనివర్శిటీకి ఆనుకుని Open Plots, 90% బ్యాంక్‌లోన్, దివాన్‌చెరువు నేషనల్ హైవేకు దగ్గరలో DTCP హౌసింగ్ ప్రాజెక్ట్‌లో అన్ని వసతులతో Independent & Duplex ఇల్లు (IT Returns లేకపోయినా Loan), ఫ్రీ విజిట్. సెల్: 84639 95599.

తాడేపల్లిగూడెం RTC డిపోవెనుక FCI కాలనీ Rd No-6 వద్ద లేఅవుటైన 300 చ॥గ॥ E/F (2) ప్లాట్స్ అమ్మకము. Flats, Complex కి అనువైంది. ✆ 8179727899.

కాల్దరి-వేలివెన్ను మెయిన్‌రోడ్‌కి చేర్చి రైల్వే స్టేషన్ దగ్గరగా DTCP లేఅవుట్, కాంక్రీట్ డ్రైనేజ్‌తో శశి-అన్నపూర్ణ స్కూల్ దగ్గరలో వున్న సైట్స్ అమ్మబడును. ✆ 99661 31433.

7 లక్షలు కలది 6.10 లక్షలు మాత్రమే. అమరావతి కొత్త రైల్వే లైన్‌కు 2 KM, ఔటర్‌కి 100 మీ, ఐకాన్ బ్రిడ్జికి 2 KMలో సొంత ఇంటి స్థలం. (నో బ్రోకర్స్). ✆ 95507 63551.

గ॥ 4,900/-కే పూర్తి డెవలప్‌మెంట్స్‌తో ఏలూరు సమీపంలో విమానాల తయారీ ఇండస్ట్రీ దగ్గర 60 ఎ॥ DTCP వెంచర్‌లో 70% బ్యాంక్‌లోన్స్‌తో 20-30 అ॥ ఎత్తుగల టేకు చెట్లతో ప్లాట్లు అమ్మకం. ✆ 99081 66858.

మంగళగిరి – హాయ్‌ల్యాండ్ & ఎలక్ట్రానిక్స్ సిటీకి 1 KM, NRI & Int. స్టేడియంకు 5 KM, రాజధానికి 2 KMలలో 70% లోన్‌తో CRDA Plots. ✆ 93948 92988, 88856 63889

BVRM Bypass బ్రిడ్జి ప్రక్కన 15 Cents అమ్మకమునకు కలదు. (3rd Bit, Canal Road) Cent 5 Lakhs. Ph: 89191 31607.

నిడదవోలు రైల్వేస్టేషన్ దగ్గరలో 168 చ.గ. స్థలం అమ్మబడును. ఫోన్: 7382988728

ఏలూరు, తూర్పు వీధి, విజయలక్ష్మి టాకీసు ప్రక్క సందులో ఈశాన్యం బ్లాకు 184 చ॥గ॥ల స్థలం అమ్మకానికి కలదు. Cell: 98490 90667, 84999 65977.

రాజమండ్రినందు 2 వెంచర్లు ముగించుకుని 3వ వెంచర్లో అడుగుపెడుతున్న శుభసందర్భంగా రాజమండ్రికి అతి చేరువులో రామ్‌రాజ్ డ్రీమ్‌సిటీ ఫేస్-2 DTCP లేఅవుట్‌నందు అతి తక్కువ ధరలో విలాసవంతంగా ఇంటిని నిర్మించుటకు 183 గజములలో స్థలంను సొంతం చేసుకోండి. 18-1-2018 లోపు రిజిస్ట్రేషన్ చేసుకునేవారికి రిజిస్ట్రేషన్ ఛార్జీలు ఉచితం. 90% బ్యాంక్‌లోన్ వెంటనే సంప్ర: ✆ 91541 59555, 96032 57555.

రామ్‌రైజ్ – డ్రీమ్ సిటీ ఫేస్-2 రాజమండ్రికి అతి చేరువలో DTCP అప్రూవల్ లేఅవుట్‌నందు మీకు అనుకూలమైన రీతిలో అనుకూలమైన ధరతో 183 గ॥ల స్థలంను సొంతం చేసుకోండి. ఈ క్రిస్మస్, నూతన సంవత్సర మరియు సంక్రాంతి సందర్భంగా ప్లాట్ బుక్ చేసుకొని 18-1-2018 లోపు రిజిస్ట్రేషన్ చేయించుకొనే వారికి రిజిస్ట్రేషన్ ఛార్జీలు ఉచితం. 90% బ్యాంక్ లోన్ వెంటనే సంప్ర: ✆ 95025 43869, 95023 75199.

Eluru, సత్రంపాడు, టెలికాంనగర్ దగ్గరలో అపార్టుమెంట్ సముదాయము మరియు గ్రూప్ హౌసింగ్ నిర్మాణమునకు అనుకూలంగా 3309 చ॥గ॥ స్థలము అమ్మకము లేదా డెవలప్‌మెంట్‌నకు కలదు. Ph: 7306981954/ 9948247043/ 9391011234.

నూతన రాజధాని అమరావతిలో అతి తక్కువ ధరలలో CRDA అప్రూవ్డ్ మరియు ఇతర ప్లాట్స్ స్పాట్ రిజిస్ట్రేషన్‌తో కలవు. ✆ 91606 04648.

T.P.గూడెం రైల్వేస్టేషన్‌కు, RTC కాంప్లెక్స్‌కు, మెయిన్‌రోడ్ దగ్గరలో LIC ఆఫీస్ వెనుక DTCP LP No.18/2005/R, ప్లాట్ నెం. 8, W/F, 112 చ॥గ॥ అమ్మకానికి కలదు. (డైరెక్ట్ పార్టీస్). Cont: 90329 81229.

హైద్రాబాద్ హయత్‌నగర్ కొహెడ తుర్కాన్‌పేట మునుగనూరు, కుంట్లూరు, పసుమాముల, తారమతిపేట, గౌరెల్లి, అ॥మెట్ పెద్ద అంబర్‌పేటల్లో ప్లాట్లు కొనబడును. ✆ 9396248619

రాజమండ్రి, హుకుంపేట, వెంకటగిరి మొదటి వీధి నందు స్థలము 278 చ॥గ॥ నార్త్ ఫేసింగ్ అమ్మకమునకు కలదు. కాంటాక్ట్: 94411 12655.

వైజాగ్‌లో నెం. 1 భూమాతవారి అమరావతి గ్రీన్‌సిటీ, ఎమ్లార్డ్ సిటి, శ్రీచక్ర, హైవేకి దగ్గరలో అన్ని సదుపాయాలతో L.P. No's తో 80% లోన్స్‌తో కలవు. ✆ 9000528729.

పాలకొల్లు హౌసింగ్ బోర్డ్‌లో తూర్పు ఫేసింగ్ 286 చ॥గ॥లు, 200 చ॥గ॥ల సైట్లు అమ్మకమునకు కలవు. ✆ 93989 69889.

తణుకు-ఉండ్రాజవరం వృద్ధాశ్రమం ప్రక్కన 227 చ॥గ॥ తూర్పు ఫేసింగ్ స్థలం అమ్మకం. సెల్: 94416 94503.

మార్టేరు-జగన్నాధపురం చెక్‌పోస్టు దగ్గరలో మెయిన్‌రోడ్డుకి 200 అ॥ల లోపలకి ఈస్ట్ ఫేసింగ్ & 15 అ॥ దారి కల్గిన 10 సెంట్లు స్థలం అమ్మకం. సెల్: 96767 51971.

చింతలపూడిలో అయ్యప్ప గుడి ఎదురుగా ఆయిల్‌మిల్ ప్రక్క రోడ్డులో తూ.ప 50 అ॥ ఉత్తరం 76 దక్షిణం 74 అ॥ కొలతలతో 416 చ॥గ॥ స్థలం అమ్మకమునకు కలదు. ✆ 94416 98486.

ఏలూరు ద్వారకానగర్ నందు (BD కాలనీ) 285 గ॥ (45X59) పడమర ఏలూరు పుష్పలీలానగర్ నందు 230 గ॥ (35X60) తూర్పు అమ్మకమునకు కలదు 9866183821, 8897867889

దిర్సుమర్రు గ్రామంలో రాజుల ఏరియాలో గ్రామకంఠం 2 రోడ్లు ఫేసింగ్ 40 సెం॥లో D.No. కలిగిన స్థలం అమ్మకం కలదు. Cont: 94410 95328, 79813 62225.

పేరుపాలెం బీచ్ రోడ్డుకు చేర్చి 75 సెం॥లు తూర్పు రోడ్డు ఫేసింగ్ విడిగా కాని మొత్తంగా కాని అమ్మకంనకు కలదు. Cont: 94410 95328, 79813 62225.

నిడదవోలు పాటిమీద సిద్ధార్థ పిల్లల ఆసుపత్రి వెనుక 240 చ॥గ॥ (60'X40') స్థలం అమ్మకమునకు కలదు. ✆ 92480 59306, 92461 59306.

తణుకు- కొమరవరం పంచాయితీ DTCP లేఅవుట్‌లో ప॥ఫే॥ 414 చ॥గ॥ స్థలం విడిగా/ ఏక మొత్తంగా గాని అమ్మకంనకు కలదు. (నో బ్రోకర్స్) కాంటాక్ట్ సెల్: 99590 75999.

తణుకు రైల్వేస్టేషన్ దగ్గరలో ఇళ్ళ స్థలాలు ప॥ఫే॥ 220, 210 ద॥ఫే॥ 220, 210 తూ॥ఫే॥ 280 ఉ॥ఫే॥ 220 చ॥గ॥లు స్పాట్ రిజిస్ట్రేషన్ తక్కువ ధరకు. సెల్: 99496 36266.

తణుకు– K సావరం గమిని టెక్స్‌టైల్ దగ్గర అయ్యప్ప నగర్‌లో సుమారు 475 చ॥గ॥లలో వున్న పడమర ఫేసింగ్ బిల్డింగ్ అమ్మకంనకు కలదు. ✆ 94401 81617.

తాడేపల్లిగూడెం – బాదంపూడి సుందరమ్మ పౌల్ట్రీఫారమ్ వద్ద 25 సెంట్లు ఇండస్ట్రీయల్‌కు ఉపయోగపడు స్థలము అమ్మకం. సంప్ర॥ 89786 49924, 98498 43077.

ఏలూరు-విద్యానగర్‌లో లూథనర్ చర్చి వద్ద నార్త్ ఫేస్‌గల 600 చ॥గ॥ మరియు సత్రంపాడు ఏనుగులపుంతకు 2వ బిట్ నార్త్ ఫేస్ గల 370 చ॥గ॥ స్థలం అమ్మబడును. 93900 69296.

ఏలూరు-వట్లూరు పంచాయితీలో గల మినీబైపాస్ రోడ్‌కు దగ్గరలోగల రాజీవ్ నగర్‌లోని ప్లాట్లు మరియు సత్రంపాడు పంచాయితీ, గవరవరం పంచాయితీలో గల ప్లాట్లు కొనబడును. అమ్మబడును. 93900 69296.

ఏలూరు శాంతినగర్‌లో, బాలకృష్ణ నగర్‌లో ఈస్ట్ ఫేసింగ్ 260 చ॥గ॥ స్థలం అమ్మకమునకు కలదు. నో బ్రోకర్స్, సం॥ 90633 77737, 88979 24449.

మొగల్తూరు గ్రామంలో బైపాస్ రోడ్డుకు 100 మీ॥ దూరంలో సిమెంటు రోడ్‌కు ఆనుకొని 26 సెంట్లు ఇండ్లస్థలము అమ్మబడును. ✆ 98663 92968, 098672 21525.

SHOP FOR SALE


తణుకు– బైపాస్ రోడ్‌లో సాయి అంబికా టవర్స్‌లో 21.5X29 చ॥అ॥ షాపు అమ్మబడును. Cont: 98491 51087, 93914 39117.

PROPERTY FOR SALE

వీరవసరం గ్రామం మెయిన్‌రోడ్డు (జాతీయ రహదారి - 214) లో గల 240 చ॥గ॥ (5 సెంటులు) షాపులు మరియు ఇళ్ళతో అమ్మకమునకు గలదు. ఫోన్: 9866140630.

LEASE/SALE

ప॥గో॥ జిల్లా, గౌరీపట్నం, ఆరాలమ్మ క్వారీలో రన్నింగ్‌లో ఉన్న 40 ఎకరాల క్వారీ భూమి లీజుకు లేదా అమ్మకమునకు కలదు. ✆ 94405 97308, 97015 55838.



2B/R Indv. House F/F & G/F E/ Facing MR Nagar, Sivasankar Hospital Road lane Bhimavaram Town for Rent. ✆ 98491 78872.

ఇల్లు అద్దెకు: ఏలూరు పత్తేబాద శాంతినగర్ తూ. ఫేస్ Ist & III ఫ్లోర్ 2BHK, 1BHK పోర్షన్స్ సింగిల్ రూమ్ 24 గం॥ నీరు. కారు పార్కింగ్. అల్మరాలు. Ph: 94919 75461.

ఏలూరు- సత్రంపాడు -సిద్ధార్ధ కాలేజ్ ఎదురు రోడ్ వినాయకుని గుడి ప్రక్కన గ్రౌండ్ ఫ్లోర్ 2nd ఫ్లోర్ 2 బెడ్‌రూమ్ హౌస్ (14X15) కబోర్డ్స్‌తో అద్దెకు. ✆ 80087 47222.

కొవ్వూరు సత్యవతినగర్ సూర్యా ఎన్‌క్లేవ్ అపార్టుమెంటు నందు 2BHK ఫ్లాట్ అద్దెకు కలదు. రడీటు ఆక్యూపే . Contact: 99082 98396.

ఏలూరు గన్‌బజారులో ఇండివిడ్యువల్ బిల్డింగ్ 3 బెడ్‌రూమ్స్, హాలు, కిచెన్, విండో ఏ.సి., గ్లీజర్, 7 సీలింగ్ ఫ్యాన్లతో అద్దెకు కలదు. సం॥ నూరుద్దీన్, ✆ 99120 17812.

COMMERCIAL

తణుకు–సొసైటీ రోడ్ దేవి ఎన్‌క్లేవ్ 2nd ఫ్లోర్‌లో కమర్షియల్ షాపులు (10X20)-4 (నెలకు 10 వేలు అద్దె వస్తుంది) అమ్మకంనకు కలవు. ✆ 98495 79789.

ఏలూరు మెయిన్‌బజార్‌లో రోడ్ ఫేస్ 42 అడుగులతో G+3 బిల్డింగ్ మాల్స్, షోరూంలకు అద్దె/లీజ్‌కు కలదు. Cont: 74166 67816.

ఏలూరు – పవరుపేట – కరూర్‌వైశ్య బ్యాంక్ రోడ్‌లో గ్రౌండ్ & 1st ఫ్లోర్ బ్యాంక్స్, వ్యాపార సంస్థలకు అద్దెకు కలవు. సెల్: 93983 12369.

తణుకు ఏరియా తేతలి సమీపంలో 1400 sft గల బిల్డింగ్ ఇండస్ట్రీలకు డెలివరి పాయింటుకు అనుకూలంగా ఉండును. మరియు సిమెంట్ బ్రిక్ ఇండస్ట్రీలకు పనికి వచ్చు 2 ఎకరముల స్థలం కలదు. కాంటాక్ట్: 95732 38313.

ఏలూరు ఫైర్‌స్టేషన్ సెంటర్ టూటౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఫుడ్‌వేవ్స్ రెస్టారెంట్ పైన 2nd ఫ్లోర్ 1700 Sft గల హాలు, లిఫ్ట్, పార్కింగ్ సౌకర్యంతో అద్దెకు కలదు. ✆ 99485 44444, 98482 55455.


ఏలూరు సత్రంపాడు పెట్రోల్‌బంక్ ప్రక్కన 1700 చ॥అ॥ బిల్డింగ్ లాస్య కార్ యాక్సరీస్ పైన బ్యాంకులకు, జిమ్‌లకు, ఇంటర్‌నెట్, ట్యూషన్ సెంటర్లకు, బట్టల షాపులకు అద్దెకు ఇవ్వబడును. ✆ 98669 27666, 96661 79378.

ఏలూరు కోర్టు సెంటరు, మంచి వ్యాపార సముదాయము నందు గల షాపు అద్దెకు కలదు. వెంటనే సంప్రదించండి. సెల్: 96524 23890.

ఏలూరు తంగెళ్ళమూడి M.R.C. కాలనీ ఎదుట 100 అ.ల. మెయిన్ రోడ్డుని ఆనుకుని 1st, 2nd ఫ్లోర్స్‌లో తూర్పు ఫేసింగ్ గల 1150 Sft కమర్షియల్ స్పేస్ ఆఫీసులకు అనువైనది లిఫ్ట్ సౌకర్యంతో అద్దెకు కలదు. ✆ 98492 11141.



సిమెంట్ స్థంభాలు, టెర్రస్‌లు, నాపరాయి 5 వేల అడుగులు, ఐరన్ పైపులు అమ్మబడును. ✆ 98493 33017, 93984 97002.



Wanted Senior Medical Rep. Tanuku HQ on Commission Base 27% maxiglowhealthcare@gmail.com ✆ 9490330009

Arogya Mitra Foundation require (1) Office Incharge (M/F) Graduate Prefered to Rtd./VRS. Govt. Empls: 17K (2) Office Asst. (F) Graduate & System knowl. S: 12K (3) Reception (F) Inter, S: 9K (4) Personal Secretary (M/F) Degree & System knowl, willing to Travel to AP for all Dist. S: 18K Age: 22 to 35 Yrs. Send CV hrarogyamitra@gmail.com ✆ 9493864099.

Srinivasa Farms Private Limited Requires Micro Biologist to work in Anaparthi, Tanuku and Visakhapatanm. Candidates must be Graduate/Post Graduate with Specialization in Micro Biology in the age group of 25 to 35 years and having 1 or 2 years experience. Fresh candidates may also attend for the Interview. Interested candidates may please contact: ✆ 95151 50267 and send the resume to the email: hrvijayawada@shgroup.in

FREE LANCERS For Leading Insurance Company MLM Leaders, Chit Agents, Sahara/ Agri Leaders, Tax Consultants, Business Leaders. ✆ 99599 23777.

Medical Representatives for PCD Pharma Company. Qly: Degree, Male/ Female. Areas: Eluru, Bhimavaram, Tanuku. Cell: 96184 04808.

Process Executives (Night Shift) Fresher/Experience. Age: 18-35 Yrs. Good Communication Skills. Q: Any Graduate/ Any Specialization. Salary as Per Industry Standards, Join Invensis for an exciting Career growth. #36-28-9, Beside Saibaba Temple, salumuri vari st, Innespeta, Rajahmundry. ✆ 93913 19621, 0883 2446584. www.invensis.net

Req Sales Exec Poultry based in Krishna, Tanuku, Anaparti, Vizag. S. 12000, Q. Degree (B.Sc). Glyco Pharma Pvt Ltd, Gnt. ✆ 91333 31167.

Wanted Teacher to Teach 1-5 Class all Subjects. for 6-10th Class. Hindi, Biology, Maths, Sasi Merit School. BVRM-2. ✆ 98661 11699.

Part-time Maths Teacher with E.M. Background to Teach 5th, 6th and 7th Classes in a Reputed School in Eluru. 94407 11899.

అను పబ్లిక్ స్కూల్ - దువ్వ (తణుకు)లో పనిచేయుటకు సోషల్ & సైన్స్ బోధించుటకు అనుభవజ్ఞులైన ప్రైమరీ టీచర్స్ కావలెను. ✆ 08819-285855, 93932 85855.

MORE CLASSIFIEDS 11

జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు దశలవారీగా ఆధునిక సాంకేతిక హంగులు సంతరించుకుంటున్నాయి. రూసా (రాష్ట్రీయ ఉచ్చతార్ శిక్షాభియాన్) నిధులు మంజూరు చేయడంతో వీటికి మహర్దశ పట్టింది. తొలిదశలో జిల్లాలోని చింతలపూడి, తాడేపల్లిగూడెం, తణుకు, పాలకొల్లు, నిడదవోలు కళాశాలలకు ఒక్కొక్క దానికి రూ.2 కోట్లు మంజూరు చేశారు. వీటిలో కొంత మొత్తం ఆయా కళాశాలలకు నేరుగా విడుదల చేశారు. మిగిలిన నిధులతో ఉన్నత విద్యా కమిషనరేట్ ద్వారా కళాశాలలకు అవసరమైన సాంకేతిక పరికరాలు సమకూర్చింది.



'రూసా' వచ్చింది.. సొబగులు తెచ్చింది..

ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ఆధునిక బోధన

న్యూస్‌టుడే - చింతలపూడి

ఉన్నత విద్యా కమిషనరేట్ సమకూర్చిన వాటిలో రూ.5 లక్షలు విలువగల ప్రొజెక్టర్లు కూడా ఉన్నాయి. దీంతో అంతర్జాలంతో అనుసంధానమై రాష్ట్రంలోని ఏ విశ్వవిద్యాలయం, ఏ కళాశాలలో చెప్పే పాఠ్యాంశాలనైనా నేరుగా వినే సౌలభ్యం జిల్లా విద్యార్థులకు కలిగింది. దీంతో ఆయా కళాశాలల్లో ఏకకాలంలో 40 మంది కూర్చుని వీక్షించే విధంగా డిజిటల్ తరగతి గదులను ఏర్పాటు చేశారు. కమిషనరేట్ నుంచి జరిగే వీడియో సమావేశాలకు అధ్యాపకులు గతంలో ఏలూరు కలెక్టరేట్‌కు వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు ఆ అవసరం లేకుండా ఇక్కడ నుంచే నేరుగా సమావేశాల్లో పాల్గొనవచ్చు.



డిజిటల్ తరగతి గదిలో పాఠాలు వింటున్న విద్యార్థులు

సౌరశక్తి వినియోగం..

రూసా నిధులు వచ్చిన అయిదు కళాశాలల్లోనూ సౌర విద్యుత్తు వ్యవస్థలను ఏర్పాటు చేశారు. ఇందుకోసం ఒక్కో యూనిట్‌కు రూ. 10 లక్షల వెచ్చించారు. ప్రతి కళాశాలలో పది కిలోవాట్ల సామర్థ్యంతో వీటిని అమర్చారు. దీంతో కళాశాల అవసరాలకు వినియోగించుకోగా మిగిలిన విద్యుత్తును విద్యుత్తుశాఖకు విక్రయించుకొనే వెసులుబాటు ఉంది. బయోమెట్రిక్ హాజరు విధానం కూడా ఆయా కళాశాలలో అమల్లోకి తెచ్చారు. కళాశాలలో వైఫై సౌకర్యం సమకూర్చారు. వీటితోపాటు అదనంగా మూడు డిజిటల్ ప్రయోగశాలలు ఏర్పాటుకు అవసరమైన కంప్యూటర్లు ఆయా కళాశాలలకు చేరాయి.

నేరుగా నిపుణులతో...



సాధారణ తరగతి గదిలో వినే దానికన్నా వర్చువల్ ల్యాబ్‌లో చూసి నేర్చుకోవటం బాగుంది. పాఠ్యాంశాలు బాగా అర్థం అవుతున్నాయి. మాకు వచ్చే అనుమానాలను నేరుగా నిపుణులను అడిగి నివృత్తి చేసుకుంటున్నాం. ఇతర కళాశాలల్లో ఉన్న విద్యార్థులతో మా అనుభవాలను పంచుకోగలుగుతున్నాం.

- పి.సాత్విక, విద్యార్థి, ప్రథమ బీఎస్సీ.

కళాశాలలకు కొత్త రూపు...

రూసా నిధులతో కళాశాలల రూపు మారిపోతుంది. మేము బాగా సద్వినియోగం చేసుకుంటున్నాం. రూ.70 లక్షలతో అదనపు తరగతి గదులు కూడా నిర్మిస్తున్నాం. వీటి నిర్మాణ బాధ్యతలను గుత్తేదారులకు అప్పగించాం. మరో రూ.70 లక్షలతో పాత కట్టడాలను అభివృద్ధి పరుస్తాం. ఆవరణలో బోరు వేసి మోటారు అమర్చాం. ఒకవైపు ప్రహరీ లేనందున ఈ నిధులతోనే నిర్మించనున్నాం. **- సీహెచ్. ఉదయశంకరం, ప్రిన్సిపల్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, చింతలపూడి.**



పశ్చిమలో సంక్రాంతి పండుగ ముందే వచ్చిందా అన్నట్లు పల్లెలు సందడిగా కనిపిస్తున్నాయి. ప్రభుత్వం 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమంలో కొత్తగా క్రీడలను చేర్చారు. దీంతో ఆట, పాటలు, సాంస్కృతిక ప్రదర్శనలు, గ్రామసభలతో కళకళలాడుతున్నాయి. విద్యార్థులు కాస్త ఆట విడుపుగా భావిస్తున్నారు. జన్మభూమి సభల పుణ్యమాని నిత్యం పాఠశాలలు, కళాశాలల్లో క్రీడలు నిర్వహిస్తున్నారు. రంగోలి, నృత్యాలు, ఖోఖో ఆటలతో బాలికలకు ఒక్కసారిగా రెక్కలు వచ్చాయన్న ఆనందం కలుగుతుంది. వాలీబాల్, కబడ్డి, క్రికెట్, బాస్కెట్‌బాల్, పరుగు పోటీలతో కుర్రోళ్లు కూడా దంచేస్తున్నారు.

ముందే వచ్చిన పండుగ

జన్మభూమితో ఆట విడుపు

పల్లెల్లో సందడే సందడి

న్యూస్‌టుడే - ఆచంట

జన్మభూమి కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న క్రీడల్లో యువత, మహిళలు, విద్యార్థుల్లో పోటీతత్వం నింపే విధంగా బహుమతులు అందజేసేందుకు దాతలూ ఉత్సాహంగా ముందుకు వస్తున్నారు. ఈ నెల 2న కార్యక్రమం ప్రారంభంగా కాగా ఇప్పటి వరకు జిల్లాలో 5,647 పోటీలను నిర్వహించారు. వీరిలో విజేతలకు దాతలు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, పలు వ్యాపార సంస్థలు బహుమతులను అందజేశాయి.



ముగ్గుల పోటీలు (దాచినచిత్రం)

అవగాహన.. కార్యక్రమాలు

క్రీడలతోపాటు, పలు అంశాల్లో ప్రజలను చైతన్యపరిచే కార్యక్రమాలను విద్యార్థులు, ఉపాధ్యాయులు చేపడుతున్నారు. పారిశుద్ధ్యం, వ్యక్తిగత మరుగుదొడ్లు, బహిరంగ మలవిసర్జన, ఆరోగ్య సూత్రాలు, అక్షరాస్యత తదితర అంశాలపై ప్రదర్శనలు, నాటికలను సైతం నిర్వహిస్తున్నారు. మరో పక్క స్వచ్ఛభారత్ కార్యక్రమాలను చేపడుతున్నారు. మొత్తం మీద జిల్లాలో ఒక్కసారిగా కొత్త జోష్ వచ్చింది.



5,647	ఇప్పటి వరకు నిర్వహించిన ఆటలు పోటీలు
87,515	పాల్గొన్నవారి సంఖ్య
1,126	సాంస్కృతిక కార్యక్రమాలు
5,899	మొత్తం విజేతలు
707	నృత్యకార్యక్రమాలు
701	పాటల పోటీలు
412	ముగ్గుల పోటీల సంఖ్య
419	చిత్రలేఖనం పోటీలు



తాపసులు, జ్ఞానులు, కర్మిష్టులు కంటే యోగి గొప్పవాడు.. కావున యోగిగా మారు.. అని అర్జునుడికి శ్రీకృష్ణుడు గీతోపదేశంలో చెప్పిన మాటలివి. అంటే యోగ గొప్పతనం త్రేతా యుగంలోనే చెప్పారు.

యోగమున్నచోట రోగముండదు.. యోగమున్నచోట మానసిక మలినముండదు. అందుకే సుమారు 8 దశాబ్దాల వయస్సు ఉన్నా పూర్తి ఆరోగ్యం ఆయన సొంతం. నేటికీ నదీ స్నానం, శివలింగార్చన, ఆపై యోగా, ధ్యానంతో పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు కొవ్వూరుకు చెందిన దండు సత్యనారాయణరాజు.



రాజ 'యోగ'ం


- అంతర్జాతీయ స్థాయి గుర్తింపు
- 80 ఏళ్ల వయసులోనూ వెనక్కి తగ్గని సత్యనారాయణరాజు

కొవ్వూరు గ్రామీణ, న్యూస్‌టుడే

ఏ పనిలోనైనా చేయాలనే తపన.. అకుంఠిత కార్యదీక్ష ఉంటే ఆ పనిలో ఉత్తమ ఫలితాలు సాధించటం సాధ్యమే. అందుకు చక్కని నిదర్శనంగా దండు సత్యనారాయణ రాజును చెప్పవచ్చు. చిన్నతనం నుంచి తాను యోగాలో ఆరితేరిన వ్యక్తి కాదు. యుక్త వయసు దాటిన తర్వాతనే రాజు యోగా వైపు దృష్టి సారించారు. యోగా సాధనతో ఉత్తమ ఆరోగ్యంతోపాటు మానసిక వికాసాన్ని ఆయన సొంతం చేసుకున్నారు. నిరంతర సాధనతో అంతర్జాతీయ స్థాయిలో ఛాంపియన్ ఆఫ్ ద ఛాంపియన్‌గా నిలిచారు. యోగాలో విశిష్ట విధానాలు అవపోసన పట్టి శ్రీపతంజలి యోగ కేంద్రం ద్వారా పలువురికి శిక్షణ ఇస్తూ అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో కీర్తిపొందారు. కొవ్వూరు ఖ్యాతినీ ప్రపంచ స్థాయిలో చాటారు. ప్రస్తుత ఒత్తిడి జీవనంలో యోగా సాధనలో రాజు చూసిన మార్గం అందరికీ అనుసరణీయం.

ప్రాణశక్తి...

హఠయోగ ఆసనాలు శరీరాన్ని ప్రాణ శక్తితో నింపి, ఆరోగ్యవంతంగా చేస్తుంది. ఆత్మ యోగ గమ్యాన్ని చేరేందుకు సహకరిస్తుంది. యోగా ద్వారా తగ్గని వ్యాధి లేదు. యోగా సాధనతో క్లిష్టమైన వ్యాధులను సైతం నయం చేసుకొని సంపూర్ణ ఆరోగ్యం సొంతం చేసుకోవచ్చు.



యోగా విన్యాసాలు చేస్తూ...

ఆచరణీయం...

యమ, నియమ, ఆసన, ప్రాణాయామ, ప్రత్యాహార, ధారణ, ధ్యాన, సమాధులు అనే అష్టాంగ యోగా సూత్రాలను యోగా రాజు ఆచరిస్తున్నారు. రాజు ప్రదర్శించే యోగా విన్యాసాలు చూపరుల దృష్టిని కట్టిపడేస్తాయి. ప్రతి అవయవాన్ని సునాయసంగా కదల్చుతూ తన శరీరాన్ని మొత్తం చుట్టచుట్టేయటం రాజుకు వెన్నతో పెట్టిన విద్య.

రాజు సాధించిన పతకాలు

- 4 - ప్రపంచ యోగా ఛాంపియన్
- 10 - అంతర్జాతీయ అవార్డులు
- 17 - జాతీయ పురస్కారాలు
- 20 - బంగారు పతకాలు
- ★ ఛాంపియన్ ఆఫ్ ద ఛాంపియన్ అవార్డు

బిరుదులు: యోగాచార్య, యోగ విద్యావిశారద, యోగ తిలక, యోగ సింహ, భారత యోగ రత్న, యోగ వశిష్టతోపాటు విదేశీయులు ఆయనకు రబ్బర్ మేన్, బోన్‌లెస్ మేన్, టైగర్ ఇన్ యోగా ఇన్ ఇండియా అనే బిరుదులు అందించారు.

యోగా ఒక వరం

ప్రతి మనిషికి భగవంతుడు అందించిన వరం యోగా. యోగాతో మానసిక ప్రశాంతత తద్వారా ఆలోచనలో ప్రశాంతత సిద్ధిస్తాయి. మనిషిని అన్ని కోణాల్లో ఉత్తముడిగా నిలుపగల శక్తి యోగాకు ఉంది.

- దండు సత్యనారాయణ రాజు (యోగా రాజు), కొవ్వూరు.

జాతీయ క్రికెట్‌లో రాణిస్తున్న బాలుడు

క్రికెట్‌కున్నంత మోజు దేశంలో మరే ఇతర క్రీడకు లేదు. క్రికెట్ పోటీ జరుగుతుందంటే కోట్లాది మంది దృశ్య శ్రవణ మాధ్యమాలకు అతుక్కుపోతారు. మన దేశంలో ఐపీఎల్ మ్యాచ్‌లుజరుగుతున్నా ఇదే తంతు. ఇంతటి విలువైన క్రీడలో రాణిస్తున్నవారు మాత్రం చాలా అరుదుగా ఉంటున్నారు. అరకొరగా కనిపించినా నగర నేపథ్యమైతేనే అది సాధ్యమవుతుంది. కానీ గ్రామీణ నేపథ్యంలోనూ క్రికెట్‌లో రాకెట్‌లా దూసుకుపోవడానికి కృషిచేస్తున్నాడు శిరగాలపల్లిలో పదో తరగతి చదువుతున్న రేలంగి షణ్ముఖసాయిచైతన్య. అండర్-12 నుంచి అండర్-17వరకు వివిధ సందర్భాల్లో జిలాజట్టు తరపున క్రికెట్ ఆడిన చైతన్య ఇటీవల ముంబయిలో జరిగిన 63వ జాతీయ పాఠశాల క్రీడోత్సవాల్లో అండర్-17 విభాగంలో రాష్ట్రజట్టులో ఆల్‌రౌండర్‌గా బరిలోకి దిగాడు. తన ప్రతిభాపాటవాలతో మాజీ క్రికెటర్ ప్రవీణ్ ఆమ్రే ప్రశంసలు పొందాడు. క్రికెట్ క్రీడకు మనదేశంలో పుట్టినిల్లుగా పేరుగాంచిన ముంబయి క్రీడామైదానాన్ని మురిపించాడు.

శిరగాలపల్లి 'చైతన్య'ం.. ముంబయిని మురిపించిన ప్రావీణ్యం!




మాజీ క్రికెటర్ ప్రవీణ్‌ఆమ్రేతో ఆంధ్రప్రదేశ్ జట్టు

యలమంచిలి, న్యూస్‌టుడే

బాల్యంలోనే బంతి, బ్యాట్‌తో క్రికెట్‌లో చైతన్య ప్రదర్శనను చూసిన తండ్రి రామకృష్ణ ఆవైపుగా అడుగులు వేయించారు. రామకృష్ణ వ్యాయామ ఉపాధ్యాయుడిగా ఉండటం చైతన్యకు అదనపు బలమైంది. ఒకపక్క చదువుకుంటూనే ఖాళీసమయాల్లో సాధనచేయడం ద్వారా స్థానికం నుంచి జిల్లావరకు చైతన్య ఎదిగాడు. జిల్లాజట్టులో చూపించిన ప్రతిభ ఆధారంగా రాష్ట్రజట్టుకు ఎంపికయ్యాడు. జాతీయ క్రీడోత్సవాలు ఈ ఏడాది ముంబయిలో నిర్వహించడంతో అక్కడ పుదుచ్చేరి, బిహార్ జట్లతో తలపడి క్వార్టర్ ఫైనల్ వరకు వెళ్లారు.


దేశం తరఫున ఆడాలని లక్ష్యం



దేశం తరపున ఆడి కీర్తిప్రతిష్ఠలు ఇనుమడింపజేయాలనేది నా లక్ష్యం. ఉద్యోగపరంగా విమానయానం, నౌకాయాన సంస్థల్లో స్థిరపడాలనే తపనతో ఉన్నా. దానికి తగినట్లుగా పదోతరగతి తర్వాత సాధనచేయాలని భావిస్తున్నా. జాతీయ క్రీడోత్సవాల్లో భాగంగా జరిగిన టోర్నీలో చివరవరకు నిలవలేకపోయినా జాతీయ స్థాయి ప్రదర్శన ఎలాగుండాలనే అనుభవాన్ని నేర్చుకున్నాం. క్రీడాకారులకు మైదానపరంగా కానీ వసతుల కల్పనలో మనం బాగా వెనుకబడి ఉన్నాం. ప్రభుత్వం దీనిపై దృష్టిసారిస్తే మన ప్రాంతాలనుంచి క్రికెట్‌జట్టుకు ఎంపికవ్వొచ్చు.

- రేలంగి షణ్ముఖసాయిచైతన్య, పదోతరగతి విద్యార్థి, శిరగాలపల్లి

- అంతర్జాలం నుంచి ఉచితంగా
- అందుబాటులోకి తెచ్చిన రిజిస్ట్రేషన్‌శాఖ



రిజిస్ట్రేషన్ వెబ్‌సైట్‌లో ఉచిత సేవలు (వృత్తంలో)

ఈసీ.. సీసీ.. ఇక అంతా ఈజీ



దస్త్రాల ప్రిపరేషన్

రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన దస్త్రాల నకళ్లు, లావాదేవీలు తెలుసుకొనేందుకు ఇన్‌కంబరెన్స్(ఈసీ)ల కోసం రిజిస్ట్రేషన్ కార్యాలయాలు, మీసేవ కేంద్రాలు చుట్టూ తిరగాల్సిన పనిలేదు. కాస్త కంప్యూటర్ పరిజ్ఞానం ఉంటే పైసా ఖర్చు లేకుండా ఇంటి వద్దే పొందవచ్చు. రూ.కోట్ల ఆదాయాన్ని వదులుకొని ప్రభుత్వం ఈ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇక ఈసీకి రూ.225, దస్త్రాల నకళ్లకు రూ.270లు చెల్లించవలసిన అవసరం లేదు.

న్యూస్‌టుడే - పెనుగొండ, ఆచంట

అంతర్జాలంలోకి వెళ్లి రిజిస్ట్రేషన్.ఏపీ.జీవోవీ.ఇన్ అని టైపు చేస్తే ఏపీ రిజిస్ట్రేషన్ వెబ్‌సైట్ ప్రత్యక్షమవుతుంది. వెబ్‌సైట్ కింది భాగంలో కుడివైపున న్యూ సర్వీస్‌లో ఆన్‌లైన్ ఈసీ, ఆన్‌లైన్ సీసీ, దస్త్రాల ప్రిపరేషన్ అనే ఆప్షన్లు కనిపిస్తాయి. వీటిపై క్లిక్ చేస్తే యూజర్ ఐడీ, పాసువర్డు ఆప్షన్లు వస్తాయి. ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకొని యూజర్ ఐడీ, పాసువర్డు పొందడానికి నాట్‌మెంబరు ఆప్షన్‌పై క్లిక్‌చేసి పేరు, ఆధార్ నెంబరు, అడ్రస్‌తోపాటు మనకు నచ్చిన యూజర్ ఐడీ, పాసువర్డు ఇచ్చి సబ్‌మిట్ చేయాలి. అనంతరం లాగిన్ అయ్యి మనకు కావాల్సిన సర్వీసును ఎంచుకోవాలి.

పబ్లిక్ ఆన్‌లైన్ సర్వీసులు...

యూజర్ ఐడీ, పాసువర్డుతో లాగిన్ కాగానే పబ్లిక్ ఆన్‌లైన్ పేరుతో నాలుగు సర్వీసులు కనిపిస్తాయి. దస్త్రాల రిజిస్ట్రేషన్, ఇన్‌కంబరెన్స్ (ఈసీ), సర్టిఫైడ్ కాపీ(దస్త్రాల నకళ్లు), రిజిస్ట్రేషన్ ప్రిపరేషన్స్ అనే ఆప్షన్లు ఉంటాయి. మనకు కావాల్సిన సర్వీసుపై క్లిక్ చేసి పూర్తి విరాలను నింపి సబ్‌మిట్ చేయాలి.

★ ఇన్‌కంబరెన్స్(ఈసీ), సర్టిఫైడ్ కాపీ(నకళ్లు) సేవలు మాత్రం ప్రస్తుతం రాత్రి 8 గంటలు నుంచి ఉదయం 8 గంటల మధ్యలోనే పొందాలి.

★ ప్రిరిజిస్ట్రేషన్ దస్త్రాల ప్రిపరేషన్‌కు మాత్రం ఆధార్, పాన్‌కార్డు వివరాలు తప్పనిసరిగా ఉండాలి.

★ దస్త్రాల ప్రిపరేషన్‌లో ఒకమారు తయారు చేసుకున్న దస్త్రాల్లో మార్పులు, చేర్పులు చేసుకునేందుకు అవకాశం కల్పించారు.

సైకిల్ ఎక్కేద్దాం.. కాలుష్యాన్ని తొక్కేద్దాం..!



న్యూస్‌టుడే, ఏలూరు విద్యావిభాగం

పర్యావరణ పరిరక్షణ కోసం మోటారు వాహనాల స్థానంలో సైకిళ్లను వినియోగించాలని కోరుతూ ఏలూరు నగరంలో ఓ ప్రైవేటు పాఠశాల విద్యార్థులు శనివారం చైతన్య ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థునులు ఇలా సైకిల్ ఆకారంలో పొందికగా కూర్చొని ఆకట్టుకున్నారు.

క్రీడాకారుడు కావాలనే అతని లక్ష్యానికి పటుదలను జోడించాడు. నిరంతరం కఠోర సాధనతో అనుకున్న లక్ష్యాలను అందుకుంటూ జాతీయ స్థాయికి చేరాడు. వేగవరం వ్యాయామ కళాశాలలో వ్యాయామ విద్యను అభ్యసిస్తున్న మిడియం రవి ప్రసాద్ కబడ్డీ ఆటలో దిట్ట. చిన్నతనం నుంచే క్రీడలపై ఆసక్తి కనబరుస్తూ అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటున్నాడు. వ్యాయామ కళాశాల విద్యార్థి అర్హత పరీక్షలోనూ ఆయన 29వ ర్యాంకు సాధించి చదువులోను ముందు వరుసలో నిలిచాడు. లక్ష్య సాధన దిశగా వడివడిగా అడుగులు వేస్తున్నాడు.



కూత పెడితే గెలుపే

- జాతీయ జట్టులో స్థానం
- కబడ్డీలో రాణిస్తున్న విద్యార్థి




కబడ్డీ సాధన చేస్తున్న రవిప్రసాద్ తదితరులు

న్యూస్‌టుడే - జంగారెడ్డిగూడెం గ్రామీణ

పాఠశాల దశ నుంచి క్రీడలలో రాణిస్తున్న రవి ప్రసాద్ తొలుత గుంతకల్లులో జరిగిన ఆంధ్రప్రదేశ్ సీనియర్స్ కబడ్డీ పోటీలకు పశ్చిమ గోదావరి జిల్లా జట్టుకు సారధిగా వ్యవహరించాడు. ఈ పోటీల్లో సారధిగా విజయం సాధించడంతో గత ఏడాది జరిగిన దక్షిణ భారతదేశం సీనియర్ కబడ్డీ పోటీలలో పాల్గొని సత్తాచాటి ఆంధ్రప్రదేశ్ జట్టులో స్థానం పొందాడు. దక్షిణ భారత దేశం స్థాయిలో చెన్నై నగరంలో జరిగిన పోటీల్లో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తరపున రవి ప్రసాద్ పాల్గొన్నాడు. అనంతరం ఆంధ్రపదేశ్ జట్టులో స్థానం కల్పించడంతో జనవరి 1 నుంచి 4 వరకూ జరిగిన జాతీయ కబడ్డీ పోటీల్లో రాష్ట్ర జట్టు తరపున పాల్గొని రాణించాడు. ఇప్పటి వరకూ రవిప్రసాద్ ఆడిన ప్రతీ ఆటలోనూ ప్రతిభ కనబర్చి పతకాలను అందుకుంటూ తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తున్నాడు.

ప్రభుత్వ ఉద్యోగం సాధిస్తా...



నా తల్లిదండ్రుల ప్రోత్సాహంతో కబడ్డీలో రాణించాను. వ్యాయామ విద్యను అభ్యసించి ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాను. జాతీయ స్థాయిలో వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు నిత్యం సాధన చేస్తున్నాను. రోజు ఆరు గంటల పాటు శిక్షణతోపాటు ఆటలో నిలకడ పట్టు సాధించేందుకు యోగా సాధన కూడా చేస్తున్నాను. **- మిడియం రవిప్రసాద్, కబడ్డీ క్రీడాకారుడు.**



ఆణిముత్యం

ఉన్నత లక్ష్యాల్ని సాధించే క్రమంలో తాత్కాలిక ఆనందాల్ని దూరం చేసుకోవాల్సిందే

– సిసిరో

నేర్చుకుందాం!

ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.

Wednesday - వెన్స్‌డే

Campaign - కేంపైన్

సుడోకు

ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3X3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

3	6		7		1		5	
	7	4						9
		8						
	5		4	3		1		
			2	7	8			
		9		6	5		4	
						5		
8						9	3	
	1		9		3		6	4



బాబోయ్... బాంబ్ సైక్లోన్!



అమెరికాని బాంబ్ సైక్లోన్ భయపెట్టేస్తోంది. అట్లాంటిక్ సముద్రం నుంచి తీరం వైపు దూసుకొస్తున్న ఈ తుపాను బీభత్సానికి భారీగా మంచుకురుస్తోంది. ఇళ్లు... రోడ్లు... చెట్లు ఇలా ఎక్కడ చూసినా మంచే కనిపిస్తోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న మంచుతో మంచు మేటలు పేరుకుపోయాయి. మైనస్ డిగ్రీల్లో ఉష్ణోగ్రతలు కొనసాగడంతో చుక్క నీరు కనిపించడం లేదు. ఎక్కడికక్కడ మంచు కొండలే. చలి తీవ్రతకు జనజీవనం పూర్తిగా స్తంభించింది. భారీ హిమపాతం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. అత్యవసర పరిస్థితి ప్రకటించారు.

◆ మంచు తుపాన్ అంటే ఏంటసలు?

తుపాన్ అంటే తెలుసుగా... సముద్రంలో ఉన్నట్టుండి అల్పపీడన ప్రాంతం ఏర్పడుతుంది. అంటే అక్కడ గాలి పీడనం తక్కువగా ఉంటుందన్నమాట. దీంతో చుట్టూ ఉన్న గాలి ఆ ప్రాంతంలోకి వేగంగా చొరబడి సుడులు తిరుగుతుంది. ఆ వేగంగా తిరిగే సుడుల్నే తుపాను అంటారు. ఈ తుపాను నీటి మీద నుంచి నేలమీదకు ఎక్కడాన్నే 'తుపాను తీరం దాటడం' అంటారు. ఆ సమయంలో వేగంగా వీచే చల్లగాలుల వల్ల వర్షం కురుస్తుంది. ఇదంతా మనకు తెలిసిందే. అయితే అమెరికాలో ఇప్పుడు చలికాలం. సాధారణంగానే మైనస్ డిగ్రీల్లో ఉష్ణోగ్రత ఉంటుంది. అలాంటప్పుడు ఈ తుపాను ప్రభావం వల్ల పై నుంచి వర్షం కురిస్తే చినుకులు గాల్లోనే మంచుగా మారతాయి. ఇదే మంచు తుపాన్.

◆ 'బాంబ్ సైక్లోన్' అంటే?

ఉన్నట్టుండి వాతావరణంలో వచ్చిన మార్పుల వల్ల ఒక్కసారిగా వచ్చే పెను తుపాన్లనే 'బాంబ్ సైక్లోన్లు' అంటారు.

◆ దీని వేగాన్ని ఎలా లెక్కిస్తారు?

గాలిలో ఉండే పీడనాన్ని మిల్లీబార్లలో కొలుస్తారు. ఒక ప్రాంతంలో ఉండే గాలి పీడనం గంటకు ఒక మిల్లీబార్‌కి పడిపోతే తుపాన్ నేత్రం ఏర్పడుతుంది. అలాంటి పరిస్థితుల్లో పుట్టే తుపాన్లను బాంబ్ సైక్లోన్లు అంటుంటారు. దీని ప్రభావం వల్ల ఏర్పడే గాలుల వేగం దాదాపుగా గంటకు 130 కిలోమీటర్లు ఉంటుంది.

◆ బాంబ్ అనే పదం ఎందుకు వచ్చింది?

1980ల నుంచి ఈ పదం ఎక్కువగా వాడుకలో ఉంది. బాంబ్ అంటే పేలుతుందని కాదు. అంతటి శక్తిమంతమైన తుపాన్ అన్నమాట.

◆ ఏ కాలంలో ఎక్కువగా వస్తుంటాయి?

అట్లాంటిక్, పసిఫిక్ సముద్రాల్లో... శీతకాలం సమయంలో ఈ తుపాన్లు ఎక్కువగా పుడుతుంటాయి. చాలా అరుదుగా వేసవి కాలంలోనూ వస్తాయి.

ట్రాక్టరు ముందు చక్రాలు చిన్నగా ఉంటాయేం?



ప్రశ్న: ట్రాక్టరు ముందు చక్రాలు చిన్నగా, వెనుక చక్రాలు పెద్దగా ఎందుకుంటాయి?

– **పి.గోవిందరెడ్డి,** ఇంటర్, బద్వేల్, కడపజిల్లా

జవాబు: పొలాల్లో ఉండే నేల అంతా సమానంగా, ధృఢంగా ఉండదు. కాబట్టి ఏ వాహనాన్ని నడిపే డ్రైవర్ అయినా అక్కడ ఎక్కువ చోదక శక్తిని(స్టీరింగ్ ఎఫర్ట్)ని పెట్టాల్సి ఉంటుంది.

ట్రాక్టర్ల ముందుండే చక్రాలు వాహనం స్థిరంగా ఉండడానికి, సులభంగా నడపడానికి మాత్రమే అలా అమర్చి ఉంటాయి. అంతే కాకుండా వాటి అమరిక డ్రైవర్ పొలాన్నంతా క్షుణ్ణంగా చూడటానికి వీలుగా ఉంటుంది. కానీ వెనుక ఉండే చక్రాలు పొలం యొక్క నేలను గట్టిగా పట్టి ఉంచేటట్లుగా ఉండాలి. అందుకే దాని వెనక చక్రాల ఉపరితల వైశాల్యం ఎక్కువగా ఉండి వాటి కదలికల వల్ల ఏర్పడే గాలి ఒత్తిడి తక్కువగా ఉంటుంది. దీంతో టైర్లకు, నేలకు మధ్య కావలసినంత స్పర్శావైశాల్యం(కాంటాక్ట్ ఏరియా), ఘర్షణ ఏర్పడతాయి. బురద పొలాల్లో చోదకశక్తిని ఎక్కువ చేయడానికి ఇవి ఎంతో అవసరం.

ట్రాక్టరు వెనుక చక్రాలు కూడా తక్కువ వ్యాసం, తక్కువ ఉపరితల వైశాల్యం (వెడల్పు)తో ఉంటే దాని బరువు వల్ల అది బురద పొలాల్లో దిగబడి, ఇరుక్కుపోతుంది. అందుకే ఈ ఏర్పాటు.

– **ప్రొ॥ ఈ.వి. సుబ్బారావు,** హైదరాబాద్

జవాబు: సుడోకు

3	6	2	7	9	1	4	5	8
5	7	4	6	8	2	3	1	9
1	9	8	3	5	4	2	7	6
6	5	7	4	3	9	1	8	2
4	3	1	2	7	8	6	9	5
2	8	9	1	6	5	7	4	3
9	4	3	8	1	6	5	2	7
8	2	6	5	4	7	9	3	1
7	1	5	9	2	3	8	6	4

మా చిరునామా:
హాయ్‌బుజ్జీ విభాగం,
ఈనాడు కార్యాలయం,
రామోజీ ఫిలింసిటీ,
హైదరాబాద్ - 501 512
email:
hb.eenadu@gmail.com

చూడండి చెయ్యండి

పక్షుల్ని చూడడం అంటే మనకు బోలెడు ఇష్టం...
వాటికి గింజలేస్తూ ఆడుకోవడమంటే ఇంకానూ...
అవి మన పెరట్లోకే వచ్చి సందడి చేయాలంటే?
మనం బర్డ్ ఫీడర్ చేసి పెట్టేస్తే సరి...
ఎలాగో చూసేసి చటుక్కున చేసేద్దాం!



చేసేద్దాం.. బర్డ్ ఫీడర్!



కావాల్సిన వస్తువులు: 1.ఖాళీ ప్లాస్టిక్ బాటిల్ 2.కత్తెర 3.దారం 4.రంగులు 5. జిగురు 6.గింజలు



1. ముందుగా ఖాళీ బాటిల్‌ని చిత్రంలో చూపించినట్లుగా కత్తిరించుకోవాలి. తర్వాత వాటికి కావల్సిన రంగులు అద్దుకుని సిద్ధం చేసుకోవాలి.




2. బాటిల్ పైభాగాన్ని పై కప్పుగా, కింద భాగాన్ని మట్టుగా పెట్టుకునేలా తయారు చేసుకోవాలి. బాటిల్ మూత భాగానికి రంధ్రం చేసి దారాన్నో, తీగనో బయటకి వేలాడదీసేందుకు వీలుగా ఏర్పాటు చేసుకోవాలి.



3. చివరిగా ఆ రెండు భాగాల్ని అతికించి జిగురు ఆరిపోయాక అందులో గింజలు వేసి బాల్కనీలోనో, చెట్టు కొమ్మకో వేలాడదీసి కాసిన్ని గింజలేస్తే సరి. ఇలాంటిదే ఇంకోదాంట్లో నీళ్లు పోసి పక్కనే ఉంచితే చిన్న చిన్న పక్షులు మన ఇంటి దగ్గర సందడి చేయాల్సిందే మరి.

CLASSIFIEDS



గాయత్రి ఓల్డేజ్‌హోం విజయవాడలో ముసలివారికి సేవచేయుటకు స్త్రీ/ పు॥ 100 మంది వెంటనే కావలెను. వ: 20-50 సం. మంచి జీతం కలదు. భోజనం వసతి ఉచితం. ఏజెంట్లు కూడా కావలెను. మంచి కమీషన్. ✆ 97051 51122, 95531 71122, 97051 31122, 95429 61122.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం విజయవాడలో ముసలివారికి సేవచేయుటకు స్త్రీ/ పు॥ 100 మంది వెంటనే కావలెను. వ: 20-50 సం. మంచి జీతం+ భోజనం వసతి ఉచితం. ఏజెంట్లు కూడా కావలెను. మంచి కమీషన్. ✆ 95052 87788, 91330 91188, 99486 73322, 99486 93322.

రామకృష్ణ హోంహెల్త్‌కేర్ విజయవాడ కొరకు 100 మంది మార్కెటింగ్ సిబ్బంది స్త్రీ/పు OC/ BCలు మాత్రమే కావలెను. భోజనం, వసతి, మంచి జీతం కలదు. వ: 30-50 సం॥లు. చదువు: 10th to డిగ్రీ. ✆ 99631 91122, 99484 63322.

వృద్ధాశ్రమంలో మంచానవున్న వృద్ధులకు సేవ చేయుటకు ఆయాలు, స్త్రీ/పురుషులు కావలెను. ఉచిత వసతి+భోజనం. జీతం: 8 to 10 వేలు. ✆94936 36855, 89779 27555.

ప్రముఖ ప్రాణ జ్ఞాన సంస్థనందు పనిచేయుటకు లేడీ మేనేజర్లు, స్టాఫ్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. భీమవరం, Contact Cell: 94947 73030.

PROలు కావలెను. హాస్పటల్ రంగంలో 2-5 సం॥లు అనుభవం గలవారు సంప్రదించండి. విఘ్నేష్ టెస్ట్‌ట్యూబ్ బేబి సెంటర్, Govt. హాస్పటల్ ఎదురుగా, తణుకు. ✆ 99480 47777.

S.V.R.M. ITI కాలేజ్, పెరవలి నందు R & AC ట్రేడ్‌ను బోధించుటకు ఇనస్ట్రక్టర్స్ కావలెను. అర్హత: B.Tech మెకానికల్/ఎలక్ట్రికల్స్, డిప్లమో మెకానికల్/ఎలక్ట్రికల్స్. సెల్: 94922 14234, 94934 74927.

ప్రముఖ ఫ్లైవుడ్, పేపర్, సిమెంట్ ఫ్యాక్టరీలకు సెక్యూరిటి గార్డ్స్, హెల్పర్స్, సూపర్‌వైజర్స్, ఫీల్డ్ ఆఫీసర్స్ M/F కావలెను. జీతం: రూ. 13 వేలు - 18 వేలు. రూమ్ + మీల్స్ ఫ్రీ. ✆ 91336 11487, 80968 01953.

కార్ డ్రైవర్, రెసిడెన్షియల్ వార్డెన్ (స్త్రీలు), హైస్కూల్ తెలుగు, లెక్కలు, ఇంగ్లీషు టీచర్లు కావలెను. శ్రీశ్రీ రెసిడెన్షియల్ స్కూల్, శ్రీరామ్ నగర్, ఏలూరు. ✆ 94412 34626, 98493 33017.

ఢిల్లీలో నివాసము ఉంటున్న బ్రాహ్మణ కుటుంబం కోసం బ్రాహ్మణ వంట మనిషి కావలెను. వివరాలు కోసం 8008391536 ని సంప్రదించండి.

హైదరాబాద్‌లోని ఇళ్ళల్లో 24 గం.లు వృద్ధులకు సేవచేయడాన్కి, పిల్లలను చూస్కోవడాన్కి 100 మంది ఆడ/మగవారు కావలెను. జీతం:10 వేలు. భోజనం+వసతి ఫ్రీ.✆ 7032025222

నర్సులు కావలెను. హైద్రాబాదుకు దగ్గర్లోని అందమైన వృద్ధాశ్రమానికి ANM (8వేలు), GNM (10 వేలు), BSC (13 వేలు) కావలెను. వసతి, భోజనం ఉచితం రిటైర్డ్ నర్సులు కూడా సంప్ర: ✆ 9010922214.

శ్రీ సౌత్‌ఇండియా ఓల్డేజ్ హోమ్‌లో ముసలివారికి, పేషెంట్‌లకు సేవ చేయుటకు 1 సం॥ అనుభవం, 20-40 సం॥ వయస్సు స్త్రీ/పు కావలెను. వసతి + భోజనం, జీ: 10 వేలు. రాజమండ్రి. ✆ 77308 88377.

శ్రీసత్యనారాయణ స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్, తణుకు వార్కి 6 వ తరగతి పాసై, 26 సం॥ల లోపు వయస్సు వున్న వర్కర్లు, సెక్యూరిటీ గార్డులు, ITI Fitter అప్రెంటీసెస్ కావలెను.

మచిలీపట్నంలో 3 కుటుంబ సభ్యులకు ఇంటి వంట పనిచేయుటకు ఏ బాదర బందీలేని 50 సం॥లోపు ఆడ మనిషి కావలెను. జీ:7 వేలు+ భోజన వసతి ✆ 70136 19109.

ఇంటిలో ఉండి ఇంటి, వంటపని చేయుటకు ఏబాదరబందీలేని సుమారు 40 సం॥లు వయస్సు ఆడపనిమనిషి కావలెను. జీతం+ఉచిత వసతి కల్పించబడును. Cont: 9848164188.

హైద్రాబాద్ గచ్చిబౌలి ప్రాంతంలో ముగ్గురు గల కుటుంబానికి ఇంట్లోనే ఉండగలిగే ఆడ వంటమనిషి (వెజిటేరియన్) కావలెను. బ్రాహ్మణులకు ప్రాధాన్యత. సెల్: 93966 48880/93966 38880.

దేవరపల్లిలో నూతనముగా ప్రారంభించబడిన TVS షోరూమ్ నందు పనిచేయుటకు ★ మేనేజర్ ★ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ ★ మెకానిక్స్ కావలెను. దేవరపల్లి పరిసర ప్రాంతాల వారికి ప్రాధాన్యత. ✆ 99898 32777, 89856 85267, 08813-373225, దేవరపల్లి.

దీపక్ నెక్స్‌జన్ ఫీడ్స్ ప్రై లి॥ బొమ్ములూరులో పనిచేయుటకు ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్‌లో వెహికల్ మూమెంట్‌లో 5 సం॥లు పైబడి అనుభవం గల అభ్యర్థులు కావలెను. ✆ 78937 26666, 78931 38333. admin@nexgenfeeds.in

చేపలు, రొయ్యలు మెడిసిన్స్ మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ మేనేజర్లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటీవ్స్ కావలెను. అనుభవం కలవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. ఆకర్షణీయమైన జీతం. T.A.+D.A. ఇవ్వబడును. ✆ 99080 58933.

జంగారెడ్డిగూడెం దగ్గర పెట్రోల్ బంకులోనికి డ్యూటీ సూపర్‌వైజర్స్, పంపు ఆపరేటర్స్, స్త్రీలు కావలెను. కాల్: 9391064590.

పాలకొల్లు–నరసాపురం రోడ్‌లో గల తిరుమల ఫర్నీచర్ షోరూమ్ నందు పనిచేయుటకు అబ్బాయి, అమ్మాయిలు కావలయును. సంప్రదించు వేళలు: ఉ॥ 11-00 to మ॥ 1-00.

ఏలూరు R.R.పేటలో ఆఫీసు నందు పనిచేయుటకు లేడీ టెలీకాలర్స్ కావలెను. Age:30 సం॥ల లోపు. జీతం: 5 వేలు. సంప్రదించగలరు. సెల్: ✆ 83339 35119.

ఏలూరులో ప్రముఖ షాపు నందు పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ (పార్ట్/ఫుల్ టైమ్) కావలెను. సంప్రదించగలరు. సెల్ నెంబరు: 98485 66126.

భీమవరం వేంకటేశ్వర బుక్స్ కార్నర్ నందు Opp: ఖజానా జ్యూయలర్స్ పనిచేయుటకు పార్ట్‌టైం/ఫుల్‌టైం వర్క్ చేయుటకు యువతి యువకులు కావలెను. అర్హత: 10th పాస్/ఫెయిల్. రాజా 80191 90407.

లేడి రిసెప్షనిస్ట్ మరియు DTP ఆపరేటర్ కావలెను. భీమవరం లోకల్ వారికి ప్రాధాన్యత. రత్నం కోచింగ్ సెంటర్, DNR లా కాలేజి ప్రక్కన, సగర్లపేట, భీమవరం-2. 98482 33141.

సెక్యూరిటీ సంస్థలో విజయవాడలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. రూమ్ సౌకర్యం. ✆ 95422 37666, 81435 40589.

SBI లైఫ్‌లో అడ్వైజర్ల నియామకం అ: 10th, వయస్సు 30 సం॥ పైన రిటైర్డ్ ఎంప్లాయిస్, టాక్స్ కన్సల్‌టెంట్, బ్యూటీషియన్స్, RTO ఏజెంట్స్, గృహిణులు, ఆడిటర్స్, కాంట్రాక్టర్స్, పోస్టల్ ఏజెంట్స్, రియల్ ఎస్టేట్ ఏజెంట్స్. Cell: 95023 60817.

భీమవరం సంజన డెవలపర్స్‌లో పనిచేయుటకు అనుభవం కలిగిన అకౌంటెంట్స్, సూపర్‌వైజర్లు, రిసెప్షనిస్ట్ (F), కారు డ్రైవర్స్ కావలెను. Cell: 99128 14555.

తణుకులో హాస్పటల్ నందు పనిచేయుటకు అసిస్టెంట్స్ కావలెను. వయస్సు (18 to 25 సం॥లోపు) సంప్రదించగలరు. ✆ 08819-220066, 92487 06111.

చేపలు, రొయ్యలు మందులు మార్కెటింగ్ చేయుటకు ఉత్సాహవంతులైన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Q: ఇంటర్ పైన టూవీలర్ ఉన్న వార్కి ప్రాధన్యత. ✆ 91821 45275.

సమతా హిందీ ప్రచారవిభాగ్‌కు జిల్లాలోని అన్ని ప్రాంతాలలో DHOగా చేయుటకు ఇంటర్ ఆపైన అభ్యర్థులు 73826 44910కు SMS/ samatahindi.web-plus.net ఆన్‌లైన్‌లో అప్లై చేయగలరు. జీ: 9 వేలు+.

తణుకు ఫర్నిచర్ షోరూంలో పనిచేయుటకు పు/స్త్రీ అభ్యర్థులు కావలెను. టాటాఏస్ వ్యాను నడుపుటకు డ్రైవర్ కావలెను. 91009 94429, 90302 86186.

కొవ్వూరు రైల్వేస్టేషన్ రోడ్ పార్క్ దగ్గర "స్పా" సాయిస్నేహ బ్యూటీపార్లర్‌లో పూర్తిగా బ్యూటీకోర్స్ అనుభవం ఉన్న అమ్మాయిలు కావలెను. సం॥ 81797 92097.

సాయిసుధ ఏజెన్సీస్ (కోల్గెట్, కాంప్లైన్ కంపెనీ) నందు పనిచేయుటకు సేల్స్‌మెన్స్, డెలివరీ బాయ్స్ కావలెను. ఏలూరు, ✆ 94403 21333, 08812 - 227419.

Hyd కోఠిలో లేడీస్ హాస్టల్‌కై లేడివార్డెన్, లేడికుక్, వాచ్‌మెన్ ఫ్యామిలి కావాలి. ఏజ్: 35సం॥లోపు. భోజనం + వసతి సౌకర్యం. ఆసక్తిగలవారు మాత్రమే సంప్ర: ✆ 7893218380

ఆరోగ్యరంగానికి సంబంధించి Fieldలో పనిచేయుటకు స్త్రీ/ పురుష అభ్యర్థులు కావలెను. Part/ Full time జీతం 25,000/- మరియు 15,000/- సంప్రదించండి. ప్రాణ- జ్ఞాన ✆ 9494773030, 9494553030.

రాజమండ్రి హోమ్‌కేర్ సర్వీస్. వృద్ధులకు, మంచాన ఉన్నవారికి సేవలు చేయుటకు 45 సం॥లోపు వర్కర్స్ (M/F) కావలెను. జీతం: 10,000 + వసతి + భోజనం. ✆ 90002 30525.

భీమవరంలో ప్రముఖ సంస్థలో పనిచేయుటకు కంప్యూటర్ నాలెడ్జ్ కలిగిన Male రిసెప్షనిస్ట్ కావలెను. Qly: డిగ్రీ. లోకల్ వార్కి ప్రాధాన్యత. Cont: 84669 98830.

భీమవరంలో మార్కెటింగ్ చేయుటకు బిజినెస్ ఎగ్జిక్యూటివ్ కావలెను. Qly: Any డిగ్రీ+2వీలర్. Cont: 95422 22000, 96666 60333.

భీమవరం ప్రముఖ రైస్ మిల్లులో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. (లోకల్ వారికి ప్రాధాన్యత) 2-3 సం॥లు అనుభవం ఉండాలి. Cont: 96181 93396.

భీమవరం రెస్టారెంట్లో కర్రీ పాయింట్ పార్శిల్ సెక్షన్‌లో, సర్వీస్ చేయుటకు లేడీస్/ జంట్స్ కావలెను. Cont: 99127 44447.

భీమవరం ప్రముఖ హోటల్ చైనీస్, తందూరి, గ్రిల్డ్ చికెన్ మాస్టర్స్ కావలెను. జీ: 21వేలు, సప్లయర్స్, జీ: 12 వేలు. ఉచిత భోజన, వసతి సదుపాయం. Cont: 88866 26286.

ఆయా లేదా పని మనిషి కావలెను. భీమవరంలో కదలలేని స్థితిలో ఉన్న వృద్ధురాలకు సేవ చేయుటకు జీతం+వసతి. Cont: 99481 61684.

తణుకులో హాస్పటల్, కాలేజీలలో పనిచేయుటకు లేడి రిసెప్షనిస్ట్, లేడి కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. కాంటాక్ట్: 94406 29468, 98480 99864.

ప్రముఖ ఆక్వా కల్చర్ మెడిసిన్ కంపెనీకి పశ్చిమగోదావరి జిల్లాలో వర్క్ చేయుటకు సేల్స్ మేనేజర్స్, ఎగ్జిక్యూటివ్స్, టెక్నిషియన్స్ కావలెను. Qly: డిగ్రీ - P.G., Exp. 3Y, 88971 20742.

ఏలూరులో పనిచేయుటకు అనుభవం గల కారు డ్రైవర్లు కావలెను. తగిన పారితోషికం ఇవ్వబడును. 45 సం॥ పైబడిన వార్కి ప్రాధాన్యత. ✆ 96764 88858, 94410 70074.

కొయ్యలగూడెం సబ్ డివిజన్ పరిధిలోగల కొయ్యలగూడెం , పోలవరం మండల ఏరియాలో విద్యుత్ మీటర్ రీడింగులు ప్రకారము కరెంటు బిల్లులు ఇవ్వడానికి మరియు HA మీటర్లు మార్చడానికి చురుకైన యువకులు కావలెను. అర్హత ITI లేదా తత్సమాన అర్హత కలిగి 25 సం॥లోపు యువకులు కావలెను. ✆ 94404 15603, 72889 36327.

MARKETING/SALES

సేల్స్ ఏజెంట్స్ కావలెను. ఆధునికంగా మన సంస్కృతిని కాపాడుకుందాం అన్ని శుభకార్యాలకు వేద ఆశీర్వచనాన్ని మీ సందేశంతో పాటు వీడియోద్వారా పంపించండి. FB/ వాట్సాప్‌లో షేర్‌చేసుకొండి. Ph: 9701763388

FACULTY/TEACHERS

WANTED URGENTLY for well ESTB School in Tanuku. Teachers for (Soc/Maths/Gen. Sci/PT & Tel) upto x, Sal. Neg. Ph/Sms to 85229 52752.

ప్రముఖ విద్యాసంస్థ కొరకు పాలమూరు వీరవాసరం రోడ్ నందు మేథ్స్, సైన్స్, సోషల్, ఇంగ్లీష్‌లకు B.Ed, D.Ed, P.G. అర్హత కల్గిన టీచర్స్ కావలెను. ✆ 95503 48915, 99898 22531.



గోవా, కర్ణాటక 20 క్షేత్రాల యాత్ర జనవరి 19న జనవరి 29న శిరిడి+ 5 జ్యోతిర్లింగాలతో 21 క్షేత్రాలు, శివరాత్రికి రామేశ్వరం+ 30 క్షే॥ ఫిబ్రవరి 8న. ✆ 98662 46466.

1/2 & 20/2 గంగా సాగర్ + కామాఖ్యా 6/2 & 6/3 కాశి 2/3 & 30/3 రామేశ్వరం 19/2 & 10/4 పంచ ద్వారా॥ 20/2 & 6/3 దివ్యదేశ॥ 5/2 & 13/3 కేరళ+శబరి 26/4 & 10/5 చార్‌ధాం. 19/2 రాజస్థాన్. సాయిచరణ్. ✆ 93983 36779.

22-3-18, 18 రో॥ కాశి, నేపాల్. 12-5-18 చార్‌ధామ్ 18 రో॥. 5-6-18 వైష్ణో 16 రో॥. 26-6-18 అమర్‌నాద్ 16 రో॥ యాత్రలు రైలులో భో+వ॥తో. మల్లాది శ్రీనివాస్, కొవ్వూరు, ✆ 98488 28175.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారులు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తలను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ కోడిగ్రుడ్ల ధర

★ గోదావరి జోన్
రైతు ధర రూ. 3.96 పై॥
★ తూర్పుగోదావరి జోన్
రైతు ధర రూ. 3.96 పై॥

చరిత్ర పరిశోధనలు భావితరాలకు అవశ్యం

వైఎన్ కళాశాల వీధి (నరసాపురం పట్టణం), న్యూస్‌టుడే: చరిత్రకారులు అందించే ఆధారాలు, చరిత్ర పరిశోధనలు భావితరాలకు ఎంతో అవసరమని రాష్ట్ర పురావస్తు, మ్యూజియం శాఖ కమిషనర్ డాక్టర్ జి. వాణీమోహన్ అన్నారు. నరసాపురం వైఎన్ కళాశాలలో శనివారం ప్రారంభమైన ఆంధ్రప్రదేశ్ 42వ చరిత్ర కాంగ్రెస్ సభలకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ చరిత్ర విభాగం అంటే తనకు చాలా ఇష్టమన్నారు. ఆ ఆసక్తి తోనే ఎన్నో చారిత్రక ప్రదేశాలను సందర్శించానన్నారు. చరిత్ర, సంస్కృతిని తెలుసుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. చారిత్రక ఆధారాలు, పురావస్తు వివరాలను డిజిటల్ రూపంలోకి మార్చాలన్నారు. తెలుగు వారి చరిత్రను భవిష్యత్తు తరాలకు అందించేందుకు చరిత్ర కాంగ్రెస్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. చరిత్ర కాంగ్రెస్ సభల్లో పాల్గొనడం తన అదృష్టమన్నారు. పురావస్తు శాఖ నుంచి ఆంధ్రప్రదేశ్ చరిత్ర కాంగ్రెస్‌కు నిధులు మంజూరు చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విజయవాడ బాపు ప్రదర్శనశాలలో చరిత్రకు సంబంధించిన ఎన్నో అంశాలున్నాయన్నారు. ప్రస్తుతం పోలవరం సమీపంలోని రుద్రంకోటలో పురావస్తు తవ్వకాలు జరుగుతున్నాయన్నారు. రాష్ట్రంలోని విజయవాడ మొగల్రాజపురం, ఉండవల్లి గుహలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. వైఎన్ కళాశాల కార్యదర్శి డాక్టర్ చినమిల్లి సత్యనారాయణరావు మాట్లాడుతూ కళాశాలలో రాష్ట్ర 42వ చరిత్ర కాంగ్రెస్ సభలు జరగడం తమకు గర్వకారణమన్నారు. చరిత్రను అధ్యయనం చేస్తే ఎన్నో ఆసక్తికర అంశాలు తెలుస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ చరిత్రను తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర చరిత్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆచార్య యల్లాప్రగడ సుదర్శనరావు మాట్లాడుతూ చరిత్రను తెలుపుకోవడం ద్వారా భవిష్యత్తును తీర్చిదిద్దుకోవచ్చన్నారు. చరిత్ర కాంగ్రెస్ వ్యవస్థాపక సభ్యుడు వకుళాభరణం రామకృష్ణ మాట్లాడుతూ 1976లో ప్రారంభమైన రాష్ట్ర చరిత్ర కాంగ్రెస్ ఎన్నో వ్యయ ప్రయాసలను భరించి 41 సంపుటాలను ప్రచురించిందన్నారు. అనంతరం 41వ సంపుటాన్ని రాష్ట్ర పురావస్తు, మ్యూజియం శాఖ కమిషనర్ వాణీమోహన్ ఆవిష్కరించారు. సభా కార్యక్రమాలను కళాశాల ఉపాధ్యక్షుడు జీవీకే రామారావు, చరిత్ర కాంగ్రెస్ వెబ్‌సైట్‌ను ఆచార్య సుదర్శన రావు ఆవిష్కరించారు. అనంతరం కళాశాల యాజమాన్యం, చరిత్ర కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు వాణీమోహన్‌ను సత్కరించి, జ్ఞాపిక అందించారు. కార్యక్రమంలో కళాశాల కోశాధికారి డాక్టరు యర్రమిల్లి గోపాలకృష్ణమూర్తి, జి.వెంకటరామయ్య, ఆచార్య సోమశేఖరరావు, పాలకవర్గ సభ్యులు రెడ్డప్ప ధవేజీ, ప్రిన్సిపల్ ఏఆర్ ఎస్ కుమార్, వైస్‌ప్రిన్సిపల్ కె.వెంకటేశ్వర్లు, చరిత్ర విభాగాధిపతి ఎస్.సోమశేఖర్, అధ్యాపకులు పాల్గొన్నారు.



పురావస్తు శాఖ కమిషనర్ వాణీమోహన్‌ను సత్కరిస్తున్న కళాశాల యాజమాన్యం, చరిత్ర కాంగ్రెస్ కార్యవర్గం

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)


(వెన్‌కాబ్) (కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర 86 రిటైల్ ధర -108, చికెన్ విత్ స్కిన్ - 157, చికెన్ స్కిన్‌లెస్ - 178

బంగారం, వెండి ధరలు



10 గ్రాములు	6–1–18	5–1–18
22 క్యారెట్ల	రూ.28,295	రూ.28,245
24 క్యారెట్ల	రూ.30,260	రూ.30,200
వెండి కిలో	రూ.39,410	రూ.39,320



చేపల ధరలు (భీమవరంలో)

(కిలో రూపాయల్లో)

శీలావతి	– రూ. 100
బొచ్చె	– రూ. 104
మోసు	– రూ. 52
ఫంగస్	– రూ. 56
కొర్రమేను	– రూ. 370
పండుగప్ప	– రూ. 390
పీతలు	– రూ. 590

వనామీ రొయ్యలు

20 కౌంటు	– రూ. 670
30 కౌంటు	– రూ. 430
40 కౌంటు	– రూ. 400
50 కౌంటు	– రూ. 330
60 కౌంటు	– రూ. 320
70 కౌంటు	– రూ. 270
80 కౌంటు	– రూ. 250
90 కౌంటు	– రూ. 230
100 కౌంటు	– రూ. 210

పాలకొల్లు కొబ్బరి మార్కెట్



కొబ్బరి (క్వింటాళ్ళలో)	ధర (వెయ్యింటికి రూ. లలో)
పాత కాయ పెద్దసైజు	12,000
పాత కాయ చిన్నసైజు	6,000
పాత కాయ రాశి (పెద్ద,చిన్నసైజు)	11,000
కొత్త కాయ పెద్దసైజు	10,000
కొత్త కాయ చిన్నసైజు	6,000
కొత్త కాయ రాశి (పెద్ద, చిన్నసైజు)	9,000
గండేరా పెద్దసైజు	6,600
గటగట పెద్దసైజు	5,200



వసతి.. రూ.500: మార్చి 1 నుంచి 31 వరకు ఖాళీలున్నాయి.
రూ.100: మార్చి 1 నుంచి 31 వరకు ఖాళీలున్నాయి.
శ్రీనివాసం(రూ.200): ఫిబ్రవరి 28 నుంచి మార్చి31 వరకు ఖాళీలున్నాయి.
దర్శనం.. రూ.300 (శీఘ్ర దర్శనం): జనవరి 29నుంచి 30 వరకు, ఫిబ్రవరి 1నుంచి 9 వరకు, 11 నుంచి 28వరకు, మార్చి 2 నుంచి 12వరకు, 14నుంచి 17 వరకు, 19నుంచి 31 వరకు ఖాళీలున్నాయి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబరు
ఏలూరు: 08812-232073
ప్రతి మంగళవారం సెలవు
వెబ్‌సైట్: www.ttdsevaonline.com



సాగునీటి విడుదల తగ్గింపు

విజ్జేశ్వరం (నిడదవోలు), న్యూస్‌టుడే: ప్రస్తుతం జిల్లాలో రబీ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. రైతులకు సాగునీటి అవసరాలు రోజు రోజుకీ పెరుగుతున్నాయి. కాని గోదావరిలో ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో రైతుల అవసరం మేరకు నీరందించే పరిస్థితి కనిపించడం లేదు. దీంతో సాగునీటి విడుదలను పెంచాల్సిన తరుణంలో తగ్గిస్తున్నారు. పశ్చిమడెల్టా కాలువలకు ఇంతవరకు 4,600 క్యూసెక్కుల సాగునీటిని విడుదల చేస్తుండగా, ప్రస్తుతం 4,124 క్యూసెక్కులను 110 డ్యూటీకి విడుదల చేస్తున్నారు. ఇదిలా ఉండగా గోదావరి పరిధిలోని మూడు డెల్టాలకు మొత్తం 8,244 క్యూసెక్కుల సాగునీటిని విడుదల చేస్తున్నారు. వాటిలో తూర్పుడెల్టాకు 2,400 క్యూసెక్కులు, మధ్య డెల్టాకు 1,720 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. పశ్చిమడెల్టా పరిధిలోని జీఅండ్‌వీ కాలువకు 543 క్యూసెక్కులు, నరసాపురం కాలువకు 1,501 క్యూసెక్కులు, ఉండి కాలువకు 1,022 క్యూసెక్కులు, ఏలూరు కాలువకు 685 క్యూసెక్కులు, అత్తిలి కాలువకు 373 క్యూసెక్కుల సాగునీటిని విడుదల చేస్తున్నారు. ఇదిలా ఉండగా గోదావరిలో నీటిమట్టం 12.94 మీటర్లు ఉంది.

9న ధర్నాల విజయవంతానికి పిలుపు

ఏలూరు విద్యావిభాగం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్‌చేస్తూ ఈనెల 9న తాలూకా కేంద్రాల వద్ద నిర్వహించతలపెట్టిన ధర్నాలను విజయవంతంచేయాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు పి.వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. పీఆర్‌టీయూ జిల్లా సమావేశాన్ని ఏలూరులో శనివారం సాయంత్రం నిర్వహించారు. అధ్యక్షత వహించిన వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 2004 సెప్టెంబరు 1 నుంచి ప్రభుత్వం అమల్లోకితెచ్చిన సీపీఎస్ విధానం వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులు నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పింఛను సొమ్మును ప్రభుత్వం షేర్ మార్కెట్‌లో పెట్టి ఉద్యోగుల జీవితాలను అంధకారంలోకి నెడుతుందని విమర్శించారు. ఈ నేపథ్యంలో సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పింఛను విధానాన్ని ప్రభుత్వం అమల్లోకి తెచ్చేలా చేయడం కోసం ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలన్నీ ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఉందన్నారు. పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పి.ఆంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి కేవీవీ సుబ్బారావు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.



ఐక్యత చాటుతున్న పీఆర్‌టీయూ నాయకులు

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఈ వారం గ్రహఫలం.. వృత్తి విద్యలో రాణించడానికి శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రతం ఎలా ఆచరించాలి? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్యకావ్యం) 11-00: జబర్దస్త్ (కామెడీ షో రిపీట్).

మధ్యాహ్నం

12-00: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్) 12-30: ఢీ-10 (సుప్రీం డాన్స్ షో) (రిపీట్), 2-00: సండే సూపర్‌హిట్ సినిమా: కత్తిపట్టి శక్తిచాటిన కాకతీయ ధీరవనిత వీరగాథ రుద్రమదేవి (అనుష్క, అల్లు అర్జున్, రానా)

సాయంత్రం

04-30: పుష్పకవిమానం ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం... నటుడు రంగనాథ్, శారద నటించిన జమీందారు గారి అమ్మాయి చిత్ర విశేషాలు. 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్).

రాత్రి

07-00: స్వరాభిషేకం: సుమధుర స్వరకర్తలు అందించిన అపురూప గీతాలతో... 09-00: ఈటీవీ న్యూస్, 9-30: పాడుతాతీయగా యువగళాల స్వరసమరం. 10-30: స్పెషల్ సీరియల్: పిల్ల 11-00: స్పెషల్ మూవీ: మాధురి (అబ్బాస్, మాధురి)

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11:00 పోవే..పోరా రిపీట్
12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00 పటాస్ పంచెస్ రిపీట్
03:00 కిర్రాక్ కిడ్స్ రిపీట్

సాయంత్రం

04:00 పటాస్ రిపీట్
05:00 సండే కామెడీ మూవీ.. 'నువ్విలా'

రాత్రి

07:30 పటాస్ పంచెస్ రిపీట్
08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30 నా షో నా ఇష్టం రిపీట్
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ సద్గురు సన్నిధిలో (ఉ.6:00)
- ★ మానస (ఉ.6:30, 7:00, 10:00, 10:30, 11:00)
- ★ సైజ్ జీరో (ఉ.7:30)
- ★ అమృతం (ఉ.8:00, మ.12:00, 1:00, సా.6:00, రా.8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.12:30, 01:30, సా.06:30, రా.8:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ.9:00, మ.2:00, రా.7:00, 9:00, 10:00)
- ★ డా.ఈటీవీ (ఉ.09:30, మ.2:30, 3:30, రా.7:30, 9:30, 10:30)
- ★ అందరికి ఆరోగ్యం (మ.3:00)
- ★ అమృతం చిరుధాన్యాల స్పెషల్ (రా.11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలీషాపింగ్, 7-00: సన్‌రైజ్ సినిమా: నోట్‌బుక్ (రాజీవ్, గాయత్రి) 10-00: మార్నింగ్ షో: పేదరాశి పెద్దమ్మకథ (కాంతారావు) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: మంగమ్మగారి మనవడు (బాలకృష్ణ, సుహాసిని) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: నిన్ను కలిశాక (సంతోష్‌సామ్రాట్, ప్రీతిబాజ్‌పాయ్), రాత్రి: 7-00: ఫస్ట్ షో: అంతులేనికథ (జయప్రద, రజనీకాంత్, కమల్‌హాసన్) 10-00: అపురూపచిత్రాలు: హరనాథ్, జయలలిత నటించిన భక్తిరసచిత్రం 'శ్రీరామకథ' విశేషాలు

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలీ చెనా ముల్లంగి పరాటా & మష్రూమ్ మఫిన్స్, ఉ.8:30 వావ్ ఏమి రుచి (పార్సీ క్యూసైన్) - పార్సీ కట్‌లెట్ & చికెన్ కోకోనట్ మిల్క్ బనానా ఫ్లవర్, ఉ.9.30: గోరు ముద్దలు - మిక్స్డ్ దాల్ మిల్లెట్ కిచిడి, ఉ.9.45: మమ్మీస్ కిచెన్ - చిల్లీ చీజ్ ఫ్రైస్, ఉ.11.00: బాబాయ్ హోటల్ - చెట్టినాడ్ ఎగ్ కర్రీ & చెట్టినాడ్ ఎగ్ దోస, ఉ.11.30, సా.4.30: షాహీ దక్కని - పత్రానీ మచ్చి & దివానీ షోర్బా, మ.12.00, రా.8.30: సూపర్ ఛీఫ్ - గేమ్ షో, మ.1.00, సా.5.30: అతిథి - మీ ఇంటింటి నేస్తం, మ.1.30, రా.10.30: ఆహారవీధిలో - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.2.00: చోటా షెఫ్ - టమాటో అటుకులు, మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు - శెనగపప్పు పాయసం & శెనగపిండి పూరీలు, మ.2.45: పదండి విందుకు - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.3.15: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మిక్స్డ్ వెజ్ సాగూ, మ.3.30: కారాలు, పొడులు - ఉసిరి కారం & రాగి తీపి అట్టు పొడి, రా.7.30: చటపట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - వంకాయ బజ్జీ, రా.7.45: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - బ్రొకోలి సూప్, రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలిచెనా బొరుగుల ఉప్మా & పచ్చిమిర్చి మొక్కజొన్న మఫిన్స్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 0, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **ఆత్మవిశ్వాసమే ఆయుధం,** 01-00 ఈటీవీ 360 0, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **అమ్మ బరువు బిడ్డకు భారమే,** **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: శ్రీ మరియమ్మ పేజియమ్మన్ కాళి అమ్మన్ దేవస్థానం, పాలక్కాడ్, కేరళ, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 3600, 09-00: మార్గదర్శి: **ఆమీన్ సాయానీ,** 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 3600, 08-30 యువ (రి), 09 -00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **ఆత్మవిశ్వాసమే ఆయుధం,** 01-00 ఈటీవీ 3600, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర, శ్రీ ముక్కైశివాలయం, పాలక్కాడ్, కేరళ, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: **అమ్మ బరువు బిడ్డకు భారమే,** 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 3600, 09-00: మార్గదర్శి: **ఆమీన్ సాయానీ,** 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!.

ఏ ఛానల్లో ఏముంది.. 07-01-2018

SVBC (TTD) — **ఉదయం:** 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 భాస్కరం భువనేశ్వరం, 11-30 స్పెషల్ న్యూస్ - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్రనామామృతం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 కోణార్క్ స్పెషల్, 05-00 లైవ్ ఎస్.డి సేవ + స్పెషల్ న్యూస్ + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భవయామి రఘురామం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు + అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 అద్భుత ఆలయాలు - కుక్కి సుబ్రహ్మణ్యస్వామి, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీ రామ రసవాహిని శ్రీ సాటులూరి గోపాల కృష్ణమాచార్యులు.

భక్తి TV — **ఉదయం:** 06-00 శ్రీగణేశ సహస్రం, 6-30 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 అర్చన, 7-30 శ్రీ కనకధారస్తోత్రం, 8-00 పుణ్యక్షేత్రం, 8-30 వారఫలం, 9-30 ధర్మక్షేత్రం, 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం.. జీవననాదం, 04-30 పుణ్యక్షేత్రం, 5-00 శ్రీకనకధారస్తోత్రం, 5-30 శ్రీగణేశసహస్రం, 06-00 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 భక్తివిశేషాలు 7-30 వేదం..జీవననాదం, 8-00 స్వరార్చన, 9-00 వారఫలం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు 11-00 గోదామృతం.

జీ తెలుగు — **ఉదయం:** 06-30 టెలీషాపింగ్, 07-00 జీటియమ్- టెలీషాపింగ్, 07-30 ఓం కారం, 08-00 డా. సుభాష్ చంద్ర షో, 09-00 సినిమా: కందిరీగ, **మధ్యాహ్నం:** 12-30 సినిమా: లౌక్యం, 03-30 సినిమా: ఆనందోబ్రహ్మ, **సాయంత్రం:** 06-00 సినిమా: దువ్వాడ జగన్నాథం, **రాత్రి:** 09-00 సూపర్ సీరియల్ ఛాంపియన్‌షిప్ సీజన్-2 (రిపీట్), 10-00 గోల్డ్‌రష్ (రిపీట్), 11-00 పోలీస్ డైరీ.

మా — **ఉదయం:** 06-30 మ్యూజిక్ బాక్స్, 07-00 ఫిల్మ్ బేస్ట్, 07-30 విహారి, 08-00 రాశి ఫలాలు, 09-00 సినిమా: మిర్చి, **మధ్యాహ్నం:** 12-00 సినిమా: ఎటో వెళ్లిపోయింది మనసు, 03-00 సినిమా: S/o సత్యమూర్తి, **సాయంత్రం:** 06-00 సినిమా: నిన్నుకోరి, 09-00 సినిమా: జులాయి.

జెమిని — **ఉదయం:** 06-00 జెమిని కొత్త పాటలు, 06-30 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 సెల్ఫీ రాజా స్వీటీ రాణి, 08-30 సినిమా: బ్లేడ్ బాబ్జి, 11-30 సినిమా: రాధా, **మధ్యాహ్నం:** 02-30 సినిమా: లెజెండ్, **సాయంత్రం:** 05-30 సినిమా: కాటమరాయుడు, **రాత్రి:** 08-30 ఫిదా మీ ఫేవరేట్ స్టార్‌తో, 09-30 బ్లాక్‌బస్టర్, 10–30 సినిమా: మురారి.

HBO — **ఉదయం:** 06-00 లైసెన్స్ టు వెడ్, 07-27 గ్రీన్ లాంథర్న్, 09-30 స్టోర్క్స్, 11-00 టవర్ ఆఫ్ డెత్, మధ్యాహ్నం: 12-42 300: రైజ్ ఆఫ్ యాన్ ఎంపైర్, 02-24 ట్రాన్స్‌ఫార్మర్స్ : రివెంజ్ ఆఫ్ ది ఫాలెన్, **సాయంత్రం:** 05-06 సల్లీ, 06-56 వార్ డాగ్స్, **రాత్రి:** 08-59 ట్రిబుల్ ఎక్స్: రిటర్న్ ఆఫ్ జాండర్ కేజ్, 10-51 స్నూక్స్: ది గ్రేటర్ గుడ్.

స్టార్ మూవీస్ — **ఉదయం:** 06-16 పిక్సెల్స్, 08-04 ది ఇన్‌క్రెడిబుల్స్, 10-23 కార్స్, **మధ్యాహ్నం:** 12-43 టర్బో, 02-36 జతుర : ఎ స్పేస్ అడ్వెంచర్, **సాయంత్రం:** 04-42 ఫ్రోజెన్, **రాత్రి:** 06-48 రైజ్ ఆఫ్ ది ప్లానెట్ ఆఫ్ ది ఏప్స్, 09-00 కుంగ్ ఫూ హాజెల్, 11-08 ప్రెడేటర్.

సోనీ PIX — **ఉదయం:** 06-00 ది క్రానికల్ ఆఫ్ నార్నియా: ది లయన్, ది విచ్ అండ్ ది వార్డ్‌రోబ్, 08-50 మాన్‌స్టర్ హౌజ్, 10-49 ది ఇన్‌క్రెడిబుల్ హల్క్, **మధ్యాహ్నం:** 01-16 కెప్టెన్ అమెరికా: ది వింటర్ సోల్జర్, **సాయంత్రం:** 04-17 రాంబో: ఫస్ట్ బ్లడ్ పార్ట్-2, 06-21 అపోకలిప్టో, **రాత్రి:** 09-00 మిస్టర్ బీన్స్ హాలిడే, 10-55 2 ఫాస్ట్ 2 ఫ్యూరియస్.

అన్నదాతలో...

రేపు ఉదయం 6.30 గం.లకు

1. పూత, పిందె దశల్లో కందిలో చేపట్టాల్సిన సస్యరక్షణ
2. నువ్వులో ఎరువులు, నీటి యాజమాన్యం
3. జీరోటిల్లేజ్ విధానంలో మొక్కజొన్న సాగు

ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు



నీలి ఆకుపచ్చ నాచు వాడటం వల్ల లాభాలు: 30 శాతం వరకు నత్రజని రసాయన ఎరువును ఆదా చేసుకోవచ్చు. నత్రజనిని పొలం లోనే సులభంగా ఉత్పత్తి చేసుకోవచ్చు. నేల స్వభావాన్ని అభివృద్ధి పరుస్తుంది. ఎండలో ఆరబెట్టి చాలా కాలం వరకు నిల్వ ఉంచుకోవచ్చు. తక్కువ ఖర్చుతో వాడదగిన ఎరువు.

జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

మల్లెలో అధిక దిగుబడికి చర్యలు

మల్లె పూలలో నాణ్యమైన దిగుబడి రావాలంటే మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలని ఉద్యానశాఖ విశ్రాంత సంయుక్త సంచాలకుడు వేంపల్లి లక్ష్మిరెడ్డి సూచించారు.



కొమ్మ కత్తిరింపులు: పూలు పూసే రెమ్మల (కొమ్మలు)ను ఎక్కువ సంఖ్యలో పొందేందుకు, తద్వారా అధిక పూల దిగుబడి పొందేందుకు కొమ్మల కత్తిరింపులు తప్పక చేయాలి. కత్తిరింపులు చేసే ముందు మల్లె తోటలకు నవంబరు నుంచి నీరు పారించకుండా మొక్కలను నీటిఎద్దడికి గురిచేసి, వాడబెట్టి ఆకులు రాలే విధంగా చేయాలి. లీటరు నీటికి 3 గ్రాముల పెంటాక్లోరిఫినాల్ లేదా 3 గ్రాములు పొటాషియం అయొడైడ్ మొక్కలపై పిచికారి చేస్తే ఆకులు రాలతాయి. జనవరి మొదటి పక్షం నుంచి ఐదేళ్ల వయస్సు లోపు ఉన్న మల్లె తోటల్లో కొమ్మలను భూమి నుంచి రెండు అడుగులు ఉంచి మిగిలిన భాగాన్ని కత్తిరించాలి.

తవ్వకాలు: కొమ్మల కత్తిరింపులు చేసిన తరువాత తేలికపాటి తడినిచ్చి నేల మెత్తబడేలా చేయాలి. భూమి ఆరిన తరువాత మొక్కల చుట్టూ 30 సెం.మీ. వదిలి నేలను 15 సెం.మీ. లోతుకు తవ్వి వారం రోజులు ఎండనివ్వాలి. తేలిక తడి ఇచ్చి తేమ ఆరిన వెంటనే చెట్ల వరుసల మధ్యలో దున్ని కూడా కలుపు పోయేటట్లు చేయవచ్చు. పూలు పూసినప్పటి నుంచి పూల కోతలు ముగింపు వరకు కనీసం నాలుగైదుసార్లు తవ్వకాలు చేయాలి.

ఎరువులు: అవసరాన్ని మించి ఎరువులు ముఖ్యంగా నత్రజని ఎరువులు వేస్తే శాఖీయ పెరుగుదల ఎక్కువై పూల దిగుబడి తగ్గుతుంది. కత్తిరింపులు చేసిన తరువాత చేసే మొదటి తవ్వకం అయ్యాక వారం రోజులకు ఒక్కో చెట్టుకు 10కిలోల పశువులఎరువు, 500 గ్రాములు వేప లేదా ఆముదం పిండి, 200 గ్రాములు అమ్మోనియంసల్ఫేట్, 200 గ్రాములు సింగిల్ సూపర్‌ఫాస్ఫేట్, 75 గ్రాములు మ్యూరేట్‌ఆఫ్‌పొటాష్ గాడిలో వేసి మట్టితో మూసి వెంటనే నీటి తడివ్వాలి. ఒక దఫా పూసిన పూలను 10 రోజుల వరకు కోయాల్సి ఉంటుంది. ఇలా కోయడం పూర్తయిన తరువాత 10 రోజులు నీరు పారించకుండా కొద్దిగా వాడబెట్టి, తవ్వి చెట్టుకు 100 గ్రాములు సింగిల్ సూపర్‌ఫాస్ఫేట్, 100గ్రా. అమ్మోనియంసల్ఫేట్, 50 గ్రాములు మ్యూరేట్ ఆఫ్‌పొటాష్ గాడిలో వేసి మట్టితో కప్పి నీరు పారించాలి. ఈ విధంగా పూత దిగుబడి ఆగిపోయే లోపల నాలుగు సార్లు రసాయన ఎరువులు వేయాలి.

– న్యూస్‌టుడే, ఒంటిమిట్ట

వ్యవసాయ పరిజ్ఞానం-క్విజ్

1. భారతదేశంలో పత్తి పండించే నల్లరేగడి నేలలు ఏ సమూహం క్రిందకు వస్తాయి?
ఎ) అల్లూవియల్ సమూహం
బి) లాటరైట్ సమూహం
సి) చెర్నోజెమ్ సమూహం
డి) ఏ సమూహం క్రిందకు రావు - ప్రత్యేకమైనవి

2. క్రింద తెల్పిన మొక్కల్లో కొమ్మ కత్తిరింపుల వల్ల వ్యాప్తి లోకి వచ్చేవి ఏవి?
ఎ) అరటి బి) కనకాంబరం
సి) ద్రాక్ష - కార్నేషన్
డి) మామిడి, పనస, సపోట

3. తెలంగాణ ప్రాంతంలో అడ్సాలి చెరకు నాటుకు అనువైన సమయం ఏది?
ఎ) ఆగష్టు నుండి సెప్టెంబరు వరకు బి) జనవరి నుండి మార్చి వరకు సి) డిసెంబరు నుండి జనవరి వరకు డి) జూన్ మొదటి వారం నుండి జులై ఆఖరు వరకు

4. ప్రతి సంవత్సరం ఆపిల్‌బేర్ చెట్లకు కొమ్మ కత్తిరింపులు ఎప్పుడు చేయాలి?
ఎ) జనవరి మాసంలో బి) తొలకరి వర్షాలకు ముందు జూన్ లో
సి) కొమ్మ కత్తిరింపులు చేయరాదు
డి) ఏప్రిల్ మాసం

5. రబీ లేదా వేసవి పంటగా కృష్ణా - గోదావరి డెల్టా మరియు ఉత్తర కోస్తా ప్రాంతంలో నువ్వులు విత్తుటకు అనువైన సమయం ఏది?
ఎ) డిసెంబరు రెండవ పక్షం నుండి జనవరి పదిహేను వరకు
బి) జనవరి రెండు, మూడు వారాలు సి) జనవరి రెండవ పక్షం నుండి ఫిబ్రవరి మొదటి పక్షం వరకు డి) జనవరి - ఫిబ్రవరి

6. కందలో పక్వదశను గుర్తించడం ఎలా?
ఎ) ఆకులు పసుపుపచ్చ రంగులోకి మారి నేలపై పడిపోతాయి బి) వేర్లు దుంప నుండి పైకి వస్తాయి
సి) ప్రక్క కొమ్మలు వస్తాయి
డి) ఆకులు తెల్లగా మారిపోతాయి

7. ఖరీఫ్‌సీజన్‌లో బూడిద గుమ్మడి విత్తుటకు అనువైనసమయం ఏది?
ఎ) మే-జూన్ మొదటి వారము
బి) ఆగష్టు ఆఖరు వారం నుండి సెప్టెంబరు మొదటి వారం వరకు
సి) జూన్ నుండి ఆగష్టు రెండో వారము వరకు డి) వర్షారంభం నుండి చలి మొదలయ్యే వరకు, జూన్ నుండి అక్టోబరు

8. కార్కోరస్ కాప్సులారిస్ (జెఆర్‌సి –4444, జెఆర్‌సి–321) కార్కోరస్ ఒలిటోరియస్ (జెఆర్ఓ –632) అనునవి ఏ పంట రకాలు?
ఎ) సంకర వరి బి) సంకర పత్తి
సి) గోగు డి) జనుము

సమాధానాలు:
1) సి 2) సి 3) ఎ 4) డి 5) ఎ 6) ఎ 7) సి 8) డి

–కూర్పు: **గొంటుముక్కల రామయ్య,** కర్నూలు

గిరిజనుల స్వయం ఉపాధికి మరింత తోడ్పాటు

★ 11న మెగా రుణమేళా ★ ఐటీడీఏ పీవో హరేంద్రియప్రసాద్

కేఆర్‌పురం (బుట్టాయగూడెం), న్యూస్‌టుడే: మన్యంలోని గిరిజనుల స్వయం ఉపాధికి మరింత తోడ్పాటును అందిస్తున్నట్లు కేఆర్‌పురం ఐటీడీఏ పీవో ఎంఎన్ హరేంద్రియప్రసాద్ తెలిపారు. ఐటీడీఏ లో శనివారం ఉదయం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జన్మభూమి- మా ఊరులో భాగంగా ప్రత్యేక కార్యక్రమం కింద ఈ నెల 11న ఐటీడీఏ వద్ద మెగా రుణమేళా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ట్రైకార్ పథకం కింద జిల్లాలో రూ.8.37 కోట్ల అంచనా విలువతో 702 రుణ యూనిట్లు మంజూరు చేశామని అన్నారు. గతేడాది డిసెంబరు రెండు నుంచి ఈ యూనిట్లను మంజూరు చేయగా, లబ్ధిదారులకు రాయితీ కింద రూ.4.96 కోట్లు బ్యాంకులకు విడుదల చేశామని వివరించారు. దానికి సంబంధించి 10 మంది రైతులకు బిందుసేద్యం, 56 మందికి ట్రాక్టర్లు, 30 మందికి ఆయిల్ ఇంజిన్లు, 150 మందికి స్ప్రేయర్లు, 30 మందికి కూరగాయల పెంపకం సంబంధించిన యూనిట్లను ఈ రుణమేళాలో లబ్ధిదారులకు పంపిణీ అందిస్తామని అన్నారు. 10 మంది కొండరెడ్డి లబ్ధిదారులకు మేకల యూనిట్లను ఇస్తామని చెప్పారు. ఎన్ఎస్‌టీఎఫ్‌డీసీ కింద 8 మందికి ఇన్నోవా, నలుగురికి బొలేరో వాహనాలను అందిస్తామని తెలిపారు. ఇయర్ మార్క్ నిధుల ద్వారా 102 మంది మహిళలకు కుట్టు మిషన్లను మంజూరు చేశామని పీవో వివరించారు.


పీవో హరేంద్రియప్రసాద్

అన్ని ఆసుపత్రుల్లో ఖాళీల భర్తీ

మన్యం మండలాల్లోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఖాళీగా ఉన్న వైద్య పోస్టులను భర్తీ చేస్తున్నట్లు పీవో హరేంద్రియప్రసాద్ తెలిపారు. అన్ని ఆసుపత్రుల్లో 24 గంటల సేవలను అందుబాటులోకి తీసుకొస్తామని, అందుకు తగ్గట్టుగా సదుపాయాలను కల్పించామని అన్నారు. ఎల్ఎన్ డీపేటలో వైద్య సేవలు బాగా అందుతున్నాయని వెల్లడించారు. కేఆర్‌పురంలో ఇంకా మెరుగుపడాల్సి ఉందని, ఆసుపత్రి పరిధిలో వైద్య శిబిరాలను మరిన్ని నిర్వహించాలని ఆదేశించామని తెలియజేశారు. కొయిదా పరిధిలో వైద్యసేవల తీరుపై ఫిర్యాదులు అందుతున్నాయని పేర్కొన్నారు. మన్యానికి చంద్రన్న సంచార చికిత్స వాహనం అందుబాటులోకి వచ్చిందని, వేలేరుపాడుకు మరో వాహనాన్ని సమకూర్చనున్నట్లు చెప్పారు. ఇందుకు దాతలు రూ. లక్ష విరాళంగా ఇచ్చారని తెలిపారు. మన్యంలోని అంగన్‌వాడీ కేంద్రాలకు కోడిగుడ్లు, సరుకుల సరఫరాపై కూడా ప్రత్యేక దృష్టి పెడతామని వివరించారు. గిరిజన గ్రామాలకు రూ.11.96 కోట్ల అంచనా విలువతో 34 రహదారుల అభివృద్ధి పనులు మంజూరు కాగా 5 పనులు పూర్తి అయ్యాయని అన్నారు. మరో 17 పనులు పురోగతిలో ఉన్నాయని, ఇందుకు రూ.కోటి చెల్లించామని పేర్కొన్నారు. సంక్రాంతి తర్వాత ఐటీడీఏ పాలకవర్గం సమావేశాన్ని నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని, ఇందుకోసం కలెక్టర్‌తో చర్చించినట్లు చెప్పారు. పోగొండ ప్రాజెక్టు కింద పంట కాలువల తవ్వకం, ఇతర పనులను నెల రోజుల్లో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఏపీవో సీహెచ్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

18 ఏళ్లు నిండితే పెళ్లిళ్లు చేసుకోవచ్చు

రుద్రంకోట (వేలేరుపాడు), న్యూస్‌టుడే: పోలవరం పునరావాస పరిహారం తుది జాబితాలో పేర్లు నమోదైన 18 ఏళ్లు నిండిన యువతులు నిర్భయంగా పెళ్లిళ్లు చేసుకోవచ్చని, వారందరికీ తప్పక పరిహారం వర్తింపజేస్తామని కుక్కునూరు ఉపకలెక్టరు హరేంద్రియప్రసాద్ వెల్లడించారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా మండలంలోని రుద్రంకోట గ్రామంలో శనివారం జరిగిన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. సర్వే సమయానికి 18 ఏళ్లు నిండిన అమ్మాయిలకు పెళ్లిళ్లు చేస్తే పరిహారం వస్తుందో రాదోనని అపోహ తల్లిదండ్రుల్లో నెలకొన్న మాట వాస్తవమేనన్నారు. ఇకపై ఈ విషయంలో ఎటువంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని తెల్చిచెప్పారు. సహాయ పునరావాస కమిషనరు రేఖారాణి ఆదేశాల మేరకు లబ్ధిదారుల నుంచి వచ్చిన వినతులను పరిశీలిస్తున్నామని, వారిలో ఎవరు అర్హులో.. ఎవరు అనర్హులో తెలుసుకునేందుకు తిరిగి గ్రామాల్లో విచారణ నిర్వహిస్తామని అన్నారు. నియోజకవర్గ ప్రత్యేకాధికారి పి.సుబ్బరామయ్య మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా గర్భిణులకు సీమంతాలు చేశారు. రంగవల్లులు, ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. సర్పంచి నాగంపల్లి నారాయణమ్మ, మండల ప్రత్యేకాధికారి కె.ఆనంద్ బాబు, తహశీల్దారు పి. రవికుమార్, ఎంపీడీవో వై. అపర్ణ, ఎస్సై బీఎం.వెంకటరాజా, తెదేపా నాయకులు చీమల వెంకటేశ్వర్లు, శావిల ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

8న అగ్రిగేట్ కూలింగ్ ప్లాంట్ ప్రారంభం

సీఎం భద్రత విభాగం డీఎస్పీ రంగబాబు

పోలవరం, న్యూస్‌టుడే: ఈ నెల 8వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు పోలవరం పర్యటనను పురస్కరించుకుని ముఖ్యమంత్రి భద్రత విభాగం డీఎస్పీ రంగబాబు పోలవరం డీఎస్పీ ఏటీవీ రవికుమార్‌తో కలిసి భద్రత ఏర్పాట్లను శనివారం పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన మార్గాలను చూసిన రంగబాబు షెడ్యూలు వివరించారు. హెలికాప్టర్‌లో రానున్న చంద్రబాబు హిల్‌వ్యూ కొండపై హెలీప్యాడ్‌లో దిగి అక్కడ నుంచి కొత్తగా నిర్మించిన అగ్రిగేట్ కూలింగ్ ప్లాంట్‌ను ప్రారంభించనున్నారు. అనంతరం ఎగువ కాఫర్‌డ్యామ్ నిర్మాణ ప్రాంతంలో యంత్రాలకు పూజలు చేస్తారు. డయాఫ్రమ్‌వాల్ నిర్మాణ ప్రాంతం మీదుగా స్పిల్‌వే అత్యంత లోతులో జరుగుతున్న బ్లాకుల నిర్మాణాన్ని పరిశీలిస్తారు. 36 నుంచి 38 బ్లాకుల మధ్య జరుగుతున్న పనులను పరిశీలిస్తారు. గేట్లు తయారీ కేంద్రం వద్ద గేటు పనితీరుపై అధికారులు డెమో ఇస్తారు. అక్కడి నుంచి ప్రాజెక్టు క్యాంపు కార్యాలయానికి చేరుకుని జల వనరుల శాఖాధికారులతో సమీక్షిస్తారు. మధ్యాహ్నం ఒంటి గంటన్నరకు తాళ్లపూడిలో జరిగే జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి ముఖ్యమంత్రి బయలుదేరి వెళ్తారు. ఏర్పాట్ల పర్యవేక్షణలో స్పెషల్ బ్రాంచి డీఎస్పీ శ్రీనివాస్, సీఐ ఎం. రమేష్‌బాబు, ఎస్సై కె.శ్రీహరిరావు పాల్గొన్నారు.

పోలవరంలో జాతీయ అటవీ సర్వే

పోలవరం, న్యూస్‌టుడే: భవిష్యత్తులో అడవుల్లో అంతరించిపోనున్న జంతుజాతులు ఏమిటి? కొత్తగా పెరుగుతున్న జాతులు ఏమిటి అన్న దానిపై జాతీయ అటవీ సర్వే శాఖ బృందం పోలవరం మండలంలోని అటవీ ప్రాంతంలో ఐదు రోజుల పాటు సర్వే చేసినట్లు పోలవరం అటవీ శాఖ అధికారి ఎస్.దావీద్‌రాజు శనివారం చెప్పారు. బెంగళూరు కేంద్రంగా పనిచేసే ఈ బృందం గెడ్డపల్లి, ములగలగూడెం అటవీ ప్రాంతాల్లో సర్వే చేసినట్లు ఆయన తెలిపారు. అడవుల పెరుగుదల, క్షీణతతో పాటు, కార్బన్ ఉద్గారాలు ఏ మేరకు మొక్కలు స్వీకరించి ఆక్సిజన్ ఎంత వదులుతున్నాయి అన్నది బృందం పరిశీలించినట్లు చెప్పారు. ఏటా ఈ సర్వే జరుగుతుందని, ఒకసారి సర్వే చేసిన ప్రాంతంలో తిరిగి ఐదు సంవత్సరాలకు వచ్చి పరిశీలిస్తారన్నారు. దీనిపై సమగ్ర నివేదిక వెబ్‌సైట్‌లో ఉంటుందని, నష్టం జరిగేలా ఉంటే వెంటనే కేంద్ర అటవీ మంత్రిత్వ శాఖకు నివేదిక పంపుతారన్నారని తెలిపారు. ప్రతి జిల్లాలోని అటవీ ప్రాంతాల్లో జాతీయ అటవీ సర్వే శాఖ ఈ కార్యక్రమం నిర్వహిస్తుందని, ఇదంతా బెంగళూరు కేంద్రంగా జరుగుతుందని వివరించారు.

క్రికెట్ బెట్టింగ్ ముఠా అరెస్టు

రూ.15 లక్షల నగదు, ఇన్నోవా కారు, ఇతర సామగ్రి స్వాధీనం

గచ్చిబౌలి, న్యూస్‌టుడే : బాచుపల్లిలోని ఓ అపార్టుమెంట్ కేంద్రంగా క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడుతున్న ఓ ముఠా గుట్టును మాదాపూర్, శంషాబాద్ ఎస్ఓటీ పోలీసులు రట్టు చేశారు. నిందితుల నుంచి రూ.15 లక్షల నగదు, ఇన్నోవా కారు, 3 ల్యాప్‌టాప్‌లు, నోట్ ప్యాడ్, ఎల్ఈడీ టీవీ, కమ్యూనికేటర్‌తో పాటు చెక్‌బుక్, డెబిట్ కార్డులను స్వాధీనం చేసుకొని వారిని రిమాండ్‌కు తరలించారు. పోలీసుల కథనం మేరకు గుంటూరు జిల్లా రెంటచింతల ప్రాంతానికి చెందిన గొంటు రవికిరణ్‌రెడ్డి(33), పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన వెంకిబాబు(40), కూకట్‌పల్లి అడ్డగుట్టకు చెందిన కాసాని కోటిరెడ్డి(30), కేపీహెచ్‌బీ కాలనీకి చెందిన గున్న అప్పన్న(42), అజయ్‌రెడ్డి(23) ముఠాగా ఏర్పడి తేలికగా డబ్బు సంపాదించేందుకు క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడుతున్నారు. క్రికెట్ బెట్టింగ్ నిర్వహణలో ఆరితేరిన వెంకిబాబు సహకారంతో వీరంతా బాచుపల్లి ఠాణా పరిధిలోని ప్రగతినగర్ కాలనీలోని లక్ష్మీనిలయం అపార్ట్‌మెంట్‌లో ఆరు నెలల క్రితం ఓ ఫ్లాట్‌ను అద్దెకు తీసుకున్నారు. ఇక్కడి నుంచి క్రికెట్ బెట్టింగ్ వ్యవహారాన్ని మొదలు పెట్టారు. వైజాగ్‌లో ఉంటున్న వెంకిబాబు బెట్టింగ్‌కు ప్రధాన బుకీగా వ్యవహరిస్తున్నాడు. అక్కడి నుంచే ఫోన్‌లో బెట్టింగ్‌కు పాల్పడుతున్నాడు. శుక్రవారం సమాచారం అందుకున్న ఎస్ఓటీ పోలీసులు బాచుపల్లి పోలీసుల సహకారంతో ప్రగతినగర్‌లోని సదరు ఫ్లాట్‌పై దాడులు చేసి నిందితుల్లో నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. ప్రధాన బుకీ వెంకిబాబు పరారీలో ఉన్నాడు. సుమారు ఆరు నెలలుగా ఈ బెట్టింగ్ వ్యవహారాన్ని నడుపుతున్నట్లు, బెట్టింగ్ లావాదేవీలను ఆన్‌లైన్‌లో నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.

'ఫ్లో' విజేతగా ఏలూరు జట్టు

హోరాహోరీగా సాగిన తుది పోరు

ఏలూరు విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఫుట్‌బాల్ లీగ్ వెస్ట్‌గోదావరి (ఫ్లో) టోర్నీ మూడో సీజన్ విజేతగా ఏలూరు జట్టు నిలిచింది. ఈ టోర్నీలో భాగంగా కొద్దిరోజులుగా జిల్లాలో వివిధ ప్రాంతాల్లో ఫుట్‌బాల్ లీగ్ మ్యాచ్‌లను నిర్వహించారు. ఫైనల్స్‌కు చేరుకున్న ఏలూరు, నరసాపురం జట్ల మధ్య తుది మ్యాచ్‌ను ఏలూరు ఏఎస్ఆర్ మైదానంలో శనివారం సాయంత్రం నిర్వహించారు. హోరాహోరీగా సాగిన తుదిపోరులో ఏలూరు జట్టు విజేతగా నిలిచింది. తొలి అర్ధ భాగంలో ఇరు జట్లు 1-1 స్కోరు సాధించి సమ ఉజ్జీవులుగా నిలిచాయి. దీంతో రెండో అర్ధభాగంలో పోరు ఉత్కంఠ భరితంగా సాగింది. చివరికి ఏలూరు జట్టు క్రీడాకారులు మరోగోల్ సాధించడంతో విజయం సాధించారు. అనంతరం బహుమతుల ప్రదానోత్సవాన్ని నిర్వహించారు. నైజీరియా క్రీడాకారుడు వేదికపై తెలుగు పాటలు పాడి అందరినీ హుషారెత్తించాడు. బహుమతుల ప్రదానోత్సవానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ భాస్కర్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫుట్‌బాల్ క్రీడకు కూడా తగిన ప్రాధాన్యతనిస్తూ ఫ్లో ప్రతినిధులు జిల్లాలో ఏటా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఫ్లో ఛైర్మన్ శ్రీధర్ మాట్లాడుతూ ఫుట్‌బాల్ క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో గత మూడేళ్లుగా జిల్లాలో ఈ టోర్నీని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం కలెక్టర్ భాస్కర్ విజేతలకు బహుమతులను అందజేశారు. విజేతగా నిలిచిన జట్టుకు రూ.2 లక్షలు, ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.లక్ష, మిగిలిన జట్లకు రూ.75 వేల చొప్పున బహుమతులను, జ్ఞాపికలను అందజేశారు. జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి బి.సుబ్బారావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



విజేతగా నిలిచిన జట్టుతో కలెక్టర్ భాస్కర్ తదితరులు

ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇవ్వాలి

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ఉమ్మడి సర్వీసు రూల్స్‌పై హైకోర్టులో ఉన్న స్టేటస్కోను ఎత్తివేయించి ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇవ్వాలని యు.టి.ఎఫ్. రాష్ట్ర అధ్యక్షుడు షేక్ సాబ్జీ డిమాండు చేశారు. ద్వారకాతిరుమల యు.టి.ఎఫ్. భవనంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇస్తే డీఎస్సీలో 4 వేలకు పైగా పోస్టులు కలుస్తాయన్నారు. క్రమబద్ధీకరణలో ఉన్నత పాఠశాలలకు అదనంగా అవసరమైన 5735 స్కూలు అసిస్టెంట్ పోస్టులు, 1531 పీఈటీ పోస్టులు, 268 పండిట్ పోస్టులు మంజూరుచేయాలన్నారు. అప్‌గ్రేడ్ అయిన లాంగ్వేజ్ పండిట్, పీఈటీ పోస్టుల్లో మిగిలిన 30 శాతం పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని కోరారు. ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు పదో పీఆర్సీ బకాయిలు రూ. 5 వేల కోట్లు రెండున్నర సంవత్సరాల నుంచి చెల్లించడం లేదని, దీనివల్ల రూ.2 వేల కోట్లు వడ్డీ రూపంలో నష్టపోయామన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో వాటిని చెల్లించాలని కోరారు. 11వ పీఆర్సీ కమిటీని నియమించాలన్నారు. ఈ డిమాండ్ల సాధనకు ఈ నెల 29న అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నాలు చేపడతామన్నారు. అలాగే సి.పి.ఎస్. రద్దు కోసం పెన్షనర్స్ సాధన సమితి ఆధ్వర్యంలో ఈనెల 9న తాలూకా కేంద్రాల్లో జరిగే ధర్నాల్లో ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్లు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షుడు సీహెచ్ జగన్మోహనరావు, మండల అధ్యక్షుడు జి.దేవానందరావు, గౌరవ అధ్యక్షుడు బి.గంగరాజు, టి.శ్రీనివాసరావు, రంగాచార్యులు, కె.ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.


విలేకరులతో మాట్లాడుతున్న షేక్ సాబ్జీ



భారత విదేశాంగ శాఖ నూతన కార్యదర్శిగా విజయ్ కేశవ్ గోఖలే నియమితులయ్యారు. 2018 జనవరి 28 న పదవీ విరమణ పొందనున్న ఎస్. జై శంకర్ స్థానంలో ఈయన బాధ్యతలు చేపడతారు. 2017 లో భారత్-చైనా నడుమ డోక్లామ్‌లో 73 రోజులపాటు చోటు చేసుకున్న సైనిక ప్రతిష్ఠంభనను చర్చల ద్వారా పరిష్కరించడంలో కీలకపాత్ర పోషించిన విజయ్ ఈ పదవిలో రెండేళ్ల పాటు ఉంటారు.

ప్రతిభ

పౌరసత్వం పొందిన తొలి రోబో..?

కరెంట్ అఫైర్స్

1. 2018 జనవరి 1 న ఏ రెండు దేశాలు ఆయా దేశాల్లోని అణుకేంద్రాలు, వాటికి సంబంధించిన సమాచారాన్ని పరస్పరం మార్పిడి చేసుకున్నాయి? (ఈ రెండు దేశాల్లోని అణుకేంద్రాలపై పరస్పర దాడుల నిషేధ ఒప్పందం 1988 డిసెంబరు 31 న జరగ్గా, 1991 జనవరి 27 నుంచి అమల్లోకి వచ్చింది. దీని ప్రకారం ప్రతి ఏడాదీ జనవరి 1 న అణుకేంద్రాలు, సంబంధిత అంశాల సమాచారాన్ని మార్చుకుంటారు.)
   ఎ) ఉత్తర కొరియా - దక్షిణ కొరియా
   బి) ఇజ్రాయెల్ - పాలస్తీనా
   సి) ఇరాన్ - ఇరాక్ డి) భారత్ - పాకిస్థాన్

2. దేశ ప్రజలకు ఇచ్చిన నూతన సంవత్సర సందేశంలో 'అణ్వాయుధాలు ప్రయోగించే మీట ఎల్లప్పుడూ నా టేబుల్‌పైనే ఉంటుంది' అని వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన వ్యక్తి ఎవరు?
   ఎ) అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్
   బి) ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్
   సి) ఇరాన్ అధ్యక్షుడు హసన్ రౌహనీ
   డి) దక్షిణ కొరియా అధ్యక్షుడు మూన్‌జేఇన్

3. భారత్, మొజాంబిక్‌లలో లభ్యమయ్యే బొగ్గు నుంచి మిథనాల్ తయారీకి ఉన్న అవకాశాలపై అధ్యయనానికి కేంద్ర ఉక్కుశాఖ ఎవరి నేతృత్వంలో టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది? (ఇది 60 రోజుల్లోపు నివేదిక అందించాల్సి ఉంటుంది).
   ఎ) నీతి ఆయోగ్ సభ్యుడు వి.కె. సారస్వత్
   బి) విశాఖ ఉక్కు సీఎండీ పి. మధుసూదన్
   సి) పారిశ్రామికవేత్త సజ్జన్ జిందాల్
   డి) రిలయన్స్ అధినేత ముఖేశ్ అంబానీ

4. ప్రకృతి సేద్యంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారుగా ఇటీవల ఎవరు నియమితులయ్యారు? (2017 డిసెంబరు 31 నుంచి తొమ్మిది రోజులపాటు గుంటూరు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సమీపంలో ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు.)
   ఎ) రాజేంద్రసింగ్ బి) సుభాష్ పాలేకర్
   సి) బిందేశ్వర్ పాఠక్ డి) ఎం.ఎస్. స్వామినాథన్

5. 29 వ విజయవాడ పుస్తక మహోత్సవాన్ని 2018 జనవరి 1 న విజయవాడ స్వరాజ్య మైదానంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎవరితో కలిసి ప్రారంభించారు? (మాతృభాషను కాపాడుకునేందుకు 2018 ని 'తెలుగు భాష పరిరక్షణ' సంవత్సరంగా ఈ సందర్భంగా చంద్రబాబు ప్రకటించారు.)
   ఎ) నరేంద్ర మోదీ బి) ఎం. వెంకయ్యనాయుడు
   సి) రామ్‌నాథ్ కోవింద్ డి) సుష్మా స్వరాజ్

6. ప్రతిష్ఠాత్మక దేశవాళీ క్రికెట్ ఛాంపియన్‌షిప్ రంజీ ట్రోఫీని 2018 జనవరి 1 న ఏ జట్టు నెగ్గింది? (ఇండోర్‌లో జరిగిన ఫైనల్లో 9 వికెట్ల తేడాతో ఏడుసార్లు రంజీ ఛాంపియన్ దిల్లీపై ఘనవిజయం సాధించింది. ఈ జట్టు ఈ ట్రోఫీ గెలవడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ జట్టు కెప్టెన్‌గా ఫైజ్ ఫజల్ వ్యవహరించాడు.)
   ఎ) బరోడా బి) బెంగాల్ సి) ఝార్ఖండ్ డి) విదర్భ



జైరాం ఠాకూర్ హిమాచల్‌ప్రదేశ్ 14 వ ముఖ్యమంత్రిగా 2017 డిసెంబరు 27 న ప్రమాణ స్వీకారం చేశారు. సిమ్లాలోని ప్రసిద్ధ రిడ్జి మైదానంలో ఈ కార్యక్రమం జరిగింది. గవర్నర్ ఆచార్య దేవవ్రత్ తొలుత ముఖ్యమంత్రితో, ఆ తర్వాత 11 మంది మంత్రులతో ప్రమాణం చేయించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

7. 78 వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనను (నుమాయిష్ - 2018) 2018 జనవరి 1 న హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఎవరు ప్రారంభించారు?
   ఎ) తెలంగాణ ఉపముఖ్యమంత్రి మహమూద్ అలీ
   బి) తెలంగాణ ఆర్థికమంత్రి, ఎగ్జిబిషన్ సొసైటీ అధ్యక్షుడు ఈటల రాజేందర్
   సి) తెలంగాణ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి
   డి) పై ముగ్గురూ

8. ఏ రాష్ట్రంలోని ఉత్తర కాశీ జిల్లాలోని మట్లి అనే గ్రామంలో ఐటీబీపీ అధికారులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్ 2017 డిసెంబరు 31 న నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు? (చైనాకు సరిహద్దున ఉన్న నెలాంగ్ లోయలో 11,700 అడుగుల ఎత్తున ఉన్న ఈ ప్రాంతంలో ఉష్ణోగ్రతలు మైనస్ 15 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోతుంటాయి. ఇక్కడ పర్యటించిన తొలి హోంమంత్రిగా రాజ్‌నాథ్ వార్తల్లో నిలిచారు)
   ఎ) జమ్మూ కశ్మీర్ బి) హిమాచల్ ప్రదేశ్
   సి) సిక్కిం డి) ఉత్తరాఖండ్



9. ఆంధ్రప్రదేశ్ నూతన డీజీపీగా ఎం. మాలకొండయ్య మంగళగిరిలోని ఏపీ పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏ రోజున బాధ్యతలు తీసుకున్నారు? (ఎన్. సాంబశివ రావు స్థానంలో ఈయన బాధ్యతలు స్వీకరించారు.)
   ఎ) 2017 డిసెంబరు 30 బి) 2017 డిసెంబరు 31
   సి) 2018 జనవరి 1 డి) 2018 జనవరి 2

10. ఆకర్షణీయ నగరాల కార్యక్రమం కింద 60 నగరాలకు విడుదల చేసిన రూ. 9,860 కోట్లలో ఎంత శాతం మేర మాత్రమే ఖర్చయినట్లు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ వెల్లడించింది?
   ఎ) 7% బి) 17% సి) 27% డి) 37%

11. ఇటీవల ఏ ఐఐటీలో నిర్వహించిన టెక్‌ఫెస్ట్ 2017 లో ప్రపంచంలోనే మొదటి పౌరసత్వం పొందిన రోబో 'సోఫియా' ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది? (సోఫియా తొలిసారిగా మన దేశానికి వచ్చింది. అత్యాధునిక పరిజ్ఞానం, కృత్రిమ మేధస్సును ఉపయోగించి హాంకాంగ్‌లోని హన్సన్ రోబోటిక్స్ లిమిటెడ్ సంస్థ తయారు చేసిన సోఫియాకు సౌదీ అరేబియా పౌరసత్వం ప్రసాదించింది).
   ఎ) ఐఐటీ మద్రాస్ బి) ఐఐటీ ఖరగ్‌పూర్
   సి) ఐఐటీ బాంబే డి) ఐఐటీ కాన్పూర్

12. తెలంగాణలో 2016 లో పోలిస్తే 2017 లో నేరాలు ఎంత శాతం పెరిగినట్లు డీజీపీ ఎం. మహేందర్ రెడ్డి వెల్లడించారు?
   ఎ) 10.93% బి) 12.93%
   సి) 14.93% డి) 16.93%

13. అధికార పత్రాలను సభలో ప్రవేశపెట్టేటప్పుడు 'అర్థిస్తున్నా' (ఐ బెగ్) అనే పదాన్ని వాడొద్దంటూ ఇటీవల ఎవరు కేంద్ర మంత్రులకు సూచించారు?
   ఎ) రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్
   బి) లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్
   సి) రాజ్యసభ ఛైర్మన్ ఎం. వెంకయ్య నాయుడు
   డి) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

14. దివ్యాంగులను సాధారణ వ్యక్తులు వివాహం చేసుకుంటే ప్రస్తుతం ఇస్తున్న రూ. 50 వేల ప్రోత్సాహాన్ని తెలంగాణ ప్రభుత్వం ఎంతకు పెంచింది?
   ఎ) రూ. 75 వేలు బి) రూ. లక్ష
   సి) రూ. 1.5 లక్షలు డి) రూ. 2 లక్షలు

15. తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం 2018 జనవరి 2 న ఏర్పాటు చేసింది. దీనికి ఛైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు? (ఛైర్మన్‌తో పాటు అయిదుగురు సభ్యులుగా నియమితులయ్యారు)
   ఎ) బోయిళ్ల విద్యాసాగర్ బి) చిలకమర్రి నర్సింహ
   సి) ఎర్రోళ్ల శ్రీనివాస్ డి) సుంకపాక దేవయ్య

16. ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించ తలపెట్టిన 105 వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ సమావేశాలను అనివార్య కారణాల వల్ల రద్దు చేసిన ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్ (ఇస్కా) తిరిగి వాటిని 2018 మార్చిలో ఏ నగరంలో నిర్వహించాలని నిర్ణయించింది?
   ఎ) ఇంఫాల్ బి) ఇటానగర్
   సి) కోహిమా డి) గువహటి

17. ప్రస్తుతం అమెరికాలో కొనసాగుతున్న గూగుల్ ఎక్స్ తొలిసారిగా అమెరికా వెలుపల భారత్‌లోని ఏ నగరంలో తమ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది? (విప్లవాత్మక పరిజ్ఞానాలను అందుబాటులోకి తేవాలనే ప్రధాన లక్ష్యంతో ఈ సంస్థ పరిశోధనలు చేస్తుంటుంది. ఇప్పటికే ఈ సంస్థ ప్రాజెక్ట్ లూన్, ప్రాజెక్ట్ మకాని, ప్రాజెక్ట్ వింగ్, ప్రాజెక్ట్ ఫాగ్‌హోర్న్ పేరిట పలు పరిశోధనలు చేపట్టింది.)
   ఎ) ముంబయి బి) బెంగళూరు
   సి) విశాఖపట్నం డి) హైదరాబాద్

18. 2016 తో పోలిస్తే 2017 లో ఆంధ్రప్రదేశ్‌లో నేరాలు ఎంత శాతం పెరిగినట్లు 2017 వార్షిక నేరగణాంక నివేదిక వెల్లడించింది?
   ఎ) 12.73% బి) 16.73%
   సి) 20.73% డి) 24.73%

19. 2017 డిసెంబరు 25 న దేశంలోనే తొలి ఏసీ సబర్బన్ రైలును ఏ నగరంలోని బొరివిలి - చర్చిగేట్ స్టేషన్ల మధ్య ప్రారంభించారు?
   ఎ) దిల్లీ బి) బెంగళూరు
   సి) చెన్నై డి) ముంబయి

20. 15 ఏళ్ల తర్వాత రాజ్యసభలో ఏ రోజున ప్రశ్నోత్తరాల సమయంలో ప్రశ్నోత్తరాల జాబితాలోని అన్ని ప్రశ్నలు అడిగే అవకాశం దక్కింది? (చివరిసారి 2002 లో జరిగిన 197 వ సమావేశంలో ప్రశ్నోత్తరాల జాబితాలోని అన్ని ప్రశ్నలను సభలో ప్రస్తావించే అవకాశం దక్కింది. అప్పట్లో ప్రశ్నలు వేసిన 20 మందిలో 10 మంది హాజరుకాకపోవడంతో అది సాధ్యమైంది. కానీ తాజాగా సభలో కొందరు సభ్యులు హాజరు కాకపోయినా వారి స్థానంలో మరికొందరికి అవకాశం కల్పించి మొత్తం 18 మందితో మాట్లాడించారు.)
   ఎ) 2018 జనవరి 1 బి) 2018 జనవరి 2
   సి) 2018 జనవరి 3 డి) 2018 జనవరి 4

జవాబులు

1–డి	6–డి	11–సి	16–ఎ
2–బి	7–డి	12–బి	17–సి
3–ఎ	8–డి	13–సి	18–డి
4–బి	9–బి	14–బి	19–డి
5–బి	10–ఎ	15–సి	20–బి



రచయిత
సీహెచ్. కృష్ణప్రసాద్
విషయ నిపుణులు

మీ అభిప్రాయాలు పంపాల్సిన మెయిల్ ఐడీ
pratibhadesk@eenadu.net

వ్యవసాయానికి నిరంతర ఉచిత విద్యుత్

- తెలంగాణ రాష్ట్రంలోని మొత్తం 23 లక్షల వ్యవసాయ పంపు సెట్లకు 24 గంటలపాటు నిరంతరాయంగా నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించే కార్యక్రమాన్ని 2017 డిసెంబరు 31 అర్ధరాత్రి 12 : 01 గంటలకు ప్రారంభించారు.
- 2014 జూన్ 2 న తెలంగాణ అవతరించే నాటికి రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 6,573 మెగావాట్లు. 2018 జనవరి 1 నాటికి అందుబాటులోకి వచ్చిన విద్యుత్ 14,913 యూనిట్లు.
- వ్యవసాయానికి 24 గంటల సరఫరా చేయడంతోపాటు రాష్ట్రంలోని అన్ని రంగాలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడానికి గడిచిన మూడున్నరేళ్ల కాలంలో విద్యుత్ సంస్థలు రూ. 12,316 కోట్ల వ్యయంతో పంపిణీ, సరఫరా వ్యవస్థలను పటిష్ఠం చేశాయి. 514 కొత్త సబ్‌స్టేషన్లు, 1724 కొత్త పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, 19,514 కిలోమీటర్ల కొత్త లైన్లు నిర్మించాయి.
- ఆర్థిక ప్రగతికి సూచికగా పేర్కొనే తలసరి విద్యుత్ వినియోగంలో తెలంగాణ రాష్ట్రం దేశ సగటును మించింది. తెలంగాణ ఏర్పడే నాటికి తలసరి విద్యుత్ వినియోగం 1200 యూనిట్లు. నేడు 1505 కు పెరిగింది.
- తెలంగాణ విద్యుత్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధిశాఖ మంత్రి జి. జగదీష్ రెడ్డి. తెలంగాణ ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ దేవులపల్లి ప్రభాకరరావు.

అయిదో విడత 'జన్మభూమి - మా ఊరు'

- 5 వ విడత 'జన్మభూమి - మా ఊరు' కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకాశం జిల్లా దర్శిలో 2018 జనవరి 2 న ప్రారంభించారు. జనవరి 11 వరకూ ఈ కార్యక్రమం కొనసాగనుంది.
- జన్మభూమి కార్యక్రమాన్ని గతంలో కంటే భిన్నంగా రోజుకో అంశం చొప్పున 9 రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు.
- మొదటి రోజు సంక్షేమం - సంతృప్తి, రెండో రోజు ఆరోగ్యం - ఆనందం, మూడో రోజు స్వచ్ఛాంధ్ర ప్రదేశ్, నాలుగో రోజు విద్య - వికాసం, అయిదో రోజు మౌలిక సదుపాయాలు, ఆరో రోజు సహజ వనరులు - అభివృద్ధి, ఏడో రోజు వ్యవసాయ, అనుబంధ రంగాల అభివృద్ధి, ఎనిమిదో రోజు సుపరిపాలన - టెక్నాలజీ వినియోగం, తొమ్మిదో రోజు విజన్ స్వర్ణాంధ్రప్రదేశ్ - పేదరికంపై గెలుపు అనే అంశాల పేరిట 'జన్మభూమి - మా ఊరు'ను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కార్యక్రమం చివరి రోజు జనవరి 11 న 'ఆనంద లహరి'ని నిర్వహించాలని నిర్ణయించింది.
- ఈ ఏడాది ఉగాది నుంచి పెళ్లికానుక పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా ప్రకటించారు. ఎస్టీలకు రూ. 50 వేలు, ఎస్సీలకు రూ. 40 వేలు, బీసీలకు రూ. 30 వేలు చొప్పున పెళ్లి సమయంలో వారి ఖాతాల్లో జమ చేస్తామని ముఖ్యమంత్రి తన ప్రసంగంలో పేర్కొన్నారు. 2018 లో రాష్ట్రంలో లక్ష పెళ్లిళ్లకు సాయం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు.
- పాఠశాల విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా రూ. 1617 కోట్లతో ఉపకార వేతనాలు అందిస్తున్నామని, కొత్తగా 1.50 లక్షల మందికి రేషన్ కార్డులు అందిస్తున్నామని, 19 లక్షల ఇళ్ల నిర్మాణం జరుగుతోందని సీఎం తన ప్రసంగంలో వెల్లడించారు.
- రాష్ట్రవ్యాప్తంగా 5 వేల వర్చువల్ తరగతులు ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా చంద్రబాబు తెలిపారు.

Ajay Viswanaduni

Q: Sir, we are chatting in English as per our knowledge. But while talking to others (Directly) in English, the flow is missing. So how to resolve this one?

A: What is important is practice. The more you speak in English wrongly or rightly, without any fear of making mistakes, your English will improve. Don't be afraid of making mistakes; through mistakes we learn. Avoid fear. Whenever you have an opportunity, speak only in English. Language is mostly a matter of practice. Secondly, listen to English news telecasts every day. Read the newspaper every day. This will help you a lot.

Sanyasirao

Q: Sir, I want to know about tenses. How can we find out whether it is a present, past or future?

A: Am, is, are, verbs like go (with I, we, you and they) and goes (with he, she and it), do, does, have, has, verbs beginning with have / has are all present tense forms.

Was / were, verbs like went, sang, liked, did, had, verbs beginning with had are all past tense forms.

All verbs beginning with shall / will are future tense forms.

ప్రతిభ

స్పోకెన్ ఇంగ్లిష్ పాత సంచికల కోసం చూడండి.. www.eenadupratibha.net

SPOKEN ENGLISH ఆంగ్లభాషణ 973

'Leaps and bounds' means...?



P.V. Madhu

Q: Dear Educator, please clarify the following doubts of English grammar.

i) Does communication mean good speaking skills ONLY? or ALSO includes good skills of reading, writing, expressing, listening, smiling, friendly & encouraging nodding?

A: Communication skills mean, not only good speaking skills, but also communicating your ideas in writing too, and sometimes by signs and gestures. It also includes listening skills.

Q: i) Leaps and bounds ii) Far and wide - వీటికి అర్థం ఏమిటి?

A: i) Make progress very quickly

ii) Over a large area. Eg: His name spread far and wide.

K. Eswaraiah, Guntakal

Q: Sir, please translate the following sentences into Telugu.

1. What is the aim of the land for run.
2. Then what should be the choice for India.
3. I am going fight to the last.
4. I will stick that last.
5. Get tuffs get going.
6. Hard to be parted form.
7. The law is what matters.
8. Father figure. 9. Hands in gloves
10. Get yourself tested
11. He can't see wood for the trees.
12. He took me off to the school.

A: 1) దీని సందర్భం తెలిస్తే తప్ప అర్థం తెలియదు.

2) అప్పుడు భారత్ దేన్ని ఎంచుకోవాలి?

3) చివరిదాకా పోరాడతాను.

4) దాన్ని నేను చివర అంటిస్తాను.

5) ఇది 'Get tough, get going' = 'నిక్కచ్చిగా ఉండి పని కానివ్వు', కానీ సందర్భం తెలిస్తే తప్ప దీని అర్థం సరిగా చెప్పలేం.

6) విడిపోవడం కష్టంగా ఉంటుంది.

7) చట్టం ముఖ్యం. 8) తండ్రిలాంటి వాడు

9) ఒకరితో ఒకరు చేతులు కలపడం, మంచి/ చెడు చేసేందుకు

10) పరీక్ష చేయించుకో

11) చిన్నచిన్న విషయాలను మాత్రమే అర్థం చేసుకుని, పెద్ద విషయాలు పట్టించుకోకపోవడం

12) నన్నతడు బడికి తీసుకెళ్లాడు.

Q: Sir, please translate the following into English.

1. ఈ సిమెంటులో జీవం ఉంది.
2. ఆడపిల్ల చదువు అవనికి వెలుగు.
3. ప్రకృతి వ్యవసాయం (సుభాష్ పాలేకర్ అనే శాస్త్రవేత్త దీని గురించి ప్రచారం చేస్తుంటారు)
4. ఒక్కడే, మంజునాథుడొక్కడే.
5. కల్లంలో కన్నీటి వాన. 6. వాస్తవంలోకి వెలుగు కల.
7. కత్తులు దూసిన పుంజులు 8. రాజకీయ క్రినీడలు.
9. నాన్నకు ప్రేమతో 10. చెమటలు పట్టించాడు.
11. నేను వాళ్లతో అగ్రిమెంట్ రాయించుకున్నాను.
12. నౌకను నావికా దళాధికారి జల ప్రవేశం చేయించారు.

A: 1) This cement has life in it.

2) A woman's education lights up the world.

3) Agriculture without the use of fertilizers / Organic agriculture.

4) There is only one god, that is Manjunath.

5) Rain of tears in the agricultural field.

6) I don't understand the meaning of it. Perhaps the translation is, 'The dream of light in reality'.

7) No correct translation for it.

8) Political shadows

9) To dad with love

10) He made me sweat with fear

11) I had them write the agreement.

12) The navy chief launched the ship.

G. Nageswara Rao

Q: Most of the times while listening English news/ conversation on radio, I have observed, 'I would say' or 'I would recommend' what is the meaning of 'I would' in the context?

A: 1) Here, 'would' means wish. I would say = I wish to say.

Q: a) Minister said last year he would construct a club in the town, but not yet constructed.

b) Minister said last year he will construct a club in the town, but not yet constructed.

- Which sentence is correct?


A: Yes, if the work is not completed till now, we can use will, but would is always better. 'I will say' refers to the future = I am going to say in future.

Syed Azeez

Q: Sir, please explain correct usage of this words: Could, would, has, had, been, might, should, have.

A: 'Could' expresses ability to do something in the past. Eg: I could understand what he said yesterday = I was able to understand what he said yesterday. However, 'could' means to be able to do something in the past, but did not do it.

'Would' is often used as the past tense of will. Eg: He says he will do it (Present tense). He said he would do it (in the past). Would has other meanings too. 'Would' sometimes means 'wish'. Eg: I would (wish) rather go than stay here. 'Would' also means preference. It has other meanings too.



'Has' means to own / possess something, and 'has' is always used with he, she and it, whereas 'have' is used with I, we, you, and they. Eg: a) He/ she has a lot of property. Eg: b) The car (it) has four wheels. 'Had' is the past form of have/ has. They had a lot of property (in the past). He had a car (in the past).

'Been' is not used independently. It is used as, have been, has been, and had been. I/ we/ you/ they have been, and he/ she/ it has been means that I/ we/ you/ they have been, and he/she/it has been at some place or in some position starting from sometime in the past and are there till now or even now.

'Should' = must. He should do it = He must do it (duty / compulsion / necessity).

Srinu Saibaba

Q: Sir, please let me know the meaning of the following words.

i) Somebody else ii) Someone else

iii) In some way or the other

iv) In spite of (eg: In spite of initiate stringent action on corruption somebody else are catching somewhere else).

A: i) Somebody else = ii) someone else = some other person. Eg: He did not do it, but somebody else/ someone else did it.

iii) In some way or the other = in any way.

iv) In spite of = despite. (though / but).

Eg: In spite of his wealth, he does not spend much = He is rich, <u>but</u> he does not spend much.

★ Though very strict action is taken, some people continue to be corrupt.

Kantipudi Kameswara Rao

Q: Respected sir, please let me know whether the following sentence is correct or not.

He saw a young lady of <u>no more</u> than 17.

A: The sentence is correct, though he saw a young lady of not more than 17 is better. However, till the age of 18, girls are called girls and not ladies.



Writer

- M. Suresan

VOCABULARY



1. Passionate = Showing or caused by strong feelings (భావోద్వేగంతో ఉన్న).

Eg: The speaker made a passionate request to the listeners not to yield to corruption.

★ Passionate X Apathetic / indifferent (శ్రద్ధ లేని/ అనాసక్తిగా ఉన్న).

Eg: Some leaders are apathetic/indifferent to people's welfare.

2. Sumptuous = Expensive and of high quality (చాలా ఖరీదైన/ ఉత్తమ శ్రేణికి చెందిన)

Eg: They served us a sumptuous meal.

★ Sumptuous X Economical (పొదుపైన).

Eg: In spite of their wealth, they are very economical.

3. Scandal = An immoral action causing public anger (ప్రజలకు కోపం కలిగించే అవినీతికరమైన పని).

Eg: Most of our ministers are involved in scandals.

★ Scandal X honour (గౌరవం)

4. Degraded = Show disrespect to someone (ఎవరినైనా కించపరిచే).

Eg: Because of his corrupt practices he has been degraded from his respectable position.

★ Degraded X Elevate / promote (ఎత్తయిన స్థానంలో ఉంచు/ ఉన్నతీకరించు).

Eg: Because of his honesty he has been elevated to a higher position.

5. Antidote = A medicine which acts against poison (విషానికి విరుగుడు).

Eg: This will act as an antidote to the poison she has taken.

★ Antidote X venom / poison. (విషం)

Eg: He has taken poison to commit suicide.

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...

స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.

Email your questions to: pratibhadesk@eenadu.net

ఎన్నిసార్లు పిలిచినా..!

❖ కాలువల పనులకు వీడని గ్రహణం ❖ ముందుకురాని గుత్తేదారులు
❖ మూడోసారి టెండర్లపైనే ఆశలు ❖ పశ్చిమడెల్టాలో ఇదీ తీరు



జిన్నూరు ప్రాంతంలో నరసాపురం ప్రధాన కాలువపై దాదాపు నాలుగేళ్ల కిందట నిర్మించిన వంతెన. దీనికి అనుసంధానంగా అప్రోచ్ రహదారి పనులు చేపట్టకపోవడంతో ఇలా నిరుపయోగంగా ఉంది. రూ.1.3 కోట్లతో అంచనాలు సిద్ధం చేసి రెండుసార్లు టెండర్ పిలిచినా రెండేళ్లుగా పనులు కార్యరూపం దాల్చడం లేదు. మూడోసారి పిలిచారు.

పాలకొల్లు, న్యూస్‌టుడే

పశ్చిమ డెల్టా ప్రాంతంలో వ్యవసాయానికి కీలకమైన పంటకాలువలు, మురుగుకాలువల పనులకు గ్రహణం పట్టింది. ఈ ఏడాది వేసవిలో చేపట్టాల్సిన పనులకు సంబంధించి రూ.వందల కోట్ల అంచనాలతో జలవనరుల శాఖ యంత్రాంగం ప్రతిపాదనలను సిద్ధంచేసి టెండర్లు పిలిచింది. ఇప్పటివరకు రెండుసార్లు పిలిచినా ఏ ఒక్క పనికీ గుత్తేదారులు ముందుకు రాకపోవడంతో మూడోసారి పిలవాల్సి వచ్చింది. ఈసారి ఏమవుతుందోనని జలవనరుల శాఖ అధికారుల్లో ఒకింత కలవరం వ్యక్తమవుతోంది. గతేడాది అరకొర పనులతోనే సరిపెట్టడంతో పనుల తీరుపై ప్రజాప్రతినిధులతోపాటు కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పరిణామాలతో ఈసారైనా అన్ని పనులు పూర్తిచేయాలని లక్ష్యం నిర్దేశించుకున్నా క్షేత్రస్థాయిలో అడ్డంకులు ఎదురవుతున్నాయి.

వేసవిలో కాలువలు కట్టివేసిన వెంటనే పనులు చేపట్టాలంటే అనుమతులు రావడం, టెండర్లు పిలవడం, ఖరారు కావడం, ఒప్పంద పత్రాలు అందించడం వంటి క్రతువులన్నీ చకచక జరగాలి. వీటన్నిటికి దాదాపు రెండు నెలలకు పైగానే సమయం పడుతుంది. వీటికి ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చినా ఆ తర్వాత పనులే ముందుకు సాగడంలేదు. ఈసారి టెండర్లు కాకుంటే మాత్రం పనులు ప్రారంభించేందుకు తీవ్ర జాప్యం చోటు చేసుకుంటుందని భావిస్తున్నారు. అదే జరిగితే హడావుడి పనులతో అరకొరగానే సరిపెట్టాల్సి వస్తుంది.

నిధులు రాకే నిర్వేదం

కాలువలు, మురుగు కాలువలపై పనులు చేపట్టేందుకు గుత్తేదారులు ముందుకు రాకపోవడానికి నిధులు మంజూరు కాకపోవడమే కారణమని తెలుస్తోంది. చేసిన పనులకు సైతం నిధులు రాకపోవడంతో కొత్త పనులు చేపట్టేందుకు సొమ్ములు లేక వదిలేస్తున్నట్లు సమాచారం. ఉదాహరణకు ఒక గుత్తేదారునికి రూ.2 కోట్ల వరకు చేసిన పనికి రావాల్సి ఉంది. దీంతో కొత్త పనులు వేసేందుకు వెనుకంజ వేస్తున్నారు. అందరి పరిస్థితి ఇలాగే ఉంది. జిల్లా మొత్తమ్మీద చేసిన పనులకు సంబంధించి మొత్తంగా రూ.40 కోట్ల వరకు బకాయిలు ఉన్నట్లు సమాచారం. ఈ నిధులను ఇస్తే మాత్రం కొత్త పనులకు టెండర్లు పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. పనులు ముందుకు కదలాలంటే నిధులు వచ్చేలా ప్రజాప్రతినిధులు దృష్టి పెట్టాలని రైతులు కోరుతున్నారు.

ఈసారి ఖరారు..



కాలువలు, మురుగు కాలువలపై పనులకు సంబంధించి ఈసారి టెండర్లు ఖరారవుతాయి. ఇప్పటికి రెండుసార్లు పిలిచిన ఏ ఒక్క పనికి గుత్తేదారులు ముందుకురాకపోవడంతో మూడోసారి పిలిచాం. రెండు మూడు రోజుల్లో టెండర్ల గడువు ముగియగానే తెరుస్తాం. టెండరు ఖరారైన పనులకు వెంటనే ఒప్పంద పత్రం తీసుకుని అనుమతులు ఇస్తాం. కాలువలు కట్టివేసిన వెంటనే పనులు మొదలుపెట్టేలా ప్రత్యేక దృష్టిపెడతాం. ఈసారి రైతులకు అవసరమైన అన్నిపనులు నూరు శాతం పూర్తిచేయాలనే లక్ష్యంగా పెట్టుకున్నాం.

- ఆర్.రఘునాథ్, ఎస్ఈ, జలవనరుల శాఖ, ఏలూరు



వేడంగి ప్రాంతంలో నరసాపురం ప్రధాన కాలువపై అసంపూర్తిగా నిలిచిన వంతెన. రెండేళ్ల క్రితం రూ.2.50 కోట్లతో తలపెట్టిన పనులు 90 శాతం వరకు పూర్తయ్యాయి. రూ.కోటి వరకు డబ్బులు అందలేదని గుత్తేదారు మిగిలిన పనులు చేయడం లేదు.

❖ ప్రధాన కాలువలు	: 11
❖ కాలువ పనులకు నిధులు	: రూ.93.73 కోట్లు
❖ తలపెట్టిన పనులు	: 92
❖ మేజరు మురుగు కాలువలు	: 21
❖ మీడియం మురుగు కాలువలు	: 59
❖ మురుగు కాలువ పనులకు నిధులు	: రూ.32.14 కోట్లు
❖ తలపెట్టిన పనులు	: 61
❖ గతంలో చేపట్టిన పనులకు రావాల్సిన నిధులు	: రూ.40 కోట్లు పైనే

2016లో పనుల తీరిలా..

❖ పంట, మురుగు కాలువల పనులకు నిధులు	: రూ.54.76 కోట్లు
❖ ప్రతిపాదించిన మొత్తం పనులు	: 114
❖ టెండర్‌కు నోచుకున్నవి	: 93
❖ పనుల విలువ	: రూ.44 కోట్లు
❖ జరిగిన పనులు	: 32
❖ జరిగిన పనుల విలువ	: రూ.15 కోట్లు

2017లో పనులు ఇలా..

❖ పంట, మురుగు కాలువల పనులకు నిధులు	: రూ.219 కోట్లు
❖ ప్రతిపాదించిన మొత్తం పనులు	: 188
❖ టెండర్‌కు నోచుకున్న పనులు	: 156
❖ పనుల విలువ	: రూ.165 కోట్లు.
❖ జరిగిన పనులు	: 58
❖ పనుల విలువ	: రూ.25 కోట్లు

పశ్చిమ వారంటే ముఖ్యమంత్రికి ఎంతో ఇష్టం



హెలీపాడ్ ప్రదేశాన్ని పరిశీలిస్తున్న ఎంపీ మురళీమోహన్, మంత్రి జవహర్

ఎంపీ మాగంటి మురళీమోహన్

తాళ్లపూడి, న్యూస్‌టుడే: పశ్చిమ గోదావరి జిల్లా వారంటే ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎంతో ఇష్టమని, ఇక్కడంతా తెదేపా మినహా మరొకటి రానీయలేదని రాజమహేంద్రవరం ఎంపీ మాగంటి మురళీమోహన్ పేర్కొన్నారు. తాళ్లపూడిలో ఈనెల 8న జరిగే జన్మభూమి - మాఊరు కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో జరుగుతున్న ఏర్పాట్లను రాజమహేంద్రవరం ఎంపీ మాగంటి మురళీమోహన్, మంత్రి జవహర్‌లు శనివారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పాడిపంటలు, వ్యవసాయ ఆధారిత పంటలపై ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. పలు శాఖలకు సంబంధించిన స్టాల్స్‌ను ఏర్పాటు చేస్తామని, సభాప్రాంగణమంతా పచ్చనితోరణాలతో అలంకరిస్తారని తెలిపారు. హెలీపాడ్ నుంచి రెండెద్దుల బండిపై ముఖ్యమంత్రి చంద్రబాబు వచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. 25వేల మందికి సరిపడా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. మంత్రి జవహర్ మాట్లాడుతూ అందరూ సమష్టిగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామన్నారు. ఏర్పాట్లుకు సంబంధించిన పలు విషయాలను జేసీ-2 షరీఫ్‌ను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు సుబ్బారాయచౌదరి, మాజీ సర్పంచి పరమేశ్వరరావు, ఏఎంసీ ఛైర్మన్ వేగిచిన్నా, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆచంట

అధ్వానంగా రహదారులు

పోడూరు, న్యూస్‌టుడే: పెనుమదం గ్రామ శివారు తెలుగుపాలెం కాలనీలో రహదారులు అధ్వానంగా ఉండడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్థులు చెబుతున్నారు. రహదారుల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. **పెనుమదం:** గ్రామ శివారు చిట్టీతగుంటలో పలుచోట్ల అంతర్గత రహదారులు, డ్రెయిన్లు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

9 నుంచి కబడ్డీ పోటీలు

పాలకొల్లుగ్రామీణ, న్యూస్‌టుడే: స్థానిక పాలమూరు యూత్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు ఏర్పాటు చేస్తున్నామని నిర్వాహకుడు పంచదార నారాయణస్వామినాయుడు శనివారం తెలిపారు. గ్రామంలో జనవరి 9, 10, 11, 12 తేదీల్లో నిర్వహించే పోటీల్లో విజేతలకు రూ.10వేలు, రూ.5వేలు, రూ.3,500, రూ.1000 చొప్పున నగదు బహుమతులు అందజేస్తామన్నారు. వివరాలకు చరవాణి నంబర్లు 99496 58383, 80967 25961ను సంప్రదించాలని సూచించారు.

రంగవల్లులకు ఆహ్వానం

ధనుర్మాసం వచ్చిందంటే చాలు ఇంటి ముంగిట వేసే రంగవల్లుల్లో ప్రావీణ్యాన్ని చూపించాలని ప్రతీ ఒక్కరు ఆరాటపడుతుంటారు. అలా మీరు వేసిన ముగ్గును ముద్రణలో చూడాలని అనుకుంటున్నారా..! ఆ అవకాశం మీకు 'ఈనాడు' కల్పిస్తోంది. చేయాల్సిందల్లా.. ఇంటి ఆవరణలో మీరు వేసిన ముగ్గుతోపాటు ఫొటో దిగి.. మీ పేరు, ఊరు, మండలం జతపరిచి వాట్సాప్‌లో కింది ఇచ్చిన నంబరుకు పంపించడమే. ఫొటో ప్రచురణ తుది నిర్ణయం నిర్వాహకులదే.

వాట్సాప్ నంబరు

96186 78906



కె. మనస్వి, వడలి



కె. జ్యోతి వేడంగి



శ్రావణి, పెనుగొండ

నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి

ఎ.వేమవరం (ఆచంట), న్యూస్‌టుడే: ఈ ఏడాది జరిగే పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని ఎ.వేమవరం సర్పంచి కనపాల స్వర్ణకుమారి సూచించారు. శనివారం స్థానికంగా జరిగిన గ్రామసభలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష మెటీరియల్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు మెటీరియల్ పుస్తకాలను అందజేస్తున్న సర్పంచి స్వర్ణకుమారి

కోడిపందేలు వద్దు.. క్రీడలే ముద్దు

❒ హైకోర్టు ఆగ్రహంతో కదలిన పోలీసులు ❒ సంక్రాంతి సంబరాల పేరుతో ఆటలు పోటీలు

ఆచంట, న్యూస్‌టుడే: సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందేలు, జూదం నిర్వహణపై రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేయడంతో యువతను క్రీడల వైపు మళ్లించే ప్రయత్నాలకు పోలీసులు నాంధి పలికారు. విధిగా క్రీడలను నిర్వహించి యువతను చెడు వ్యసనాల వైపు వెళ్లకుండా చూడాలని జిల్లా పోలీసుశాఖ భావించడంతో ఆ దిశగా అడుగులు పడుతున్నాయి. 'కోడి పందేలు వద్దు.. క్రీడలే ముద్దు' నినాదంతో ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తూ వివిధ ఆటలు పోటీలు నిర్వహిస్తున్నారు. శనివారం ఆచంట ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో స్థానిక పోలీసులు యువకులకు వాలీబాల్, బాలికలకు కబడ్డీ పోటీలు నిర్వహించారు. పోటీల్లో విజేతలకు పాలకొల్లు సీఐ కె.రజనీకుమార్, ఎస్సై ఏజీఎస్ మూర్తి చేతులు మీదుగా జ్ఞాపికలను అందజేశారు.



విజేతలతో సీఐ, ఎస్సై తదితరులు



దేవ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన అవగాహన సదస్సు



పోలీసులు ముద్రించిన ఫ్లెక్సీ

ఆటలతోనే ఆనందం...



పండుగ సమయంలో చెడు వ్యసనాలు వైపు వెళితే అనర్థాలు, ఇబ్బందులు తప్ప సంతోషం ఉండదు. ఆ నాలుగు రోజులపాటు స్నేహితులతో కలిసి ఆటల పోటీల్లో పాల్గొంటే సంతోషం, ఆనందంతోపాటు ఆరోగ్యపరంగా మేలు జరుగుతుంది. ఇప్పటి నుంచే క్రీడలపై ఆసక్తి కలిగించాలనే ఆలోచనతో సంక్రాంతి సంబరాలను నిర్వహిస్తున్నాం. ప్రతి గ్రామంలో క్రీడలతోపాటు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం.

- కె.రజనీకుమార్, సీఐ, పాలకొల్లు గ్రామీణ.

కోడిపందేలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు

ములపర్రు,దేవ(పెనుగొండ), న్యూస్‌టుడే: హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం కోడిపందేలు, పేకాట, గుండాట, జూదం నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని పెనుగొండ ఎస్సై బి.వై.కిరణ్‌కుమార్ తెలిపారు. శనివారం ములపర్రు, దేవ పంచాయతీ ఆవరణలో కోడి పందేలపై పోలీసుశాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కిరణ్‌కుమార్ మాట్లాడారు. అనంతరం తహశీల్దార్ బొడ్డు శ్రీనివాస రావు ప్రసంగించారు.



భోగి మంటలు వేస్తున్న దృశ్యం



హరిదాస్ వేషంలో ...

తెలుగు సంస్కృతికి ప్రతీక సంక్రాంతి

సిద్ధాంతం(పెనుగొండ), న్యూస్‌టుడే: సంక్రాంతి తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకని జడ్పీటీసీ సభ్యుడు రొంగల రవికుమార్ తెలిపారు. శనివారం సిద్ధాంతం హోలీ ఏంజెల్స్ ఆంగ్ల పాఠశాలలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో రవికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు భోగి మంటల విశిష్ఠత, హరిదాస్ కీర్తనలు, ముగ్గులు వేయడం, బొమ్మల కొలువు, కోలాటం తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచి బిరుదుగంటి రత్నరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంగీతాప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినుల కోలాటం

1 నుంచి జీఎస్టీ నూతన వేబిల్లు విధానం

తణుకు, న్యూస్‌టుడే: దేశ వ్యాప్తంగా వచ్చే నెల ఒకటి నుంచి జీఎస్టీ నూతన వేబిల్లు విధానం అమల్లోకి వస్తుందని వాణిజ్య పన్నుల శాఖ అసిస్టెంట్ కమిషనర్ కేఎస్ఆర్ ఆంజనేయులు తెలిపారు. నూతన వేబిల్లు విధానంపై స్థానిక రోటరీ క్లబ్‌లో వ్యాపారులు, ఎకౌంటెంట్లకు శనివారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈనెల 15 నుంచి 31 వరకు కొత్త విధానం ప్రయోగాత్మకంగా ఆన్‌లైన్‌లో అమల్లో ఉంటుందని, వచ్చే నెల నుంచి పక్కాగా అమలవుతుందని వెల్లడించారు. అనంతరం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.



నృత్యం చేస్తున్న విద్యార్థులు

కళలను ప్రోత్సహించాలి

పెనుగొండ, న్యూస్‌టుడే: విద్యార్థులు కళలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా పాల్గొనేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని జిల్లా ఎన్‌సీసీ అధికారి బొమ్మదేవర ప్రభాకర్ తెలిపారు. శనివారం ఎస్.వి.కె.పి డాక్టర్ కె.ఎస్ రాజు ఆర్ట్స్, సైన్స్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ జోనల్ యువజనోత్సవం ప్రారంభ సమావేశానికి జిల్లా యువజన సర్వీసుల జిల్లా మేనేజర్ కె.ఎస్ ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముగింపు సమావేశానికి జిల్ల ఎన్ఎస్ఎస్ అధికారి బి.ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం అధ్యక్షత వహించిన ప్రిన్సిపల్ ఎన్.సూర్యనారాయణ రాజు మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ సెక్రటరీ, కరస్పాండెంట్ పిల్లి పుల్లంశెట్టి, ఎన్ఎస్ఎస్ అధికారులు డి.వి.ఆర్ శ్రీనివాస్, కె.వి.సురేష్‌బాబు, టి.దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

సినిమా — పాలకొల్లు

అడబాల థియేటర్స్ స్క్రీన్1	ఎంసిఎ
అడబాల థియేటర్స్ స్క్రీన్ 2	అమెజాన్ అడ్వంచర్స్
గీతా అన్నపూర్ణ	హలో
మారుతి	ఒక్క క్షణం
శ్రీనివాస డీలక్స్	2 కంట్రీస్
శ్రీనివాస మినీ	ఆక్సిజన్
శ్రీనివాస డిజిటల్	అదిరింది
రంజని	సారథి

ప్రతి ఎకరానికి నీరు అందించాలి

ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు



నారుమళ్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు

అప్పిచెరువు, పెనుమదం, అప్పన్నచెరువు(పోడూరు), న్యూస్‌టుడే: వ్యవసాయం ఆధారంగా జీవించే రైతులు, కూలీలకు ఇబ్బందులు కలుగకుండా ప్రతి ఎకరాకు నీరు అందించాలని నీటి పారుదల శాఖ అధికారులకు పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు సూచించారు. పోడూరు మండలంలోని పెనుమదం, అప్పిచెరువు, అప్పన్నచెరువు గ్రామాల్లో తీవ్ర సాగునీటి ఎద్దడి ఎదుర్కొంటున్న మట్టపర్రు ఉపకాలువ, చిన్నకాలువలకు సంబంధించి సంఖ్య 1, 2 కాలువలను, పంట పొలాలను పొలంబాట కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు రైతులు, అధికారులతో మాట్లాడి సమస్యను అడిగి తెలుసుకున్నారు. నీటి ఎద్దడి ఉన్న కాలువలు, పొలాలను పరిశీలించి అధికారులు, రైతులతో మాట్లాడారు. చించినాడ కాలువ నుంచి మట్టపర్రు ఉపకాలువలను సుమారు 6 కి.మీ. మేర తవ్వకాలను జరపాలని అధికారులను ఆదేశించారు. సీలేరు జలాల ద్వారా రబీ పంటకు సాగునీరు అందించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని చెప్పారు. ప్రతి ఎకరానికి నీరు అందించేందుకు కృషి చేస్తున్నామని వెల్లడించారు. కార్యక్రమంలో రాచకొండ విశ్వనాథం, నీటి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వడలి(పెనుగొండ), న్యూస్‌టుడే:

అద్దె భవనంలో అవస్థలు



సమస్య: వడలిలో అయిదేళ్ల కిందట నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రం నేటి వరకు ప్రారంభోత్సవానికి నోచుకోలేదు. చిన్నారులు అద్దె భవనంలో ఇబ్బందులు పడుతున్నారు. **- ఉప్పలపాటి చంటి, వడలి**

సమాధానం: సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తాను.
- నీలగిరి వెంకటేశ్వరి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సిద్ధాంతం సెక్టార్

పేరుకుపోయిన చెత్త



సమస్య: వడలిలో గొల్లసత్తయ్య వీధి చివర చెత్త పేరుకుపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.
- కట్టా శ్రీనివాసరావు, వడలి

సమాధానం: పరిశీలించి, చర్యలు చేపడతాను.
- సత్తి శ్రీనివాసరెడ్డి, వడలి పంచాయతీ గ్రామ కార్యదర్శి

మీరూ ఈ దిగువ నంబర్లకు పంపొచ్చు..
ఆచంట 80085 74467
పోడూరు 97010 69969



క్రిస్మస్ వేడుకల్లో నృత్యప్రదర్శన చేస్తున్న చిన్నారులు

ఏసుక్రీస్తు బాటలో నడవాలి

తామరాడ(పెనుగొండ),న్యూస్‌టుడే: సర్వమానవాళి కోసం ప్రాణాలర్పించిన ఏసుక్రీస్తు బాటలో నడవాలని పాస్టర్ రెవ యేసురత్నం తెలిపారు. శనివారం తామరాడ సియోన్ ప్రార్థన మందిరంలో క్రిస్మస్ వేడుకల్లో భాగంగా కొవ్వొత్తుల ప్రదర్శన చేశారు. కేక్ కోసి అందరికి పంచారు. చిన్నారులు, యువకులు గీతాలను ఆలపించారు. చిన్నారుల నృత్య ఆకట్టుకున్నాయి.

ఆచంట

పల్లె కబుర్లు

పోడూరు, న్యూస్‌టుడే: కవిటం: గ్రామ శివారు నల్లవెంకయ్యచెరువు కాలనీలో పలుచోట్ల రహదారులు అధ్వానంగా ఉన్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. **పోడూరు:** గ్రామ శివారు ప్రాంతాల్లో పొలాలకు సాగునీరు అందడం లేదని, దీంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఆవేదన చెందుతున్నారు.

చేతి వృత్తే ఆధారం.. యువతకు ఆదర్శం..!

స్వయం ఉపాధి బాటలో ముందంజ

పోడూరు, జిన్నూరు (పోడూరు), న్యూస్‌టుడే

ఎవరో వస్తారు.. ఏదో చేస్తారని ఎదురు చూడకుండా స్వశక్తిని నమ్ముకుని పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. స్వయం ఉపాధి బాటలో యువత అడుగులు ముందుకు వేస్తూ స్ఫూర్తి పథంలో పయనిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగం కోసం నిరీక్షించకుండా వారికి నచ్చిన వృత్తులను ఎంచుకుని తమ కాళ్లపై తాము నిలబడుతున్నారు. నిరుద్యోగ సమస్య అడ్డుకాదని, కుటుంబ పోషణకు, జీవనోపాధి ముఖ్యమని యువకులు నిరూపిస్తున్నారు. తోటివారికి ఉపాధిని చూపిస్తూ కుటుంబ పోషణకు భరోసాగా చేదోడువాదోడుగా నిలుస్తూ వివిధ వృత్తుల్లో రాణిస్తున్నారు. పలు కళలను ఎంపిక చేసుకుని తమదైన శైలిలో ప్రావీణ్యం సాధిస్తున్నారు. అరకొరగా చదివిన వారుసైతం వివిధ కళలు వృత్తుల్లో ఎదిగి ఉన్నత చదువులు చదివిన వారికి సైతం పనికల్పించడం ద్వారా ఉపాధి చూపుతున్నారు.



బొమ్మలకు రంగులు వేస్తున్న దృశ్యం



ఇనుప గేట్లను తయారు చేస్తున్న రాజేష్, సుబ్రహ్మణ్యం

విగ్రహాల తయారీలో దిట్ట..



చిన్నతనం నుంచి చిత్రలేఖనంపై ఆసక్తి ఉండేది. డిగ్రీ పూర్తయిన వెంటనే ఖాళీగా ఉండకుండా విగ్రహాల తయారీ నేర్చుకుని నీల్‌కమల్ ఆర్ట్స్ పేరుతో సొంతంగా విగ్రహాల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసుకున్నాను. దేవతామూర్తులు, ఇతర విగ్రహాలను అవలీలగా తయారు చేస్తున్నాం. జీవకళ ఉట్టి పడేలా తయారు చేయడంతో ఆదరణ బాగుంది. ఏటా వినాయక చవితి, దసరా ఉత్సవాల్లో అధిక సంఖ్యలో బొమ్మలు తయారు చేస్తాం. సుమారు 10మంది ఈ పనిలో పాల్గొంటున్నాం. దీంతో అందరికీ ఉపాధి అవకాశం కలుగుతుంది.
-నీల్‌కమల్ మూర్తి, జిన్నూరు.

కుటుంబానికి ఆసరాగా...

మిత్రులం ఇద్దరం కలిసి వెల్డింగ్ పనిని ఎంచుకుని కుటుంబ పోషణకు ఆసరాగా నిలుస్తున్నాం. మాకు తోడు మరో నలుగురికి ఉపాధి కల్పిస్తున్నాం. సమష్టిగా పనిని పంచుకుని ముందుకు సాగుతున్నాం. తమకు ప్రభుత్వం రుణాలను అందించి ప్రోత్సహిస్తే మరింత మందికి మేలు చేకూరుస్తాం.
- జి.వి.రాజేష్, తమ్మా సుబ్రహ్మణ్యం, పోడూరు



గృహోపకరణాలను తయారు చేస్తున్న పుల్లారావు, తదితరులు

వడ్రంగి పనే ఆధారం...

డిగ్రీ పూర్తి చేశాను. ప్రభుత్వ కొలువుల కోసం ఎదురుచూడకుండా నా తండ్రి కామేశ్వరరావు చేసే వండ్రంగి పనిలో సాయం ఉంటూ పనులు నేర్చుకున్నాను. చేస్తున్న పనినే ఆధారం చేసుకుని చదువు సాగించలేక నిరుద్యోగాన్ని జయించి ఈ వృత్తిని జీవనోపాధిగా ఎంచుకున్నాను. పోడూరు పరిసర ప్రాంతాల్లో గృహాలు, గృహోపకరణాలు అవసరమైన వస్తువులు తయారు చేస్తున్నాం. ప్రస్తుతం అధునాతన విధానంలో ఇనుప సామగ్రి ద్వారా పనులు త్వరితగతిని పూర్తి చేస్తున్నాం. **- ఎం.పుల్లారావు, పోడూరు**

ప్రజాసమస్యలు పరిష్కరించేందుకే జన్మభూమి: మంత్రి పితాని

ఆచంట, న్యూస్‌టుడే: నియోజకవర్గ కేంద్రం ఆచంట గ్రామంలో ఉన్న వివాదం మరెక్కడ ఉండదని, ఏ ఒక్క అభివృద్ధి పని చేపడదామన్న అడుగడుగున అడ్డు వస్తారని రాష్ట్ర మంత్రి పితాని సత్యనారాయణ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. శనివారం రాత్రి ఆచంట పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచి బీర తిరుపతమ్మ అధ్యక్షతన 'జన్మభూమి-మాఊరు' గ్రామ సభ జరిగింది. ఈ సందర్భంగా స్థానికులు పెద్ద ఎత్తున వినతులు ఇచ్చేందుకు బారులు తీరారు. ఇళ్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని పలువురు మంత్రికి విన్నవించుకున్నారు. మరో పక్క పింఛన్లు, రేషన్‌కార్డులు దరఖాస్తులపై అధికారులు సరైన సమాచారం ఇవ్వకపోవడంతో ఆయన తీవ్ర అసహనానికి గురయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెనుగొండలో ఇళ్ల స్థలాలు కోసం సుమారు 29 ఎకరాలు భూమిని సేకరిస్తే, ఇక్కడ మాత్రం ఎకరం స్థలం కూడా సేకరించడం సాధ్యం కాలేదని తెలిపారు. ప్రైవేటు భూమి సేకరణకు ప్రతిపాదిస్తే సదరు రైతులు కోర్టుకు ఎక్కారని తెలిపారు. ఆఖరికి ప్రభుత్వ స్థలంలో ప్రభుత్వ కార్యాలయం నిర్మించదలిస్తే కూడా కోర్టుకు వెళ్లారన్నారు. నియోజకవర్గ కేంద్రాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని ప్రయత్నిస్తే వివాదాలు సృష్టించి విసుగు పుట్టించారని అసహనం వ్యక్తం చేశారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ రేషన్‌కార్డులు, పింఛన్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేకాధికారి గంగయ్య, మండల ప్రత్యేకాధికారి పీవీ కొండయ్య, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఆచంటలో రాత్రి జరిగిన జన్మభూమి సభలో మాట్లాడుతున్న మంత్రి పితాని

వెంటనే నోటీసులు జారీ చేయండి

పాలమూరు, గర్వు(పెనుమంట్ర గ్రామీణ), న్యూస్‌టుడే: పాలమూరులో సాగు నీటి ప్రవాహానికి ఆటంకం కలిగిస్తూ డ్రెయిన్‌లోకి రొయ్యల చెరువుల నీటి వ్యర్థాలను వదులుతున్న చెరువుల దారులకు వెంటనే నోటీసులు జారీ చేయాలని కార్మిక శాఖ మంత్రి పితాని సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. పాలమూరు, గర్వు గ్రామాల్లో జరిగిన జన్మభూమి కార్యక్రమానికి హాజరైన మంత్రి పితాని మాట్లాడారు. రైతులకు ఇబ్బంది కలిగించే ఏ చర్య అయినా ఉపేక్షించేది లేదన్నారు. చెరువుదారులు ఎవరైనా సరే వెంటనే నోటీసులు జారీ చేసి తగిన చర్యలు చేపట్టాలని కోరారు. పాలమూరు ఎస్సీ శ్మశాన వాటికకు వెళ్లే దారి సమస్య పరిష్కారానికి ఎన్ని రోజులు పడుతుందని తహశీల్దార్ వెంకట్రావును మంత్రి ప్రశ్నించారు. అనంతరం రేషన్ కార్డులు, పట్టాదారు పాస్ పుస్తకాలు, పింఛన్లు, 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్, స్కాలర్ షిప్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పర్యవేక్షణ అధికారి డాక్టర్ బి.గంగయ్య, మండల ప్రత్యేకాధికారి రంగలక్ష్మీదేవి, ఏఎంసీ ఛైర్మన్ సానబోయిన గోపాలకృష్ణ, జడ్పీటీసీ సత్తిసాయి ఆదినారాయణ రెడ్డి, ఎంపీపీ కె.సరోజిని, వైస్ ఎంపీపీ కె.బాలాజీవనకుమార్, సర్పంచులు చింతపల్లి రామకృష్ణ, కోమటి సత్యవతి, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పి.పోలవరం, కవిటం, జగన్నాథపురం, పోడూరు(పోడూరు), న్యూస్‌టుడే: ప్రజాసమస్యలు పరిష్కరించేందుకే జన్మభూమి గ్రామసభలు నిర్వహిస్తున్నామని ఉపాధి కల్పన, కార్మిక శాఖ మంత్రి పితాని సత్యనారాయణ తెలిపారు. పోడూరు మండలంలోని పి.పోలవరం, కవిటం, జగన్నాథపురం, పోడూరు గ్రామాల్లో శనివారం సర్పంచులు తాడిగడపల బసవమ్మ, అంబళ్ల అప్పాయమ్మ భాస్కరరావు, కొండేటి చల్లారావు, కుసుమే మోషేను అధ్యక్షతన నిర్వహించిన 'జన్మభూమి-మాఊరు' గ్రామసభల్లో ముఖ్యఅతిథిగా మంత్రి పితాని పాల్గొని మాట్లాడారు. ప్రజా సంక్షేమానికి, అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారు. లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, పింఛన్లు, ఇంటి పట్టాలు అందజేశారు.

భీమవరం

ఆహార పదార్థాల రుచులపై అవగాహన

ఉండి రోడ్డు (భీమవరం పట్టణం), న్యూస్‌టుడే: ఆహార పదార్థాల రుచులు, తయారీపై భీమవరం పట్టణ పరిధి పెదఅమిరం రోడ్డులోని వెస్ట్‌బెర్రీ పాఠశాలలో విద్యార్థులకు శనివారం అవగాహన కల్పించారు. ఇటీవల కాలంలో తినుబండారాల్లో వేస్తున్న రంగులతో వచ్చే రోగాల గురించి వివరించారు. ప్రధానోపాధ్యాయిని జి.సునీత, డైరెక్టర్ మహేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రంగవల్లులకు ఆహ్వానం

ధనుర్మాసం వచ్చిందంటే చాలు ఇంటి ముంగిట వేసే రంగవల్లుల్లో ప్రావీణ్యాన్ని చూపించాలని ప్రతీ ఒక్కరు ఆరాటపడుతుంటారు. అలా మీరు వేసిన ముగ్గును ముద్రణలో చూడాలని అనుకుంటున్నారా..! ఆ అవకాశం మీకు 'ఈనాడు' కల్పిస్తోంది. చేయాల్సిందల్లా.. ఇంటి ఆవరణలో మీరు వేసిన ముగ్గుతోపాటు ఫొటో దిగి.. మీ పేరు, ఊరు, మండలం జతపరిచి వాట్సాప్‌లో కింది ఇచ్చిన నంబరుకు పంపించడమే. ఫొటో ప్రచురణ తుది నిర్ణయం నిర్వాహకులదే.

వాట్సాప్ నంబరు

96186 78906


యమ్.జయలక్ష్మి, భీమవరం



వి.ప్రశాంతి, భీమవరం


మహాలక్ష్మి, భీమవరం


శ్రీషైనీపండిత, గునుపూడి, భీమవరం




యమ్.విజయకుమారి, భీమవరం


డి.శిరీష, భీమవరం

సాగునీరు అందించే బాధ్యత నాది

శాసనసభ్యుడు రామాంజనేయులు

మత్స్యపురి, బొబ్బనపల్లి, మెంటేపూడి (వీరవాసరం), న్యూస్‌టుడే: రబీలో శివారు ఆయకట్టు వరకూ సాగునీరు అందించే బాధ్యత తనదని శాసనసభ్యుడు పులపర్తి రామాంజనేయులు అన్నారు. మత్స్యపురి, బొబ్బనపల్లి, మెంటేపూడి గ్రామాల్లో 'జన్మభూమి మాఊరు' గ్రామసభలు శనివారం జరిగాయి. సర్పంచులు పిప్పళ్ళ నాగవెంకట శ్రీరాం, మోపిదేవి విశ్వేశ్వరరావు, కొల్లా సీతారత్నం అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభల్లో శాసనసభ్యుడు రామాంజనేయులు పాల్గొని మాట్లాడారు. మత్స్యపురి, బొబ్బనపల్లి, మెంటేపూడి గ్రామాల ఆయకట్టు పరిధిలో సాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. శివారు ప్రాంతాల్లో సాగునీటి ఇబ్బందులు లేకుండా పర్యవేక్షించేందుకు జల వనరుల శాఖ అధికారిని నియమిస్తామని చెప్పారు. జన్మభూమి గ్రామసభల్లో ప్రతి ఒక్కరి సమస్య పరిష్కరించేందుకు అధికారులు అర్జీలు స్వీకరిస్తారని అన్నారు. మత్స్యపురిలో రూ.88 లక్షలతో ఓహెచ్ఎస్ఆర్, సంపులు, పైపులైన్ల విస్తరణ పనులు చేయించనున్నట్లు తెలిపారు. మత్స్యపురిలో పేదలకు ఇంటి స్థలాల పట్టాలను పంపిణీ చేశారు. పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. మండల పార్టీ అధ్యక్షుడు పోలిశెట్టి సత్యనారాయణ, ఏఎంసీ ఛైర్మన్ కోళ్ళ నాగేశ్వరరావు, గ్రామ పార్టీల అధ్యక్షులు చింతా కనకయ్య, గూడూరి నరిసింహమూర్తి, నూకల బాబులు, జిల్లా పార్టీ కార్యదర్శి గెడ్డం భాస్కరరావు, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు వీరవల్లి చంద్రశేఖర్, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి వీరవల్లి శ్రీనివాసరావు, జిల్లా తెలుగు యువత కార్యదర్శి రాయపల్లి వెంకట్, ఎంపీటీసీ సభ్యుడు గాడి సుబ్బారావు, ఏఎంసీ డైరెక్టర్లు గొలగాని సత్యనారాయణ, కడలి నెహ్రూ, దంపనబోయిన అప్పారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు పంజా సురేష్, యిర్రింకి శ్రీనివాసరావు, గొర్రె కృష్ణమూర్తి, మండల ప్రత్యేకాధికారి ఎన్.శ్రీనివాసరావు, తహశీల్దార్ ఎం.ముక్కంటి, ఎంపీడీవో పి.జగదాంబ పాల్గొన్నారు.


సీమంతం కానుక అందజేస్తున్న ఎంపీ సీతారామలక్ష్మి

పథకాలను సద్వినియోగం చేసుకోండి

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: పింఛన్లు, రేషన్ కార్డులకు అర్హులు దరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వం అందిస్తుందని రాజ్యసభ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి అన్నారు. భీమవరం పట్టణంలో శనివారం జరిగిన జన్మభూమి కార్యక్రమానికి హాజరైన ఆమె పాల్గొన్నారు. శాసనసభ్యుడు పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ శివారు ప్రాంతాలకు సైతం తాగునీటి ఇక్కట్లు లేకుండా అమృత్ పథకంలో పైపులైన్ల పనులు వేగవంతంగా జరుగుతున్నాయని అన్నారు. గర్భిణులకు సీమంతం కానుక అందజేశారు. పురపాలక సంఘాధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు, ఉపాధ్యక్షుడు ముదునూరి సూర్యనారాయణరాజు, కమిషనర్ సీహెచ్.నాగనరసింహారావు, ఏఎంసీ ఛైర్మన్ కోళ్ల నాగేశ్వరరావు, తెదేపా పట్టణాధ్యక్షుడు తోట భోగయ్య, బీసీ విభాగం అధ్యక్షుడు గంటా త్రిమూర్తులు, యువత అధ్యక్షుడు మద్దుల రాము, చెల్లబోయిన గోవింద్, సాంబ తదితరులు పాల్గొన్నారు.

లోసరి, దొంగపిండి, తోకతిప్ప (భీమవరం గ్రామీణ), న్యూస్‌టుడే: దొంగపిండి, లోసరి, తోకతిప్పల్లో జన్మభూమి గ్రామసభ శనివారం జరిగింది. శాసనసభ్యుడు పులపర్తి రామాంజనేయులు పంటి నొప్పితో బాధపడుతూనే సభలో పాల్గొన్నారు. ప్రజల సమస్యలను రాసుకుని తర్వాత వాటిని ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఏఎంసీ ఛైర్మన్ కోళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ సీసీ రహదారుల నిర్మాణం, తాగునీరు, డ్రైనేజీ, ప్రభుత్వ పథకాల అమల్లో నియోజకవర్గం ప్రథమస్థానంలో నిలవడానికి శాసనసభ్యుడు రామాంజనేయులు ప్రత్యేక కృషి కారణం అని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బండి సుజాత, జడ్పీటీసీ బర్రె విజయ, తెదేపా మండల అధ్యక్ష, కార్యదర్శులు బర్రె నెహ్రూ, చిక్కాల వెంకటేశ్వరరావు, ఎంపీడీవో బాలాజీ, తహశీల్దార్ ప్రసాద్, పంచాయతీరాజ్ ఏఈ రమేష్‌బాబు, సర్పంచులు పెచ్చెట్టి నాగలక్ష్మి, తిరుమాని జయలక్ష్మి, తిరుమాని బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.


రంగవల్లులు వేస్తున్న బాలికలు

ఆకట్టుకున్న రంగవల్లులు

శ్రీరామపురం (భీమవరం పట్టణం), న్యూస్‌టుడే: పట్టణంలోని ఎస్‌సీహెచ్‌బీఆర్ఎం పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకను శనివారం నిర్వహించారు. పాఠశాల ప్రాంగణాన్ని రంగవల్లులతో అలంకరించారు. ముంగిట ముగ్గులే అందమని, వాటికి రంగులు అద్దడంతో మరింత శోభను ఇస్తాయని పలువురు పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయుడు కె.శ్రీహరిరాజు, రంగసాయి తదితరులు పాల్గొన్నారు.


భోగి మంట వేస్తున్న ఎమ్మెల్యే

కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు

నవుదూరు, కొణితివాడ (వీరవాసరం), న్యూస్‌టుడే: కోడి పందేల విషయంలో హైకోర్టు ఉత్తర్వులకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని నరసాపురం డీఎస్పీ ప్రభాకరబాబు అన్నారు. వీరవాసరం, నవుదూరు, కొణితివాడ, ఉత్తరపాలెం గ్రామాల్లో పోలీసు, రెవెన్యూ శాఖల అధికారులు పర్యటించి కోడి పందేలు నిర్వహించవద్దంటూ ప్రజలకు అవగాహన కల్పించారు. నవుదూరు, కొణితివాడ గ్రామాల్లోని కోడి పందేల బరుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సీఐ రజనీకుమార్, తహశీల్దార్ ఎం.ముక్కంటి, ఎస్సై ఎన్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వీరవాసరం, న్యూస్‌టుడే: సంక్రాంతి సంప్రదాయం పేరుతో కోడి పందేలు, ఇతర జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పాలకొల్లు సీఐ రజనీకుమార్ హెచ్చరించారు. వీరవాసరం పోలీస్ స్టేషన్‌ను శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా జిల్లా ఎస్పీ 30 పోలీస్ యాక్ట్‌ను అమల్లోకి తెచ్చారని చెప్పారు. ఈ చట్టం ప్రకారం కోడి పందేల బరుల వద్ద ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా చర్యలు తీసుకుంటామన్నారు. మండలంలో కోడి పందేలు నిర్వహిస్తారనే అనుమానంతో 18 మందిపై 16 బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ఎస్సై ఎన్.శ్రీనివాసరావు తెలిపారు. వీరిలో పుంజులకు కత్తులు కట్టే 8 మంది నుంచి 80 కత్తులను స్వాధీనం చేసుకున్నామని అన్నారు.


ప్రదర్శన చేస్తున్న పోలీసు, రెవెన్యూ శాఖల అధికారులు

పీపీరోడ్డు (భీమవరం పట్టణం), న్యూస్‌టుడే: నిబంధనలు అతిక్రమించి జూదాలకు పాల్పడితే చర్యలు తప్పవని ఒకటో పట్టణ ఎస్సై పి.అప్పారావు అన్నారు. న్యాయస్థాన ఆదేశాల మేరకు పలు ప్రాంతాల్లో హెచ్చరిక జారీ చేస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశామని, కోడిపందేలు, గుండాట, కోతాట వంటివి నిర్వహిస్తే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని కోరారు.

సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించండి

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భారతదేశం అంటే శాంతికి ప్రతిరూపమని, వేడుక ఏదైనా అన్ని వర్గాల వారు కలిసి చేసుకుంటారని, ఎన్నితరాలు మారినా ఇదే విధానం కొనసాగాలంటే సంస్కృతి సంప్రదాయాలపై చిన్నారులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని శాసనసభ్యుడు పులపర్తి రామాంజనేయులు అన్నారు. పట్టణంలోని భారతీయ విద్యాభవన్స్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలను శనివారం నిర్వహించారు. తప్పెటగుళ్ల, బొమ్మలకొలువు, కోలాటం, తోలు బొమ్మలాట ఆకట్టుకున్నాయి. పసందైన వంటకాలను ప్రదర్శనలో ఉంచారు. పురపాలక సంఘాధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు, భారతీయ విద్యాభవన్స్ ఛైర్మన్ చెరుకువాడ శ్రీరంగనాథరాజు, వైస్ ఛైర్మన్ యు.కె విశ్వనాథరాజు, డైరెక్టర్ డాక్టర్ బీవీ శేషగిరిరావు, ప్రధానాచార్యురాలు ఎల్‌వీ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

సినిమా - భీమవరం

విజయలక్ష్మి	ఆక్సిజన్
మహాలక్ష్మి	జుమాంజీ
పద్మాలయఎ/సి	ఎంసీఏ
శ్రీపద్మాలయమినీ	హలో
నటరాజ్	---
కిషోర్	ఒక క్షణం
కిషోర్‌మినీ	టైగర్ జిందాహై
అన్నపూర్ణ	2 కంట్రీస్

భీమవరం

పేకాడుతున్న ఆరుగురి అరెస్టు

బుధవారం మార్కెట్ కూడలి (భీమవరం పట్టణం), న్యూస్‌టుడే: ఒకటో పట్టణ పరిధి ఓవర్‌బ్రిడ్జి సమీపంలో పేకాడుతున్న ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారి నుంచి రూ.2920 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై పి.అప్పారావు శనివారం తెలిపారు.

చంపుతానని బెదిరింపులు

శ్రీరామపురం (భీమవరం పట్టణం), న్యూస్‌టుడే: రెండో పట్టణ పరిధి శ్రీరామపురానికి చెందిన డి.వెంకట హైమ అరుణకుమారిని ఆమె భర్త శ్రీనివాసరాజు వేధించడంతో పాటు చంపుతానని బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై పి.టి.వి రమణ శనివారం తెలిపారు. 2016లో వివాహమైందని, అప్పట్నుంచి అదనపు కట్నం తీసుకురమ్మనడంతో పాటు శారీరకంగా వేధింపులకు గురి చేస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొనట్లు చెప్పారు.

గ్యాస్ ఏజెన్సీ ఇప్పిస్తానని..

రాయలం (భీమవరం పట్టణం), న్యూస్‌టుడే: రెండో పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధి రాయలం గ్రామానికి చెందిన ఎ.చంద్రావతి అనే మహిళకు ఒక కంపెనీ గ్యాస్ ఏజెన్సీ ఇప్పిస్తానని చెప్పి వి.అన్నపూర్ణ, ఎస్.పరమేష్ రూ.2 లక్షలు తీసుకుని మోసగించినట్లు అందిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై పి.టి.వి రమణ శనివారం తెలిపారు. తీసుకున్న నగదు తిరిగి ఇచ్చే వరకు కారును ఇచ్చారని, ఇటీవల వచ్చి కారు ఇచ్చేయమని దౌర్జన్యం చేశారని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొందన్నారు.

కొట్టారని ఫిర్యాదు

లంకపేట (భీమవరం పట్టణం), న్యూస్‌టుడే: రెండో పట్టణంలోని లంకపేటకు చెందిన కె.మావుళ్లమ్మను అదే ప్రాంతానికి చెందిన బి.రాజు, సునీత, మరో వ్యక్తి కొట్టినట్లు బాధితురాలి భర్త రాజేష్ ఫిర్యాదు చేశాడని ఎస్సై జేవీ వెంకటేశ్వరరావు తెలిపారు.

అదనపు కట్నంపై కేసు..

గొల్లవానితిప్పరోడ్డు (భీమవరం పట్టణం), న్యూస్‌టుడే: రెండో పట్టణ పరిధి సంజీవనగర్‌కు చెందిన ఎ.మేరీ తన భర్త నాని విడాకులు ఇవ్వమని వేధిస్తున్నాడని బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై జేవీ వెంకటేశ్వరరావు తెలిపారు.

10 నుంచి క్రికెట్ పోటీలు

మోగల్లు (పాలకోడేరు), న్యూస్‌టుడే: మోగల్లులో అల్లూరి సీతారామరాజు స్మారక క్రికెట్ పోటీలు ఈనెల 10 నుంచి 15వ తేదీ వరకు నిర్వహిస్తామని డీవైఎఫ్ఐ నాయకుడు కె.క్రాంతిబాబు ప్రకటనలో శనివారం తెలిపారు. ఈనెల 9 లోపు 95333 22223 చరవాణి నెంబర్‌లో సంప్రదించి జట్ల పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

నేత్రపర్వంగా సీతారామచంద్రమూర్తి కల్యాణం

ఆదర్శనగర్ (భీమవరం ఆధ్యాత్మికం), న్యూస్‌టుడే: భీమవరం ఆదర్శనగర్‌లోని కోదండరామచంద్రస్వామి ఆలయంలో స్వామివారి కల్యాణ మహోత్సవం శనివారం నేత్రపర్వంగా జరిగింది. ఆలయ 25వ వార్షిక మహోత్సవాన్ని పురస్కరించుకుని గాదిరాజు శ్రీనివాసరాజు దంపతులు, కుటుంబ సభ్యులతో హోమం, స్వామివారి కల్యాణం పండితుడు ఖండవిల్లి సూర్యనారాయణాచార్యులు బృందం చేయించింది. అధిక సంఖ్యలో భక్తులు కల్యాణం తిలకించి స్వామివారి ఆశీస్సులు, ప్రసాదం స్వీకరించారు. సాయంత్రం అశ్వరథంపై స్వామివార్ల గ్రామోత్సవం, చిన్నారుల కోలాటం జరిగింది. వేడుకలు ముగింపులో భాగంగా ఆదివారం ఉదయం స్వామివారికి 'మహా సామ్రాజ్య పట్టాభిషేకం' చేయనున్నట్లు ఆలయ అధ్యక్షుడు దండు సూర్యనారాయణరాజు చెప్పారు. కార్యక్రమంలో కార్యదర్శి జి.శ్రీనివాసరాజు, సభ్యులు దాట్ల కృష్ణంరాజు, పెన్మెత్స సోమరాజు, గరిమెళ్ల నాగేశ్వరరావు, డి.రామకృష్ణవర్మ, వి.ఆంజనేయరాజు, కె.మాధ్రాజు, పి.సత్యనారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.


స్వామి కల్యాణం జరిపిస్తున్న శ్రీనివాసరాజు కుటుంబ సభ్యులు


కల్యాణం తిలకిస్తున్న భక్తులు


స్వామివారి గ్రామోత్సవంలో చిన్నారులు కోలాటం


అశ్వరథంలో స్వామివారి గ్రామోత్సవం

నీటి పంపిణీ విధానంపై అవగాహన అవసరం

ఎస్ఆర్‌కేఆర్ రోడ్డు (భీమవరం పట్టణం), న్యూస్‌టుడే: ప్రాజెక్టుల నమూనాతో పాటు నీటి పంపిణీ విధానంపై ఇంజినీరింగ్ విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని జల వనరుల శాఖ ముఖ్య కార్యనిర్వహణాధికారి పి.రాజేశ్వరరెడ్డి అన్నారు. ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో సివిల్ ఇంజినీరింగ్ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న సూపర్‌నోవా-18 విద్యార్థి సింపోజియం శనివారం ముగిసింది. ముఖ్యఅతిథిగా హాజరైన రాజేశ్వరరెడ్డి మాట్లాడుతూ అధునాతన ప్రాజెక్టుల నిర్మాణ నమూనాలపై దృష్టి సారించాలని సూచించారు. సింపోజియంలో పలు విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రధానాచార్యుడు డాక్టర్ జి.పార్థసారథివర్మ, డైరెక్టర్ ఎస్‌వీ.రంగరాజు, సీఈవో సాగి నిశాంతవర్మ, డాక్టర్ ఎం.జగపతిరాజు పాల్గొన్నారు.


బహుమతులు అందజేస్తున్న దృశ్యం

సంగీత ప్రియులను అలరించిన గాత్రకచేరి


గాత్ర కచేరి చేస్తున్న రంజనీశివకుమార్ బృందం

తాలూకాఫీసురోడ్డు (భీమవరం సాంస్కృతికం), న్యూస్‌టుడే: త్యాగరాజ మ్యూజిక్ అకాడమీ 99వ వార్షిక మహోత్సవాల్లో భాగంగా త్యాగరాజ భవనంలో శనివారం రాత్రి చెన్నైకు చెందిన ప్రముఖ సంగీత విద్వాంసురాలు రంజనీశివకుమార్ ఆలపించిన గాత్రకచేరి శ్రోతలను విశేషంగా అలరించింది. యూత్ క్లబ్ ఉపాధ్యక్షుడు సూర్యనారాయణరాజు జ్యోతి వెలిగించారు. మావుళ్లమ్మ ఆలయ ఘనపాఠి యావని రామచంద్రసోమయాజి వేదస్వస్తి ఆకట్టుకుంది. కార్యక్రమంలో విశ్రాంత డీఎస్పీ జేఎస్.రామారావు, మాజీ మంత్రి యర్రా నారాయణస్వామి, అకాడమీ అధ్యక్షుడు ఉద్దరాజు కాశీవిశ్వనాథరాజు, కార్యదర్శి గమిని రాజు, సహాయ కార్యదర్శి వేగేశ్న రంగరాజు, కరస్పాండెంట్ చెరుకువాడ వెంకట్రామయ్య, సభ్యుడు చెరుకువాడ రంగసాయి పాల్గొన్నారు.

'భ్రష్టు పట్టిన రాజకీయాలు'

అనాకోడేరు (భీమవరం గ్రామీణ), న్యూస్‌టుడే: ప్రస్తుతం నియోజకవర్గంలో రాజకీయాలు పూర్తిగా భ్రష్టు పట్టిపోయాయని మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ విమర్శించారు. అనాకోడేరులో వైకాపా జెండా స్తూపాన్ని శనివారం ఆవిష్కరించి మాట్లాడారు. శాసనసభ్యుడిగా ఎంతో అభివృద్ధి చేసిన తనను 2009లో ప్రజలంతా మరోసారి కోరుకుంటే కాంగ్రెస్ పార్టీ ద్రోహం చేసి ప్రజలతో, రాజకీయాలతో ఏ మాత్రం సంబంధం లేని ప్రస్తుత ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులుకు టిక్కెట్ ఇచ్చిందని ఆరోపించారు. ప్రస్తుత మున్సిపల్ ఛైర్మన్ కుర్ర చేష్టలు చేస్తూ ఆ పదవికి ఉన్న హుందాతనాన్ని పోగొట్టారని విమర్శించారు. పదవితో పనిలేకుండా తాను ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నానే విషయం అందరికీ తెలుసన్నారు. పార్టీకి నష్టం చేస్తున్న నాయకుల పట్ల వైకాపా కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్ తిరుమాని ఏడుకొండలు, వైకాపా జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు పేరిచర్ల నర్సింహరాజు, పట్టణ అధ్యక్షుడు కోడే యుగంధర్, చినిమిల్లి వెంకట్రాయుడు, పెచ్చెట్టి సత్యనారాయణ, యర్రంశెట్టి పల్లయ్య, కోళ్ల బాలకృష్ణ, కోమటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

చింతలపూడి

వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు...

కామవరపుకోట,న్యూస్‌టుడే: కామవరపుకోట మండలంలోని కంఠమనేని వారిగూడెంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ఉదయం విశేష పూజలు నిర్వహించారు. గ్రామంలోని మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో స్వామిని దర్శించుకున్నారు. గుంటుపల్లి మహానాగపర్వతంపై ఉన్న స్వామి వారి ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా విశేషపూజలు నిర్వహించారు.



రహదారులే డంపింగ్ యార్డులు

ఆర్టీసీ బస్టాండు, పర్రెడ్డిగూడెం, సుబ్బారెడ్డికాలనీ, ఆర్యవైశ్యకల్యాణ మండపం, వారపుసంత (జంగారెడ్డిగూడెం నగరపంచాయతీ), న్యూస్‌టుడే: పట్టణంలోని పలు అంతర్గత రహదారులు నిత్యం డంపింగ్‌యార్డులను తలపిస్తున్నాయి. స్థానిక పర్రెడ్డిగూడెం, ఆర్టీసీ బస్టాండు, సుబ్బారెడ్డి కాలనీ, ఆర్యవైశ్య కల్యాణ మండపం, వారపుసంత, పరిసర ప్రాంతాలు అధ్వానంగా దర్శన మిస్తున్నాయి. నిత్యం రద్దీగా ఉండే ప్రధాన కూడళ్లు, మసీదులు, చర్చిలు సమీపంలో చెత్త కుప్పలు పేరుకుపోవటంతో దుర్వాసన వెదజల్లుతున్నాయి. ఇటీవల రోడ్లపై వేస్తున్న వ్యర్థాల్లో ప్లాస్టిక్ సంచులు అధికంగా ఉండడంతో వాటిని తిని పశువులు, పెంపుడు జంతువులు మృత్యువాత పడుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. కుళ్లిన పదార్థాలపై వాలిన ఈగలు, దోమలు రోగాల వ్యాప్తికి కారణమవుతున్నాయి. అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని ఆయా ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై నగరపంచాయతీ కమిషనరు కొండలరావును వివరణ కోరగా, పట్టణ పరిధిలో ఎక్కడా అపరిశుభ్ర వాతావరణం లేకుండా చూస్తామని చెప్పారు.


రహదారిపై చెత్తకుప్పలు

విద్యార్థులు ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలి


సదస్సులో మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి

జంగారెడ్డిగూడెంఅర్బన్, న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థి ర్యాగింగ్ వంటి దురాచారాలకు దూరంగా ఉండి తమ ఉజ్వల భవితకు బంగారు బాటలు వేసుకోవాలని మండల లీగల్ సర్వీస్ అథారిటీ ఛైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి పి.పురుషోత్తమరావు తెలిపారు. శనివారం సాయంత్రం స్థానిక త్రివేణి కళాశాలలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.

వరకట్న వేధింపుల కేసు నమోదు

జంగారెడ్డిగూడెంఅర్బన్, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెంకు చెందిన కొనకళ్ల సూరిబాబు, స్వరూపరాణికి 15 సంవత్సరాల కిందట వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు. పెళ్లి సమయంలో రూ.3 లక్షలు నగదుతో పాటు రూ.10 లక్షలు విలువచేసే ఇంటి స్థలం ఇచ్చారు. గత కొద్ది రోజులుగా అదనపు కట్నం తీసుకు రావాలంటూ భర్తతోపాటు అత్త, మామలు వేధిస్తున్నట్లు బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు భర్త సూరిబాబుతో పాటు అత్త, మామలు సూర్యకుమారి, మోహనరావులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై విష్ణువర్ధన్ తెలిపారు.



చింతలపూడి

శ్రీరత్న	ఎంసీఏ(మిడిల్ క్లాస్ అబ్బాయ్)
శ్రీరత్నమినీ	హలో
శ్రీ శారద	ఉన్నది ఒక్కటే జిందగీ
శ్రీ గౌరీ	జుమాంజి

జంగారెడ్డిగూడెం

లక్ష్మీ	హలో...!
సౌభాగ్య	ఇన్సీడియస్
సౌభాగ్య మినీ	2 కంట్రీస్
శ్రీరాజరాజేశ్వరి	ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయ్)
శ్రీపద్మ	ఒక్క క్షణం

ఏలూరు

విజయలక్ష్మి విమ్యాక్స్1	హలో
విజయలక్ష్మివిమ్యాక్స్2	ఇన్సీడియస్
అంబిక లిటిల్	టైగర్
అంబిక డీలక్స్	అడ్వెంచర్
అంబికామినీ	జుమాంజీ
సత్యనారాయణ మినీ	ఒక్క క్షణం
సత్యనారాయణ	ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయ్
సాయిబాలాజీ	2 కంట్రీస్
బాలాజీ	ఖాకి
క్రాంతి	మరణ శాసనం

పారిజాతగిరిలో ప్రత్యేక పూజలు

జంగారెడ్డిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: గోకుల తిరుమల పారిజాత గిరి ఆలయంలో శనివారం స్వామి దర్శనానికి భక్తులు పోటెత్తారు. తెల్లవారుజామున స్వామికి సుప్రభాత సేవతోపాటు తిరుప్పావై సేవాకాలం, గోదా అష్టోత్తర పూజ, తీర్థప్రసాద గోష్ఠి తదితర కార్యక్రమాలను ప్రధాన అర్చకులు నల్లూరి రవికుమార్ ఆచార్యులు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు పట్టణానికి చెందిన రామచంద్రరావు దంపతులు అన్నప్రసాద వితరణ చేశారని ఆలయ కార్యనిర్వాహణాధికారి సంగమేశ్వర శర్మ, ధర్మకర్తల మండలి ఛైర్మన్ బిక్కిన సత్యనారాయణ తెలిపారు.

విజేతలు.. బంగారు తల్లులు

● హేండ్‌బాల్‌లో రాణిస్తున్న బాలికలు ● రాష్ట్రస్థాయి పోటీల్లో బంగారు పతకాలు

కామవరపుకోట, న్యూస్‌టుడే

ప్రపంచంలోనే అతివేగమైన క్రీడల్లో హేండ్‌బాల్ ఒకటి. ఈ క్రీడలో బంగారు పతకాలు సాధిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు కామవరపుకోట ఉన్నత పాఠశాల విద్యార్థినులు. పేద కుటుంబాలకు చెందిన ఈ బాలికలు ప్రతిభలో మాత్రం శ్రీమంతులుగా రాణిస్తున్నారు. చదువుతోపాటు క్రీడల్లోనూ పోటీ తత్వంతో ముందుకు సాగుతూ బంగారు పతకాలను పండిస్తున్నారు. తాము గుర్తింపు తెచ్చుకోవటంతోపాటు పాఠశాలకు, కన్న తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తెచ్చి పెడుతున్నారు. క్రీడల్లో రాణించాలన్న ఉపాధ్యాయుల ప్రోత్సాహం, తమ తల్లిదండ్రుల కళ్లల్లో ఆనందం చూడాలనే ఆకాంక్షతో పరుగులు పెడుతున్నారు. జీవితంలో ఉన్నతంగా స్థిరపడటమే తమ లక్ష్యమని ఆ విద్యార్థినులు చెబుతున్నారు.


హేండ్‌బాల్ క్రీడలో విద్యార్థినులు

పోలీసు అధికారి కావాలని...



చదువుతోపాటు ఆటలంటే చాలా ఇష్టం. గత ఏడాది అక్టోబరులో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చాను. దీంతో డిసెంబరులో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. మా అమ్మనాన్నలు పి.శ్రీను, నాగతులసి వ్యవసాయ పనులకు వెళ్లి నన్ను చదివిస్తున్నారు. గత నెలలో శ్రీకాకుళంలో జరిగిన పోటీల్లో పాల్గొని రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబర్చి బంగారు పతకం సాధించాను. మహిళా ఎస్సై కావాలన్నదే నా ఆశయం.

- పి.అంజలీదేవి, 10వ తరగతి

నాలుగు కి.మీ., దూరం నుంచి..



చదువుపై ఉన్న మక్కువతో నిత్యం నాలుగు కి.మీ. దూరం నుంచి నన్ను మా తల్లిదండ్రులు కామవరపుకోట ఉన్నత పాఠశాలకు పంపుతున్నారు. జిల్లాస్థాయిలో ప్రతిభ కనబర్చిన నన్ను గత ఏడాది కర్నూల్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయటంతో బంగారు పతకం సాధించాను. మరిన్ని పతకాలు సాధించి పాఠశాలకు పేరు తీసుకురావటంతో పాటు పోలీస్‌శాఖలో ఉద్యోగం సాధించటమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాను.

- ఎం.శృతి, 7వ తరగతి

జాతీయస్థాయి పోటీలకు...



గత ఏడాది కర్నూలులో జరిగిన రాష్ట్రస్థాయి హేండ్‌బాల్ పోటీల్లో అండర్ -14 విభాగంలో బంగారు పతకం సాధించాను. గ్రామంలో ద్విచక్ర వాహనాల మెకానిక్‌గా పని చేసే మా నాన్న వీర్రాజు, అమ్మ వెంకటలక్ష్మి ఆడపిల్లలకు చదువు చాలా అవసరమని నన్ను ప్రోత్సహిస్తున్నారు. క్రీడల్లో జాతీయస్థాయి రాణించి, పోలీసు శాఖలో ఉద్యోగం సాధించటమే నా లక్ష్యం.

- పి.శ్రీవన్య, 7వ తరగతి

నిత్యం సాధనతోనే...



పాఠశాలలో ఏడాది కాలంలో నిత్యం శిక్షణ ఇస్తున్నారు. గత ఏడాది తూర్పుగోదావరి జిల్లాలో జరిగిన అండర్ - 17 విభాగంలో రాష్ట్రస్థాయి హేండ్‌బాల్ గెలిచి బంగారు పతకం అందుకున్నాను. వ్యాయామోపాధ్యాయురాలిగా ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో ఉన్నాను.

- ఎం.ఉమామహేశ్వరి 9వ తరగతి

దాతల సహకారం అవసరం...



మా పాఠశాలకు చక్కని క్రీడాస్థలం ఉంది. ఉపాధి నిధులతో క్రీడా స్థలం బాగుచేయటం శుభసూచికం. క్రీడాకారులకు అవసరమైన సామగ్రి సమకూర్చటంలో దాతల సహకారం అవసరం. పాఠశాలలో చక్కని క్రీడాకారులు ఉన్నారు. వారిని తీర్చిదిద్ది జాతీయస్థాయి పోటీలకు పంపటమే మా లక్ష్యం.

- అడపా రామకృష్ణ, పీఈటీ, కామవరపుకోట ఉన్నత పాఠశాల

చక్కని ప్రతిభ కనబరుస్తున్నారు...



గ్రామీణ ప్రాంత విద్యార్థినులు అయినా క్రీడలపై మక్కువతో రాణిస్తున్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు హాజరైన తొలిప్రయత్నంలోనే బంగారు పతకాలు సాధించటం సులువైన పనికాదు. పిల్లలు తరగతులకు దూరం కాకుండా మిగతా ఉపాధ్యాయులు సహకారం అందిస్తున్నారు. సాయంత్రం సమయంలో ఆడపిల్లలకు క్రీడల్లో శిక్షణ ఇస్తున్నాం.

- మానుకొండ సుబ్బారావు, పీడీ, కామవరపుకోట ఉన్నత పాఠశాల

గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన ముఖ్యం

ప్రభుత్వాసుపత్రి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల (జంగారెడ్డిగూడెం నగరపంచాయతీ) న్యూస్‌టుడే: ప్రభుత్వం సూచించిన 'జన్మభూమి- మా ఊరు' కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ అధికారులు, విద్యార్థులంతా అన్ని ప్రాంతాల్లో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని స్థానిక ఎస్‌డీఎస్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్.రామమోహనరావు తెలిపారు. ఆ కళాశాలలో శనివారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి విద్యార్థి ఆయా ప్రాంతాల్లోని ప్రజలకు ప్రభుత్వ పథకాలు, వాటి అమలు తీరు, అందుకు కావాల్సిన అర్హత, వ్యక్తిగత పరిశుభ్రత, ఆహారపు అలవాట్లు, పరిసరాల పారిశుద్ధ్యం, మరుగుదొడ్ల ఆవశ్యకత, మౌలిక సదుపాయాల కల్పన, తదితర అంశాలను అర్థమయ్యే రీతిలో వివరించాలన్నారు. పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసన్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నరేంద్రకుమార్, పలువురు సీనియర్ నాయకులు మాట్లాడారు. ఎస్‌పే డాంగేనగర్, ఉప్పలమెట్ట ప్రాంతాల్లో విద్యార్థులచే శ్రమదానం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి స్థానికులకు అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారి బి.చంద్రశేఖర్, ఇతర అధ్యాపకులు నేతృత్వం వహించారు.


మాట్లాడుతున్న ప్రిన్సిపల్ రామమోహనరావు

పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు

కలరాయనగూడెం, ములగలంపాడు(లింగపాలెం), న్యూస్‌టుడే: సంక్రాంతి పండుగ సందర్భంగా సంప్రదాయ ముసుగులో కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చింతలపూడి సీఐ రాజేష్ హెచ్చరించారు. హైకోర్టు ఆదేశాల మేరకు అన్ని గ్రామాల్లో నిర్వాహకులకు నోటీసులు జారీ చేశారు. శనివారం లింగపాలెం మండలంలోని ములగలంపాడు, కలరాయనగూడెం, సింగగూడెం తదితర గ్రామాల్లో పందేల నిర్వాహకులకు, పందేల ప్రియులకు అవగాహన కల్పించారు. తహశీల్దార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీలో ఉన్న క్షేత్ర స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు గ్రామాల్లో పరిస్థితులపై ధర్మాజీగూడెం ఎస్సైకు సమాచారం నేరుగా అందిస్తారని ఆయన చెప్పారు.

లక్కవరం, దేవులపల్లి, పేరంపేట, శ్రీనివాసపురం(జంగారెడ్డిగూడెం గ్రామీణ), న్యూస్‌టుడే: సంక్రాంతి సందర్భంగా జూదాలను విడనాడి సంప్రదాయ క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని తహశీల్దార్ .సత్యనారాయణ తెలిపారు. శనివారం మండలంలోని శ్రీనివాసపురం, లక్కవరం, పేరంపేట, దేవులపల్లి గ్రామాల్లో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్కవరం ఎస్సై వి.జగదీశ్వరావు, జంగారెడ్డిగూడెం ఎస్సై జి.జె.విష్ణువర్ధన్ మాట్లాడారు.


చింతలపూడి

రంగవల్లులకు.. ఆహ్వానము

ముగ్గులు... మహిళల సృజనకు వేదికలు. ధనుర్మాసం వచ్చిందంటే చాలు ఇంటి ముంగిట వేసే రంగవల్లుల్లో ప్రావీణ్యాన్ని చూపించాలని ప్రతీ ఒక్కరు ఆరాటపడుతుంటారు. అలా మీరు వేసిన ముగ్గును ముద్రణలో చూడాలని అనుకుంటున్నారా..! ఆ అవకాశం మీకు 'ఈనాడు' కల్పిస్తోంది. చేయాల్సిందల్లా.. ఇంటి ఆవరణలో మీరు వేసిన ముగ్గుతోపాటు ఫొటో దిగి.. మీ పేరు, ఊరు, మండలం జతపరిచి వాట్సాప్‌లో కింది ఇచ్చిన నంబరుకు పంపించడమే. ఫొటో ప్రచురణ తుది నిర్ణయం నిర్వాహకులదే.

వాట్సాప్ నంబరు

96186 78906





కె. లావణ్య, జంగారెడ్డిగూడెం





సీహెచ్. కళ్యాణి, చింతలపూడి

భర్త, అత్త అరెస్టు

చింతలపూడి,న్యూస్‌టుడే: చింతలపూడి ఘంటావారివీధిలో ఈ నెల 2న హత్యకు గురైనట్లు భావిస్తున్న బాణావతు వర్ష భర్త, అతని తల్లి లలితను అరెస్టు చేసినట్లు చింతలపూడి ఎస్సై వెంకటేశ్వరరావు శనివారం తెలిపారు. వీరిద్దరికి న్యాయస్థానం రిమాండ్ విధించినట్లు ఆయన పేర్కొన్నారు. డీఎస్పీ మురళీకృష్ణ పర్యవేక్షణలో ఇంకా దర్యాప్తు ముమ్మరంగా సాగుతోందని ఆయన తెలిపారు.

తప్పని 'దారి' కష్టాలు

నెలల తరబడి స్తంభించిన రాకపోకలు



వాహన చోదకుల ఇక్కట్లు

ఆర్టీసీ బస్టాండు, బోసుబొమ్మ కూడలి (జంగారెడ్డిగూడెం నగరపంచాయతీ), న్యూస్‌టుడే: పట్టణ నడిబొడ్డు ప్రాంతం ఊరచెరువు వెనుక వీధిలో లింకుదారిని ఇటీవల మరింత లోతుగా తవ్వి, వదిలేయడంతో ప్రజలకు దారికష్టాలు రెట్టింపయ్యాయి. బోసుబొమ్మకూడలి, కుమ్మరవారివీధి, మునసబువారి వీధి, బందెలదొడ్డి ప్రాంతాల నుంచి సుబ్బారెడ్డికాలనీ, రాజులకాలనీ, సౌభాగ్య థియేటర్, ఆర్టీసీ బస్టాండు, రామచంద్రాపురం, పిరమిడ్, శ్రీరాంనగర్ వెళ్లేందుకు వందలాది మంది నిత్యం ఇటువైపుగా రాకపోకలు సాగిస్తుంటారు. ఏడాది పొడవునా పలు డ్రెయిన్ల నుంచి దిగువకు ప్రవహించే మురుగంతా ఊరచెరువు వీధిలోని లింకుదారి వద్దకు చేరుతుంది. గతంలో ఏనాడో ఏర్పాటుచేసిన చిన్నపాటి తూరలు పగిలిపోవడంతో ఏడాది కిందట దారిని అడ్డంగా తవ్వి వదిలేశారు. రెండు నెలల కిందట 'ఈనాడు' కథనాలకు స్పందనగా తాత్కాలికంగా తూరలను ఏర్పాటు చేశారు. 14వ ఆర్థిక సంఘం నిధులు వెచ్చించి శాశ్వత ప్రాతిపదికన డ్రెయిన్ నిర్మాణం చేపడతామంటూ నెల రోజుల కిందట స్థానిక నాయకులు తూరలను తొలగించి రహదారిని మరింత లోతుగా తవ్వడంతో రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయాయి. దాదాపు నాలుగు అడుగుల లోతులో ఉన్న గోతిలో ఇనుప ఊచలు ఉండడంతో పిల్లలు, వృద్ధులు, మహిళలు తీవ్ర అవస్థలకు గురవుతున్నారని పరిసర ప్రాంత ప్రజలు వాపోతున్నారు. ఈ విషయమై నగరపంచాయతీ కమిషనరు కొండలరావును 'న్యూస్‌టుడే' వివరణ కోరగా, సమస్యను ఇటీవల గుర్తించామన్నారు. పరిష్కారానికి సత్వర చర్యలు చేపడతామని చెప్పారు.



నెల రోజులకు పైగా రోడ్డుపై ఉంచిన నిర్మాణ సామగ్రి



రహదారిని అడ్డంగా తవ్వి వదిలేసిన వైనం

దాతల సహకారం అభినందనీయం

ఉప్పలపాడు, తూర్పుయడవల్లి(కామవరపుకోట)న్యూస్‌టుడే : గ్రామాల అభివృద్ధిలో దాతల సహకారం అభినందనీయమని చింతలపూడి ఎమ్మెల్యే పీతల సుజాత తెలిపారు. కామవరపుకోట మండలంలోని ఉప్పలపాడు, తూర్పుయడవల్లి గ్రామాల్లో శనివారం జరిగిన జన్మభూమి - మాఊరు సమావేశాల్లో ఆమె పాల్గొన్నారు. గ్రామాభివృద్ధికి సహకరించిన దివంగత మాజీ మంత్రి కోటగిరి విద్యాధరరావు కుమార్తె, తూర్పుయడవల్లి సర్పంచి పొన్నాల అనితకు ప్రశంసాపత్రం అందజేశారు. స్థానికుల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కామవరపుకోట నుంచి తూర్పుయడవల్లి గ్రామానికి వచ్చే రహదారి బాగుచేయాలని స్థానికులు విన్నవించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు ఘంటా సుధీర్, ఎంపీపీ మద్దిపోటి సుబ్బలక్ష్మి, ఉప్పలపాడు సర్పంచి పాలాజలాచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



సర్పంచి అనితకు ప్రశంసాపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే సుజాత

కలరాయనగూడెం, భోగోలు (లింగపాలెం), న్యూస్‌టుడే : మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో జరుగుతున్న జన్మభూమి కార్యక్రమాల్లో పలు సమస్యలు వెల్లువెత్తుతున్నాయి. శనివారం మండలంలోని భోగోలు, కలరాయనగూడెం గ్రామాల్లో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో పలువురు దరఖాస్తులు అందించారు. రెండు గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో ఎంపీడీవో కృష్ణకుమారి, తహశీల్దార్ సోమశేఖరరావు, స్థానిక ఎంపీటీసీ సత్తిబాబు, సర్పంచి వేణురాధిక తదితరులు పాల్గొన్నారు.

వెంకటాద్రిగూడెం, శివాపురం(చింతలపూడి గ్రామీణ),న్యూస్‌టుడే: జన్మభూమి-మాఊరులో వచ్చిన అన్ని దరఖాస్తులను పరిష్కరిస్తామని జడ్పీటీసీ తాళ్లూరి రాధారాణి తెలిపారు. శనివారం వెంకటాద్రిగూడెంలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో 28 దరఖాస్తులు వచ్చినట్లు ఇన్‌ఛార్జి ఎంపీడీవో రాజగోపాల్ తెలిపారు. శివాపురంలో జరిగిన జన్మభూమి సభలో డీఆర్డీఏ పీడీ శ్రీనివాసులు మాట్లాడారు. 39 దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు.

పందెం రాయుళ్లకు జైలుశిక్ష

కామవరపుకోట, న్యూస్‌టుడే: కామవరపుకోట మండలంలోని జలపవారిగూడెం, రామన్నపాలెం గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన దాడిలో ఆరుగురు పందెపు రాయుళ్లను అరెస్టు చేసినట్లు తడికలపూడి ఏఎస్సై సత్యనారాయణ తెలిపారు. వారివద్ద నుంచి 6 కోడిపుంజులు, రూ.1400లు స్వాధీనం చేసుకున్నామన్నారు. వారిని చింతలపూడి కోర్టులో శనివారం హాజరుపర్చగా, చింతలపూడి న్యాయమూర్తి రామకృష్ణ కొడిపందేలు ఆడుతున్న వారిలో ఇద్దరికి వారం రోజులు జైలుశిక్ష, మరో నలుగురు వ్యక్తులకు మూడ్రోజుల పాటు జైలుశిక్ష విధించారు.

పల్లె కబుర్లు

కామవరపుకోట,న్యూస్‌టుడే:

నారాయణపురం: గ్రామం నుంచి నులకానివారిగూడెం వెళ్లే మార్గాన్ని తారురోడ్డుగా మార్చాలని స్థానికులు కోరుతున్నారు. గోతులమయంగా ఉండటంతో ఇబ్బందులు పడుతున్నామని పలువురు ఆవేదన చెందుతున్నారు.

మహాలక్ష్మిపురం: గ్రామంలోని మూడు రోడ్ల కూడలి వద్ద వేగనిరోధకాలు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. వాహనాలపై వేగంగా వసున్నారని పలువురు వాపోతున్నారు.

చిన్నారికి అస్వస్థత



↑ తినుబండారాలలో ఆటవస్తువుతో అస్వస్థతకు గురైన చిన్నారి

కామవరపుకోట,న్యూస్‌టుడే: చిన్నారులను ఆకర్షించేందుకు తినుబండారాల పొట్లాల్లో ఉంటున్న ప్లాస్టిక్ బొమ్మలతో ప్రమాదాన్ని కొని తెచ్చుకొన్నట్లు అవుతోందని మహిళలు ఆందోళన చెందుతున్నారు. శనివారం కామవరపుకోటకు చెందిన నాలుగేళ్ల చిన్నారి భార్గవి గొంతులో తినుబండారాలతోపాటు ఆటవస్తువు ఇరుక్కుపోవటంతో ఉక్కిరిబిక్కిరికి గురయింది. అరగంటసేపు చిన్నారి ఇబ్బంది పడిందని చిన్నారి నానమ్మ పేర్కొంది.

కోడి పందేలపై పోలీసుల దాడి

జంగారెడ్డిగూడెంఅర్బన్, న్యూస్‌టుడే: రాజీవ్‌నగర్ వాటర్‌ట్యాంకు సమీపంలో కోడి పందేలు నిర్వహిస్తున్న ఆరుగురిని అరెస్టు చేసి వారి నుంచి రూ. 3000 నగదు, ఒక కోడి పుంజుతోపాటు కోడి కత్తిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై విష్ణువర్ధన్ తెలిపారు. పందేలు నిర్వహించకూడదని అన్ని చోట్లా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నా కొంతమంది లెక్కచేయకుండా కోడి పందేలు వేస్తున్నారని అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

తొమ్మిది మందిపై బైండోవర్ కేసులు

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని శ్రీనివాసపురం, పేరంపేట గ్రామాలకు చెందిన పోల్నాటి వరప్రసాద్, గొలి సత్తిరెడ్డి మరో ఏడుగురిపై ముందస్తు చర్యగా బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఫ్లెక్సీ వివాదంపై...

శ్రీనివాసపురానికి చెందిన తడికల మోహన్ కొత్త సంవత్సరం సందర్భంగా స్థానిక శ్రీనివాసపురం జంక్షన్‌లో ఫ్లెక్సీ కట్టారు. డాంగేనగర్‌కు చెందిన చేను ప్రసాద్‌తో పాటు అతని ఇద్దరు మిత్రులు కలిసి జనవరి 5న రాత్రి 10.30 గంటల సమయంలో ఫ్లెక్సీని చింపివేశారని అదేమని అడిగితే తీవ్ర పదజాలంతో దూషిస్తూ చంపుతానని బెదిరించడంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విష్ణువర్ధన్ తెలిపారు.

స్వచ్ఛభారత్‌లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

లక్కవరం(జంగారెడ్డిగూడెం గ్రామీణ), న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛభారత్‌లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా పంచాయతీ వనరుల శాఖ అధికారిణి (డీపీఆర్సీ) సుందరి తెలిపారు. శనివారం లక్కవరం గ్రామంలో సర్పంచి కొదమ మేరీ సరోజని ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛభారత్ అవగాహన ప్రదర్శనలో ఆమె పాల్గొన్నారు. ఉపాధి కూలీలు తమ కూలీ సొమ్ములు ఇప్పించాలని డీపీఆర్సీని కోరారు. దీనిపై స్పందించిన ఆమె పీవోతో మాట్లాడి రావాల్సిన కూలీ సొమ్మును ఇప్పించే ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.

సావిత్రిబాయి పూలే ఆదర్శం కావాలి

కె.గోకవరం,కొత్తపల్లి(లింగపాలెం), న్యూస్‌టుడే : ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న ప్రతి వ్యక్తికి సావిత్రి బాయి పూలే ఆదర్శం కవాలని కె.గోకవరం సముదాయ ఉపాధ్యాయుల అధ్యక్షులు వి. అరుణ్‌కుమార్ సూచించారు. కొత్తపల్లిలో ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్న రత్నతులసిని శనివారం కె.గోకవరంలో తోటి ఉపాధ్యాయులు, సంఘాల నేతలు సత్కరించారు.

పేకాట స్థావరంపై దాడి

మఠంగూడెం(లింగపాలెం), న్యూస్‌టుడే : మండలంలోని మఠంగూడెం గ్రామంలో పేకాట స్థావరంపై ధర్మాజీగూడెం పోలీసులు శనివారం దాడి చేశారు. ఈ దాడిలో నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారి నుంచి రూ.5వేలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై క్రాంతికుమార్ తెలిపారు.

ఏలూరు

నగరంలో ఈనాడు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే:


ఉదయం 9 గంటలకు: ఏయూ దూరవిద్య డిగ్రీ అభ్యర్థులకు సీఆర్‌ఆర్ డిగ్రీ కళాశాలలో వారాంతపు తరగతులు.

ఉదయం 10 గంటలకు: సురేష్‌చంద్ర బహుగుణ పోలీసు పాఠశాలలో జిల్లాస్థాయి పురుషుల హ్యాండ్‌బాల్ జట్టు ఎంపిక.



నమాజు వేళలు

ఫజర్	ఉదయం	5.50 గం.
జొహర్	మధ్యాహ్నం	1.30 గం.
అసర్	సాయంత్రం	4.15 గం.
మగరిబ్	సాయంత్రం	5.42 గం.
ఇషా	రాత్రి	8.15 గం.



ఏలూరు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే:



సాంకేతికోత్సవంపై రూపొందించిన గోడపత్రాలను విడుదలచేస్తున్న దృశ్యం

ఫిబ్రవరి 23న సాంకేతికోత్సవం

ఏలూరు విద్యావిభాగం, న్యూస్‌టుడే: స్థానిక సీఆర్‌ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో ఫిబ్రవరి 23న సాంకేతికోత్సవాన్ని నిర్వహించనున్నట్లు కళాశాల ప్రధానాచార్యుడు డాక్టర్ జి.సాంబశివరావు తెలిపారు. సాంకేతికోత్సవంపై రూపొందించిన గోడపత్రాలను కళాశాలలో శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ కళాశాల ఈఈఈ, ఈసీఈ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో 'ఎలక్ట్రోనికల్ ఫెస్ట్ 2కే 18' పేరిట ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వివిధ ఇంజినీరింగ్ కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొని తమ నైపుణ్యాలను ప్రదర్శిస్తారని తెలిపారు.

5కె పరుగుకు ఏర్పాట్లు

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా 5కె పరుగును ఈనెల 7న నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తిచేసినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ ఎ.మోహనరావు తెలిపారు. ఉదయం 6.30 గంటలకు నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. హాయ్ హోటల్, పంపుల చెరువు, గొల్లాయగూడెం వంతెన, మినీబైపాస్, జూట్‌మిల్లు, వసంతమహల్, కర్రవంతెన మీదుగా తిరిగి నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద ముగుస్తుందని తెలిపారు. ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, నగర ప్రజలు భారీగా హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

శనివారపుపేటలో..

శనివారపుపేట (ఏలూరు గ్రామీణ) న్యూస్‌టుడే: శనివారపుపేటలో ఆదివారం 5కె పరుగును నిర్వహిస్తున్నటు శనివారపుపేట జడ్పీ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు డాక్టర్ జి. రాధాకృష్ణ తెలిపారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల వద్ద ఉదయం 6 గంటలకు ఈ పరుగు ప్రారంభమవుతుందన్నారు. అక్కడి నుంచి గాలిగోపురం, దొండపాడు దత్తాశ్రమం మీదుగా సాగి తిరిగి పాఠశాల వద్ద ముగుస్తుందన్నారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

నాణ్యమైన విద్యకు సమష్టి కార్యాచరణ

ఏలూరు గ్రామీణ న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించేందుకు ఉపాధ్యాయులు సమష్టి కార్యాచరణతో ప్రణాళికలు రూపొందించుకోవాలని మండల విద్యాశాఖాధికారి సర్వేశ్వరరావు అన్నారు. ఏలూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం ఆయన ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరిచేందుకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి సంబంధించి నిర్దేశించిన షెడ్యూలు ప్రకారం ఎప్పటికప్పుడు నివేదికలు పంపాలన్నారు. మండలస్థాయి ఆటలపోటీల్లో విజేతలైన వారికి ఈ నెల 11న బహుమతులు అందజేస్తామన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు. దీనిలో భాగంగా విద్యార్థులకు ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి బహుమతులు అందజేయాలన్నారు. ఈ ఏడాది పదో తరగతిలో నూరుశాతం ఉత్తీర్ణతకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. దీనికి అవసరమైన ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు.


ఏలూరు విద్యావిభాగం, న్యూస్‌టుడే

పదో తరగతి వార్షిక పరీక్షల కాలం సమీపిస్తోంది. 2017-18 విద్యాసంవత్సరానికి గాను ఈ ఏడాది మార్చి 15 నుంచి పదో తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ఏలూరు డివిజన్‌లో శతశాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా 50 రోజుల ప్రత్యేక కార్యాచరణను అమలు చేస్తున్నారు. దీనికోసం వినూత్న తరహాలో 'త్రిశూల వ్యూహం' పేరిట ప్రణాళికను రూపొందించారు. దీనిని ఇప్పటికే అమల్లోకి తెచ్చారు. వివరాలు ఇలా ఉన్నాయి.

మూడు లక్ష్యాలు.. ఒకటే అస్త్రం!

- 'పది'లో నూరు శాతంఉత్తీర్ణతకు త్రిశూల వ్యూహం
- 50 రోజుల పాటు ప్రత్యేక కార్యాచరణ

డివిజన్‌లో గత ఏడేళ్లుగా ఉత్తీర్ణత శాతం



విద్యార్థుల వివరాలు ఇవీ

పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థులు	- 10,480
ప్రభుత్వ పాఠశాలల నుంచి	- 5,980
ప్రైవేటు పాఠశాలల నుంచి	- 4,500
వీరిలో సీ గ్రేడు విద్యార్థులు	- 867
డీ గ్రేడులో ఉన్నవారు	- 365

అమలు ఇలా..

- ఏలూరు డివిజన్ పరిధిలో ప్రభుత్వ, జడ్పీ, ఎయిడెడ్, నగరపాలక పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులంతా వార్షిక పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యేలా సిద్ధం చేయడమే త్రిశూల వ్యూహం ప్రధాన లక్ష్యం. దీనిలో భాగంగా 50 రోజుల ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నారు.
- ఏ, బీ గ్రేడుల విద్యార్థుల్లో ఎక్కువ శాతం మంది 10/10 జీపీఏ సాధించేలా శిక్షణ ఇవ్వడం దీనిలో రెండో లక్ష్యం. ఈ దిశగా వారికి పునఃశ్చరణ తరగతులతో పాటు ఎక్కువ మార్కులు సాధించేందుకు అవసరమైన ఇతర మెలకువలు నేర్పిస్తారు.
- చదువులో వెనుకబడిన సీ, డీ గ్రేడు విద్యార్థులు కూడా ఉత్తీర్ణత సాధించేలా శిక్షణ ఇవ్వడం దీనిలో మూడో లక్ష్యం. దీనికోసం వారికి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తారు. జిల్లా ఉమ్మడి పరీక్షల నిర్వహణ సంస్థ (డీసీఈబీ) ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా అధ్యయన పుస్తకాలను రూపొందించారు. వీటిని ఏలూరు డివిజన్‌లో విద్యార్థులకు పంపిణీ చేస్తున్నారు. ఇటీవల నిర్వహించిన సమ్మేటివ్ అసెస్‌మెంట్-1 పరీక్షల్లో సాధించిన మార్కుల ఆధారంగా సీ, డీ గ్రేడు విద్యార్థులను గుర్తించారు. వారందరికీ ఆయా సబ్జెక్టులవారీగా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు.



పదోతరగతి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలిస్తున్న ఏలూరు డీవైఈవో ఉదయకుమార్

విద్యార్థుల దత్తత..

చదువులో వెనుకబడిన పదో తరగతి సీ, డీ గ్రేడు విద్యార్థులను ఉపాధ్యాయులకు దత్తత ఇచ్చారు. ఈ విద్యార్థుల విషయంలో ఉపాధ్యాయులు వ్యక్తిగత శ్రద్ధ తీసుకొని తగు శిక్షణ ఇస్తున్నారు. అలాగే విద్యార్థుల స్వీయ సామర్థ్యాలపై రోజువారీగా పర్యవేక్షించేలా ప్రధానోపాధ్యాయులకు ఆదేశాలిచ్చారు. ప్రస్తుతం పదో తరగతి విద్యార్థులందరికీ ఉదయం, సాయంత్రవేళల్లో గంట చొప్పున అదనంగా తరగతులు నిర్వహిస్తున్నారు. అలాగే విద్యార్థులు 'స్వయంకృషి'తో ఇళ్లవద్ద ఏవిధంగా చదువుతున్నారో తెలుసునేందుకు ఉపాధ్యాయులు సాయంత్ర వేళల్లో వారి గృహాలను సందర్శిస్తున్నారు. విద్యార్థులు పాఠశాలకు ఎక్కువగా సెలవులు పెట్టకుండా పర్యవేక్షిస్తున్నారు. డివిజన్‌లో దాదాపు అన్ని పాఠశాల్లో పదో తరగతి సిలబస్‌ను గత ఏడాది డిసెంబరు మాసాంతానికే పూర్తిచేశారు. ప్రస్తుతం పునఃశ్చరణ చేస్తున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో నిర్వహించనున్న ప్రీ పబ్లిక్ పరీక్షలనాటికే విద్యార్థులందరినీ పూర్తిస్థాయిలో సంసిద్ధులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు.

ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ..

డివిజన్‌లో పదో తరగతి చదివే ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధవహిస్తున్నాం. అదనపు వేళల్లో ప్రత్యేక తరగతులకు హాజరయ్యే విద్యార్థులకు దాతల సహాయంతో పౌష్టికాహారాన్ని అందిస్తున్నాం. కొంతమంది ఉపాధ్యాయులు కూడా తమ సొంత ఖర్చులతో విద్యార్థులకు పౌష్టి కాహారాన్ని పంపిణీ చేస్తున్నారు. డీసీఈబీ ఆధ్వర్యంలో రూపొందించిన అధ్యయన పుస్తకాల్లో పొందుపరిచిన ప్రణాళికలను అమలుచేసేందుకు చర్యలు చేపడుతున్నాం. విద్యార్థులు చూచిరాతలకు పాల్పడకుండా స్వతహాగా పరీక్షలు రాసేలా తీర్చిదిద్దాల్సిన గురుతరమైన బాధ్యతను ఉపాధ్యాయులు నిర్వర్తించేలా చర్యలు చేపట్టాం. **- డి.ఉదయకుమార్, ఏలూరు ఉపవిద్యాశాఖాధికారి**

క్రీడల్లో రాణిస్తే ప్రత్యేక గుర్తింపు

ఏలూరు విద్యావిభాగం, న్యూస్‌టుడే: విద్యార్థినులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణిస్తే ప్రత్యేక గుర్తింపు వస్తుందని సీఆర్‌ఆర్ విద్యాసంస్థల అధ్యక్షుడు కె.రాంబాబు చెప్పారు. స్థానిక సీఆర్‌ఆర్ మహిళా కళాశాలలో ఇటీవల నిర్వహించిన క్రీడలు, సాంస్కృతిక పోటీల్లో గెలుపొందిన విద్యార్థినులకు బహుమతుల ప్రదానోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాంబాబు మాట్లాడుతూ విద్యార్థినులను క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలవైపు మళ్లించడం కోసం ఏటా పోటీలు నిర్వహిస్తామన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. సీఆర్‌ఆర్ విద్యాసంస్థల కార్యదర్శి దుర్గారావు, కళాశాల కరస్పాండెంట్ నానాజీ తదితరులు పాల్గొన్నారు.



విజేతలతో సీఆర్‌ఆర్ విద్యాసంస్థల ప్రతినిధులు

'పాదయాత్రకు తరలిరండి'

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: పోలవరం ప్రాజెక్టును త్వరితగతిన పూర్తిచేయాలన్న సంకల్పంతో పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్రను విజయవంతం చేయడానికి పార్టీ శ్రేణులు పెద్దఎత్తున తరలిరావాలని కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు రాజనాల రామ్మోహనరావు కోరారు. ఏలూరులోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ పాదయాత్ర ఆదివారం కొవ్వూరు వద్ద జిల్లాలో ప్రవేశిస్తుందని చెప్పారు. అక్కడ పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి సర్ ఆర్థర్ కాటన్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తారని చెప్పారు. సమావేశంలో పార్టీ బీసీసెల్ జిల్లా ఛైర్మన్ కాట్రు దుర్గాప్రసాద్, సేవాదల్ ఛైర్మన్ సుబ్బారావు, నాయకులు ఈదుల వెంకటేశ్వరరావు, బాబూరావు, మాణిక్యాలరావు, రిజ్వాన్, డి.రంగారావు తదితరులు పాల్గొన్నారు.



ఏలూరు

విజయలక్ష్మి విమ్యాక్స్1	హలో
విజయలక్ష్మివిమ్యాక్స్2	ఇన్సిడియస్
అంబిక లిటిల్	టైగర్
అంబిక డీలక్స్	అడ్వెంచర్
అంబికామినీ	జుమాంజీ
సత్యనారాయణ మినీ	ఒక్క క్షణం
సత్యనారాయణ	ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయ్)
సాయిబాలాజీ	2 కంట్రీస్
బాలాజీ	ఖాకి
క్రాంతి	మరణ శాసనం

కోడిపందేలను నియంత్రించండి



సమావేశంలో మాట్లాడుతున్న కోలా భాస్కరరావు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: కోడిపందేలను నియంత్రించేలా చర్యలు తీసుకోవాలని స్వామి వివేకానంద ప్రజా పరిరక్షణ సమితి అధ్యక్షుడు కోలా భాస్కరరావు అధికారులను కోరారు. సమితి ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏలూరులో శనివారం నిర్వహించారు. అధ్యక్షత వహించిన భాస్కరరావు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ రోజుల్లో సంప్రదాయం పేరుతో కోడి పందేలను నిర్వహిస్తూ మూగజీవాలను హింసిచడం సరికాదన్నారు. కోడిపందేలు, బెట్టింగుల నిర్వహణ వల్ల అనేక మంది సొమ్ము పోగొట్టుకుని జీవితాలను దుర్భరం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జూదక్రీడలను నిర్వహించేవారిపై పోలీసులు ఉక్కుపాదం మోపాలన్నారు. సమితి ఉపాధ్యక్షుడు నండూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ సంప్రదాయబద్ధంగా సంక్రాంతి పండుగను జరుపుకోవాలని సూచించారు. సమితి కో-కన్వీనర్ పి.రామాంజనేయులు, కార్యదర్శి యల్లపు మురళి, సభ్యులు పి.సాయి, సీహెచ్ భాస్కరరావు, వి.కృష్ణ, ఎస్.వెంకన్న తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

ఏలూరు

మద్యం తాగి నడిపితే కఠిన చర్యలు

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే మద్యం తాగి వాహనాలు నడిపిన వారిపై కేసులు నమోదుచేసి కోర్టులో హాజరు పరుస్తున్నామని ఏలూరు ట్రాఫిక్ డీఎస్పీ భాస్కరరావు చెప్పారు. నగరంలోని అజంతా కూడలిలో ఈనెల 5న అర్ధరాత్రి ఆయన తన సిబ్బందితో కలిసి వాహనదారులకు శ్వాస నిర్ధరణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మద్యం తాగిన ఏడుగురు చోదకులపై కేసులు నమోదు చేసి వారి వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఇక నుంచి నిరంతరం శ్వాస నిర్ధరణ పరీక్షలు నిర్వహిస్తామన్నారు.

ఆటో డ్రైవర్‌పై కేసు నమోదు

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: నిర్లక్ష్యంగా ఆటో నడిపిన డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు త్రీటౌన్ ఎస్సై పైడిబాబు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. పల్లెల రత్నగిరి అనే డ్రైవరు శనివారం వేగంగా, నిర్లక్ష్యంగా ఆటో నడపడంతో దాన్ని నిలుపుదల చేసి అతడిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

రంగవల్లులకు.. ఆహ్వానము

ముగ్గులు... మహిళల సృజనకు వేదికలు. ధనుర్మాసం వచ్చిందంటే చాలు ఇంటి ముంగిట వేసే రంగవల్లుల్లో ప్రావీణ్యాన్ని చూపించాలని ప్రతీ ఒక్కరు ఆరాటపడుతుంటారు. అలా మీరు వేసిన ముగ్గును ముద్రణలో చూడాలని అనుకుంటున్నారా..! ఆ అవకాశం మీకు 'ఈనాడు' కల్పిస్తోంది. చేయాల్సిందల్లా.. ఇంటి ఆవరణలో మీరు వేసిన ముగ్గుతోపాటు ఫొటో దిగి.. మీ పేరు, ఊరు, మండలం జతపరిచి వాట్సాప్‌లో కింది ఇచ్చిన నంబరుకు పంపించడమే. ఫొటో ప్రచురణ తుది నిర్ణయం నిర్వాహకులదే.

వాట్సాప్ నంబరు

96186 78906




డి. నిర్మలజ్యోతి, ఏలూరు





వి. పూర్ణిమ, పవర్‌పేట





టి. పుష్పలత, ఏలూరు




టి.తన్మయి, ఏలూరు

నందిత, ఏలూరు




జి. ఆదిలక్ష్మి, ఏలూరు

సరికొత్తగా సర్కారు బడి

మరమ్మతులు, రంగులకు నిధులు

ఏలూరు గ్రామీణ న్యూస్‌టుడే: సర్కారు బడులు సరికొత్త శోభ సంతరించుకొంటున్నాయి. పాఠశాలల భవనాలకు మరమ్మతులు చేయించడంతో పాటు రంగులు వేసి అందంగా తీర్చిదిద్దే పనులకు సర్వశిక్ష అభియాన్ నిధులను కేటాయించింది. రాష్ట్ర స్థాయిలో ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు పిలిచి ఈ పనులు చేపట్టింది. ప్రస్తుతం ఏలూరు మండలంలో ఈ పనులు చురుగ్గా సాగుతున్నాయి. దీనిలో భాగంగానే శ్రీపర్రు జడ్పీ ఉన్నత పాఠశాల భవనానికి మరమ్మతులు చేసి రంగులు వేశారు. గతంలో ఇలాంటి పనులను స్థానిక గుత్తేదారుల ద్వారా చేపట్టారు. నాణ్యత లేకపోవటంతో కొద్దికాలానికే రంగులన్నీ వెలిసిపోయి నిర్జీవంగా మారాయి. ఈ నేపథ్యంలో ఈ సారి రాష్ట్రస్థాయిలో పనులు కేటాయింపు జరిగింది. ఎస్ఎస్ఏకు చెందిన జిల్లా ఇంజినీరింగ్ అధికారులు ఈ పనులను పర్యవేక్షించి కొలతల పుస్తకాల్లో వివరాలు నమోదు చేస్తారు. తరువాత బిల్లులను రూపొందించి ప్రభుత్వానికి పంపుతారు.



శ్రీపర్రు పాఠశాలకు రంగులు వేస్తున్న కార్మికులు

జిల్లాకు రూ.25 కోట్లు..

జిల్లాలో 359 ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల భవనాలకు మరమ్మతులు చేసి వాటికి రంగులు వేసేందుకు అధికారులు రూ.25 కోట్ల విలువైన పనులకు అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. సర్వశిక్ష అభియాన్ నిధులతో ఈ పనులను చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇ-ప్రొక్యూర్‌మెంట్ విధానంలో టెండర్లు పిలిచింది. మూడు నాలుగు నెలల్లో ఈ పనులను పూర్తి చేయనున్నట్లు ఇంజినీరింగ్ అధికారులు చెబుతున్నారు. ఇవి పూర్తయితే జిల్లాలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలన్నీ సరికొత్త శోభతో కళకళలాడనున్నాయి.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

ఏలూరు విద్యావిభాగం, న్యూస్‌టుడే: కాలుష్య నివారణ చర్యలను పాటిస్తూ పర్యవరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని 24వ డివిజన్ కార్పొరేటర్ కె.భాస్కరరావు చెప్పారు. ఏలూరు చైతన్య టెక్నో పాఠశాల విద్యార్థులు శనివారం కాలుష్య నియంత్రణపై అవగాహన కల్పించేలా నగరంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన భాస్కరరావు మాట్లాడుతూ వాతావరణ కాలుష్యం పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు మోటారు వాహనాల వినియోగాన్ని బాగా తగ్గించి వీలైనంతవరకు సైకిళ్లపై ప్రయాణించాలని సూచించారు. సైకిల్ తొక్కడంవల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చున్నారు. పాఠశాల ప్రధానాచార్యుడు కేఎస్ఎస్ మాధవ్, డీన్ సీహెచ్ ఉదయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



అన్నే వెంకటేశ్వరరావు చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న నాయకులు

అన్నే జీవితం ఆదర్శనీయం

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య సమరయోధుడు, రైతు, వ్యవసాయ కార్మిక ఉద్యమ నిర్మాతల్లో ఒకరైన అన్నే వెంకటేశ్వరరావు జీవితం నేటి తరానికి ఆదర్శనీయమని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు చింతకాయల బాబూరావు అన్నారు. ఏలూరు పవర్‌పేటలోని రైతు, వ్యవసాయ కార్మిక, కౌలురైతు సంఘాల జిల్లా కార్యాలయంలో అన్నే వర్ధంతి సభను శనివారం నిర్వహించారు. ముందుగా అన్నే వెంకటేశ్వరరావు చిత్రపటానికి నాయకులు పూలమాలలువేసి నివాళులు అర్పించారు. సభకు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ వెంకటకృష్ణారావు అధ్యక్షత వహించారు. చింతకాయల బాబూరావు మాట్లాడుతూ మెట్ట, ఏజెన్సీ, కొల్లేరు ప్రాంతాల్లో రైతు, వ్యవసాయ కార్మికుల సమస్యలపై, భూ సమస్యలపై జరిగిన పోరాటాలకు అన్నే నాయకత్వం వహించారన్నారు. ఆయన స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను మరింత సమరశీలంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.

మహిళల అభ్యున్నతికి తెదేపా కృషి

శాసనసభ్యుడు బడేటి బుజ్జి

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: మహిళల అభ్యున్నతికి, వారి ఆత్మగౌరవాన్ని కాపాడటానికి తెలుగుదేశం ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచేస్తుందని ఏలూరు శాసనసభ్యుడు బడేటి కోటరామారావు (బుజ్జి) చెప్పారు. స్థానిక 4, 8వ డివిజన్‌లలో శనివారం నిర్వహించిన జన్మభూమి గ్రామసభల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఇంటింటా మరుగుదొడ్డి నిర్మించడంతో నేడు మహిళలు బహిరంగ మలవిసర్జనకు స్వస్తిచెప్పారని.. ఇది శుభపరిణామమని పేర్కొన్నారు. నగర ప్రజలు ఇంకా ఎక్కడైనా మరుగుదొడ్డి లేకుండా ఇబ్బంది పడుతుంటే తన దృష్టికి తీసుకువస్తే తక్షణమే రూ.15 వేలు మంజూరు చేస్తానని చెప్పారు. ఏలూరు నగరంలో దరఖాస్తు చేసుకున్నవారందరికీ మరుగుదొడ్లు మంజూరు చేశామని.. వీటిని సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు. మేయర్ నూర్జహాన్ మాట్లాడుతూ ప్రజలను చైతన్యపరచి పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పిస్తామని చెప్పారు. ఇంటింటా చెత్త సేకరణ కార్యక్రమాన్ని మరింత పటిష్ఠంగా అమలు చేసి నగరాన్ని స్వచ్ఛంగా మారుస్తామన్నారు. కార్యక్రమంలో శాసనమండలి సభ్యుడు రాము సూర్యారావు, 4వ డివిజన్ కార్పొరేటర్ జాలా సుమతి, 8వ డివిజన్ కార్పొరేటరు మారం హనుమంతరావు, కమిషనర్ ఎ.మోహనరావు, కార్పొరేషన్ విప్ గూడవల్లి శ్రీనివాస్, డిప్యూటీ మేయరు నాయుడుపోతురాజు, కోఆప్షన్ సభ్యుడు పెదబాబు, ఏఎంసీ ఛైర్మన్ పూజారి నిరంజన్, దాసరి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



సామూహిక సీమంతాలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

20వేల మంది పేదలకు పింఛన్లు.. ఏలూరు నగరంలో ప్రతినెలా 20వేల మంది పేదలకు పింఛన్లు అందిస్తున్నామని, వచ్చే ఫిబ్రవరిలో మరో 2వేల మందికి కొత్త పింఛన్లు అందించి తీరుతామని ఎమ్మెల్యే బడేటిబుజ్జి చెప్పారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా 4, 8 డివిజన్లలో గర్భిణులకు సామూహిక సీమంతాలు కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా బడేటిబుజ్జి మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అర్హత ఉన్న వారందరికీ పింఛన్లు అందిస్తామన్నారు.

తెదేపా పాలనలో సముచిత స్థానం

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: తెలుగుదేశం పరిపాలనలో యాదవ కులస్థులకు సముచితస్థానం లభిస్తోందని జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు కడియాల సూర్యనారాయణ అన్నారు. ఆ సంఘం సమావేశాన్ని ఏలూరులో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ గోపాలపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా ముమ్మిడి సత్యనారాయణను నియమించడం అభినందనీయమన్నారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఉక్కుసూరి గోపాలకృష్ణ మాట్లాడుతూ యాదవులకు బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరుచేయాలని, మేకలు, గొర్రెలు ప్రమాదవశాత్తు మరణిస్తే నష్టపరిహారాన్ని కాపరులకు అందించాలని విజ్ఞప్తి చేశారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తలారి గోపి, నాయకులు మైనపు అప్పాజీ, నెర్సు రాంబాబు, కొలుసు సురేష్, జి.శ్రీను తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

ఉత్సాహంగా కబడ్డీ పోటీలు

శనివారపుపేట (ఏలూరు గ్రామీణ) న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని మండల విద్యాశాఖాధికారి సర్వేశ్వరరావు సూచించారు. 'జన్మభూమి- మాఊరు' కార్యక్రమంలో భాగంగా శనివారపుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో కబడ్డీ పోటీలను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరక దారుఢ్యానికి, మానసిక వికాసానికి దోహదపడతాయన్నారు. విద్యార్థులు క్రీడల్లో జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించి మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం బాలుర, బాలికల విభాగాల్లో కబడ్డీ పోటీలు నిర్వహించారు. బాలికల విభాగంలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో వరుసగా హనుమాన్‌నగర్, శనివారపుపేట జడ్పీ ఉన్నత పాఠశాలల జట్లు నిలిచాయి. బాలురు విభాగంలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో వరుసగా పోణంగి, శనివారపుపేట జడ్పీ ఉన్నత పాఠశాలల జట్లు నిలిచాయి. 7న 5కె పరుగు, 8న వాలీబాల్, 9న ఖోఖో, 10న అథ్లెటిక్స్‌లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో విజేతలకు 11న బహుమతులు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు లంకపల్లి మాణిక్యాలరావు, వ్యాయామ ఉపాధ్యాయులు జి. రాధాకృష్ణ, వాసా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




బాలికల, బాలుర విభాగాల్లో విజేతలుగా నిలిచిన హనుమాన్‌నగర్, పోణంగి జట్లు

గోపాలపురం



పోతవరం ఎర్రకాలువపై పిల్లర్లు బయటపడ్డ వంతెన

- జోరుగా ఇసుక తోడివేత.. భారీవాహనాల రాకపోకలు
- ఎర్ర కాలువపై వంతెనలకు పొంచి ఉన్న ప్రమాదం

ప్రమాదపుటంచున వారధులు!

పోతవరం, అనంతపల్లి (నల్లజర్ల), న్యూస్‌టుడే: స్వార్థపరుల కారణంగా విలువైన సహజ సంపదతో పాటు రూ.లక్షలు ఖర్చుచేసి నిర్మించిన నిర్మాణాలకు భంగం వాటిల్లే ప్రమాదం ఉంది. ఒకపక్క విపరీతంగా తోడేస్తున్న ఇసుక.. మరో పక్క విపరీతంగా వెళుతున్న భారీవాహనాల కారణంగా ఎర్ర కాలువలపై వంతెనలకు ప్రమాదం పొంచి ఉందని నిపుణులు పేర్కొంటున్నారు. పోతవరం, అనంతపల్లిల వద్ద ఎర్ర కాలువపై ఉన్న వంతెనలు ఇప్పటికే ప్రమాదపుటంచుకు చేరుకున్నట్లు పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అనుకోని విధంగా వంతెనలకు ఏమైనా జరిగితే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని వారు హెచ్చరిస్తున్నారు.

బయటపడిన పిల్లర్లు

ఎర్ర కాలువపై పోతవరం, అనంతపల్లిల వద్దనున్న వంతెనల పిల్లర్లు బయటపడ్డాయి. వాటికి సమీపంలోనే ఇసుకను యథేచ్ఛగా తోడేయడంతో వరద ప్రవాహానికి క్రమేపీ మట్టి కొట్టుకుపోయి దాదాపు 10 అడుగులపైనే భూమిలో ఉండాల్సిన వంతెనల పిల్లర్లు బయటకు వచ్చాయి. వంతెన గోడలు సైతం శిథిలావస్థకు చేరి ఊచలు బయటకు కనిపిస్తున్నాయి. కొవ్వూరు వద్ద గోదావరి నదిపై కొత్త వంతెన ప్రారంభించినప్పటి నుంచి ఈ మార్గంలో వాహనాల రద్దీ పెరిగిపోయింది. అలాగే నల్లజర్ల, కొయ్యగూడెం మీదుగా తెలంగాణకు వెళ్లే వాహనాలు పోతవరం వద్ద ఎర్ర కాలువ వంతెన మీదుగా వెళతాయి. దీంతో కొవ్వూరు-గుండుగొలను రహదారిలో అనంతపల్లి వద్ద, నల్లజర్ల- కొయ్యలగూడెం రహదారిలో పోతవరం వద్ద ఎర్రకాలువ వంతెనలు ప్రమాదపుటంచున ఉన్నట్లు పలువురు చెబుతున్నారు.

ఒకరకమైన శబ్దం వస్తోంది

వాహనాలు వెళ్లే సమయంలో వంతెనలు ఊగినట్లు అనిపించడంతోపాటు ఒక రకమైన శబ్దం వస్తోందని, తమకు భయంగా ఉంటోందని స్థానికులు పేర్కొంటున్నారు. ఎప్పుడు కూలిపోతుందోనని ఆందోళన చెందుతున్నామని అంటున్నారు.

రోజుకు 10 వేల వాహనాలు..

రెండు మార్గాల్లో దాదాపు రోజుకు 10 వేల వాహనాల పైనే రాకపోకలు సాగిస్తుంటాయి. వీటిలో 30 శాతం భారీ వాహనాలు ఉంటున్నాయి. భారీవాహనాల కారణంగా ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని పలువురు పేర్కొంటున్నారు.

రాకపోకలు బంద్

అనుకోని విధంగా ఏమైనా జరిగితే నల్లజర్ల- కొయ్యలగూడెం, కొవ్వూరు- గుండుగొలను రహదారిలో వంతెనకు ఇరువైపులా రాకపోకలు బంద్ అవుతాయి. ఈలోపు వంతెనలను పటిష్టపరిచే ప్రక్రియ చేపట్టాలని పలువురు కోరుతున్నారు. ఇసుక తవ్వకాలు, భారీ వాహనాల రాపకపోకలను నిరోధించాలని అంటున్నారు.

భారీవాహనాల రాకపోకలకు అడ్డుకట్ట వేస్తున్నాం

నల్లజర్ల- కొయ్యలగూడెం, కొవ్వూరు- గుండుగొలను రహదారిపై భారీ వాహనాలను తిరగకుండా అడ్డుకట్ట వేస్తున్నాం. రాష్ట్ర రహదారిపై వాహనాల నియంత్రణ అనేది మా చేతుల్లో లేదు. కొవ్వూరు- గుండుగొలను రహదారిని జాతీయ రహదారిగా అభివృద్ధి చేస్తే ఎర్ర కాలువపై నూతన వంతెనను నిర్మిస్తారు కాబట్టి అధిక వాహనాలు, భారీ వాహనాలు తిరిగినా ఇబ్బంది లేదు. ఎర్ర కాలువలో ఇసుక తవ్వకాలు, అక్రమ రవాణాను పోలీసు శాఖ తరపున మేము కూడా కట్టడి చేస్తున్నాం.

– వి.చంద్రశేఖర్, నల్లజర్ల ఎస్సై



అనంతపల్లి ఎర్రకాలువ వంతెనపై భారీ వాహనాల ప్రయాణం

కనుల పండువగా గ్రామోత్సవం



శ్రీవారి గ్రామోత్సవం జరుగుతున్న దృశ్యం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల చిన వేంకన్న గ్రామోత్సవం శనివారం కనుల పండువగా జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకొని తరించారు. ముందుగా స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను తొళక్కం వాహనంపై ఉంచి విశేషపూజలు చేశారు. అనంతరం హారతులు పట్టి గ్రామోత్సవాన్ని ప్రారంభించారు. మేళ తాళాలు, సన్నాయి వాయిద్యాల నడుమ ఉత్సవం సాగింది.

నేడు 5కె పరుగు

గోపాలపురం, న్యూస్‌టుడే: జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా ఆదివారం 5కె పరుగు గోపాలపురం నుంచి చిట్యాల వరకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ కృష్ణప్రసాద్ శనివారం తెలిపారు. ఉదయం 6 నుంచి 7.30 గంటల వరకు జరిగే కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని కోరారు.

దేవరపల్లి, న్యూస్‌టుడే: దేవరపల్లి మండలంలోని అన్ని పంచాయతీల్లో ఈనెల 7వ తేదీన 5కె పరుగు నిర్వహిస్తామని ఎంపీడీఓ కె.కోటేశ్వరరావు తెలిపారు. దేవరపల్లిలో నిర్వహించే 5కె పరుగులో ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు పాల్గొంటారని ఆయన కార్యాలయ సిబ్బంది తెలిపారు.

విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించాలి

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: మార్చిలో జరిగే పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు అందరూ మంచి ఉత్తీర్ణత సాధించాలని జడ్పీటీసీ సభ్యురాలు మొగతడకల లక్ష్మీరమణి అన్నారు. జిల్లా పరిషత్ నిధులతో జిల్లా విద్యా శాఖ సబ్జెక్టు నిపుణులతో తయారు చేసిన పఠన సామగ్రిని ద్వారకాతిరుమల దేవస్థానం ఓరియంటల్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు శనివారం అందజేశారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్వీ వేణునాథ్ మాట్లాడుతూ విద్యార్థులందరూ ఒక ప్రణాళికాబద్ధంగా, పట్టుదలతో చదివి మంచి గ్రేడ్‌లతో ఉత్తీర్ణులవ్వాలన్నారు. కార్యక్రమంలో జయశ్రీ, సుబ్బరాజు, సుధాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థినికి పఠన సామగ్రి అందజేస్తున్న జడ్పీటీసీ సభ్యురాలు లక్ష్మీరమణి

పది విద్యార్థులకు పఠన సామగ్రి పంపిణీ

జగన్నాథపురం (గోపాలపురం) న్యూస్‌టుడే: ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక వసతులను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ప్రతిభావంతులు కావాలని జడ్పీటీసీ సభ్యురాలు ఈలి మోహిని పద్మజరాణి ఆకాంక్షించారు. మండలంలోని జగన్నాథపురం ఉన్నత పాఠశాలలో శని వారం జిల్లా పరిషత్తు వారు అందించిన పఠన సామగ్రిని ఆమె విద్యార్థులకు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వచ్చే పదో తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి మన మండలానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో సర్పంచి కె.నాగరత్నం, ఎంపీటీసీ సభ్యురాలు కె.సత్యవతి, కాట్రగడ్డ సురేష్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బడుగు వర్గాల అభ్యున్నతికి తెదేపా పెద్దపీట

గోపాలపురం, న్యూస్‌టుడే: బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి తెదేపా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎంపీటీసీ సభ్యుడు గురజాల దుర్గారావు అన్నారు. గోపాలపురంలో బీసీ కమ్యూనిటీ కేంద్రం వద్ద శనివారం బీసీల సమావేశం నిర్వహించారు. జామి సూర్యచంద్రం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పలువురు బీసీ నాయకులు మాట్లాడారు. గోపాలపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడిగా బీసీ వర్గానికి చెందిన ముమ్మిడి సత్యనారాయణను నియమించడంపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీసీ మండల నాయకులు బూరెడ్డి బంగారయ్య, రాంబాబు, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సినిమా

దేవరపల్లి

రామ్‌నాథ్	జైలవకుశ
శ్రీత్రినాథ్	మిడిల్‌క్లాస్ అబ్బాయి

తాడేపల్లిగూడెం

వెంకట్రామ	మిడిల్‌క్లాస్ అబ్బాయి
శేషమహల్	ఒక్క క్షణం
రంగమహల్	2 కంట్రీస్
చలపతి	అమెజాన్ అడ్వెంజర్స్
శ్రీపద్మజ	ఇది మా ప్రేమకథ
లక్ష్మీనారాయణ సినీమేక్స్	హలో
లక్ష్మీనారాయణస్క్రీన్స్2	ఇన్‌సూడియస్



కేంద్రాన్ని పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి శ్రీనివాస్

సంపద కేంద్రం పరిశీలన

కృష్ణంపాలెం (దేవరపల్లి), న్యూస్‌టుడే: చెత్తను సేంద్రియ ఎరువుగా మార్చడంపై యంత్రాంగం దృష్టి సారించాలని గోపాలపురం నియోజకవర్గ ప్రత్యేకాధికారి కె.శ్రీనివాస్ సూచించారు. దేవరపల్లి మండలం కృష్ణంపాలెంలో నూతనంగా నిర్మించిన సంపద కేంద్రాన్ని శనివారం ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో సంపద కేంద్రాలను నిర్మించిన చెత్తను సేంద్రియ ఎరువుగా మార్చే ప్రక్రియను ప్రారంభించాలని కోరారు. ఎంపీడీవో కె.కోటేశ్వరారవు, పంచాయతీకార్యదర్శి ఎ.సత్యనారాయణ తదితరులు ఆయన వెంట ఉన్నారు.

సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

దుద్దుకూరు (దేవరపల్లి), న్యూస్‌టుడే: దేవరపల్లి మండలం దుద్దుకూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని శనివారం నిర్వహించారు. సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. సర్పంచి కె.సౌధామణి, ప్రధానోపాధ్యాయులు డి.ఎస్.సుబ్రమణ్యం, ఎస్ఎంసీ ఛైర్మన్ కొడవటి బుజ్జిబాబు, యూటీఎఫ్ నాయకుడు బి.ఎస్.ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రి భవన నిర్మాణ పనుల పరిశీలన

జగన్నాథపురం (గోపాలపురం), న్యూస్‌టుడే: ఆసుపత్రి భవన నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఏపీ మెడికల్ సర్వీసెస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె.ఉమాశంకర్ గుత్తేదారుకు సూచించారు. స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ నిధులు రూ.1.50 కోట్లతో నిర్మించే నూతన భవనాన్ని శనివారం ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ జ్యేష్ఠ శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు బి.బంగారయ్య, వైద్యులు, గుత్తేదారు రవివర్మ పాల్గొన్నారు.



ఆసుపత్రి భవన నమూనాను పరిశీలిస్తున్న ఈఈ ఉమాశంకర్

భాషపై పట్టు సాధించడం అవసరం

యర్నగూడెం (దేవరపల్లి), న్యూస్‌టుడే: భాషపై పట్టు సాధిస్తేనే భావ వ్యక్తీకరణ నైపుణ్యం వృద్ధి చెందుతుందని టెక్సాస్‌లోని యూనివర్సిటీ ఆఫ్ ఇన్‌కార్నెట్‌కు చెందిన ఆచార్య లోరి ఆన్ ఫాల్కన్ అన్నారు. దేవరపల్లి మండలం యర్నగూడెంలోని సెయింట్ జోసెఫ్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో భావ వ్యక్తీకరణ నైపుణ్యంపై మూడురోజుల పాటు నిర్వహించే శిక్షణ తరగతుల్లో ఆమె మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరికీ భావ వ్యక్తీకరణ నైపుణ్యం చాలా అవసరమన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో తమ సంస్థకు చెందిన విద్యార్థులను తీసుకువచ్చి విద్యార్థులకు మెలకువలను నేర్పిస్తామన్నారు. పాఠశాల కరెస్పాండెంట్ ఫాదర్ కె.టి.ఫిలిప్ మాట్లాడుతూ తమ విద్యార్థులను అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో కృషి చేస్తున్నామన్నారు. అనంతరం పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. లోటుపాట్లపై చర్చించారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న ఫాల్కన్

గోపాలపురం

వైర్యాన్ని పెంచుకోవడం, నేర్చుకోవడం మనిషి కర్తవ్యం కాదు. అతని కర్తవ్యం క్షమించటం.
- గాంధీజీ



పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

పేదల అభ్యున్నతే తెదేపా లక్ష్యం

కరిచర్లగూడెం, గుడ్డిగూడెం, దొండపూడి (గోపాలపురం), న్యూస్‌టుడే: పేదల అభ్యున్నతే తెదేపా ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అయిదో విడత జన్మభూమి మాఊరులో భాగంగా శనివారం మండలంలోని కరిచర్లగూడెం, గుడ్డిగూడెం, దొండపూడి గ్రామాల్లో సర్పంచుల అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహించారు. కార్యక్రమాల్లో మండల ప్రత్యేక అధికారి పి.శ్రీనివాసరావు, జంగారెడ్డిగూడెం రెవెన్యూ డివిజనల్ అధికారి కె.మోహన్ కుమార్, జడ్పీటీసీ సభ్యురాలు ఈలి మోహినిపద్మజరాణి పాల్గొన్నారు. గ్రామ సభలకు ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కరిచర్లగూడెం గ్రామంలో వైకాపా, తెదేపా నాయకుల మధ్య కొద్దిసేపు వాగ్వాదం జరిగింది. దొండపూడి సభలో ఇంటి పట్టాల విషయంలో తమకు అన్యాయం జరిగిందని, తమకు న్యాయం చేయాలని సాగిపాడు ప్రజలు ఎమ్మెల్యేను కోరారు. దొండపూడి రోడ్డు విస్తరణ కోసం ఇరువైపులా ఉన్న బార్బర్ షాపులు తొలగించారని, తమకు మరొక చోట స్థలం కేటాయించి న్యాయం చేయాలని బాధితులు ఎమ్మెల్యేను కోరారు. కరిచర్లగూడెం, దొండపూడిలలో 82 మందికి ఇళ్ల పట్టాలను ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు, అధికారులు అందజేశారు. సభల్లో కరిచర్లగూడెం, గుడ్డిగూడెం, దొండపూడి సర్పంచులు బి.లక్ష్మి, ఆకుల రాము, పీర్‌సాహెబ్, ఎంపీటీసీ సభ్యులు వెలగా శ్రీరామూర్తి, టి.నాగేశ్వరరావు, కె.అనసూయ, అధికారులు కృష్ణప్రసాద్, నరసింహమూర్తి, భాస్కర్, వైస్ ఎంపీపీ మేణ్ణి రత్నాజీచౌదరి, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా గ్రామసభలు

కృష్ణంపాలెం, కురుకూరు (దేవరపల్లి), న్యూస్‌టుడే: దేవరపల్లి మండలం కృష్ణంపాలెం, కురుకూరు గ్రామాల్లో జన్మభూమి- మాఊరు గ్రామసభలు శనివారం ప్రశాంతంగా జరిగాయి. కృష్ణంపాలెం సభలో ఎంపీపీ శ్రీకాకొళపు వెంకటనరసింహారావు, ఎంపీడీవో కె.కోటేశ్వరరావు, సర్పంచి కొంపెల్ల దుర్గాశ్రీనివాసు తదితరులు పాల్గొని కొత్తగా మంజూరైన రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. కురుకూరులో నిర్వహించిన గ్రామసభలో జడ్పీటీసీ సభ్యురాలు కొయ్యలమూడి సుధారాణి, సర్పంచి గెడ్డం జయమ్మ, తహశీల్దారు వై.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. కృష్ణంపాలెంలో 65 అర్జీలు, కురుకూరులో 32 అర్జీలు వచ్చాయని అధికారులు తెలిపారు.

లబ్ధిదారులకు రేషన్ కార్డుల అందజేత

రామన్నగూడెం (ద్వారకాతిరుమల), న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల మండలం తిరుమలంపాలెం, కోడిగూడెం, రామన్నగూడెం గ్రామాల్లో శనివారం జన్మభూమి మాఊరు సభలు నిర్వహించారు. ఎంపీపీ వడ్లపూడి ప్రసాద్, జడ్పీటీసీ సభ్యురాలు మొగతడకల లక్ష్మీరమణి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలుచేసి చీరలు, సారె అందజేశారు. అనంతరం లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు, పింఛను సొమ్ము, చంద్రన్న బీమా మంజూరు పత్రాలు అందజేశారు. వంద రోజుల పని పూర్తి చేసిన ఉపాధి హామీ కూలీలకు పలుగులు అందజేశారు. రామన్నగూడెంలో జరిగిన సభలో పంచాయతీలోని చెరువులను వేలం పాటల ద్వారా చేపల పెంపకానికి కేటాయిస్తున్నారని, తద్వారా పాటదారుడు రైతుల పొలాలకు నీరు ఇవ్వకుండా అడ్డుపడుతున్నారని మాజీ సర్పంచి పాకలపాటి త్యాగబీమేశ్వరరావు ఫిర్యాదు చేశారు. చెరువుల్లో వ్యర్థ పదార్థాలు కలపడం వల్ల నీరు కలుషితమవుతోందన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు సుంకవల్లి బ్రహ్మయ్య, జిల్లా ఉపాధ్యక్షులు మల్లిపెద్ది వెంకటేశ్వర రావు, డీవీఎస్ చౌదరి, మొగతడకల శ్రీనివాసరావు, జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఛైర్మన్ పాకలపాటి గాంధీ, మాజీ ఎంపీపీ కేతా పుల్లయ్య, ఏపూరి దాలయ్య, ఎంపీడీఓ వాణి, తహశీల్దారు సుజాత, రామమూర్తి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు చంద్రన్న బీమా బాండ్లు అందిస్తున్న ఎంపీపీ సతీష్

జన్మభూమితో సమస్యల పరిష్కారం

పుల్లలపాడు, ఘంటావారిగూడెం (నల్లజర్ల), న్యూస్‌టుడే: జన్మభూమి- మాఊరు గ్రామసభలో దరఖాస్తు చేసుకున్న ప్రతి సమస్యకు పరిష్కారం దొరుకుతుందని ఎంపీపీ జమ్ముల సతీష్ అన్నారు. నల్లజర్ల మండలం పుల్లలపాడులో శనివారం నిర్వహించిన జన్మభూమి- మాఊరు గ్రామసభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సభకు సర్పంచి పావులూరి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. జడ్పీటీసీ సభ్యురాలు కొఠారు అనంతలక్ష్మి, ఎంపీటీసీ సభ్యుడు అల్లూరి సూర్యచంద్రరావు, ఏఎంసీ ఉపాధ్యక్షుడు బలుసు అచ్యుత దామోదరరావు, గ్రామస్థులు పాల్గొన్నారు. ఘంటావారిగూడెంలో సర్పంచి తాతిని పుష్పాంజలి అధ్యక్షతన జరిగిన సభలో ఏఎంసీ మాజీ ఛైర్మన్ తాతిని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



పి.ప్రశాంతి, సింగరాజుపాలెం





నీటితో కళకళలాడుతున్న ఆవచెరువు

కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు

దేవరపల్లి, న్యూస్‌టుడే: కోడి పందేలు, గుండాట, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినచర్యలు తీసుకుంటామంటూ రెవెన్యూ, పోలీసు అధికారులు ఎక్కడికక్కడ హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేశారు. ప్రత్యేకంగా తయారు చేయించిన ఫ్లెక్సీలను అనేకచోట్ల అమర్చారు. హైకోర్టు ఉత్తర్వులకు విరుద్ధంగా పందేలు నిర్వహించే వారిపై, పాల్గొనే వారిపై చట్టపరంగా చర్యలు తీసకుంటామని వాటిల్లో పేర్కొన్నారు.



అధికారులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ

కోడిపందేల స్థావరంపై పోలీసుల దాడి

గుండుగొలనుకుంట (ద్వారకాతిరుమల), న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల మండలం గుండుగొలనుకుంటలో కోడిపందేల స్థావరంపై ఎస్సై ఐ.వీర్రాజు ఆధ్వర్యంలో పోలీసులు శనివారం దాడి చేశారు. ఈసందర్భంగా ఇద్దరిని అరెస్టు చేసి, రూ. 350 నగదు, రెండు కోడి పుంజులను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

పూర్వ కోడిపందేల బరుల పరిధిలో 144 సెక్షన్

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: పూర్వ కోడిపందేల బరుల పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉందని, ముగ్గురి కంటే ఎక్కువ మంది కనిపిస్తే చర్యలు తీసుకుంటామని ద్వారకాతిరుమల ఎస్సై ఐ.వీర్రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే బరుల నిర్వాహకులకు నోటీసులు జారీ చేశామని పేర్కొన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కోర్టు ఉత్తర్వులను ధిక్కరించి కోడిపందేలు నిర్వహిస్తే శాఖాపరంగా చర్యలు తప్పవన్నారు. ఇందుకు జాయింట్ యాక్షన్ కమిటీ పని చేస్తుందన్నారు. తహశీల్దారు, ఎస్సై, పోలీసు సిబ్బంది, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, కెమెరామెన్‌లతో కూడిన కమిటీని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

ప్రజా హక్కుల సాధనే సీపీఐ ధ్యేయం

భీమోలు (గోపాలపురం), న్యూస్‌టుడే: ప్రజా హక్కుల సాధనే ధ్యేయంగా సీపీఐ పోరాటం సాగిస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి డేగా ప్రభాకరరావు అన్నారు. మండలంలోని భీమోలు సీపీఐ గ్రామ శాఖ సమావేశం శనివారం జిల్లా కార్యవర్గ సభ్యుడు కాకులపాటి వెంకట్రావు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా భూముల విషయమై జరుగుతున్న తగాదాను తక్షణమే పరిష్కరించాలన్నారు. జన్మభూమి కార్యక్రమంలో అర్హులకు రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ నెక్కంటి సుబ్బారావు, జామి శ్రీనివాస్, ఆచంట సత్యనారాయణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సంక్రాంతి సంబరాలు


దేవరపల్లి, న్యూస్‌టుడే: దేవరపల్లిలోని చైతన్యనగర్ కాలనీవాసులు శనివారం నిర్వహించిన ముందస్తు సంక్రాంతి సంబరాలు ఆకట్టుకున్నాయి. కాలనీ వాసులు అంతా కలిసి శ్రీచైతన్య పాఠశాల సమీపంలోని ఖాళీస్థలంలో గొబ్బెమ్మలను ఉంచి పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. చిన్నారులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కోలాట నృత్యాలు చేశారు. పురోహితుడు పెడసనగంటి శశికాంత్ శర్మ ఆధ్వర్యంలో విఘ్నేశ్వర పూజ, లక్ష్మీ పూజలను బాలికలు నిర్వహించారు. సంప్రదాయం ఉట్టిపడేలా ముస్తాబైన బాలికలు, మహిళలు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. దేవరపల్లి శాఖా గ్రంథాలయాధికారి గద్దే శ్రీనివాసరావు, శ్రీచైతన్య పాఠశాల ప్రిన్సిపల్ ఎ.సురేఖ తదితరులు పాల్గొన్నారు.



గొబ్బెమ్మల చుట్టూ నృత్యాలు చేస్తున్న మహిళలు



ముగ్గులు వేసి గొబ్బెమ్మలను ఉంచిన దృశ్యం



సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న కాలనీవాసులు

ఆవ చెరువుకు జలకళ

త్యాజంపూడి (దేవరపల్లి), న్యూస్‌టుడే: దేవరపల్లి మండలం త్యాజంపూడిలోని ఆవ చెరువు జలకళను సంతరించుకుంది. కొన్ని రోజుల కిందటి వరకు చెరువులో నీరు లేదు. ఎర్ర కాలువకు ఎగువన ఉన్న కొంగువారిగూడెం జలాశయం నుంచి ఇటీవల నీరు విడుదల చేయడంతో చెరువు నిండా నీరు చేరి కళకళలాడుతోంది. సార్వా నాట్లు వేయడానికి నీటి కొరత లేకుండా చెరువు నిండింది. చెరువులో పెరిగిన తామర పుష్పాలు ఆహ్లాదాన్నిస్తున్నాయి. విశాలమైన ఆవచెరువు చిన్నతరహా జలాశయంలా కనిపిస్తోంది.

నేడు పనిచేయనున్న పాఠశాలలు

దేవరపల్లి, న్యూస్‌టుడే: ప్రైవేటు పాఠశాలలు, విద్యాసంస్థలకు ఈనెల 7వ తేదీన సెలవు లేదు. ఆదివారం అయినా పాఠశాలలను నిర్వహించాలని, ఆదివారం బదులు సోమవారం సెలవు ఇవ్వాలని జిల్లా ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈనెల 8న జిల్లాకు వస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొనే సభకు తరలివెళ్లే వారికోసం ప్రైవేటు పాఠశాలలు, విద్యా సంస్థలకు చెందిన బస్సులను వినియోగించనున్నారు. అందుకోసం సోమవారం సెలవు ఇచ్చి, ఆ లోటును ఆదివారం భర్తీ చేయాలంటూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు.

మహాపాదయాత్ర గోడపత్రికల ఆవిష్కరణ

దేవరపల్లి, న్యూస్‌టుడే: పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 7, 8, 9 తేదీల్లో నిర్వహించే మహాపాదయాత్రకు సంబంధించిన గోడ పత్రికలను దేవరపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వెలగా రామకృష్ణ శనివారం ఆవిష్కరించారు. పోలవరం ప్రాజెక్టు కోసం చేపట్టిన యాత్రను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పత్సా గోపాల్, కాకర్ల హరిబాబు, చాపల వెంకటేశ్వరరావు, పాపోలు గంగారావు తదితరులు పాల్గొన్నారు

కొవ్వూరు

12న ఉపాధి సామాజిక తనిఖీ ప్రజావేదిక

చాగల్లు, న్యూస్‌టుడే: చాగల్లు మండల కార్యాలయంలో ఉపాధిహామీ పథకం సామాజిక తనిఖీ ప్రజావేదిక ఈనెల 12న నిర్వహిస్తున్నామని శనివారం ఎంపీడీవో పురుషోత్తమరావు తెలిపారు. ఈ ప్రజావేదికలో ఉపాధి పనులకు సంబంధించి పలు విషయాలను తెలియజేస్తారన్నారు.

ముగ్గురిపై ముందస్తు కేసు

మీనానగరం(చాగల్లు), న్యూస్‌టుడే: మండలంలోని మీనానగరంలో సంక్రాంతి పండగను పురస్కరించుకొని ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముగ్గురిపై ముందస్తు కేసు నమోదు చేశామని ఎస్సై రామకృష్ణ శనివారం తెలిపారు. వారిని తహశీల్దార్ వద్ద హాజరుపరిచామన్నారు.

పట్టణ కబుర్లు

కొవ్వూరుపట్టణం, న్యూస్‌టుడే

గోష్పదక్షేత్రం: క్షేత్రంలోని సుందర గోవిందుడు, బసివిరెడ్డిపేట వేంకటేశ్వరస్వామి, పాత ఊరు వరదగోపాలస్వామి ఆలయాల్లో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

క్రిస్టియన్‌పేట: తాగునీటి సరఫరా సమయాలను పెంచడంతో పాటు శిథిలావస్థకు చేరిన పైపులైన్లను పునరుద్ధరించే పనులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

నేడు రంగవల్లుల పోటీ

కొవ్వూరుపట్టణం, న్యూస్‌టుడే: నటరాజ్ డ్యాన్స్ అకాడమి ఆధ్వర్యంలో ఈనెల 7న రంగవల్లుల పోటీలను నిర్వహిస్తున్నట్లు అకాడమి నిర్వాహకుడు ఎం.ఎస్.డి.శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం మాట్లాడుతూ స్థానిక సత్యవతినగర్‌లోని సద్గురు పాఠశాలలో మధ్యాహ్నం రెండు గంటలకు పోటీలు ప్రారంభిస్తామన్నారు. సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే రంగవల్లులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతోపాటు 60 మందికి చీరలు అందిస్తామని, రంగవల్లులు తీర్చిదిద్దేవారు రంగులు తెచ్చుకోవాలని శ్రీనివాస్ కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సై పవన్‌కుమార్

కోడి పందేలు నిర్వహిస్తే చర్యలు తప్పవు

వేములూరు (కొవ్వూరు గ్రామీణ), న్యూస్‌టుడే: కోడి పందాలు, గుండాట, పేకాట వంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించకుండా పోలీసుశాఖ విస్తృత ప్రచారం చేస్తోంది. మండలంలోని వివిధ గ్రామాల్లో ముఖ్యంగా కోడి పందేలు ఆడే అవకాశమున్న గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేస్తూ చట్ట వ్యతిరేక పనులకు పాల్పడరాదని తెలుపుతున్నారు. ఇందుకు బ్యానర్లను, ఫ్లెక్సీలను ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్నారు. మండలంలోని వేములూరులో నాయకుడు మరపట్ల కళాధర చక్రవర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో పట్టణ సీఐ ఎస్.శుభాకర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండగ సందర్భంగా కోడి పందేలతోపాటు జూదాలు ఆడరాదన్నారు. ఎస్సై ఎస్.పవన్‌కుమార్ మాట్లాడుతూ పోలీస్ చట్టం అమలులో ఉందన్నారు. అంతేకాక 144 సెక్షన్ కూడా అమలులో ఉండడంతో ఎవ్వరూ గ్రూపులుగా తిరగరాదని, జూదాలు నిర్వహించరాదని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వెంకటేశ్వరరావు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

దేవరపల్లి, న్యూస్‌టుడే: దేవరపల్లి మండలం దుద్దుకూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని శనివారం నిర్వహించారు. సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. సర్పంచి కె.సౌధామణి, ప్రధానోపాధ్యాయులు డి.ఎస్.సుబ్రమణ్యం, ఎస్ఎంసీ ఛైర్మన్ కొడవటి బుజ్జిబాబు, యూటీఎఫ్ నాయకుడు బి.ఎస్.ప్రకాశరావు పాల్గొన్నారు.




కొవ్వూరు

గాయత్రి	**ఒక్క క్షణం**
అనన్య	**ఎంసీఏ**

చాగల్లు

వెంకటకృష్ణ	**ఏంజెల్**
వెంకట్రామ	**రాజా ది గ్రేట్**

లయబద్ధమైన సౌందర్య శబ్దమే సంగీతం



శాస్త్రీయ సంగీతంతో మానసికోల్లాసం

న్యూస్‌టుడే - కొవ్వూరు పట్టణం

భారతీయ సంగీతం మనిషి ఒత్తిడిని తొలగించి మానసికోల్లాసానికి మార్గాన్ని చూపుతుంది. శరీరంలో అస్తవ్యస్తంగా ఉండే శబ్దాలు సౌందర్యంగా బయటకు రావడమే సంగీతం.. కరుణ రసంతో ఉపాసన క్రమంలో శాస్త్రీయ సంగీతంగా మాధుర్యాన్ని కలుగజేస్తే మనస్సును రంజింపజేస్తూ లయబద్ధంగా లలిత సంగీతం సాగుతుంది. శాస్త్రీయ, లలిత సంగీతాల కలయికతో ఉండే కీర్తనలు భక్తిపారవశ్యాన్ని పెంపొందిస్తాయి. స్వార్థ, విషమ ఆలోచనలను పోగొట్టి బుద్ధిని శుద్ధి చేసే సంగీతానికి భారతదేశంలో విశేష ప్రాముఖ్యం ఉంది. ఎందరో సంగీత విద్వాంసులు, వాగ్గేయకారులు సంగీత ప్రపంచంలో విహరిస్తూ స్ఫూర్తిదాయకం అవుతున్నారు. పూర్వీకులు గురువుల వద్ద సంగీత సాధనను తపస్సులా చేసి సమాజానికి శాంతిని అందిస్తే పాశ్చాత్య మోజుతో మనస్సుతో సంబంధం లేకుండా సంగీతం దుస్థితి కనిపిస్తోంది. ఉత్తర భారతదేశంలో హిందుస్థాని, దక్షిణ భారతంలో కర్ణాటక సంగీతం ప్రకృతిని పరవశిస్తున్నాయి. తురుష్కుల కాలంలో తాన్‌సేన్ తన సంగీతంతో దీపాలు వెలిగించినట్లు, దక్షిణాన ముత్తుస్వామి దీక్షితులు అమృతవర్షిణి రాగంతో వర్షాన్ని కురిపించినట్లు చరిత్రాక సాక్ష్యాలున్నాయి. పాశ్చాత్య దేశాలు భారతీయ సంస్కృతం, సంగీతంపై శ్రద్ధ చూపుతోంటే మనం మాత్రం శాస్త్రీయ సంగీతాన్ని విస్మరించడం ఎంతవరకు సమంజసం.



శ్రీరామ, త్యాగరాజస్వామి ఉత్సవమూర్తులతో శోభాయాత్ర చేస్తున్న దృశ్యం

★ కొవ్వూరు షిర్డిసాయి ఆధ్యాత్మిక కేంద్రానికి అనుబంధంగా సుందరసాయి సంగీత అకాడమీని స్థాపించి పలువురికి సంగీతాన్ని నేర్పిస్తున్నాయి. సత్యసాయి సేవా కేంద్రం ఆధ్వర్యంలో సంగీత కళాశాలను నిర్వహిస్తున్నారు. క్షేత్రంలోని శ్రీగాయత్రి ధ్యాన మందిరంలో ఆర్షకళా పరిషత్తు ఆధ్వర్యంలో సద్గురు త్యాగరాజ ఆరాధనోత్సవాలు సంగీతాభిమానులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. సంగీతోత్సవాలు శనివారం ప్రారంభమై ఈనెల 10వ తేదీ వరకు నిర్వహిస్తుండగా సుమారు 100 మంది సంగీత, వాయిద్య, ఇతర అనుబంధ అంశాల్లో ఇక్కడ ప్రదర్శనలివ్వనున్నారు.

సంస్కృతికి మూలం...



ఉద్రేకపరిచే పాశ్చాత్య సంగీతానికి అలవాటు పడుతున్న యువత భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు మూలమైన, నిలయమైన మన సంగీతాన్ని విస్మరిస్తుండటం చేటు తెచ్చి పెడుతోంది. వాగ్గేయకారుడు త్యాగరాజస్వామి కృతులు దేశంలోని అన్ని రాష్ట్రాల్లోనూ విశేష ప్రాచుర్యం పొందాయి. శాస్త్రీయ సంగీతంతో అద్భుతాలు సృష్టించవచ్చని ఎందరో రుజువు చేశారు. సంగీత సాధనలో శ్రవణానికి అధిక ప్రాధాన్యం ఉంది. ప్రతి ఏటా త్యాగరాజ ఆరాధనోత్సవాలు నిర్వహిస్తున్నాం. **- డాక్టర్ యనమండ్ర శ్రీనివాసశర్మ, శ్రీకళా ఆర్ష విజ్ఞాన ట్రస్ట్ అధ్యక్షులు, కొవ్వూరు**

భగవదారాధనతో సమానం



పూర్వం భగవంతుణ్ణి సంగీతం ద్వారా ఆరాధించేవారు. కానీ ప్రస్తుతం సంగీతమంటే కేవలం కాలక్షేపంగా భావిస్తున్నారు. విదేశీయులు సంగీతాన్ని ఇష్టపడి ఇక్కడికొచ్చి నేర్చుకుంటున్నారు. యువత సంస్కృతికి అద్దం పట్టే భారతీయ సంగీత సంపదను వదులుకుంటున్నారు. శ్రవణం ద్వారా సంగీతంపై ఆసక్తి పెరుగుతుంది. త్యాగరాజ ఆరాధనలో పంచరత్న గాన సేవ ప్రధానమైనది. బాల్యం నుంచి సంగీతం పట్ల ఆసక్తి పెంచాల్సిన అవసరం ఉంది. **- అయ్యగారి సత్యప్రసాద్, వీణావాదన విద్వాంసులు, రాజమహేంద్రవరం**

అణువణువూ అదే...



ప్రకృతిలో అణువణువూ సంగీతంతో ముడిపడి ఉంటాయి. ఏడేళ్లుగా కొవ్వూరులో సంగీత ఆరాధనలో బృందం పాల్గొంటోంది. సంగీతం, తబల వాయిద్యమంటే చాలా ఇష్టం. కొవ్వూరు, పరిసరాల్లో ఏ ఆధ్యాత్మిక కార్యక్రమం నిర్వహించినా ప్రత్యేక సంగీత కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ఏటా త్యాగరాజ ఆరాధన, సంగీతోత్సవాలకు సంగీతాభిమానుల నుంచి విశేష స్పందన వస్తోంది. **- చామర్తి రమా సత్యనారాయణ, తబల వాయిద్యకారుడు, విశ్రాంత ఉద్యోగి, కొవ్వూరు**

వాడవాడలా వైభవం..



పురాణ ప్రాశస్త్యమైన కొవ్వూరులో సంగీతారాధకుల చొరవతో అనేక సంగీతోత్సవాలు ఏటా ఘనంగా నిర్వహిస్తున్నారు. భక్తితోపాటు ముక్తిని కలిగించే శక్తి సంగీతానికి ఉంది. వివిధ రుగ్మతలను నిర్మూలించే అద్భుత ఔషధం సంగీతమని విద్వాంసులు నిరూపించారు. వాడవాడలా సంగీత వైభవం విలసిల్లేందుకు చేస్తున్న కృషి స్ఫూర్తిదాయకం కావాలి. నాదోపాశనతో జన్మను చరితార్థం చేసుకోవాలి. దైనందిన జీవితంలో సంగీత అభిరుచి భాగమవ్వాలి. పలు ప్రాంతాల్లో ఇప్పటివరకు సుమారు వెయ్యి మందికి సంగీతాన్ని నేర్పించా. **- కొండవీటి వీణాశ్యామల, విశ్రాంత సంగీత అధ్యాపకురాలు, కొవ్వూరు**

మానసిక ఆనందం..



విద్యార్థి దశలోనే దేశ సంస్కృతికి దర్పణమైన సంగీతాన్ని నేర్పించేందుకు తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలి. సంగీతంపై ఉన్న ఆసక్తితోనే షిర్డిసాయి ఆధ్యాత్మిక కేంద్రానికి అనుబంధంగా అకాడమీని స్థాపించి సంగీతంలో శిక్షణ ఇస్తున్నాం. సాధనతో అయిదేళ్లుగా అన్నమాచార్య కీర్తనలు ఆలపిస్తున్నా. అవగాహన కార్యక్రమాలు నిర్వహించి సంగీత బృందంగా ఏర్పడి మానసికోల్లాసాన్ని పొందుతూ యువతకు సంగీతంపై ఆసక్తిని పెంచుతున్నాం. **- గుడివాక శ్రీనివాస్, షిరిడీసాయి ఆధ్యాత్మిక కేంద్ర నిర్వాహకులు, కొవ్వూరు**

పంచకృతులతో ప్రశాంతత



దైనందిన జీవితంలో ఎదురయ్యే ఎంత ఒత్తిడినైనా నిరోధించే శక్తి సంగీతానికి మాత్రమే ఉందనేది సత్యం. ఘన పంచరత్న కృతులను వింటే మనస్సుకు సాంత్వన కలుగుతుంది. త్యాగరాజ ఆరాధన, సంగీతోత్సవాలను ఏటా నిర్వహించి ఎందరో మహానుభావులను సత్కరించడం ప్రశంసనీయం. సంగీత కార్యక్రమాల నిర్వహణకు త్యాగరాజ సంగీత పరిషత్తు కార్యవర్గ సభ్యులు కృషి చేస్తున్నారు. **- కలిగొట్ల సత్య కమల సరోజిని, గృహిణి, కొవ్వూరు**

కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు మహాపాదయాత్ర

- కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గిడుగు రుద్రరాజు
- మహాపాదయాత్ర గోడపత్రిక ఆవిష్కరణ

కొవ్వూరుపట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రానికి ఆర్థిక భారం లేకుండా కేంద్రమే పోలవరం ప్రాజెక్టును పూర్తిచేయాలని రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ గిడుగు రుద్రరాజు పేర్కొన్నారు. కొవ్వూరు ఆర్యవైశ్య కల్యాణ మండపంలో పోలవరం కోసం కాంగ్రెస్ మహాపాదయాత్ర గోడపత్రాన్ని శనివారం ఆవిష్కరించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రఫీయుల్లాబేగ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రుద్రరాజు మాట్లాడుతూ నాణ్యతా ప్రమాణాలతో పోలవరం ప్రాజెక్టును 2018 ఏడాదిలో పూర్తిచేయాలన్న సంకల్పంతో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రఘువీరారెడ్డి నేతృత్వంలో ఈనెల 7 నుంచి 10 వరకు మహాపాదయాత్ర జరగనుందన్నారు. ప్రాజెక్టుకు పర్యావరణ, భూసేకరణ అనుమతులన్నీ కాంగ్రెస్ హయాంలోనే వచ్చాయని, తెదేపా అధికారంలో ఉన్నప్పుడు నిర్మాణంపై ఏనాడూ దృష్టి సారించలేదన్నారు. రఫీయుల్లాబేగ్ మాట్లాడుతూ భావ సారూప్యం గలవారంతా పాదయాత్రకు మద్దతు పలకాలన్నారు. పోలవరం ప్రాజెక్టు ఆవశ్యకతను ప్రజలకు వివరించి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడమే యాత్ర సంకల్పమన్నారు. తూర్పుగోదావరి జిల్లా పార్టీ అధ్యక్షుడు పంతం నానాజీ మాట్లాడుతూ ప్రాజెక్టు నిర్మాణ ప్రక్రియలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో సారూప్యత కనబడటం లేదని, నాణ్యతా ప్రమాణాల విషయంలో విమర్శలు వస్తున్నాయన్నారు. ప్రజలంతా యాత్రను జయప్రదం చేయాలన్నారు. సమావేశంలో పీసీసీ కార్యదర్శిం అంకం గోపి, నాయకులు పి.సోమరాజు, వెంపాటి సూర్యారావు, పట్టణ అధ్యక్షుడు సత్యవరపు చంద్రశేఖర్, కార్యదర్శి కారింకి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



పోలవరం మహాపాదయాత్ర గోడపత్రాన్ని ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కొవ్వూరు

సమస్యలపై వినతి

మల్లవరం, మార్కొండపాడు(చాగల్లు), న్యూస్‌టుడే: మండలంలోని మల్లవరం, మార్కొండపాడులో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. మార్కొండపాడులో జరిగిన కార్యక్రమంలో రేషన్‌కార్డులు, పింఛన్ రాలేదని, గృహాలకు సంబంధించిన బిల్లులు ఆలస్యంగా వస్తున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సర్పంచులు సూర్యప్రకాశరావు, పద్మావతి, ఎంపీడీవో పురుషోత్తమరావు, తహశీల్దార్ మెరికమ్మ పాల్గొన్నారు.

పదో తరగతి ఓ మైలురాయి

దొమ్మేరు(కొవ్వూరు గ్రామీణ), న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి ఓ మైలురాయి వంటిదని జడ్పీటీసీ సభ్యురాలు గారపాటి శ్రీదేవి పేర్కొన్నారు. మండలంలోని దొమ్మేరు పెండ్యాల వెంకట కృష్ణరాయ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం సరఫరా చేసిన పదో తరగతి స్టడీ మెటీరియల్‌ను విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి.ఆంజనేయశాస్త్రి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రంగవల్లులకు.. ఆహ్వానము

ముగ్గులు... మహిళల సృజనకు వేదికలు. ధనుర్మాసం వచ్చిందంటే చాలు ఇంటి ముంగిట వేసే రంగవల్లుల్లో ప్రావీణ్యాన్ని చూపించాలని ప్రతీ ఒక్కరు ఆరాటపడుతుంటారు. అలా మీరు వేసిన ముగ్గును ముద్రణలో చూడాలని అనుకుంటున్నారా..! ఆ అవకాశం మీకు 'ఈనాడు' కల్పిస్తోంది. చేయాల్సిందల్లా.. ఇంటి ఆవరణలో మీరు వేసిన ముగ్గుతోపాటు ఫొటో దిగి.. మీ పేరు, ఊరు, మండలం జతపరిచి వాట్సాప్‌లో కింది ఇచ్చిన నంబరుకు పంపించడమే. ఫొటో ప్రచురణ తుది నిర్ణయం నిర్వాహకులదే.

వాట్సాప్ నంబరు

96186 78906



పి. నిహారిక, తాళ్ళపురం

ఉజ్వల భవిత తెదేపాతోనే సాధ్యం

మంత్రి జవహర్

వేములూరు, తోగుమ్మి (కొవ్వూరు గ్రామీణ), న్యూస్‌టుడే: రాష్ట్ర ఉజ్వల భవిత తెదేపాతోనే సాధ్యమని ఎక్సైజ్‌శాఖ మంత్రి కె.ఎస్.జవహర్ పేర్కొన్నారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమాలను మండలంలోని వేములూరు, తోగుమ్మి గ్రామాల్లో శనివారం నిర్వహించారు.

వేములూరు: గ్రామంలో సర్పంచి మరపట్ల ఎమీలియమ్మ ఆధ్వర్యంలో జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. మంత్రి కె.ఎస్.జవహర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. యువకులతో కలిసి మంత్రి జవహర్ ఆటో నడుపుతూ సందడి చేశారు. ఆటోలో ఎంపీ మాగంటితోపాటు తెదేపా సీనియర్ నాయకుడు జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి తదితరులు ఎక్కి అభిమానులను ఉత్తేజపరిచారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి జవహర్ మాట్లాడుతూ పెరిగిన పింఛన్లతో వృద్ధులు, వికలాంగులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. రానున్న కాలంలో పింఛన్ల వ్యవస్థను మరింత విస్తృతపరిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఎంపీ మాగంటి మురళీమోహన్ మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్విరామంగా కృషి చేస్తున్నారన్నారు. వేములూరులో రైతు భవనానికి రూ.10 లక్షలు, హరిజనపేట అభివృద్ధికి రూ.5లక్షల నిధులు అందజేయనున్నామని తెలిపారు. దీంతో మెట్ట ప్రాంతాలు సస్యశ్యామలంగా మారనున్నాయన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ వేగి చిన్న, ఎంపీపీ వాడపల్లి రాజ్యలక్ష్మి, ఎంపీడీవో ఎ.రాము, ప్రత్యేకాధికారి డి.ఎం.నాయక్, జడ్పీటీసీ సభ్యురాలు గారపాటి శ్రీదేవి, ఉప సర్పంచి గారపాటి లక్ష్మీ పావని, ఎంపీటీసీ సభ్యుడు ఎరికే చిన వీర్రాజు, నాయకులు మరపట్ల కళాధర చక్రవర్తి, బూరుగుపల్లి వీర రాఘవులు తదితరులు పాల్గొన్నారు.



ఉత్తమ ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న మంత్రి జవహర్, ఎంపీ మాగంటి

తోగుమ్మి: గ్రామంలో సర్పంచి పసలపూడి సూర్య చంద్రకుమారి బోస్ ఆధ్వర్యంలో జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి వచ్చిన పలువురు గ్రామస్థులు పింఛన్లు, నివేశన స్థలాలు అందజేయాలని వినతిపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ కె.విజయ్‌కుమార్, ఉప సర్పంచి మద్దిపాటి సత్యనారాయణ, నాయకులు పసలపూడి సుభాష్ చంద్రబోస్ పాల్గొన్నారు.

సంగీతం.. పరమాత్మ స్వరూపం

- క్షేత్రంలో త్యాగరాజ ఆరాధన
- సంగీతోత్సవాలు ప్రారంభం

గోష్పదక్షేత్రం (కొవ్వూరు పట్టణం), న్యూస్‌టుడే: సాక్షాత్తూ పరమాత్మ స్వరూపమైన సంగీతం విషమ ఆలోచనాలను దూరం చేసి బుద్ధిని శుద్ధి చేస్తుందని సంగీత విద్వాంసులు యనమండ్ర శ్రీనివాసశర్మ ఉపన్యసించారు. శ్రీకళా ఆర్ష విజ్ఞాన ట్రస్ట్, సద్గురు శ్రీత్యాగరాజ సంగీత పరిషత్తు ఆధ్వర్యంలో త్యాగరాజ ఆరాధన, సంగీతోత్సవాలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. కొవ్వూరు గోష్పదక్షేత్రంలోని శ్రీగాయత్రి ధ్యాన మందిరంలో పరిషత్తు అధ్యక్షుడు శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో 7.30 గంటలకు త్యాగరాజస్వామి ఉత్సవమూర్తుల ఊరేగింపు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి సంగీత విద్వాంసులు కచేరీ చేశారు. అనంతరం పంచరత్న కృతుల గానంతో త్యాగరాజస్వామికి పంచామృతాభిషేకం శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం సంగీత కార్యక్రమం కొనసాగింది. శ్రీనివాసశర్మ మాట్లాడుతూ సంగీతాభిమానులంతా సంగీతోత్సవాల్లో పాల్గొని తరించాలన్నారు. ఉత్సవాల ముగింపు సందర్భంగా 10న మహామహోపాధ్యాయ దోర్భల ప్రభాకరశర్మ సంస్కృతి, సంస్కృత భాషా వికాసానికి చేసిన కృషికి సువర్ణ కంకణధారణ చేయనున్నామని, ముఖ్యఅతిథిగా రాష్ట్రపతి సన్మానితులు విశ్వనాథ గోపాలశాస్త్రి, విశిష్ఠ అతిథిగా పురపాలక అధ్యక్షురాలు జొన్నలగడ్డ రాధారాణి హాజరవుతారన్నారు. ఆరాధన, సంగీత కార్యక్రమాలను పరిషత్తు ఉపాధ్యక్షుడు బూరుగుపల్లి వెంకటేశ్వరరావు, కోశాధికారి కలిగొట్ల కృష్ణారావు, సభ్యులు సిహెచ్.రమా సత్యనారాయణ, తుట్టగుంట భైరవమూర్తి తదితరులు పర్యవేక్షించారు.



గాయత్రి ధ్యాన మందిరంలో సంగీత కచేరీ నిర్వహిస్తున్న విద్వాంసులు

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

తిరుగుడుమెట్ట(తాళ్లపూడి), న్యూస్‌టుడే: మండలంలోని తిరుగుడుమెట్టలో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. స్థానిక ఎస్సీకాలనీలో డ్రెయిన్లు, రహదార్లు లేక ఇబ్బందులు పడుతున్నామని అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. గ్రామంలో చెరువు, పింఛన్లు, రేషన్ కార్డులు, గృహాల మంజూరు తదితర సమస్యలను తెలియజేశారు. అనంతరం జేడీఏ గౌసియాబేగం మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తోన్న సంక్షేమపథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గర్భిణులు సీమంతం చేశారు. అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. రేషన్, పింఛన్ తదితర మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచి సూర్యశ్యామల, ఎంపీపీ అనంతలక్ష్మి, తెదేపా మండల ప్రధాన కార్యదర్శి యిల్లూరిబాబ్జి, సొసైటీ ఉపాధ్యక్షుడు నరాలశెట్టి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



రేషన్‌కార్డును అందజేస్తున్న జేడీఏ, ఎంపీపీ, సర్పంచి



ఆకట్టుకున్న రంగవల్లులు

తిరుగుడుమెట్ట(తాళ్లపూడి) న్యూస్‌టుడే: మండలంలోని తిరుగుడుమెట్ట ఎంపీయూపీ పాఠశాలలో విద్యార్థులు శనివారం రంగవల్లులు వేశారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా అమరావతి, పోలవరం ప్రాజెక్టు రూపాలతో రంగవల్లులను అందంగా తీర్చిదిద్దారు. బుద్ధుడు, ప్రాజెక్టు బొమ్మలను రంగుతో వేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విల్సన్ రాజు ఆధ్వర్యంలో పాఠశాలలో పలు కార్యక్రమాలను నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తాళ్లపూడి ఎంఈవోగా గౌరీశంకరరావు

అన్నదేవరపేట(తాళ్లపూడి), న్యూస్‌టుడే: అన్నదేవరపేట జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గౌరీశంకరరావు తాళ్లపూడి మండల ఎంఈవో(ఎఫ్ఏసీ)గా శనివారం బాధ్యతలను స్వీకరించారు. ఈమేరకు సంబంధిత ప్రతాలను ఎంపీడీవో జ్యోతిర్మయికి అందజేశారు. ఈ సందర్భంగా గౌరీశంకరరావు మాట్లాడుతూ పాఠశాల్ల అభివృద్ధికి, ఉత్తమ బోధన అందించేలా, పదో తరగతిలో నూరుశాతం ఉత్తీర్ణత సాధించేలా దృష్టి సారిస్తామని వివరించారు.



గౌరీశంకరరావు

అందరి అభ్యున్నతే పరమావధి

పురపాలక అధ్యక్షురాలు రాధారాణి

మూడుడాబాలవీధి, బాపూజీనగర్ (కొవ్వూరు పట్టణం), న్యూస్‌టుడే: పేదల అభ్యున్నతే పరమావధిగా ప్రభుత్వం పథకాలను రూపకల్పన చేస్తోందని పురపాలక అధ్యక్షురాలు జొన్నలగడ్డ రాధారాణి పేర్కొన్నారు. అయిదో విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 13వ వార్డులో కౌన్సిలర్ రాజాన శ్రీనివాస్, 14వ వార్డులో మాజీ ఛైర్మన్ సూరపనేని చిన్ని, 17వ వార్డులో ఉపాధ్యక్షుడు దుద్దుపూడి రాజారమేష్ సభకు అధ్యక్షత వహించగా రాధారాణి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. నదుల అనుసంధానం, ఎత్తిపోతల పథకాలు, ప్రగతికర పథకాలతో ప్రభుత్వం స్ఫూర్తిదాయకంగా నడుస్తోందన్నారు. చిన్ని మాట్లాడుతూ మహిళలు, రైతులు, విద్యార్థులు, వృద్ధులు ఇలా అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. సభలను కమిషనర్ టి.నాగేంద్రకుమార్ పర్యవేక్షించగా నాయకులు బర్ల శ్రీనివాస్, కంఠమణి కుమార్, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



ఉపకార వేతనం అందజేస్తున్న పురపాలక అధ్యక్షురాలు రాధారాణి

నరసాపురం

రంగవల్లులకు.. ఆహ్వానము

ముగ్గులు... మహిళల సృజనకు వేదికలు. ధనుర్మాసం వచ్చిందంటే చాలు ఇంటి ముంగిట వేసే రంగవల్లుల్లో ప్రావీణ్యాన్ని చూపించాలని ప్రతీ ఒక్కరు ఆరాటపడుతుంటారు. అలా మీరు వేసిన ముగ్గును ముద్రణలో చూడాలని అనుకుంటున్నారా..! ఆ అవకాశం మీకు 'ఈనాడు' కల్పిస్తోంది. చేయాల్సిందల్లా.. ఇంటి ఆవరణలో మీరు వేసిన ముగ్గుతోపాటు ఫొటో దిగి.. మీ పేరు, ఊరు, మండలం జతపరిచి వాట్సాప్‌లో కింది ఇచ్చిన నంబరుకు పంపించడమే. ఫొటో ప్రచురణ తుది నిర్ణయం నిర్వాహకులదే.

వాట్సాప్ నంబరు

96186 78906



ఎం.భవాని, నరసాపురం



జి.కోమలి, కాళీపట్నం



నాగమణి, నరసాపురం

విద్యా సామగ్రి పంపిణీ

వైఎన్ కళాశాల వీధి (నరసాపురం పట్టణం), న్యూస్‌టుడే: స్థానిక బాలికోన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థినులకు ప్రభుత్వం సరఫరా చేసిన విద్యా సామగ్రిని ప్రధానోపాధ్యాయిని బి.సంధ్యారాణి శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యా సామగ్రిని సద్వినియోగం చేసుకుని పరీక్షల్లో మంచి ఫలితాలను సాధించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సి.పద్మజ, ఎస్.అరుణలత తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణల్లో రుద్రభూమి

సారవ (తూర్పుతాళ్లు), న్యూస్‌టుడే

ప్రతి మనిషి చివరి మజిలి శ్మశానం. గతించిన వారికి అంత్యక్రియలు నిర్వహించేందుకు చోటు దొరకక పలు గ్రామాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాల్లో శ్మశాన వాటికలు లేకపోవడం, ఒకవేళ ఉన్నా ఆక్రమణలకు గురవడం ఇందుకు కారణం. భూముల ధరలు పెరగడంతో చాలాచోట్ల గజం భూమికి డిమాండు ఏర్పడింది. పట్టణాలు, పల్లెలు అనే తేడా లేకుండా ధరలు పెరగడంతో శ్మశాన భూములను ఆక్రమిస్తున్నారు. కొన్ని చోట్ల గ్రామాల్లోని చెత్తను తరలించడానికి చెత్త సంపద కేంద్రాలను వీటిల్లోనే నిర్మిస్తున్నారు. ఎక్కువగా ఆక్రమణలకు గురికావడం వల్లే అంత్యక్రియల నిర్వహణకు ఇబ్బంది ఎదురవుతోంది.

నరసాపురం మండలం సారవలో సర్వే నెంబరు 621/1లో 1.59 ఎకరాల ప్రభుత్వ భూమిలో శ్మశాన వాటిక ఉంది. దీనిని సారవ గ్రామ రామాలయ ప్రాంతం నుంచి రాజుల్లంక పంచాయతీలోని పెదసారవ ప్రజల వరకు ఉపయోగించుకుంటారు. పూర్వం నుంచి ఆయా గ్రామాల ప్రజలు ఎవరు మరణించినా ఇందులోనే అంత్యక్రియలు నిర్వహిస్తున్నారు. ఇటీవల ఈ భూముల్లో చెత్త సంపద కేంద్రం ఏర్పాటుకు అధికారులు చర్యలు చేపట్టారు. గతం నుంచీ వాటిక ఆక్రమణకు గురవుతూ వచ్చింది. దీనికితోడు ఆ భూమిలో చెరువు, బండి దారి, పుంతలు ఎక్కువగా ఉండటంతో తక్కువ స్థలం ఉంది. ఇటీవల సారవ గ్రామ ప్రజలు సర్వే చేయిస్తే 40 సెంట్లు ఆక్రమణకు గురైనట్లు తేలింది. ఆక్రమణలకు సంబంధించి సర్వే చేసిన సమయంలో చుట్టూ సరిహద్దుల్లో రాళ్లు పాతారు. ఆక్రమణలు కొనసాగితే భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవని అధికారులు స్పందించి తక్షణం ఆక్రమణలకు తొలగించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

☛ అంత్యక్రియలకు తప్పని ఇబ్బందులు



సారవలో ఆక్రమణకు గురైన శ్మశానవాటిక


అధికారులు చర్యలు చేపట్టాలి



చాలా చోట్ల శ్మశానాలు లేకపోవడంతో ఎదురయ్యే సమస్యలను వింటూనే ఉన్నాం. ఇప్పటికే శ్మశానంలో అంత్యక్రియల నిర్వహణకు గ్రామస్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆక్రమణలు తొలగించకపోతే భవిష్యత్తులో సమస్యలు తప్పవు. అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలి.

-మేడిద చిట్టిబాబు, సారవ

భవిష్యత్తులో అవస్థలు తప్పవు



గతంలో 1-59 ఎకరాలున్న శ్మశాన వాటికలో ప్రస్తుతం 40 సెంట్లకుపైగా ఆక్రమణకు గురైంది. ఇప్పటికే ఈ భూమిలో ఎక్కువ ప్రాంతం బండి మార్గం ఉంది. దీంతో గ్రామంలో ఎవరు మరణించినా అంత్యక్రియలు చేపట్టడానికి ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు చర్యలు చేపట్టాలి. లేకపోతే భవిష్యత్తులో ఇబ్బందికర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది.

-బళ్ల శ్రీను, గ్రామస్థుడు, సారవ

ఆక్రమణలు తొలగించాలి



పూర్వం నుంచి రెండు గ్రామాల ప్రజలకు ఉపయోగకరంగా ఉన్న రుద్రభూమి ఆక్రమణకు గురైంది. రోజురోజుకు ఆక్రమణలు పెరిగిపోతున్నందున భవిష్యత్తులో శ్మశానం లేకుండా పోయే పరిస్థితి వస్తుంది. ఆ భూమిలోని ఆక్రమణలను తొలగించి శ్మశాన వాటిక అభివృద్ధికి అధికారులు చర్యలు చేపట్టాలి.

- కడలి హనుమంతరావు, గ్రామస్థుడు, సారవ

తగిన చర్యలు తీసుకుంటాం

సారవ, రాజుల్లంక గ్రామాల ప్రజలు ఉపయోగించుకునే శ్మశాన వాటిక ఆక్రమణకు గురైనట్లు ఇటీవల సర్వేలో గుర్తించారు. సమస్యపై ఇరుగ్రామాల సర్పంచులు సామరస్యపూర్వకంగా పరిష్కరించుకునేందుకు తగిన చర్యలు తీసుకుంటాం.

-జి.సూర్యనారాయణరెడ్డి, తహశీల్దారు, నరసాపురం

చురుగ్గా పంచాయతీ భవన నిర్మాణ పనులు

మల్లవరం పెదలంక (నరసాపురం గ్రామీణ), న్యూస్‌టుడే: మండలంలోని మల్లవరం పెదలంక గ్రామంలో రూ.37 లక్షలతో నిర్మిస్తున్న పంచాయతీ భవన నిర్మాణం పనులు చురుగ్గా సాగుతున్నాయి. పంచాయతీ భవన నిర్మాణానికి ఈ ప్రాంతానికి చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి, హడ్కో ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ మేడిది రవికాంత్ హడ్కో నుంచి రూ.15 లక్షలు మంజూరు చేయగా ఎమ్మెల్యే బండారు మాధవనాయుడు జాతీయ ఉపాధి హామీ పథకం నుంచి రూ.15 లక్షలు మంజూరు చేయించారు. శనివారం పంచాయతీ భవన రెండో అంతస్తుకు శ్లాబ్ వేశారు. పనులను పంచాయతీరాజ్ శాఖ ఏఈ సీహెచ్ ఆశోక్, సర్పంచి గొట్టుముక్కల మురళీధర్, వర్క్ఇన్‌స్పెక్టర్లు ఖాసీంఖాన్, ఉమా మహేశ్వరరావు, గుత్తేదారు కొండవీటి వెంకట సుబ్బారావులు పర్యవేక్షించారు.



పంచాయతీ భవన నిర్మాణానికి శ్లాబ్ వేస్తున్న దృశ్యం

కాలువ శివారు.. నీరందక బేజారు

యర్రంశెట్టిపాలెం (నరసాపురం గ్రామీణ), న్యూస్‌టుడే: వంతుల వారీ పద్ధతిలో సాగునీటి సరఫరాకు శ్రీకారం చుట్టిన నేపథ్యంలో మండలంలోని పలు గ్రామాల శివారు భూములకు సాగునీరు అందడంలేదు. దుక్కులకు ఇబ్బందిగా ఉందని రైతులు వాపోతున్నారు. మండలంలోని యర్రంశెట్టిపాలెం, సారవ, లక్ష్మణేశ్వరం తదితర గ్రామాల్లోని శివారు భూములకు సాగునీరు అందడంలేదని రైతులు అంటున్నారు. రామన్నపాలెం ప్రధాన పంట కాలువ కింద ఆయకట్టు భూములకు నీరందించే డ్యాం కాలువ నీటి మట్టాన్ని పెంచి దుక్కులకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.



వై.ఎస్.పాలెంలో నీరు లేకుండా దుక్కి దున్నతున్న దృశ్యం

విద్యార్థి దశ నుంచే వాణిజ్య విభాగంపై పట్టు

యడ్లబజారు, (పాలకొల్లు పట్టణం), న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచే వాణిజ్య విభాగంపై పట్టుసారించేలా తీర్చిదిద్దాలని ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్.నాగమణి అన్నారు. స్థానిక దాసరి నారాయణరావు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో వాణిజ్యశాస్త్రవిభాగం ఆధ్వర్యంలో కామర్స్ కార్నివాల్‌ను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు స్వయంగా వస్తువులు తయారు చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థులు తయారు చేసిన ఆహార పదార్థాలు, చేతి పరికరాలను ప్రదర్శనలో ఉంచారు. వీటిని అమ్మగా వచ్చిన నగదును వాణిజ్యశాస్త్రవిభాగానికి అందజేశారు. కార్యక్రమంలో కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు సి.హెచ్.వీరరాఘవస్వామి, కె.నారాయణరావు, డి.శేషగిరిరావు, అధ్యాపకులు డి.వి.ఎస్.లక్ష్మి, పి.కృష్ణ, సిహెచ్.సుందర్‌సింగ్ పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

యడ్లబజారు ప్రాంతం (పాలకొల్లు), న్యూస్‌టుడే: స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ కళాశాలలో ఎన్ఎస్ఎస్ సేవా కార్యక్రమంలో భాగంగా శనివారం పిల్లల వైద్యశిబిరాన్ని నిర్వహించారు. శిబిరాన్ని కళాశాల ప్రధానాచార్యుడు కె.శ్రీరామమూర్తి ప్రారంభించారు. వైద్యుడు బి.వి.రాఘవయ్య చిన్నారులకు వైద్య పరీక్షలు చేశారు. కళాశాల సీపీడీసీ కార్యదర్శి రాఘవయ్య రూ.30 వేలు విలువైన మందులను అందజేశారు. ఎన్.ఎస్.ఎస్ విభాగాల సమన్వయకర్తలు పి.రాజబాబు, డాక్టర్ కె.రామనారాయణల నేతృత్వంలో కార్యకర్తలు అడవిపాలెం, కొంతేరు గ్రామాల్లో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో పాల్గొన్నారు.



నరసాపురం	
కనకదుర్గ	ఎంసీఏ
అన్నపూర్ణ	----------
రాజరాజేశ్వరి	హలో
మొగల్తూరు	
శ్రీదేవి జానకి	ఒక్క క్షణం
శ్రీదేవి జానకిమినీ	ఎంసీఏ

నరసాపురం

వేలకొద్దీ నీతులు బోధించే బదులు ఒక్క మంచి పని చేసి చూపించడమేలు - గాంధీజీ



బాధితులకు నిత్యావసరాలు, దుస్తులు, సామగ్రి అందజేస్తున్న డీఎస్పీ ప్రభాకర్‌బాబు, బళ్ల వాసు

దాతల చేయూత అభినందనీయం

కొత్తకాలనీ (నరసాపురం పురపాలకం), న్యూస్‌టుడే: అగ్ని ప్రమాద బాధితులను ఆదుకునేందుకు దాతలు ముందుకురావడం అభినందనీయమని డీఎస్పీ టి.ప్రభాకర్‌బాబు అన్నారు. పట్టణంలోని 22వ వార్డులో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో నిరాశ్రయులైన 14 కుటుంబాలకు శనివారం తెదేపా నాయకుడు బళ్ల వాసు ఆర్థికసాయంతో సమకూర్చిన నిత్యావసరాలు, బియ్యం, స్టీలు సామగ్రి, దుస్తులను డీఎస్పీ పంపిణీ చేశారు. ఈసందర్భంగా ప్రభాకర్‌బాబు మాట్లాడుతూ బాధితులకు సాయపడేందుకు బళ్ల వాసు వంటి దాతలు ముందుకు రావడం మంచి విషయమన్నారు. కార్యక్రమంలో సీఐ ఎం.సుబ్బారావు, పట్టణ ఎస్సై కె.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అష్టభుజలక్ష్మీనారాయణుడికి పాశుర విన్నపం

చినగోపురం ప్రాంతం (పాలకొల్లు పట్టణం), న్యూస్‌టుడే: ధనుర్మాసాన్ని పురస్కరించుకొని స్థానిక అష్టభుజ లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో శనివారం విశేషపూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కరివెంకట శ్రీనివాసాచార్యులు, ఆళ్వార్ల, పూలపల్లి కృష్ణమాచార్యులు బ్రహ్మత్వంలో వేకువజామున స్వామివారికి స్నపన, దీపార్చన, సేవాకాలం, ధూపసేవ, సహస్రనామార్చన, నీరాజనమంత్రపుష్పం, తదితర పూజలు చేశారు. వివిధ రకాల పుష్పాలతో స్వామిని ప్రత్యేకంగా అలంకరించారు. గోదాదేవి శ్రీరంగనాథుని స్తుతిస్తూ పలికిన 22వ పాశురాన్ని అర్చకస్వాములు ఆలపించారు. తితిదే దేవస్థానం, ఆళ్వార్ దివ్యప్రబంధప్రాజెక్టు సంయుక్త ఆధ్వర్యంలో తిరుప్పావై ప్రవచనాన్ని మాజేటి సూర్యభవాని ఆలపించి భక్తులకు అర్థాన్ని వివరించారు. గాదె మల్లిఖార్జునరావు, బంగారు మురళీధర్, అద్దేపల్లి రామారావు స్వామివారికి పుష్ప, ప్రసాద కైంకర్యం చేశారు. ధర్మకర్తల మండలి అధ్యక్షుడు మద్దుల శేషకిరణ్‌గుప్త, ఉత్సవ కమిటీ సభ్యులు మాజేటి రాంబాబు, మామిడి వెంకటేశ్వరరావు, నున్న వెంకట కోటేశ్వరరావు, రేపాక ప్రవీణ్‌భాను, మద్దుల లక్ష్మీకుమారి, ఆలయ కార్యనిర్వహణాధికారి గుబ్బల రామపెద్దింట్లురావు తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.



విశేష అలంకరణలో స్వామివారు

పురావస్తు శాఖ కమిషనర్‌కు కృతజ్ఞతలు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: నరసాపురం వచ్చిన పురావస్తు, మ్యూజియం శాఖ కమిషనర్ జి.వాణీమోహన్‌ను జిల్లా మత్స్య సహకార సంఘాల అధ్యక్షుడు అండ్రాజు చల్లారావు శనివారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. గతంలో జిల్లా కలెక్టర్‌గా వ్యవహరించిన డాక్టరు వాణీమోహన్ మత్స్యకారుల అభివృద్ధికి పలు పథకాలను అమలు చేశారని చల్లారావు పేర్కొన్నారు.

ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

కాపు కార్పొరేషన్ ఛైర్మన్ రామానుజయ

రాయపేట (నరసాపురం పురపాలకం), న్యూస్‌టుడే: ప్రజల అభ్యున్నతికే ప్రభుత్వ లక్ష్యమని, అందుకే పలు పథకాలను అమలు చేస్తోందని కాపు కార్పొరేషన్ ఛైర్మన్ చెలమలశెట్టి రామానుజయ అన్నారు. పట్టణంలోని 18, 19 వార్డుల్లో కౌన్సిలర్లు కామన బాలసత్యనారాయణ, జక్కం సుధారాణి అధ్యక్షతన నిర్వహించిన జన్మభూమి- మా ఊరు సభలకు ఆయన ఎమ్మెల్యే బండారు మాధవనాయుడితో కలిసి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల చెంతనే పాలన ఉండేలా ముఖ్యమంత్రి చంద్రబాబు చర్యలు చేపట్టారన్నారు. కార్పొరేషన్లు ఏర్పాటుచేసి ఉపాధికి మార్గం చూపుతున్నారన్నారు. ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తోందన్నారు. లోటు బడ్జెట్లో ఉన్నా ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతికి తెదేపా కృషి చేస్తుందన్నారు. పురపాలక ఛైర్‌పర్సన్ పసుపులేటి రత్నమాల మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాలను వివరించారు. అనంతరం డ్వాక్రామహిళలకు చెక్కులు అందజేశారు. గర్భిణులకు సీమంతాలు చేపట్టారు. మధ్యాహ్నం 20, 22, 23 వార్డుల్లో కౌన్సిలర్లు బుడితి దిలీప్, ముస్కూడి విజయ, భారత్ లక్ష్మణ్‌ల అధ్యక్షతన జన్మభూమి- మా ఊరు సభలు నిర్వహించారు. సభల్లో తెదేపా పట్టణాధ్యక్షుడు కొప్పాడ రవి, ప్రధాన కార్యదర్శి గుగ్గిలపు ధర్మాజీ, జక్కం శ్రీమన్నారాయణ, కొల్లు పెద్దిరాజు, అంబటి ప్రకాష్, పలువురు కౌన్సిలర్లు, కమిషనర్ ఎస్.వెంకటరమణ, ప్రత్యేకాధికారి వెంకట్రావు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రామానుజయ, పక్కన ఎమ్మెల్యే మాధవనాయుడు



సీమంతాల కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీటీసీ సభ్యుడు నాగరాజు

పేదల అభ్యున్నతికి పలు పథకాలు

పసలదీవి (తూర్పుతాళ్లు), న్యూస్‌టుడే: పేదల అభ్యున్నతికి ప్రభుత్వం పలు పథకాలను అందజేస్తుందని ఎమ్మెల్యే బండారు మాధవనాయుడు అన్నారు. మండలంలోని పసలదీవిలో శనివారం నిర్వహించిన జన్మభూమి- మా ఊరు సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ప్రగతి సాధించాలన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎల్‌బీచర్ల, సారవ, పీఎంలంక (తూర్పుతాళ్లు), న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ కె.కన్నమనాయుడు సూచించారు. మండలంలోని ఎల్‌బీచర్లలో సర్పంచి సంగాని రాధ అధ్యక్షతన నిర్వహించిన జన్మభూమి- మా ఊరు సభలో ఆయన పాల్గొని పలు ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. విద్యార్థులకు ముగ్గులు పోటీలు నిర్వహించారు. గురుకుల పాఠశాల విద్యార్థులు వివిధ చేతి తయారీ వస్తువులను ప్రదర్శించారు. ఎల్‌బీచర్ల పశువైద్యశాల ఆధ్వర్యంలో వీఎల్‌వో కె.నారాయణరావు, నారా కృష్ణసాయి బాబా వైద్య శిబిరం నిర్వహించారు. ఆనందలహరి కార్యక్రమాన్ని సమీపంలోని ఎల్‌బీచర్ల ప్రాథమిక పాఠశాలలో ప్రారంభించారు. ప్రధానోపాధ్యాయుడు కె.గోపి విద్యార్థులకు ట్యాబ్‌లు ఉపయోగించి బోధన చేశారు. కార్యక్రమంలో జన్మభూమి ప్రత్యేకాధికారి టి.సుబ్బిరెడ్డి, నాయకులు కటకంశెట్టి పెద్దిరాజు, ఎం.హేమలత, కటకంశెట్టి సత్యనారాయణమూర్తి, నారాయణమూర్తి, వీరాస్వామి, సుబ్బారావు, నర్సింహారావు, పార్థసారథి, స్టాలిన్, ఆశిష్‌కుమార్, వీఆర్వో కటకంశెట్టి త్రినాథ్, కార్యదర్శి సుంకర రెడ్డినాయుడు, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ రామకృష్ణమూర్తి, ప్రధానోపాధ్యాయిని ఉమాకుమారి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. సారవ, పెదమైనవాని లంకలలో సర్పంచులు కైల మాణిక్యం, తిరుమాని నాగలక్ష్మి ఆధ్వర్యంలో జన్మభూమి సభలు నిర్వహించారు. అనంతరం గర్భిణులకు నిర్వహించిన సామూహిక సీమంతం కార్యక్రమంలో పాల్గొన్నారు.

కాళీపట్నంలో జన్మభూమి

కాళీపట్నంపడమర (మొగల్తూరు), న్యూస్‌టుడే: మండలంలోని కాళీపట్నంతూర్పు, కాళీపట్నం పడమరలలో సర్పంచులు మారుబోయిన సుజాత, కవురు ముత్యాలరావుల అధ్యక్షతన శనివారం జన్మభూమి- మా ఊరు గ్రామ సభలు నిర్వహించారు. ఈసందర్భంగా లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలను అందజేశారు. మహిళలకు సామూహిక సీమంతాలు చేశారు. కాళీపట్నం పడమరలో మహిళలకు కవురు ఆదినారాయణ చీరలు అందజేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు గుబ్బల నాగరాజు, ఎంపీటీసీ సభ్యులు మాదాసు శాంతకుమారి, జక్కంశెట్టి కళ్యాణి, మండల ప్రత్యేకాధికారి సంకు మురళీకృష్ణ, ఎంపీడీఓ జి.రాజేంద్రప్రసాదు, తహశీల్దారు ఎస్.హరినాథ్, ఎంఈఓ ప్రభాకరరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్ర హైకోర్టు కోడిపందేలు నిర్వహించరాదని ఇచ్చిన తీర్పు నేపథ్యంలో కోడిపందేలు నిర్వహిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని నరసాపురం సీఐ ఎం.సుబ్బారావు హెచ్చరించారు. స్థానిక సీఐ కార్యాలయంలో శనివారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ పండుగ రోజుల్లో కోడిపందేలు, జూదం వంటి వాటి జోలికి పోకుండా కబడ్డీ తదితర సంప్రదాయ క్రీడలను ప్రోత్సహించాలన్నారు. ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకు సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ ఎస్సై కె.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజలతో మాట్లాడుతున్న సీఐ సుబ్బారావు



ఖాళీ స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

ఖాళీ స్థలాల పరిశీలన

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: సంక్రాంతి సందర్భంగా కోడి పందేలు నిర్వహించకూడదన్న ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. మండలంలోని పలు గ్రామాల్లో శనివారం తహశీల్దారు సూర్యనారాయణ రెడ్డి, రూరల్ ఎస్సై సతీష్ కుమార్‌లు సిబ్బందితో పరిశీలన చేపట్టారు. పలు గ్రామాల్లోని ఖాళీ స్థలాలను గుర్తించి వాటి యజమానులను పిలిపించి కోడిపందేల బరులకు ఖాళీ స్థలాలను ఇవ్వవద్దని, అలా ఇస్తే కేసులు తప్పవని హెచ్చరించారు. గ్రామాల వారీగా ఖాళీస్థలాల వివరాలతోపాటు వాటి యజమానుల సమాచారాన్ని సేకరించాలని వీఆర్వోలను ఆదేశించినట్లు తహశీల్దారు సూర్యనారాయణరెడ్డి తెలిపారు.



తారు రహదారిపై వెళుతున్న దమ్ము చక్రాల ట్రాక్టరు

రహదారులను దున్నేస్తున్నా...

మల్లవరంపెదలంక (నరసాపురం గ్రామీణ), న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మిస్తున్న తారు, సిమెంటు రహదారులు దమ్ము చక్రాల పాలవుతున్నాయి. గ్రామాల్లోని ప్రధాన రహదారులతో పాటు అంతర్గత సిమెంటు, తారు రహదారులపై దమ్ము చక్రాల ట్రాక్టర్లు యథేచ్ఛగా తిరుగుతున్నా ప్రజాప్రతినిధులు, గ్రామ కార్యదర్శులు, వీఆర్వోలు పట్టించుకోవడం లేదు. మండలంలోని మల్లవరం పెదలంకలో సిమెంటు, తారు రహదారులపై పొలం దున్నేందుకు వెళుతున్న ట్రాక్టరు ఇది.

9 నుంచి కబడ్డీ పోటీలు

పాలమూరు (పాలకొల్లుగ్రామీణ), న్యూస్‌టుడే: స్థానిక పాలమూరు యూత్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు ఏర్పాటు చేస్తున్నామని నిర్వాహకుడు పంచదార నారాయణ స్వామినాయుడు శనివారం తెలిపారు. గ్రామంలో జనవరి 9, 10, 11, 12 తేదీల్లో నిర్వహించే పోటీల్లో విజేతలకు రూ.10 వేలు, రూ.5వేలు, రూ.3,500, రూ.1000 చొప్పున నగదు బహుమతులు అందజేస్తామన్నారు.

విద్యార్థులకు పుస్తకాల అందజేత

మొగల్తూరు, న్యూస్‌టుడే: మండలంలోని ముత్యాలపల్లి, కాళీపట్నం జడ్పీ ఉన్నత పాఠశాలల్లో పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు శనివారం జడ్పీటీసీ సభ్యుడు గుబ్బల నాగరాజు పుస్తకాలు అందజేశారు. జిల్లా పరిషత్ ఆధ్వర్యంలో రూపొందించిన పబ్లిక్ పరీక్షలకు ఉపయోగపడే పఠన సామగ్రిని సద్వినియోగం చేసుకుని మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పాలా రాంబాబు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిడదవోలు

శ్రమదానంతో తూడు తొలగింపు

ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: మండలంలోని ఉండ్రాజవరం, చిలకపాడు పరిధిలోని పంట కాలువల్లో తూడును రైతుల ఆధ్వర్యంలో శ్రమదానం చేసి శనివారం తొలగించారు. తూడు, గుర్రపుడెక్క, నాచు, చెత్త, ఇతర వ్యర్థాల కారణంగా సాగునీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడుతోందని రైతుసంఘ నాయకుడు బూరుగుపల్లి వెంకటేశులు తెలిపారు. ఈ మేరకు పంట కాలువలు శుభ్రం చేసుకుంటున్నామని వివరించారు.

విరాళాల అందజేత

నిడదవోలు, న్యూస్‌టుడే: పట్టణంలోని తుమ్మలపల్లి రామాంజనేయులు, వెంకట సీతారామలక్ష్మమ్మ మున్సిపల్ రోటరీ కైలాసభూమి అభివృద్ధి పనులకు పలువురు దాతలు స్పందించి శనివారం విరాళాలు అందించారు. నీరుకొండ సుబ్రహ్మణ్యం రూ.10 వేలు, బూరుగుపల్లి సత్యనారాయణ రూ.10,116, ప్రత్తిపాటి త్రిమూర్తులు రూ.10 వేల విరాళాలను భూపతి ఆదినారాయణకు అందించారు. కార్యక్రమంలో ముళ్లపూడి వెంకట్రావు, గోపిరెడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

రంగవల్లులకు.. ఆహ్వానము

ముగ్గులు... మహిళల సృజనకు వేదికలు. ధనుర్మాసం వచ్చిందంటే చాలు ఇంటి ముంగిట వేసే రంగవల్లుల్లో ప్రావీణ్యాన్ని చూపించాలని ప్రతీ ఒక్కరు ఆరాటపడుతుంటారు. అలా మీరు వేసిన ముగ్గును ముద్రణలో చూడాలని అనుకుంటున్నారా..! ఆ అవకాశం మీకు 'ఈనాడు' కల్పిస్తోంది. చేయాల్సిందల్లా.. ఇంటి ఆవరణలో మీరు వేసిన ముగ్గుతోపాటు ఫొటో దిగి.. మీ పేరు, ఊరు, మండలం జతపరిచి వాట్సాప్‌లో కింది ఇచ్చిన నంబరుకు పంపించడమే. ఫొటో ప్రచురణ తుది నిర్ణయం నిర్వాహకులదే.

వాట్సాప్ నంబరు

96186 78906



పి.జి.ఎస్. పూజిత, చివటం





సి.హెచ్.నాగేశ్వరి కాకరపర్రు, పెరవలి మండలం





ఎన్. రూప జానకి, నిడదవోలు

చక్కని ఆరోగ్యం..చదువుకు సోపానం

పెరవలి గ్రామీణ, న్యూస్‌టుడే: పరీక్షల సమయం దగ్గర పడుతుండటంతో పదోతరగతి విద్యార్థులు పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు. వీరిలో రోజులు గడుస్తున్న కొద్దీ ఏదో తెలియని ఆందోళన. ఎంత చదివినా బుర్రకెక్కకపోవడం, విశ్రాంతి లేకుండా రాత్రిళ్లు చదవడం, ఫలితంగా తీవ్రమైన ఒత్తిడితో పరీక్షల సమయానికి అనారోగ్యం పాలుకావడం విద్యార్థులను తరచూ వేధించే సమస్య. ఇలాంటి సమస్యలను ఏ విధంగా దూరం చేసుకోవాలో... ఆరోగ్యంగా ఉంటూ చదువుపై ఎలా దృష్టి పెట్టాలో వైద్యులు వివరిస్తున్నారు. విద్యార్థులు ఆరోగ్యాన్ని ఏమాత్రం నిర్లక్ష్యం చేయొద్దని, ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తే పరీక్షల్లో మంచి ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని చెబుతున్నారు.

నియోజకవర్గంలో పదో తరగతి విద్యార్థుల వివరాలు ఇలా..

మండలం	పాఠశాలలు	విద్యార్థులు
పెరవలి	8	869
ఉండ్రాజవరం	7	720
నిడదవోలు	7	750
నిడదవోలు రూరల్	7	820

పరీక్షల సమయంలో నిద్ర తప్పనిసరి

పరీక్షల సమయంలో విద్యార్థులు నిద్రాహారాలు మాని చదువుతారు. కనీసం 6 గంటల నిద్ర తప్పనిసరిగా ఉండాలి. ప్రశాంతంగా ఉండే ఉదయం పూట చదివింది ఎక్కువగా జ్ఞాపకం ఉంటుంది. కాఫీ, టీ పూర్తిగా మానేయాలి. రాత్రిళ్లు పడుకునే ముందు గోరువెచ్చని పాలు తాగితే మంచిది. ప్రతి విద్యార్థి రోజుకు మూడు లీటర్ల నీటిని తప్పనిసరిగా తాగాలి. ఆహారంలో పిండి పదార్థాలు, మాంసకృత్తులు, విటమిన్లు, ఖనిజ పదార్థాలు ఉండేటట్లు చూసుకోవాలి. పడుకుని కాకుండా కూర్చుని చదివితే మంచిది.



-కె.లావణ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు, కానూరు

ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలి

విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలి. కఠినంగా ఉన్న అంశాలపై దృష్టిసారించాలి. పరీక్షలంటే చాలామందికి భయం విడనాడాలి. ముఖ్యంగా తల్లిదండ్రులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తే మంచిది. చదువుకునే సమయంలో వారికి అనువైన వాతావరణం కల్పించి సమయానికి భోజనం పెట్టడం, నిద్రపోయేలా చేయాలి. ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా సబ్జెక్టుల వారీగా పునశ్చరణ చేసుకుంటే పరీక్షల్లో సులువుగా మంచి గ్రేడ్లు సాధించవచ్చు.



-వి.హైమావతి, మండల విద్యాశాఖాధికారి, పెరవలి.



కానూరులో చదువుతున్న పదో తరగతి విద్యార్థులు

మౌలిక వసతుల కల్పనకే జన్మభూమి


ముక్కామల, ఉమ్మిడివారిపాలెం, ముత్యాలవారిపాలెం, నల్లాకులవారిపాలెం (పెరవలి), న్యూస్‌టుడే: మౌలిక వసతులు కల్పించడం కోసమే జన్మభూమి మాఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నారని మండల ఉపాధ్యక్షుడు శిరిగినీడి శేషగిరిరావు పేర్కొన్నారు. మండలంలోని నల్లాకులవారిపాలెం, ముక్కామల గ్రామాల్లో శనివారం నిర్వహించిన జన్మభూమి మాఊరు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమానికి సర్పంచి అరిగెల అరుణ కుమారి అధ్యత వహించారు. ప్రత్యేకాధికారి లక్ష్మీవరప్రసాదు మాట్లాడుతూ చంద్రన్నబీమా, పరిసరాల పరిశుభ్రత, మౌలిక వసతుల గురించి వివరించారు. పలువురు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్టీవీ రాజేశ్వరరావు, తహశీల్దార్ వజ్రపు జితేంద్ర, ఏపీఎం ఆలపాటి రామకృష్ణ, ఎంపీటీసీ సభ్యులు అక్కిన గంగాధరరావు, ఆర్. ఏసు, తెదేపా నాయకులు సలాది కృష్ణమూర్తి, బొడ్డు రామాంజనేయులు, కంకటాల శ్రీనివాసప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

పెండ్యాల, పురుషోత్తపల్లి, కోరుపల్లి: మండలంలోని పెండ్యాల, పురుషోత్తపల్లి, కోరుపల్లి గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. పురుషోత్తపల్లిలో ఏర్పాటు చేసిన బోధనోపకరణాలను తహశీల్దారు ఎం.శ్రీనివాసరావు పరిశీలించారు. నూతనంగా మంజూరైన రేషన్‌కార్డులను అందించారు. ఎంపీడీవో ఎ.ఆంజనేయులు ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ లక్ష్మీకాంతం, సర్పంచులు యాలంగి విశ్వేశ్వరరావు, ముళ్లపూడి పెదసుబ్బారావు, కాసాని పాపారావు, ఎంపీటీసీ సభ్యులు సరిపల్లి వెంకట్రావు, రామలింగేశ్వరరావు, అధికారులు పాల్గొన్నారు.

సత్యవాడ, చిలకపాడు (ఉండ్రాజవరం), న్యూస్‌టుడే: అర్హులందరికీ ప్రభుత్వ ఫలాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని జడ్పీటీసీ సభ్యుడు కోమట్లపల్లి వెంకటసుబ్బారావు తెలిపారు. మండలంలోని సత్యవాడ, చిలకపాడు గ్రామాల్లో జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. నూతనంగా మంజూరైన రేషన్‌కార్డులు, చంద్రన్న బీమా, ఉపకారవేతనం చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. సమస్యల పరిష్కారం కోరుతూ పలువురు వినతులు సమర్పించారు. ఎంపీపీ తొర్లపాటి సర్వేశ్వరరావు, ప్రత్యేకాధికారి ఎం.రామారావు, సర్పంచులు పెన్మెత్స శ్రీదేవి, గొల్లపల్లి నాగలక్ష్మి, మండల జన్మభూమి కమిటీ అధ్యక్షుడు సింహాద్రి రామకృష్ణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య

తాడిమళ్ల (నిడదవోలు), న్యూస్‌టుడే: దొంగతనం ఆపాదించడంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఓ వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఇది. దీనికి సంబంధించి సమిశ్రగూడెం పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నిడదవోలు మండలం తాడిమళ్లకు చెందిన కత్వా చంద్రయ్య (30) అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన రైతు నిజంపూడి వెంకటేశ్వరరావు వద్ద పాలేరుగా పని చేస్తున్నాడు. వెంకటేశ్వరరావుకు చెందిన కొబ్బరితోటను మరొకరు కౌలుకు తీసుకున్నారు. పొలంలోని కాయలను ఏరి ఒకచోట గుట్టగా పోస్తుండగా గత కొద్ది రోజులుగా కాయలు తరుగుతున్నట్లు అతనికి అనుమానం వచ్చింది. చంద్రయ్యతో పాటు మరో ఇద్దరిపై కౌలుకు తీసుకున్న రైతు అనుమానం వ్యక్తం చేశారు. చంద్రయ్య తన ఇంటి వద్ద గురువారం మధ్యాహ్నం పడుకోగా, కొందరు వచ్చి పెద్దల వద్దకు తీసుకెళ్లారు. యధావిధిగా చంద్రయ్య శుక్రవారం పొలం పనికి వెళ్లిపోయాడు. అదేరోజు సాయంత్రం పోలీసు స్టేషన్‌కు రావాలని కానిస్టేబుల్ చెప్పడంతో చంద్రయ్యతో పాటు, పెద్దలు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లారు. తగాదాను గ్రామంలో తీర్చుకుంటామని పెద్దలు చెప్పడంతో పోలీసులు దానికి అంగీకరించారు. ఈ నేపథ్యంలో తమ కోళ్లు కూడా ఇటీవల పోయాయని, వాటిని కూడా వీరే దొంగిలించారంటూ మరికొందరు ముగ్గురిపై దొంగతనం అపాదించారు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన చంద్రయ్య.. వెంకటేశ్వరరావు పొలంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అయితే అతని జేబులో లేఖ ఉండటంతో అది చర్చనీయాంశమైంది. చంద్రయ్య ఉరేసుకుని ఆత్మహత్య చేసుకోలేదని, అతనిని హత్య చేసి ఉరేసుకున్నట్లుగా సృష్టించారని, దానిపై విచారణ చేయాలని కుటుంబసభ్యులు కోరుతున్నారు. ఎస్సై డి.రవికుమార్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



చంద్రయ్య (దాచినచిత్రం)

సీపీఎస్‌ను రద్దు చేయాలి

బస్టాండ్‌కూడలి (నిడదవోలు), న్యూస్‌టుడే: కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం(సీపీఎస్)ను రద్దు చేయాలని కోరుతూ ఈనెల 9న తాలూకా కేంద్రాల వద్ద నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సంఘ జేఏసీ నిడదవోలు తాలూకా కన్వీనర్ ఎ.సత్యనారాయణ కోరారు. సీపీఎస్ రద్దు కోరుతూ 9న నిర్వహించే ధర్నాను విజయవంతం చేయడానికి నిడదవోలు ఉపఖజానా కార్యాలయం వద్ద శనివారం సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కరపత్రాన్ని ఆవిష్కరించారు. సమావేశంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి వీడీ గంగాధరరావు, యూటీఎఫ్ నాయకులు ఆర్‌బీవీవీ తాతారావు, ఎంవీసీహెచ్ కరుణకుమార్, పీఆర్‌టీయూ నాయకులు సీహెచ్‌ఎస్‌ఆర్ శ్రీనివాస్, ఎన్జీవో కార్యదర్శి డి.సాయిబాబా, కోశాధికారి పీవీ మాణిక్యాలరావు, డి.సువర్ణరాజు, జె.శ్రీనివాసరావు, టి.నీరజలు పాల్గొన్నారు.



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న జేఏసీ నాయకులు

క్రీడలపై యువత మొగ్గు చూపాలి

రామ్‌నగర్ (నిడదవోలు), న్యూస్‌టుడే: యువత చెడు మార్గాలను విడనాడి క్రీడల వైపు మొగ్గు చూపాలని వ్యాపారవేత్త సత్తి వేణుమాధవరెడ్డి అన్నారు. రోటరీ సెంట్రల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రోటరీ యువజన మాసోత్సవాలను స్థానిక బాలికల జూనియర్ కళాశాలలో శనివారం ఆయన ప్రారంభించారు. క్లబ్ అధ్యక్షుడు కేవీవీ రామారావు మాట్లాడుతూ యువజన మాసోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి వీడీ గంగాధరరావు, కోశాధికారి చింతల కిషోర్, అసిస్టెంట్ గవర్నర్ ముళ్లపూడి వెంకట్రావు, జిల్లా కార్యదర్శి గాలి రాఘవయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు సీహెచ్ సతీష్‌కుమార్, కె.స్వామి, కృష్ణకుమారి, జి.శాంతి, సురేష్‌లు పాల్గొన్నారు.

సమిశ్రగూడెం (నిడదవోలు), న్యూస్‌టుడే: క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యాన్ని ఇస్తాయని సమిశ్రగూడెం ఎంపీటీసీ సభ్యురాలు భావన లోయి అన్నారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా మండలస్థాయి క్రీడా పోటీలను నిడదవోలు మండలం సమిశ్రగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించారు. పోటీలను లోయి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి విజేతలను ప్రకటించారు. ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పోటీలను ప్రారంభిస్తున్న వేణుమాధవరెడ్డి

నిడదవోలు

శ్రీగణపతి	2 కంట్రీస్
రాధాకృష్ణ	ఎంసీఏ

తణుకు

వెంకటేశ్వర	హలో
శ్రీచిత్ర	జుమాంజీ
నరేంద్ర	అమెజాన్ ఎడ్వెంచర్
మినీ నరేంద్ర	మోహినిపిశాచి-2
ప్రత్యూష	ఎంసీఏ
ప్రత్యూష మినీ	రాజాది గ్రేట్
ప్రత్యూష డిజిటల్	శ్రీ చిలుకూరి బాలాజీస్వామి
లక్ష్మి	ఒక్కక్షణం
లక్ష్మి మినీ	టూ కంట్రీ

నిడదవోలు

దస్తావేజు నకళ్లు పొందవచ్చు

ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: దస్తావేజులు పోగొట్టుకుంటే రిజిస్ట్రార్ కార్యాలయంలో వాటి నకళ్లు పొందవచ్చని న్యాయవాది కామన మునిస్వామి తెలిపారు. ఉండ్రాజవరంలో న్యాయసేవా కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఉండ్రాజవరానికి చెందిన కె.మోహన్‌తో పాటు పలు ప్రాంతాల నుంచి వచ్చిన బాధితులకు ఆయన ఉచితంగా న్యాయ సలహాలిచ్చారు. వలంటీర్లు మెండే శ్రీను, కె.రాజాబాబు పాల్గొన్నారు.

నేడు రూ.25 లక్షల ఉపకార వేతనాల పంపిణీ

చివటం (ఉండ్రాజవరం), న్యూస్‌టుడే: నార్త్‌సౌత్ ఫౌండేషన్(తణుకు), చౌదరి స్పిన్నర్స్ ఆధ్వర్యంలో చివటంలోని చౌదరి స్పిన్నర్స్ వద్ద పేద విద్యార్థులకు రూ.25 లక్షల ఉపకార వేతనాలను ఆదివారం పంపిణీ చేయనున్నట్టు మేనేజింగ్ డైరెక్టర్ చిట్టూరి ప్రసాదచౌదరి తెలిపారు. ఇంజినీరింగ్ విద్యార్థులకు రూ.20 వేలు, మెడిసిన్ చదివే విద్యార్థులకు రూ.25 వేలు, పాలిటెక్నిక్ చదివే విద్యార్థులకు రూ.10 వేల చొప్పున మొత్తం 151 మంది విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేస్తామని వివరించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యేలు బూరుగుపల్లి శేషారావు, ఆరిమిల్లి రాధాకృష్ణతో పాటు పలువురు ప్రముఖులు హాజరవుతారన్నారు.

సంక్షిప్త సమాచారం

నిడదవోలు, న్యూస్‌టుడే

గణపతికూడలి: నిడదవోలు వాకర్స్‌క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారాన్ని ఆదివారం సాయంత్రం రంగా సుబ్బారావు, సత్యవతి కాపు కల్యాణ మండపంలో నిర్వహించనున్నట్లు గునుపూడి సర్వేశ్వరరావు తెలిపారు. 2018 క్లబ్ నూతన అధ్యక్షుడిగా సింగంశెట్టి సత్యసాయిరామ్, ఉపాధ్యక్షుడిగా కేదారిశెట్టి రవికుమార్, కార్యదర్శిగా సానెపు సూర్యనారాయణ, సహాయకార్యదర్శిగా ఆకుల సత్తిబాబు, కోశాధికారిగా పచ్చిపులుసు వెంకట సుబ్రహ్మణ్యం, సహాయ కోశాధికారిగా శీమకుర్తి కృష్ణమూర్తి, జాలీవాకర్‌గా బెల్లంకొండ శ్రీనివాస్‌లను ఎన్నుకున్నారు.

గాంధీనగర్: లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక కొత్తపల్లి శ్రీరాములు కనకమ్మ లయన్స్ ఆడిటోరియంలో 52 మంది చిన్నారులకు శనివారం పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు మట్టపర్తి రాజేంద్రప్రసాద్, కార్యదర్శి యు.ముజీబ్(మున్నా), కోశాధికారి గారపాటి ప్రసాద్ పాల్గొన్నారు.

పెండ్యాల: గ్రామంలో ఇద్దరి వ్యక్తుల మధ్య నగదు విషయంలో ఏర్పడిన తగదా కారణంగా కత్తితో తలపై కొట్టడంతో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. దీనిపై కేసు నమోదు కాలేదు.

రామ్‌నగర్: జన్మభూమి కార్యక్రమంలో భాగంగా పల్లెసిరులు అనే అంశంపై అవగాహన సదస్సును స్థానిక బాలికల జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానాచార్యులు పి.సరళ, అధ్యాపకులు కె.సూర్యనారాయణ, పీఎల్ఎన్‌వీ ప్రసాద్, ఎం.నాగమణి, ఎ.కోటేశ్వరరావు, ఎన్.సుజాత, వి.ధర్మారెడ్డి, ఎ.సత్యలతలు పాల్గొన్నారు.

నిడదవోలు: పట్టణంలోని 10, 28వ వార్డుల్లో ఆదివారం జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ జి.కృష్ణమోహన్ తెలిపారు.

చర్చిపేట: సత్యసాయి నిత్యాన్న ప్రసాద సేవా పథకంలో భాగంగా శనివారం నిడదవోలుకు చెందిన మాదు కృష్ణ-ఉమామహేశ్వరిల కుమారుడు బెనర్జీ సంతోష్‌కుమార్ పుట్టినరోజు సందర్భంగా రోగులు, వారి సహాయకులకు అన్న ప్రసాదం అందించారు.

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు

నిడదవోలు, న్యూస్‌టుడే: చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని నిడదవోలు సీఐ ఎం.బాలకృష్ణ అన్నారు. పట్టణంలో 13, 15, 21వ వార్డుల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా శనివారం గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ బాలకృష్ణ మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా ఎక్కడైనా కోడిపందేలు నిర్వహిస్తే పోలీసులకు తక్షణమే సమాచారం అందించాలన్నారు. మున్సిపల్ ఛైర్మన్ బొబ్బా కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి జన్మభూమి ఎంతో దోహదం చేస్తుందన్నారు. ఈ సందర్భంగా నూతనంగా మంజూరైన రేషన్‌కార్డులతోపాటు చంద్రన్న సంక్రాంతి కానుకలను అందించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి మోహనరావు, పట్టణ తెదేపా అధ్యక్షుడు గూడపాటి వెంకట్రావు, మున్సిపల్ కమిషనర్ జి.కృష్ణమోహన్, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ పేరూరి సాయిబాబా, కౌన్సిలర్లు తీపర్తి ప్రసన్న, ఉసురుమర్తి సరస్వతి, బాలరాజు, పట్టన తెదేపా కార్యదర్శి తిరుపతి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రామ్‌నగర్ (నిడదవోలు), న్యూస్‌టుడే: సంక్రాంతిని పురస్కరించుకుని కోడిపందేలు నివారించేందుకు ముందస్తు చర్యగా నిడదవోలు సర్కిల్ పరిధిలో 56 కేసులు నమోదు చేసి 62 మందిని బైండోవర్ చేసినట్లు నిడదవోలు సీఐ ఎం.బాలకృష్ణ తెలిపారు. తన కార్యాలయంలో శనివారం విలేకరులతో మాట్లాడారు. పాత కేసుల్లో ఉన్న వారందరినీ బైండోవర్ చేశామన్నారు. గతంలో కోడిపందేలు నిర్వహించిన ప్రాంతాలతో పాటు, ఎక్కడైతే ఖాళీస్థలాలు ఉన్నాయో వాటిని గుర్తించి స్థల యజమానులు ఎవరనే విషయాన్ని సేకరిస్తున్నామన్నారు. జన్మభూమి గ్రామసభల్లో కూడా కోడిపందాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. వ్యవసాయ తోటలు, బహిరంగ ప్రదేశాల్లో ఎక్కడ పందేలు జరిగినా కఠిన చర్యలు తప్పవన్నారు. యువత పక్కదారి పట్టకుండా ఉండేందుకు వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా చాగల్లులో శనివారం కబడ్డీ పోటీలు నిర్వహించామన్నారు. ఎక్కడైనా కోడిపందాలు నిర్వహిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 144వ సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. పోలీస్‌యాక్టు 30 కూడా అమల్లో ఉందన్నారు.



నిడదవోలు 13వ వార్డులో జరిగిన సభలో మాట్లాడుతున్న సీఐ బాలకృష్ణ

శింగవరం (నిడదవోలు), న్యూస్‌టుడే: సంక్రాంతి పండుగ ముసుగులో ఎక్కడైనా కోడిపందేలు, గుండాట, జూదం వంటివి నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నిడదవోలు ఎస్సై జి.సతీష్ హెచ్చరించారు. నిడదవోలు మండలం సింగవరంలో కోడిపందేల నివారణపై సమావేశాన్ని శనివారం రాత్రి నిర్వహించారు. సతీష్ మాట్లాడుతూ హైకోర్టు ఉత్తర్వుల మేరకు ఎక్కడా కోడిపందాలు వేయరాదన్నారు. సెక్షన్ 30 అమల్లో ఉందన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, ముగ్గుల పోటీలు నిర్వహించాలన్నారు.

పెరవలి గ్రామీణ, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగ ముసుగులో గ్రామాల్లో కోడిపందేలు, జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై పేరూరి నాగరాజు హెచ్చరించారు. ఖండవల్లిలో శనివారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ముందస్తు జాగ్రత్తచర్యగా 40 మందిపై బైండోవర్ కేసులు పెట్టామన్నారు. ప్రతి గ్రామంలో ప్రచారం నిర్వహించి ప్రజలను చైతన్య పరుస్తామన్నారు. గ్రామాల్లో పేకాట, కోడిపందేలు, మద్యం గొలుసు దుకాణాలు నిర్వహిస్తే వెంటనే తమకు సమాచారమివ్వాలని కోరారు. కార్యక్రమంలో తహశీల్దారు జితేంద్ర, ఎంపీడీవో రాజేశ్వరరావు పాల్గొన్నారు.

ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: నిబంధనలకు విరుద్ధంగా కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సైగంగాధరరావు హెచ్చరించారు. మండలంలోని ఉండ్రాజవరంతో పాటు పరిసర గ్రామాల్లో కోడిపందాల బరుల వద్ద నిర్వాహకులకు ఆయన నోటీసులు జారీ చేశారు. పందేలా నిర్వహణకు స్థలాలు ఇచ్చిన వారిపై కూడా హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

పేకాట శిబిరం పై దాడి

కాల్దరి (ఉండ్రాజవరం), న్యూస్‌టుడే: మండలంలోని కాల్దరిలో పేకాట స్థావరంపై దాడి చేసి 10 మందిని అరెస్టు చేసినట్టు ఎస్సై కె.గంగాధరరావు శనివారం తెలిపారు. వారి వద్ద నుంచి రూ.17 వేలు నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు.

పింఛనర్ల సంఘ సమావేశం

రాయిపేట (నిడదవోలు), న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘ సమావేశాన్ని సంఘ అధ్యక్షుడు నక్కా నారాయణమూర్తి అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణమూర్తి మాట్లాడుతూ డిసెంబరు-17 నుంచి మూడు సమాన వాయిదాల్లో రూ.3 లక్షలు దాటిన సీనియర్ సిటిజన్లందరికీ ఆదాయపు పన్ను మినహాయింపు ఉంటుందన్నారు. అంతకు ముందు రాజమహేంద్రవరం గౌతమి నేత్రాలయం వారు ఉచితంగా నేత్ర పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో కార్యదర్శి కుందుల ప్రభాకరం, కోశాధికారి ఎలిపిన శేషగిరిరావు, నాయకులు బొజ్జా పాపారావు, కె.కొండయ్య, తోట లక్ష్మీనారాయణ, అంబటి భాస్కరరావు, ననుబోయిన కనకదుర్గారావు, సత్యనారాయణ, బి.చిన్నవెంకట్రావు, ఎండీ ఖాజామొహిద్దీన్, ఆర్.కామేశ్వరి, వి.భానుమూర్తి, నరసింహమూర్తి, భావన నాగేశ్వరావులు పాల్గొన్నారు.

వృద్ధులపై అకృత్యాలను అరికట్టాలి

నిడదవోలు, న్యూస్‌టుడే: వృద్ధులపై జరుగుతున్న ఆకృత్యాలను అరికట్టాలని సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు వెంపరాల నారాయణమూర్తి అన్నారు. సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘ సమావేశాన్ని జిల్లా అధ్యక్షుడు ఏఎన్ఎస్ సత్యనారాయణ అధ్యక్షతన బీసీ సామాజిక భవనంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా రాష్ట్ర కార్యవర్గంలో బాధ్యతలు స్వీకరించిన వారిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వీకే వీరారావు, గొన్నాబత్తుల రామారావు, కేవీ ఆచార్యులు, ఎం.చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

పాలకొల్లు

పందిరైన పచ్చదనం



పెదపోస్టాఫీస్‌ప్రాంతం (పాలకొల్లు పట్టణం), న్యూస్‌టుడే: మొక్కల పెంపకం భారంగా భావించడంతో ఇళ్లల్లో మచ్చుకైనా పచ్చదనం కనిపించడం లేదు. పదేళ్ల నుంచి ఇంటిముందు పందిరిలా ఉన్న తీగ మొక్కలను కంటికి రెప్పలా కాపాడుకోవడం విశేషమే కదా..! పాలకొల్లుకు చెందిన నామం అప్పారావు ఇంటిని చూస్తే పచ్చదనం ఆ ఇంటికి పందిరైనట్లు కన్పిస్తుంది. పదేళ్ల క్రితం శృంగవృక్షంలోని తన మిత్రుడి వద్ద తెచ్చిన తీగజాతి మొక్క తమకు ఆహ్లాదం పంచుతుందని అప్పారావు చెబుతున్నారు. అలసటగా ఉన్నప్పుడు ఈ పందిరి కింద కూర్చుంటే ఎంతో హాయిగా ఉంటుందని అంటున్నారు.

చిన్నారి కోయిల.. పద్యాలు గలగల!



శ్రీజ, గాయత్రి

యలమంచిలి, న్యూస్‌టుడే: యలమంచిలి ఉన్నత పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న ఆర్యపేటకు చెందిన గొల్ల శ్రీజ, 8వ తరగతి చదువుతున్న యలమంచిలికి చెందిన కమిడి గాయత్రిదేవి తెలుగు పద్యాలు చెప్పడంలో దిట్టలు. ప్రస్తుతం చదువుతున్న తరగతి పుస్తకాల్లోని పద్యాలతోపాటు ఒకటో తరగతి నుంచి నేర్చుకున్న పద్యాలన్నిటినీ ఏకధాటిగా చెబుతూ ఆకట్టుకుంటున్నారు. తమకంటే పెద్ద తరగతుల వారికి దీటుగా రాణిస్తున్నారు. పాఠశాలలో ఏ కార్యక్రమం జరిగినా వీరి పద్యాల మోత మోగాల్సిందేనంటున్నారు ప్రధానోపాధ్యాయుడు చింతా చిట్టిబాబు. శ్రీజ విషయమైతే పిట్టకొంచెం కూతఘనమని తెలుగు ఉపాధ్యాయులు చెబుతున్నారు.

విభిన్న రంగాల్లో 'శౌర్య'ం



పాలకొల్లు, న్యూస్‌టుడే: పదకొండు ఏళ్ల ఆ చిన్నారి విభిన్న రంగాల్లో రాణిస్తూ పలువురి ప్రశంసలను అందుకుంటోంది. పాలకొల్లు పట్టణానికి చెందిన ఆమె ఆరో తరగతి చదువుతోంది. చిన్నతనం నుంచి చలాకీగా మెలిగే శ్రీశౌర్య చదువులోనే కాకుండా నృత్యం, కరాటేల్లో తన ప్రతిభ కనబరుస్తోంది. భరతనాట్యంలో ప్రావీణ్యం సంపాదించుకుని అనేక ప్రదర్శనలు ఇచ్చింది. పాఠశాల వార్షికోత్సవంతోపాటు పాలకొల్లు పట్టణ, జిల్లా నలుమూలల జరిగే ప్రదర్శనలు, పోటీల్లో పాల్గొని బహుమతులను అందుకుంది. మన రాష్ట్ర ప్రభుత్వంతోపాటు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక వేడుకల్లో శ్రీశౌర్య అద్భుత నృత్య ప్రదర్శన చేసి ప్రముఖులను సైతం ఆకట్టుకుంది. కరాటేలో ప్రత్యేక శిక్షణ తీసుకున్న ఈమె వివిధ విభాగాల్లో నైపుణ్యం సాధించింది. పట్టణ, జిల్లా, రాష్ట్రస్థాయిల్లో జరిగిన అనేక కరాటే పోటీల్లో విజేతగా నిలిచింది. ప్రస్తుతం బ్లాక్‌బెల్ట్ సాధించింది. చదువులోనూ మొదటి నుంచి ప్రథమ స్థానమే. పాఠ్యాంశాలే కాకుండా ఇతర విజ్ఞానపరమైన అంశాల్లో ఆమె ప్రతిభ కనబరుస్తోంది. తల్లిదండ్రులు యాతం రమేష్, లక్ష్మీకాంతంల ప్రోత్సాహంతోనే మూడు రంగాల్లో రాణిస్తున్నట్లుగా చిన్నారి శ్రీశౌర్య 'న్యూస్‌టుడే'కు తెలిపింది.

ఆదివారం ప్రత్యేకం

బోసి బొప్పాయి..!




యలమంచిలి, న్యూస్‌టుడే: ఆకులు పూర్తిగా రాలిపోయినా నిలువునా కాయలు కాసిన ఈ బొప్పాయిచెట్టు యలమంచిలి వడ్డిలంకఛానల్ గట్టున ఏటిగట్టుకు సమీపంలో ఉంది. ఆకులకన్నా ఎక్కువగా కాయలుకాసిన చెట్లను సాధారణంగా చూస్తుంటాం. అసలు ఆకులే లేకుండా నిండుగా ఫలాలతో కనిపిస్తున్న ఈ బోసిబొప్పాయి స్థానికుల దృష్టిని ఆకర్షిస్తోంది.

సేంద్రియ సాగు.. ఆరోగ్యం బాగు బాగు



రుద్రరాజు రవీంద్రవర్మ



విజయ రామరాజు



జీవామృతాన్ని కలుపుతున్న కూలీలు

వాలమర్రు (పాలకొల్లు గ్రామీణ), న్యూస్‌టుడే: ఏ వృత్తిలో లభించని సంతోషం.. సంతృప్తి వ్యవసాయంలోనే ఉంటుందన్నది రైతుల అభిప్రాయం. పంటలపై రసాయన మందుల వినియోగం వల్ల ప్రజల ఆరోగ్యం పాడవుతున్న నేపథ్యంలో ప్రజలు ఉపశమనం పొందేందుకు సేంద్రియ సాగుతో పలువురు రైతులు ముందుకు సాగుతున్నారు. పాలకొల్లు మండలం వాలమర్రుకు చెందిన రైతులు రుద్రరాజు రవీంద్రవర్మ, రుద్రరాజు విజయరామరాజు రెండేళ్లుగా సేంద్రియ ఎరువులతో ఆరోగ్యకర పంటలను పండిస్తున్నారు.

ప్ర కృతి వ్యవసాయంలో భాగంగా మూడేళ్లుగా రాజేంద్రనగర్ (ఆర్ఎన్నార్)రకం 15408 (తెలంగాణా సోనా) విత్తనాలను సాగుచేస్తున్నారు. సాధారణ సాగులో గ్లూకోజ్ శాతం అరవైనుంచి అరవై రెండు శాతం ఉంటుందని, ఇందులో గ్లూకోజ్ యాభై రెండు శాతం మాత్రమే. సాగు కోసం వరిచేలో దమ్ము చేసిన వెంటనే ఘన జీవామృతం చల్లుతున్నారు. చిన్న పురుగుల నివారణకు అగ్ని అస్త్రం, పెద్ద పురుగుల నివారణకు బ్రహ్మాస్త్రం, దోమల నివారణకు పంచగవ్యం, జీవామృతం మందులను వినియోగిస్తున్నారు.

★ సేంద్రియ పద్ధతిలో పండించిన బియ్యంలో పీచుపదార్థం అధికంగా ఉండి జీర్ణశక్తి బాగుంటుందని, మధుమేహానికి దూరంగా ఉండొచ్చని వ్యవసాయాధికారులు చెబుతున్నారు. అన్నదాతలు సంప్రదాయ పద్ధతులను విడనాడి సేంద్రియ సాగు బాట పట్టి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు కృషి చేయాలని రైతులు రుద్రరాజు రవీంద్రవర్మ, విజయరామరాజు కోరుతున్నారు. తాము సాగు చేసిన వంగడం పంట కాలం 120 రోజులు ఉంటుందని, 16 -18 బస్తాల దిగుబడి వస్తుందని. . ధాన్యాన్ని ఆరు నెలలపాటు నిల్వ చేసుకొని బియ్యంగా మార్చుకోవాలని సూచిస్తున్నారు.

కాలెగ'రేసు' గుర్రమే..!



యలమంచిలి, న్యూస్‌టుడే: ఆధునిక వాహనాలెన్ని వచ్చినా చలాకీ గుర్రం తీరే వేరు. కాలెగరేసుకుంటూ పరుగుడెతుంటే చూడముచ్చటగా ఉంటుంది. స్వారీ చేయకపోయినా బండెక్కి కూర్చుంటే చాలు దర్జాగా ఉంటుంది. యలమంచిలిలో హుషారుగా పరుగెత్తుతున్న గుర్రపుబండిని 'న్యూస్‌టుడే' కెమెరా ఇలా బంధించింది.

పరుగు 'బంగారమే'





యలమంచిలి, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరిలో ఏదో ఒక ప్రతిభ దాగుంటుంది. సాధన చేసి ప్రయత్నిస్తే ఫలితం ఉంటుంది. చిరులోపం ఉంటే ఏమీ సాధించలేమని మనసును చిన్నబుచ్చుకుంటాం. ఏ అంశంలోనైనా ఆసక్తి కనబరచం. సంకల్పిస్తే ఏదైనా సాధ్యమని.. ఇది దివ్యాంగులకు వర్తిస్తుందని నిరూపిస్తోంది యలమంచిలికి చెందిన మేడపాటి చరిత. దివ్యాంగుల దినోత్సవం నాడు జిల్లాస్థాయిలో నిర్వహిస్తున్న పరుగుల పోటీకి ప్రాతినిధ్యం వహించనుంది. యలమంచిలి ఐ.ఆర్.టి. భవాని పర్యవేక్షణలో మెలకువలు నేర్చుకుంటున్న చరిత గత ఏడాది నరసాపురంలో నిర్వహించిన దివ్యాంగులపోటీలో బాలికల విభాగంలో పసిడి పతకాన్ని అందుకుని ప్రశంసలు పొందింది. వచ్చేనెలలో నిర్వహించనున్న పోటీకి మళ్లీ సిద్ధమవుతోంది. దివ్యాంగుల ప్రతిభను నిరూపిస్తున్న బాలికను అందరూ మెచ్చుకుంటున్నారు.

తోటపనిలోనే 'విశ్రాంతి'!




యలమంచిలి, న్యూస్‌టుడే: ఉద్యోగుల్లో చాలామందికి రకరకాల అభిరుచులుంటాయి. విధి నిర్వహణతోనే సమయం సరిపోవడంతో వాయిదా వేసుకుంటూ వస్తారు. తర్వాత చేద్దాములే అని ఎప్పటికప్పుడు సర్దిచెప్పుకొంటారు. అలా పని ఒత్తిడివల్ల కుదరకపోయినా ఉద్యోగ విరమణ తర్వాత ఆయా అభిరుచులను నెరవేర్చుకుంటారు. యలమంచిలికి చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు కడిమి సత్యనారాయణ (కె.ఎస్.ఎన్.)కు ఇంటి చుట్టూ అన్నిరకాల పూలు, పండ్ల చెట్లు ఉండటమంటే అమితానందం. ప్రస్తుతం ఆయన ఇంటిచుట్టూ 20రకాల పండ్లచెట్లు.. అంతకుమించిన పూల చెట్లు ఉన్నాయి. ఎడారిలో పండే కర్జూరమొక్కలను ఆయన వదలలేదంటే ఆయనకున్న అభిరుచిని అర్థం చేసుకోవచ్చు. ప్రతిరోజు మొక్కలకు నీరు పోస్తూ వాటి బాగోగులు చూసుకుంటున్న కె.ఎస్.ఎన్.మాస్టారు 80 ఏళ్ల ప్రాయంలోనూ తోటపనిలోనే తనకు విశ్రాంతి లభిస్తుందని చెబుతున్నారు.

రంగవల్లులకు ఆహ్వానం


ధనుర్మాసం ఆరంభంతోనే ముంగిట ముగ్గులతో ప్రతి ఇంటికీ శోభ వస్తుంది. తాము తీర్చిదిద్దిన ముగ్గులను పత్రికలో అందరూ చూడాలని భావిస్తున్నారా..! అయితే మీకిదే 'ఈనాడు' ఆహ్వానం. మీరు చేయాల్సిందల్లా మీరు ముగ్గు వేస్తుండగా దిగిన చిత్రం, మీ పేరు, ఊరు వివరాలను దిగువ పేర్కొన్న వాట్సాప్ నంబర్‌కు పంపితే సరి.

96186 78906




జి.జయప్రసన్న, పాలకొల్లు





కొర్లపాటి సుమ, పాలకొల్లు





కె.బేబికుమారి, పాలకొల్లు





దుర్గామహాలక్ష్మి, యాళ్ళవానిగరువు



పాలకొల్లు

విద్యార్థులను సభలకు తరలించడం దారుణం

సుబ్బారాయుడుగుడి కూడలి (పాలకొల్లు పట్టణం), న్యూస్‌టుడే: విద్యాహక్కులను కాలరాస్తూ విద్యార్థులను సభలకు తరలించడం దారుణమని పురపాలక ప్రతిపక్ష నాయకుడు యడ్ల తాతాజి ఖండించారు. స్థానిక ఆయన నివాసంలో శనివారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ పాల్గొన్న సభకు విద్యార్థులను తీసుకురావడం ఎంత వరకు సమంజసమన్నారు.

ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

యడ్లబజారు ప్రాంతం (పాలకొల్లు), న్యూస్‌టుడే: స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ కళాశాలలో ఎన్‌ఎస్ఎస్ సేవా కార్యక్రమంలో భాగంగా శనివారం పిల్లల వైద్యశిబిరాన్ని నిర్వహించారు. శిబిరాన్ని కళాశాల ప్రధానాచార్యుడు కె. శ్రీరామమూర్తి ప్రారంభించారు. వైద్యుడు బి.వి.రాఘవయ్య చిన్నారులకు వైద్య పరీక్షలు చేశారు. కళాశాల సీపీడీసీ కార్యదర్శి రాఘవయ్య రూ.30 వేలు విలువైన మందులను అందజేశారు. ఎన్.ఎస్.ఎస్ విభాగాల సమన్వయకర్తలు పి.రాజబాబు, డాక్టర్ కె.రామనారాయణల నేతృత్వంలో కార్యకర్తలు అడవిపాలెం, కొంతేరు గ్రామాల్లో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే వాణిజ్య విభాగంపై పట్టు

యడ్లబజారు, (పాలకొల్లు పట్టణం), న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచే వాణిజ్య విభాగంపై పట్టుసారించేలా తీర్చిదిద్దాలని ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్. నాగమణి అన్నారు. స్థానిక దాసరి నారాయణరావు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో వాణిజ్యశాస్త్రవిభాగం ఆధ్వర్యంలో కామర్స్ కార్నివాల్‌ను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు స్వయంగా వస్తువులు తయారు చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థులు తయారు చేసిన ఆహార పదార్థాలు, చేతి పరికరాలను ప్రదర్శనలో ఉంచారు. వీటిని అమ్మగా వచ్చిన నగదును వాణిజ్యశాస్త్రవిభాగానికి అందజేశారు. కార్యక్రమంలో కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు సి. హెచ్. వీరరాఘవస్వామి, కె.నారాయణరావు, డి. శేషగిరిరావు, అధ్యాపకులు డి.వి.ఎస్.లక్ష్మి, పి.కృష్ణ, సిహెచ్. సుందర్‌సింగ్ పాల్గొన్నారు.



విద్యార్థులు తయారు చేసిన వస్తువులను తిలకిస్తున్న అధ్యాపకులు

9 నుంచి కబడ్డీ పోటీలు

పాలమూరు (పాలకొల్లుగ్రామీణ), న్యూస్‌టుడే: స్థానిక పాలమూరు యూత్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు ఏర్పాటు చేస్తున్నామని నిర్వాహకుడు పంచదార నారాయణస్వామినాయుడు శనివారం తెలిపారు. గ్రామంలో జనవరి 9, 10, 11, 12 తేదీల్లో నిర్వహించే పోటీల్లో విజేతలకు రూ.10వేలు, రూ.5వేలు, రూ.3,500, రూ.1000 చొప్పున నగదు బహుమతులు అందజేస్తామన్నారు. వివరాలకు చరవాణి నంబర్లు 99496 58383, 80967 25961ను సంప్రదించాలని సూచించారు.

'ప్రచారం కోసమే ప్రారంభోత్సవాలా?'

దగ్గులూరు (పాలకొల్లుగ్రామీణ), న్యూస్‌టుడే: మంత్రి నారా లోకేష్ మన్నన పొందడానికే హంగు, ఆర్భాటాలు చేసి అట్టహాసంగా పనులు పూర్తికాని పంచాయతీ భవనాల శిలాఫలకాలను ఒకేచోట ఏర్పాటుచేసి ప్రారంభించిన ఘనత నియోజకవర్గ తెదేపా నాయకులకే దక్కుతుందని నియోజకవర్గ వైకాపా కన్వీనర్ గుణ్ణం నాగబాబు అన్నారు. మండలంలోని దగ్గులూరులో పంచాయతీ భవనం వద్ద వైకాపా నాయకులు నిర్మాణ పనులను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ ప్రజలను మభ్యపెట్టడానికే జన్మభూమి కార్యక్రమం నిర్వహించి మోసపూరిత వాగ్దానాలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో విప్పర్తి ప్రభాకర్,కమ్మిలి ప్రసాదరాజు, ఆరేపల్లి సింహాద్రి, మన్నే కోటేశ్వరరావు, కర్ణి జోగయ్య, ఖండవల్లి వాసు పాల్గొన్నారు.



పాలకొల్లు

అడబాల థియేటర్స్ స్క్రీన్1	**ఎంసిఎ**
అడబాల థియేటర్స్ స్క్రీన్ 2	**అమెజాన్ అడ్వంచర్స్**
గీతా అన్నపూర్ణ	**హలో**
మారుతి	**ఒక్క క్షణం**
శ్రీనివాస డీలక్స్	**2 కంట్రీస్**
శ్రీనివాస మినీ	**ఆక్సిజన్**
శ్రీనివాస డిజిటల్	**అదిరింది**
రంజని	**సారథి**

రేపు పాలకొల్లులో 5కె పరుగు

పాలకొల్లు, న్యూస్‌టుడే: జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో భాగంగా పాలకొల్లు పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం 5కె పరుగు నిర్వహిస్తున్నట్లు కమిషనర్ ఎ.రామమోహన్‌రావు తెలిపారు. స్థానిక గాంధీబొమ్మల కూడలి నుంచి పరుగు ప్రారంభమవుతుందన్నారు.

సమస్యల పరిష్కారానికే జన్మభూమి సభలు

కొంతేరు, ఇలపకుర్రు (యలమంచిలి), న్యూస్‌టుడే: ప్రభుత్వం చేస్తున్న ప్రగతి పనులకు స్థానిక దాతలు చేయూతనిస్తే జన్మభూమి రుణం తీర్చుకున్నవారవుతారని శాసనసభ్యుడు నిమ్మల రామానాయుడు అన్నారు. కొంతేరు, ఇలపకుర్రు గ్రామాల్లో శనివారం నిర్వహించిన జన్మభూమి సభలకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని గర్భిణులకు సీమంతాలు చేశారు. సంక్రాంతి కానుకలు అందించారు. సర్పంచులు నిమ్మకాయల హిమబిందు, చిలువూరి కుమారదత్తాత్రేయవర్మ, ఎంపీపీ సుజాత, జడ్పీటీసీ నాని పాల్గొన్నారు.

పాలకొల్లు పట్టణం, న్యూస్‌టుడే: సమస్యల పరిష్కారానికే జన్మభూమి మాఊరు కార్యక్రమమని కాపుకార్పొరేషన్ అధ్యక్షుడు చెలమలశెట్టి రామానుజయ అన్నారు. స్థానిక 17వ వార్డు కౌన్సిలర్ తోట రామకృష్ణ అధ్యక్షతన జరిగిన జన్మభూమి కార్యక్రమంలో శనివారం ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కులాలకు అతీతంగా తెదేపా ప్రభుత్వం పనిచేస్తోందని, ఇందులో ఏ కులాన్ని విస్మరించే ఆలోచన ముఖ్యమంత్రికి లేదన్నారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుక పంపిణీ చేశారు. పురపాలక అధ్యక్షుడు వల్లభు నారాయణమూర్తి, ఉపాధ్యక్షురాలు కర్నేని రోజారమణి, కమిషనర్ ఎ.రామ్మోహన్ పాల్గొన్నారు.

భగ్గేశ్వరం (పాలకొల్లుగ్రామీణ), న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాలను అర్హులందరికీ అందించి వారికి అండగా నిలుస్తామని శాసనసభ్యుడు నిమ్మల రామానాయుడు అన్నారు. మండలంలోని భగ్గేశ్వరంలో జన్మభూమి - మా ఊరు కార్యక్రమం శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నిమ్మల ఓ చిన్నారికి అన్నప్రాసన చేశారు. ఎంపీపీ పెన్మెత్స శ్రీదేవి, సర్పంచి కొయ్యే చినమాణిక్యం, కవురు సత్యనారాయణ, తాళ్ళ బాలసుబ్రహ్మణ్యం, దొంగా సత్యనారాయణ, కాసా వీరభద్రరావు, మండల విద్యాశాఖాధికారి ముదునూరి రంగరాజు, మండల వ్యవసాయాధికారిణి సుజాత పాల్గొన్నారు.



చంద్రన్న కానుక అందజేస్తున్న కాపుకార్పొరేషన్ అధ్యక్షుడు రామానుజయ

★ గోరింటాడ పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకురాలు ఎన్.పుష్పలత, ఉపసర్పంచి కొల్లాబత్తుల రత్నకుమారి, ఎంపీటీసీ సభ్యురాలు గుడాల సత్యవాణి, సొసైటీ అధ్యక్షుడు మండెల త్రిమూర్తులు, తహశీల్దారు దాసి రాజు పాల్గొన్నారు.

★ పెదమామిడిపల్లి పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు లబ్ధిదారులకు పింఛన్లు, చంద్రన్నకానుకలు అందజేశారు.

హౌసింగ్‌బోర్డుకాలనీ (పాలకొల్లు పట్టణం), న్యూస్‌టుడే: పేదల కళ్లల్లో వెలుగులు నింపేదే జన్మభూమి అని శాసనసభ్యుడు డాక్టర్ నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. స్థానిక 25, 26 వార్డు కౌన్సిలర్లు పెచ్చేటి బాబు, చోడదాశి అశోక్‌కుమార్ అధ్యక్షతన జన్మభూమి మాఊరు కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం రేషన్‌కార్డులు, బీమా చెక్కులు, వడ్డీలేని రుణాల చెక్కులు, చంద్రన్న సంక్రాంతి కానుకలను అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మహ్మద్ జానీ, గండేటి వెంకటేశ్వరరావు, తెదేపా శ్రేణులు బీరక ప్రసాద్, బత్తుల మేరీనిర్మలకుమారి, చామంతుల సత్యనారాయణ, తుమ్మల సుబ్బారావు, డబ్బా ఎస్తేరురాణి పాల్గొన్నారు.

ప్రతి ఎకరాకు నీరందిస్తాం: ఎమ్మెల్యే నిమ్మల

అప్పిచెరువు, పెనుమదం, అప్పన్నచెరువు(పోడూరు), న్యూస్‌టుడే: వ్యవసాయం ఆధారంగా జీవించే రైతులు, కూలీలకు ఇబ్బందులు కలుగకుండా ప్రతి ఎకరాకు నీరు అందించాలని నీటి పారుదల శాఖ అధికారులకు పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు సూచించారు. పోడూరు మండలంలోని పెనుమదం, అప్పిచెరువు, అప్పన్నచెరువు గ్రామాల్లో తీవ్ర సాగునీటి ఎద్దడి ఎదుర్కొంటున్న మట్టపర్రు ఉపకాలువ, చిన్నకాలువలకు సంబంధించి సంఖ్య 1, 2 కాలువలను, పంట పొలాలను పొలంబాట కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు రైతులు, అధికారులతో మాట్లాడి సమస్యను అడిగి తెలుసుకున్నారు. నీటి ఎద్దడి ఉన్న కాలువలు, పొలాలను పరిశీలించి అధికారులు, రైతులతో మాట్లాడారు.

అష్టభుజలక్ష్మీనారాయణుడికి పాశురవిన్నపం

చినగోపురం ప్రాంతం (పాలకొల్లు పట్టణం), న్యూస్‌టుడే: ధనుర్మాసాన్ని పురస్కరించుకొని స్థానిక అష్టభుజలక్ష్మీనారాయణస్వామి ఆలయంలో శనివారం విశేషపూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కరివెంకట శ్రీనివాసాచార్యులు, ఆళ్వార్లు, పూలపల్లి కృష్ణమాచార్యులు బ్రహ్మత్వంలో వేకువజామున స్వామివారికి స్నపన, దీపార్చన, సేవాకాలం, ధూపసేవ, సహస్రనామార్చన, నీరాజనమంత్రపుష్పం, తదితర పూజలు చేశారు. వివిధ రకాల పుష్పాలతో స్వామిని ప్రత్యేకంగా అలంకరించారు. గోదాదేవి శ్రీరంగనాథుని స్తుతిస్తూ పలికిన 22వ పాశురాన్ని అర్చకస్వాములు ఆలపించారు. తితిదే దేవస్థానం, ఆళ్వార్ దివ్యప్రబంధప్రాజెక్టు సంయుక్త ఆధ్వర్యంలో తిరుప్పావై ప్రవచనాన్ని మాజేటి సూర్యభవాని ఆలపించి భక్తులకు అర్థాన్ని వివరించారు. గాదె మల్లిఖార్జునరావు, బంగారు మురళీధర్, అద్దేపల్లి రామారావు స్వామివారికి పుష్ప, ప్రసాద కైంకర్యం చేశారు. ధర్మకర్తల మండలి అధ్యక్షుడు మద్దుల శేషకిరణ్‌గుప్త, ఉత్సవ కమిటీ సభ్యులు మాజేటి రాంబాబు, మామిడి వెంకటేశ్వరరావు, నున్న వెంకట కోటేశ్వరరావు, రేపాక ప్రవీణ్‌భాను, మద్దుల లక్ష్మీకుమారి, ఆలయ కార్యనిర్వహణాధికారి గుబ్బల రామపెద్దింట్లురావు తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.



విశేష అలంకరణలో అష్టభుజలక్ష్మీనారాయణస్వామివారు

కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు

పాలకొల్లు, న్యూస్‌టుడే: పాలకొల్లు పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో కోడిపందేలు, జూదం వంటి ఆటలను నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పట్టణ సీఐ బి.కృష్ణకుమార్ అన్నారు. గత ఏడాది సంక్రాంతి పండుగ రోజుల్లో నిర్వహించిన పూలపల్లి తదితర ప్రాంతాల్లోని కోడిపందేల బరుల ప్రదేశాలను తహశీల్దార్ దాసి రాజుతో కలిసి ఆయన శనివారం పరిశీలించారు. ఈనెల 31వ తేదీ వరకు 30 చట్టం అమలులో ఉందని, 144 సెక్షన్ కొనసాగుతుందని సీఐ తెలిపారు.

పాలకొల్లుగ్రామీణ, న్యూస్‌టుడే: కోడిపందేల నిర్వహణకు అడ్డుకట్ట వేసేందుకు ముందస్తుగా అనేక చర్యలు తీసుకుంటున్నామని గ్రామీణ సీఐ కె.రజనీకుమార్ శనివారం తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్ పరిధిలో కోడికత్తులు కలిగిఉన్న గొల్లవాని చెరువుకు చెందిన నల్లి యేసేబు, ఉల్లంపర్రు సత్యసాయి కాలనీకి చెందిన పంతగాని చరణ్‌రాజులను అరెస్టు చేసి కేసునమోదు చేశామన్నారు.



స్థలాన్ని పరిశీలిస్తున్న సీఐ, తహశీల్దార్లు

విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

వీవర్సుకాలనీ (పాలకొల్లు), న్యూస్‌టుడే: ప్రభుత్వ సెలవు రోజుల్లో తరగతులు నిర్వహిస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి సమాఖ్య (ఎస్.ఎఫ్.ఐ) జిల్లా అధ్యక్షుడు తుమ్మా దుర్గాప్రసాద్ కోరారు. శనివారం స్థానిక సంఘ కార్యాలయంలో జరిగిన పాలకొల్లు మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ సెలవుల్లో తరగతులు నిర్వహించడంపై విద్యాధికారులు స్పందించాలని, ప్రజాప్రతినిధులు నిర్వహించే సభల వల్ల విద్యాసంస్థలకు సెలవులు ఇచ్చి.. ప్రభుత్వ సెలవు రోజుల్లో పాఠశాలలు నిర్వహించడం తగదన్నారు. సమావేశంలో సంస్థ మండల నాయకులు జి.యుగంధర్, కె.నవీన్, కె.నవీన్ రాథోడ్, సిహెచ్.రవికిరణ్, కె.కిషోర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆటల పోటీలు

యలమంచిలి, న్యూస్‌టుడే: జన్మభూమి క్రీడాపోటీలు శనివారం యలమంచిలిలో నిర్వహించారు. మండలంలోని 11 ఉన్నత పాఠశాలల నుంచి క్రీడాకారులు హాజరవ్వగా ఎస్సై బి. సురేంద్రకుమార్ వారితో కరచాలనం చేసి క్రీడలను ప్రారంభించారు. శనివారం కబడ్డీ పోటీలు జరిగాయి. దొడ్డిపట్ల జట్టు ప్రథమస్థానం, యలమంచిలి జట్టు ద్వితీయస్థానంలో నిలిచాయి. ఆదివారం 5కె పరుగు నిర్వహిస్తున్నట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు రేలంగి రామకృష్ణ తెలిపారు.



క్రీడాకారులతో ఎస్సై కరచాలనం

నేడు పూర్వ విద్యార్థుల సమ్మేళనం

పాలకొల్లు, న్యూస్‌టుడే: స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ కళాశాల 1977వ సంవత్సర బీకాం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పాలకొల్లు లయన్స్ కమ్యూనిటీ హాలులో జరుగుతుందని భూపతిరాజు విశ్వనాథరాజు, చక్కా సుభాష్‌చంద్ర ఆర్యలు తెలిపారు. ఉదయం 8.30 గంటల నుంచి జరిగే సమ్మేళన కార్యక్రమంలో సుమారు 50 మంది తమ కుటుంబ సభ్యులతో పాల్గొంటారన్నారు. నలభై ఏళ్ల తర్వాత తమ పూర్వ విద్యార్థులందరం ఒకే వేదికపై కలుస్తుండడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

పోలవరం



బయ్యనగూడెం: స్త్రీ సమాఖ్య భవన నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే మొడియం

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు

బయ్యనగూడెం (కొయ్యలగూడెం గ్రామీణ), న్యూస్‌టుడే: నియోజకవర్గంలో రైతుబజార్ల నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయని శాసనసభ్యుడు మొడియం శ్రీనివాసరావు తెలిపారు. బయ్యనగూడెంలో రూ.13 లక్షలతో నిర్మించనున్న స్త్రీ సమాఖ్య భవనానికి ఎమ్మెల్యే శనివారం భూమి పూజ చేశారు. ఆయన మాట్లాడుతూ జీలుగుమిల్లి, పోలవరం గ్రామాల్లో రూ.25 లక్షల చొప్పున, కుక్కునూరు, వేలేరుపాడు గ్రామాల్లో రూ.26 లక్షల చొప్పున రైతుబజార్ల నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు చెప్పారు. బయ్యనగూడెంలో పశువుల ఆసుపత్రి నూతన భవన నిర్మాణానికి ఆర్‌ఐడీఎఫ్-23 కార్యక్రమం కింద రూ.26.50 లక్షలు నిధులు మంజూరైనట్లు తెలిపారు. గ్రామంలో ఇటీవల రహదారి ప్రమాదంలో మరణించిన సింగంశెట్టి దుర్గారావు కుటుంబానికి చంద్రన్న బీమా పరిహారం రూ.49.95 లక్షలు వారి బ్యాంకు ఖాతాలో జమ అయినట్లు తెలిపారు. మరో మృతుడు మల్లెల దుర్గారావు కుటుంబానికి సహజ మరణం కింద రూ.30 వేల చంద్రన్న బీమా పరిహారాన్ని అందజేశారు. ఏఎంసీ ఛైర్మన్ పారేపల్లి రామారావు, జడ్పీ ఉపాధ్యక్షురాలు చింతల వెంకటరమణ, సర్పంచి గొన్నూరి చెంచయ్య, మండల పరిషత్తు ఉపాధ్యక్షుడు పారేపల్లి శ్రీనివాస్, తెదేపా గ్రామకమిటీ అధ్యక్షుడు పారేపల్లి వీరాస్వామి, తెలుగు యువత గౌరవాధ్యక్షుడు నరేష్ పాల్గొన్నారు.

పరిహారం తుది జాబితా విడుదల చేయాలి

వేలేరుపాడు, న్యూస్‌టుడే: పోలవరం పునరావాస పరిహారం తుది జాబితాను వెంటనే విడుదల చేయాలని గిరిజన సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు పైదా రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వేలేరుపాడులోని ఆ సంఘం కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. 2016 అక్టోబరు నెలలో సర్వే నిర్వహించారని, అనంతరం ఓ జాబితాను ప్రకటించి నిర్వాసితులను అయోమయానికి గురి చేశారన్నారు. సర్వే జరిపి ఏడాదిన్నర కావస్తుందని, ఈ లోపు 18 ఏళ్లు నిండిన వేలాది మంది యువతీ, యువకులు పరిహారం లేకుండా నష్ట పోయే ప్రమాదం నెలకొందని అన్నారు. వారిని సైతం తుది జాబితాలో కలిపి వెంటనే పరిహారం చెల్లించాలన్నారు. సమావేశంలో నాయకులు కట్టం లక్ష్మణ్, ముత్యాలరావు, శివ తదితరులు పాల్గొన్నారు.

పందేలను నిర్వహిస్తే కఠిన చర్యలు

పొంగుటూరు, యర్రంపేట (కొయ్యలగూడెం గ్రామీణ), న్యూస్‌టుడే: సంక్రాంతి పేరుతో కోడిపందేలు, జూదం నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని తహశీల్దారు ఎ.కృష్ణజ్యోతి హెచ్చరించారు. మండలంలోని పొంగుటూరు, యర్రంపేట, రాజవరం, దిప్పకాయలపాడు, గవరవరం గ్రామాల్లో గతంలో కోడిపందేలు నిర్వహించిన బరులను ఎస్సై ఎం.సూర్యభగవాన్‌తో కలసి శనివారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా బరులకు సంబంధించిన స్థలాల యజమానులకు నోటీసులు అందజేశారు. ఇప్పటికే 30 మందిపై బైండోవర్ కేసులను నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు. ఈ మేరకు పోలీసులు, రెవెన్యూ అధికారులు యర్రంపేట, గవరవరం గ్రామాల్లో స్థానికులకు అవగాహన సదస్సులను నిర్వహించారు.

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: గ్రామాల్లో జూదాలు జరగకుండా అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్లు ఎస్సై అల్లు దుర్గారావు తెలిపారు. రాజానగరంలో జన్మభూమి- మా ఊరు గ్రామసభ అనంతరం అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగను మంచి సంప్రదాయ పోటీలతో జరుపుకోవాలని కోరారు. కోడిపందేలు, పేకాట, ఇతర జూదాలకు దూరంగా ఉండాలని అన్నారు

వల్లంపట్ల (టి.నరసాపురం), న్యూస్‌టుడే: సంక్రాంతి పురస్కరించుకుని జూదాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తహశీల్దారు నాగరాజు హెచ్చరించారు. కోడిపందేలను నిషేధించాలని వల్లంపట్లలో ఎస్సై రాంబాబుతో కలిసి శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. హైకోర్టు ఆదేశాలను అనుసరించి కోడిపందేలు, జూదం నిర్వహించే వారిపై చర్యలు తప్పవన్నారు. సంక్రాంతికి సంప్రదాయ క్రీడలు నిర్వహించుకోవాలని సూచించారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న తహశీల్దారు నాగరాజు

ఇద్దరి బైండోవర్

జీలుగుమిల్లి, న్యూస్‌టుడే: కోడిపందేలు నిర్వహించకుండా చేపట్టిన పటిష్ట చర్యల్లో భాగంగా ఇద్దరిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు జీలుగుమిల్లి ఎస్సై పలగాని చెన్నారావు తెలిపారు. దర్భగూడెం గ్రామానికి చెందిన దాసరి శ్రీను, దాసరి గాంధీలపై కేసులు నమోదు చేశామని శనివారం చెప్పారు. కోడిపందేలు, పేకాట వంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించకుండా చర్యలు చేపట్టామని అన్నారు.

సంక్రాంతి సంబరాల సందడి

గవరవరం (కొయ్యలగూడెం గ్రామీణ), న్యూస్‌టుడే: గవరవరంలోని వెంకటపతిరాజు విద్యాసంస్థల ఆధ్వర్యంలో శనివారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో సాకేత్ డీఎడ్ కళాశాల ఛాత్రోపాధ్యాయులు తెలుగు సంప్రదాయ వస్త్రధారణలో అలరించారు. అరిసెలు, బొబ్బట్లు, సున్నుండలు, అటుకులు బెల్లం, జంతికలు తదితర 26 రకాలతో ప్రదర్శన ఏర్పాటు చేశారు. సాయి రాకేష్ పాఠశాల బాలలు సంప్రదాయ వస్త్రధారణ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యాసంస్థల ఛైర్‌పర్సన్ ఎస్ఆర్ఆర్ సుభద్రాదేవి, కళాశాల కరస్పాండెంట్ నరసింహరాజు, ప్రధానాచార్యులు మంగతాయారు బహుమతులను అందజేశారు.

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: స్థానిక ప్రకాశం డీఎడ్ కళాశాల ఛాత్రోపాధ్యాయుల స్వాగత వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. మొదటి ఏడాది తరగతులు ఇటీవల ప్రారంభమయ్యాయి. ఛాత్రోపాధ్యాయులు సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు. కళాశాల కరస్పాండెంట్ వర్ధి జనార్దన్, ప్రిన్సిపల్ పార్థసారధి మాట్లాడుతూ ఉపాధ్యాయ విద్యను అభ్యసించడానికి వచ్చిన వారంతా ఆదర్శ సమాజాన్ని తీర్చిదిద్దడంలో ముఖ్య భూమిక వహించే గురువులు కావాలని అన్నారు.



నృత్యాలు చేస్తున్న ఛాత్రోపాధ్యాయులు



తెలుగింటి రుచులతో ఛాత్రోపాధ్యాయినుల సందడి



సంప్రదాయ వస్త్రధారణలో బాలలు

చురుగ్గా క్రీడా ప్రాంగణాల నిర్మాణం

తిరుమలదేవిపేట (టి.నరసాపురం), న్యూస్‌టుడే: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా ప్రాంగణాల నిర్మాణం చురుగ్గా సాగుతోంది. టి.నరసాపురం, బంధంచర్ల, తిరుమలదేవిపేట, బొర్రంపాలెం, అప్పలరాజుగూడెం, శాయంపాలెం, మక్కినవారిగూడెం, మర్రిగూడెం గ్రామాల్లోని పాఠశాలల క్రీడా ప్రాంగణాల అభివృద్ధికి సుమారు రూ.31.50 లక్షలు మంజూరయ్యాయి. బంధంచర్ల పాఠశాలలో మైదానం అభివృద్ధి పనులు ఇప్పటికే పూర్తయ్యాయి. మిగిలిన చోట్ల పనులు ఈ నెలాఖరు నాటికి పూర్తవుతాయని ఎంపీడీవో ఎస్.వేణుగోపాలరెడ్డి తెలిపారు.

వాసవీక్లబ్ నూతన కార్యవర్గం

కన్నాపురం (కొయ్యలగూడెం గ్రామీణ), న్యూస్‌టుడే: వాసవీ క్లబ్ కన్నాపురం గ్రామ శాఖ నూతన కార్యవర్గం ఎన్నిక ఇటీవల జరిగింది. అధ్యక్షుడిగా వెత్సా రాజేష్‌కుమార్, కార్యదర్శిగా గుడిమెట్ల గంగాధర్, కోశాధికారిగా గుడిమెట్ల రాంబాబు ఎన్నికైనట్లు క్లబ్ ప్రతినిధి మట్టే శ్రీనివాస్ తెలిపారు. స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో శనివారం రాత్రి జరిగిన కార్యక్రమంలో నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.

5కె పరుగును విజయవంతం చేయాలి

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో భాగంగా బుట్టాయగూడెంలో ఆదివారం నిర్వహించనున్న 5కే రన్‌ను విజయవంతం చేయాలని ఎంపీడీవో ఎస్‌వీఎస్ ప్రసాద్ కోరారు. ఉదయం 6 గంటలకు నెహ్రూ బొమ్మ కూడలి నుంచి బూసరాజుపల్లి ఏపీ గిరిజన గురుకుల బాలికల ఉన్నత పాఠశాల వరకూ నిర్వహిస్తామని పేర్కొన్నారు. విద్యార్థులు, అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు విరివిగా పాల్గొనాలన్నారు.

పోలవరం ప్రాజెక్టును సత్వరమే పూర్తి చేయాలి

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: పోలవరం ప్రాజెక్టును నిర్ణీత గడువు ప్రకారం పూర్తి చేయాలని కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు జెట్టి గురునాథరావు డిమాండ్ చేశారు. కొయ్యలగూడెంలో చోడిపిండి సుబ్రహ్మణ్యం ఇంటి వద్ద ముత్యాల తాతారావు అధ్యక్షతన శనివారం సాయంత్రం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గురునాథరావు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు సాధన కోసమే పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి ఆధ్వర్యంలో 7వ తేదీన తూర్పు గోదావరి జిల్లాలోని ధవళేశ్వరం వద్ద నుంచి పాదయాత్ర చేపడుతున్నారని అన్నారు. 10వ తేదీన పాదయాత్ర పోలవరం చేరుకుంటుందని చెప్పారు. ఆ రోజు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం వరకు భాను థియేటర్ సమీపంలో సత్యాగ్రహ దీక్ష సుమారు 5 వేల మందితో జరుగుతుందని పేర్కొన్నారు. ఈ దీక్షను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో పీసీసీ సభ్యుడు పైడిముక్కల కృష్ణ, నాయకులు తోట వెంకటేశ్వరరావు, బాలం వెంకట్రామయ్య, కోడూరి భాస్కరరావు, మిరియాల వెంకటేశ్వరరావు, మల్లాబత్తుల వెంకటేశ్వరరావు, యేపూరి సతీష్, నక్కా బాబి తదితరులు పాల్గొన్నారు.



రహదారిని శుభ్రం చేస్తున్న విద్యార్థినులు

పరిశుభ్రతతోనే మంచి ఆరోగ్యం

తాటియాకులగూడెం (జీలుగుమిల్లి), న్యూస్‌టుడే: పరిసరాల పరిశుభ్రతతోనే మంచి ఆరోగ్యం లభిస్తుందని జీలుగుమిల్లి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డి.సుధాకర్ అన్నారు. తాటియాకులగూడెంలోని హరిజనపేటలో ఎన్‌ఎస్ఎస్ విద్యార్థులు 'స్వచ్ఛభారత్' కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఎంపీపీ పాఠశాల, ఆసుపత్రి ఆవరణలతో పాటు రహదారి పరిసరాలను కూడా శుభ్రం చేశారు. విద్యార్థులు ప్రతి ఇంటికి వెళ్లి బహిరంగ మలవిసర్జన గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎన్.నాగిరెడ్డి, ఎన్‌ఎస్ఎస్ అధికారి డీఈ ప్రసన్నకుమార్, అధ్యాపకులు రాజేష్‌గుప్త, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

మాల మహానాడు అధ్యక్షుడిగా వరహాలరావు

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: మాలమహానాడు కొయ్యలగూడెం మండల అధ్యక్షునిగా అంకాలగూడెనికి చెందిన సరంగుల వరహాలరావు ఎంపికయ్యారు. తనకు నియామక పత్రాన్ని మాలమహానాడు జాతీయ ఉపాధ్యక్షుడు కర్రి భీమేశ్వరరావు 5వ తేదీన కోడిగూడెంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ కారెం శివాజీ సమక్షంలో అందజేశారని వరహాలరావు తెలిపారు. ఉపాధ్యక్షులుగా పిల్లి సుబ్బారావు, మండల గౌరవ అధ్యక్షునిగా కాలాత్తుల చంటియ్య, కార్యదర్శిగా ఎం.సుదర్శనరావు, కోశాధికారిగా ప్రవీణ్‌కుమార్‌కోల్ ఎంపికయ్యారని చెప్పారు.

పోలవరం	
గంగాభవాని	హలో
కొయ్యలగూడెం	
మహాలక్ష్మి	మిస్టర్ కార్తీక్
శ్రీ రామదుర్గ	ఒక్కక్షణం
దుర్గామహాల్	ఒక్కక్షణం
చింతలపూడి	
శ్రీరత్న	ఎంసీఏ
శ్రీరత్నమినీ	హలో
శ్రీ శారద	ఉన్నది ఒక్కటే జిందగీ
శ్రీ గౌరి	జుమాంజి
జంగారెడ్డిగూడెం	
లక్ష్మీ	హలో
సౌభాగ్య	ఇన్సీడియస్
సౌభాగ్య మినీ	2 కంట్రీస్
శ్రీరాజరాజేశ్వరి	ఎంసీఏ
శ్రీపద్మ	ఒక్కక్షణం

పోలవరం

నేడు శాసనసభ్యుని పర్యటన

కుక్కునూరు, న్యూస్‌టుడే: పోలవరం శాసనసభ్యుడు మొడియం శ్రీనివాసరావు ఆదివారం కుక్కునూరు లో జరిగే జన్మభూమి గ్రామసభలో పాల్గొంటారని మండల తెదేపా అధ్యక్షుడు వంటిపల్లి గంగరాజు తెలిపారు. జన్మభూమి కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఆదివారం 5కె రన్ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో దుర్గాప్రసాద్ తెలిపారు. ఉదయం 6 గంటలకు ఎంపీడీవో కార్యాలయం నుంచి ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని వివరించారు. మండలంలోని అందరూ ఆహ్వానితులే అన్నారు.

వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు

కామవరపుకోట,న్యూస్‌టుడే: కామవరపుకోట మండలం కంఠమనేనివారి గూడెంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ఉదయం విశేష పూజలు నిర్వహించారు. గ్రామంలోని మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో స్వామిని దర్శించుకున్నారు. గుంటుపల్లి మహానాగపర్వతంపై ఉన్న స్వామివారి ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా విశేషపూజలు నిర్వహించారు.



బొర్రంపాలెంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మొడియం శ్రీనివాసరావు

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

బొర్రంపాలెం, మల్లుకుంట (టి.నరసాపురం), న్యూస్‌టుడే: అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తోందని శాసనసభ్యుడు మొడియం శ్రీనివాసరావు పేర్కొన్నారు. బొర్రంపాలెం, మల్లుకుంట గ్రామాల్లో జన్మభూమి గ్రామసభలు శనివారం జరిగాయి. బొర్రంపాలెంలో రహదారులు సరిగ్గా లేవని, ఆసుపత్రి నిర్మాణం ఆదిలోనే ఆగిపోయిందని స్థానికులు వివరించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే వెంకటాపురం, మల్లుకుంట రహదారి నిర్మాణానికి రూ.2 కోట్లు మంజూరయ్యాయని, గ్రామంలో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం కోసం రానున్న బడ్జెట్‌లో నిధులు కేటాయించేలా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తామని చెప్పారు. అనంతరం తాగునీటి బోరును ప్రారంభించారు. మల్లుకుంటలో చింతలపూడి ఎత్తిపోతల పథకం వల్ల తమ భూములను కోల్పోతున్నామని, న్యాయం చేయాలంటూ రైతులు వినతి పత్రం అందజేశారు. అనంతరం లబ్ధిదారులకు రేషన్ కార్డులు, సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ జయవరపు శ్రీరామమూర్తి, ఎంపీపీ శీలం వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ నల్లూరి వెంకటచలపతిరావు, ప్రత్యేకాధికారి కుమార్, తహసీల్దారు నాగరాజు, ఎంపీడీవో వేణుగోపాలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బుట్టాయగూడెంలో..

రాజానగరం (బుట్టాయగూడెం), న్యూస్‌టుడే: మన్యంలో పేదల అభ్యున్నతికి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెదేపా మండల అధ్యక్షుడు మొగపర్తి సోంబాబు తెలిపారు. రాజానగరంలో జన్మభూమి-మా ఊరు గ్రామసభ శనివారం జరిగింది. ఈ సందర్భంగా చంద్రన్న సంక్రాంతి కానుకలు, 72 మంది విద్యార్థులకు రూ.86,400 ఉపకార వేతనాల చెక్కులను, 44 డ్వాక్రా సంఘాలకు రూ.13.20 లక్షల రుణాల మంజూరు పత్రాలను అందించారు. గర్భిణులకు సామూహిక సీమంతాలు, చిన్నారికి అన్నప్రాసన చేశారు. మండల ప్రత్యేకాధికారి సి. మోహనరావు, ఇన్‌ఛార్జి తహశీల్దార్ ఉదయ్‌భాస్కర్, తెదేపా బీసీ విభాగం జిల్లా కార్యదర్శి కోమటి వీర్రాజు, తెదేపా జిల్లా కార్యదర్శి కె.వీర్రాజుచౌదరి, మండల పరిషత్తు ఉపాధ్యక్షుడు సున్నం నాగేశ్వరరావు, సర్పంచి కుంజా ఎల్లమ్మ పాల్గొన్నారు. స్థానిక గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థినులు చేసిన సాంస్కృతిక నృత్యాలు అలరించాయి. మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు.

☛ కొర్సావారిగూడెం పంచాయతీ కామవరంలో జరిగిన గ్రామసభలో చిన్నారులకు అన్నప్రాసన, గర్భిణులకు సామూహిక సీమంతాలు చేశారు. విద్యార్థులకు ఉపకార వేతనాలను అందించారు. సంక్రాంతి కానుకల పంపిణీని ప్రారంభించారు. ఎంపీడీవో ఎస్‌వీఎస్ ప్రసాద్, సర్పంచి కొర్సా కన్నపరాజు, విశ్రాంత ప్రత్యేక ఉపకలెక్టర్ పాయం గవరయ్య, ఉపసర్పంచి మడివి బుజ్జి పాల్గొన్నారు.

అదనపు గదులకు దరఖాస్తు చేసుకోండి

ఉపకలెక్టర్ హరేంద్రియప్రసాద్

కుక్కునూరు, న్యూస్‌టుడే: నిర్వాసితులకు రెండు గదులతో ఇళ్ల నిర్మించి ఇస్తున్నామని, అదనపు గదులు కావాలనుకుంటే తనను సంప్రదించాలని ఉప కలెక్టర్ హరేంద్రియప్రసాద్ తెలిపారు. అదనపు గదులకు అయ్యే వ్యయాన్ని సంబంధిత నిర్మాణ సంస్థకు చెల్లిస్తే కట్టి ఇస్తారని చెప్పారు. దాచారంలో జన్మభూమి గ్రామసభ శనివారం జరిగింది. నియోజకవర్గ నోడల్ అధికారి డాక్టర్ సుబ్బారాఘవయ్యతో కలిసి ఆయన హాజరయ్యారు. నిర్వాసిత కాలనీలకు టెండర్ల ప్రక్రియ నడుస్తోందని, వచ్చే నెలలో పనులు ప్రారంభం అవుతాయని చెప్పారు. కొందరు నిర్వాసితులు తాము తెలంగాణకు వెళ్తామంటే ఏమిస్తారని అడగా దానిపై ఇప్పటి వరకూ ఆలోచించలేదన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. భూసేకరణ జరిపిన పొలాల్లో కొన్ని పార్టీలు జెండాలు ఏర్పాటు చేసి తమను భయపెడుతున్నాయని రైతులు ఫిర్యాదు చేయగా, ఎవరి భూమి వారే సాగు చేసుకోవాలని తెలిపారు. ముంపు సమయంలో తాము ఖాళీ చేయమంటామనీ, అప్పుడు ఏ పంట ఉన్నా ఖాళీ చేసి వెళ్లాల్సి ఉంటుందన్నారు. తాగునీరు, రహదారులు వంటి సమస్యలు ఉంటే తనకు తెలియజేయాలనీ, వాటి నిధులకు ప్రభుత్వం వరకూ వెళ్లాల్సిన అవసరం లేదని చెప్పారు. అత్యవసరంగా బాగు చేయాల్సిన రహదారులు ఉంటే ఐటీడీఏ ద్వారా నిధులు ఇస్తానన్నారు. కుక్కునూరు-దాచారం, బెస్తగూడెం-గొమ్ము గూడెం రహదారుల అభివృద్ధికి నిధులు ఇస్తున్నట్లు ప్రకటించారు. తాగునీటి ఎద్దడి ఉన్న గ్రామాలను గుర్తిస్తే, అక్కడ తాగునీటి సమస్యకు నిధులు మంజూరు చేస్తానన్నారు. తహశీల్దార్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



దాచారంలో మాట్లాడుతున్న సుబ్బారాఘవయ్య, పక్కనే ఉపకలెక్టర్ హరేంద్రియప్రసాద్

☛ దాచారం, మారేడుబాకల్లో జరిగిన గ్రామసభల్లో స్థానికులు నిరసన వ్యక్తం చేశారు. ప్రధానంగా మరుగుదొడ్ల బిల్లులు లబ్ధిదారులకు చెల్లించకుండా ఐటీడీఏ ఖాతాకు జమ చేయటంపై నిరసనలు వ్యక్తమయ్యాయి. రేషన్‌కార్డుల కోసం ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకున్నా, మంజూరుకావటం లేదని వాపోయారు. పింఛన్ల మంజూరులో కూడా అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. సమస్యలకు పరిష్కారం చూపుతామని నోడల్ అధికారి వెంకటేశ్వరరావు హామీ ఇచ్చారు. తహశీల్దార్ రామాంజనేయులు, ఎంపీడీవో దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

☛ బోయ, వాల్మీకి కులాలను గిరిజన తెగల్లో చేర్చే విషయమై ప్రభుత్వం పునరాలోచించాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ కోరింది. మారేడుబాక గ్రామసభలో నోడల్ అధికారికి వినతిపత్రం అందజేసింది. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు పొడియం వేణు, కూరం సంజీవరావు, పరమేష్, చినబాబు పాల్గొన్నారు.

గ్రామసభ బహిష్కరణ

తూటిగుంట, ఎల్ఎన్‌డీపేట (పోలవరం), న్యూస్‌టుడే: బోయ, వాల్మీకులను ఎస్టీల్లో చేర్చడాన్ని నిరసిస్తూ తూటిగుంటలో జన్మభూమి గ్రామసభను గిరిజనులు బహిష్కరించారు. భోజనాల విరామం అనంతరం లబ్ధిదారులకు పింఛన్లు, రేషన్‌కార్డులు పంపిణీతో పాటు గర్భిణులకు సీమంతం చేశారు. నిరసన కార్యక్రమంలో సర్పంచి కొవ్వాసు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఎల్ఎన్‌డీపేటలో సర్పంచి సోడెం పద్మ, ఎంపీటీసీ సభ్యురాలు సంసాని తులసీ, తహశీల్దారు సీహెచ్ రవికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.



ఎల్ఎన్‌డీపేటలో చిన్నారుల ప్రదర్శన

జూద క్రీడలు నిర్వహిస్తే చర్యలు

ఎల్ఎన్‌డీపేట (పోలవరం), న్యూస్‌టుడే: సంప్రదాయం ముసుగులో జూదక్రీడలు నిర్వహిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని తహశీల్దారు సీహెచ్.రవికుమార్ హెచ్చరించారు. ఎల్ఎన్‌డీపేటలో జన్మభూమి గ్రామసభ జరిగింది. తహశీల్దారు మాట్లాడుతూ కోడి పందేల నిర్వహణకు స్థలాలు ఇచ్చేవారు, కత్తులు కట్టేవారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ నౌకర్లు కోడిపందేలు వేసే వారిపై, కత్తులు కట్టే వారి కదలికలపై దృష్టి పెట్టాలని సూచించారు. హెడ్ కానిస్టేబుల్ పి. సత్యనారాయణ మాట్లాడుతూ జూద క్రీడలు నిర్వహిస్తే బెయిల్ మంజూరు కాకుండా కేసులు నమోదు చేస్తామని అన్నారు.

అంకన్నగూడెం, పి.అంకంపాలెం (జీలుగుమిల్లి), న్యూస్‌టుడే: అన్ని వర్గాల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఎంపీపీ బేతి మణిక మారి అన్నారు. అంకన్నగూడెం, పి.అంకంపాలెంల్లో జన్మభూమి గ్రామసభలు శనివారం జరిగాయి. నూతనంగా 26 రేషన్ కార్డులు, 34 పింఛన్లు, 48 ఉపకార వేతనాలు, వ్యవసాయ పరికరాలు అందజేశారు. గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. వైస్ ఎంపీపీ గూడపాటి అరుణ్‌కుమార్, మండల తెదేపా అధ్యక్షుడు ఉండవల్లి సోమసుందరం, జిల్లా పార్టీ సభ్యుడు గన్నమని బాలరాజు, ప్రత్యేక అధికారి పాజానాయక్, తహశీల్దార్ ఎం.రాజశేఖరరావు, ఎంపీడీవో వి.అన్నపూర్ణ, సర్పంచి కొర్సా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

సమర్థ పాలన అందిస్తున్న చంద్రబాబు

గవరవరం, యర్రంపేట (కొయ్యలగూడెం గ్రామీణ), న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు సమర్థ పాలన అందిస్తున్నారని ఏఎంసీ ఛైర్మన్ పారేపల్లి రామారావు పేర్కొన్నారు. గవరవరం, యర్రంపేటల్లో నిర్వహించిన ఐదో విడత జన్మభూమి మా ఊరు గ్రామసభల్లో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కొత్త రేషన్‌కార్డులు, పింఛన్లు, చంద్రన్న సంక్రాంతి కానుకలను ఎంపీపీ అయినపర్తి చందన, జడ్పీ ఉపాధ్యక్షురాలు చింతల వెంకటరమణతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. జన్మభూమి ప్రత్యేకాధికారి కె.కమలాకరశర్మ, సర్పంచులు ఎం.రాజకుమార్, గన్నమని కిరణ్మయి, తహశీల్దారు ఎ.కృష్ణజ్యోతి, ఎంపీడీవో ఎం.రాజు, మండల పరిషత్తు ఉపాధ్యక్షుడు పారేపల్లి శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యులు నల్లూరి ఏసుమణి, బొట్టా మునియ్య, తెదేపా గ్రామ కమిటీల అధ్యక్షులు యాగంటి హరిబాబు, ఉపసర్పంచి గంటా సత్యనారాయణ, నల్లూరి గోపి తదితరులు పాల్గొన్నారు.



గవరవరంలో చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు

అలరించిన ముగ్గులు

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: జన్మభూమిలో భాగంగా కొయ్యలగూడెం జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల వద్ద విద్యార్థినులకు శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. అందమైన ముగ్గులను వేసి రంగులతో తీర్చిదిద్దారు. ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి పాల్గొన్నారు.

నిర్వాసితులకు న్యాయం జరిగేలా చూస్తా



కొత్తరామయ్యపేటలో మాట్లాడుతున్న వైకాపా ఎస్టీ సెల్ అధ్యక్షుడు బాలరాజు

పోలవరం, న్యూస్‌టుడే: వైకాపా తరఫున నిర్వాసితుల సమస్యలు శాసనసభలో ప్రస్తావించడం ద్వారా న్యాయం జరిగేలా చూస్తామని వైకాపా రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు తెల్లం బాలరాజు అన్నారు. పోలవరం పంచాయతీ పరిధిలోని కొత్తరామయ్యపేట పునరావాస కాలనీలో శనివారం సాయంత్రం రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రామయ్యపేట, సింగన్నపల్లి గ్రామాలకు చెందిన నిర్వాసితులు మాట్లాడుతూ 60 మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇప్పటి వరకు గృహాలు నిర్మించలేదని, రూ.2 లక్షలు మాత్రమే ఇస్తామని అధికారులు చెప్పడం ఎంతవరకు సమంజసం అన్నారు. అప్పట్లో రూ.3.15 లక్షలతో ఇళ్లు కట్టించారని, అన్ని విధాలుగా న్యాయం చేస్తామంటూ లిఖితపూర్వకంగా రాసి ఇచ్చిన అధికారులు మాట తప్పారంటూ ఆరోపించారు. 18 సంవత్సరాలు నిండిన యువతీయువకులకు ప్యాకేజీ ఇస్తామన్నారని, ఇప్పటి వరకు న్యాయం చేయలేదన్నారు. వృద్ధులకు పింఛన్ల మంజూరు కోసం దరఖాస్తు చేసుకుంటే, అధికార పార్టీ వారే పంచుకుంటున్నారని ఆరోపించారు. సమావేశంలో జిల్లా, మండల నాయకులు సుంకర వెంకటరెడ్డి, బుగ్గా మురళీకృష్ణ, వలవల సత్యనారాయణ, దాకే మంగాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు కోసం 9న ధర్నా

పోలవరం, న్యూస్‌టుడే: సీపీఎస్ రద్దు కోసం రాష్ట్ర సంఘం ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 9వ తేదీన చేపట్టిన ధర్నాను విజయవంతం చేయాలని తీర్మానించినట్లు ఏపీ ఎన్జీవో హోం పోలవరం శాఖ అధ్యక్షుడు ఎం.వెంకటేశ్వరరావు చెప్పారు. శనివారం పోలవరంలోని ఏపీ ఎన్జీవో హోంలో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో నిర్ణయించినట్లు ఆయన పేర్కొన్నారు. పింఛన్ సాధన సమితి కన్వీనర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పింఛను భిక్ష కాదు ఉద్యోగుల హక్కు అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ, ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలను మానుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉప్పే మహాలక్ష్మయ్య, కె.ప్రసన్నకుమార్, ఎస్.చినబాబు, ఎస్వీఎల్.శాస్త్రి, టి.పోశమ్మ పాల్గొన్నారు.



ఎన్జీవో కార్యాలయంలో నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు

తాడేపల్లిగూడెం



పట్టణమంటే కాంక్రీట్ జంగిల్ మాత్రమే కాదు.. తీరిక చేసుకుంటే ఉన్న కొద్ది స్థలంలోనే వివిధ రకాల మొక్కలు పెంచి ఇంటిని హరితహారంగా మలచవచ్చని పలువురు నిరూపిస్తున్నారు. ఆహ్లాదకర వాతావరణాన్ని ఆస్వాదిస్తున్నారు.

పర్యావరణానికి ప్రేమతో..

ఆదివారం ప్రత్యేకం

ఖాళీ స్థలంలో మొక్కల పెంపకం


కాయగూరలు, పండ్లు, పూల మొక్కలతో హరితానందం

న్యూస్‌టుడే - తాడేపల్లిగూడెం అర్బన్, పట్టణం

తాడేపల్లిగూడెం పట్టణంలో పర్యావరణాన్ని కాపాడే ప్రేమికులు ఎందరో ఉన్నారు. వారిలో కొందరు అభిరుచి మేరకు కూరగాయల మొక్కలు, మరికొందరు పూల మొక్కలు, ఇంకొందరు పండ్ల మొక్కలు పెంచుతున్నారు. ఇలా చేయడం ద్వారా నాణ్యమైన, కల్తీ లేని వంగడాలను దిగుబడి చేసుకోవడంతోపాటు పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించేందుకు అవసరమైన హరితదనాన్ని పెంపొందించినట్లవుతుంది. దుమ్ముగూడెంగా పేరు గాంచిన పట్టణంలో ఇలా తమ వంతు బాధ్యతగా మొక్కలు పెంచుతూ కాలుష్యాన్ని తగ్గించేందుకు సాయడుతున్నారు పర్యావరణ ప్రేమికులు.

ఆసుపత్రిలో ఆహ్లాదకరంగా

సహజంగా ఆసుపత్రి వెళ్లేందుకు అంతగా ఇష్టం చూపించం. తప్పనిసరి పరిస్థితుల్లో మాత్రమే వెళతాం. అదే ప్రభుత్వ ఆసుపత్రి అయితే అపరిశుభ్ర పరిసరాలతో మందుల వాసనతో ఇబ్బంది పడతా. కానీ యాగర్లపల్లి ప్రాంతంలోని ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల(ఎన్‌టీఆర్ ఆరోగ్య సేవాకేంద్రం) ఇందుకు భిన్నమైంది. ఆసుపత్రిలోకి అడుగు పెట్టగానే పూల, పండ్ల, కాయగూరల మొక్కలు ప్రశాంతతను రోగుల దరిచేరుస్తాయి. స్వచ్ఛమైన గాలి, మొక్కల ఆహ్లాదం కొత్త అనుభూతులు పంచుతాయి. ఆసుపత్రిలో పనిచేసే నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్, ఆయాలు ఖాళీ సమయాల్లో ఆవరణలోని స్థలాన్ని బాగు చేసి మొక్కలు నాటి ఇలా హరితవనంగా మార్చారు.


విభిన్న పూల మొక్క


ఆకర్షణీయంగా క్రోటన్

ఇంటి ఆవరణే వేదిక...

హౌసింగ్‌బోర్డుకాలనీకి చెందిన **కూనపరాజు రామకృష్ణరాజు** తన ఇంటి ఆవరణలో ఐదు రకాల పూలు, పండ్ల మొక్కలను పెంచుతున్నారు. పండు అరటి, సపోట, బొప్పాయిలతోపాటు వంగ, ఆనప, మునగ, కూర అరటి మొక్కలు, ఆయుర్వేద వనమూలికగా ప్రసిద్ధి గాంచిన కలబంద, ఆకర్షణీయ క్రోటన్ మొక్కలకు ఆవరణలో చోటు కల్పించారు. ఇంటి పరిసరాలు హరితవర్ణాన్ని సంతరించుకున్నాయి.

'సామాజిక బాధ్యతగా కాలుష్యాన్ని తగ్గించేందుకు మొక్కలు పెంచుతూ నావంతు ప్రయత్నం చేస్తున్నా. మొక్కలు పెంచడం అంటే చిన్ననాటి నుంచి అమితాసక్తి' అని రామకృష్ణరాజు తెలిపారు.


హరితవనంగా మారిన ఇల్లు



నృత్య కౌశలం.. వీరి సొంతం

పడాల (తాడేపల్లిగూడెం గ్రామీణ), న్యూస్‌టుడే

వారిద్దరూ అక్కాచెల్లెళ్ల కుమార్తెలు. ఇద్దరి అభిరుచులు ఒక్కటే. చిన్నప్పటి నుంచి నృత్యంపై మక్కువ పెంచుకుని నృత్య కౌశలంలో రాణిస్తున్నారు. తమ హావభావాలతో వీక్షకులను మంత్రముగ్ధుల్ని చేస్తున్నారు. నృత్యంలో తమకు తామే సాటి అని నిరూపించుకుంటున్నారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ప్రదర్శనలిచ్చి బహుమతులతోపాటు ప్రముఖుల ప్రశంసలు అందుకుంటున్నారు. వారే పడాలకు చెందిన డి.శ్యామలారాణి, గుర్రం దివ్యశ్రీ. వీరిద్దరూ కూచిపూడితోపాటు జానపద నృత్యంలో కూడా చక్కని అభినయం ప్రదర్శిస్తూ ఆహూతులను కట్టిపడేస్తున్నారు.

కూచిపూడి, జానపద నృత్యాల్లో ప్రతిభ



కారు డ్రైవర్ కుమార్తె...

శ్యామలా రాణి తండ్రి మరియదాసు కారు డ్రైవర్. తల్లి నాగరత్నం ఆశా కార్యకర్త. శ్యామలారాణి ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. చిన్నప్పటి నుంచి నాట్యమంటే అమితాసక్తి. ఇందుకు తల్లిదండ్రుల ప్రోత్సాహం కూడా తోడైంది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లోను, దేవాలయాల్లో ప్రదర్శనలిచ్చి గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు సంపాదించుకుంది. అఖిలాండేశ్వరీ చాముండేశ్వరీ అనే గీతానికి నృత్యం చేస్తుంటే ప్రేక్షకుల నుంచి చప్పట్లు మార్మోగాల్సిందే. అంతలా తన నృత్యంతో మైమరపిస్తోంది.

నృత్యంతో ఉర్రూతలు

గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో రెండో తరగతి చదువుతున్న **దివ్యశ్రీ** తన నృత్యంతో వీక్షకులను మైమరిపిస్తోంది. ఈమె తన అక్క శ్యామలారాణిని స్ఫూర్తిగా పొంది ఆమె బాటలోనే పయనిస్తోంది. ఇందుకు ఆమె తల్లి ఇందిర కూడా ప్రోత్సహిస్తుండటంతో కూచిపూడితోపాటు జానపద నృత్యంలో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తోంది.



సంప్రదాయానికి సహకారం

డీఎస్ చెరువు (తాడేపల్లిగూడెం పట్టణం), న్యూస్‌టుడే: పట్టణంలోని డీఎస్ చెరువు వద్ద ఉన్న జ్యోతి ఎడ్యుకేషనల్ సొసైటీకి చెందిన ఆరుగురు విద్యార్థినులు భోగి పండగను పురస్కరించుకుని కళాశాల ఆవరణలో పెంచుతున్న ఆవుల పేడను సేకరించి స్వయంగా పిడకలు తయారు చేస్తున్నారు. భోగి మంటలు వేసుకునేందుకు పట్టణంలోని ప్రజలకు వీటిని ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. విద్యార్థినులు సరోజ, జ్యోతి, మంజు, సూర్యకుమారి, సుమా, ప్రసన్నలు ప్రతి సాయంత్రం ఆవుల నుంచి వచ్చిన పేడను సేకరించి పిడకలు తయారు చేస్తూ తెలుగువారి పండగ సంక్రాంతిని ప్రజలందరూ ఆరోగ్యకర వాతావరణంలో జరుగుపుకోవాలని ఆకాంక్షిస్తున్నారు.


కడకట్ల సమీపంలో పిచ్చిపాదు స్తంభాన్ని చుట్టేసిన దృశ్యం

అల్లుకున్న నిర్లక్ష్యం


కడకట్లలోని చేపల చెరువు వద్ద విద్యుత్తు స్తంభానికి పిచ్చిపాదు చుట్టేసి పైకి ఎగబాకి తీగలకు విస్తరించింది. ఎప్పటికప్పుడు చెట్లు, తుప్పలు లేకుండా సరిచేయాల్సిన విద్యుత్తు శాఖ అధికారులు నిర్వహణలో అలసత్వం వహించడంతో ఇటువంటి దృశ్యాలు పట్టణంలో అనేక చోట్ల కనిపిస్తున్నాయి.

– న్యూస్‌టుడే, తాడేపల్లిగూడెం అర్బన్

వైరాన్ని విడిచి.. స్నేహాన్ని పంచి..


న్యూస్‌టుడే, కుంచనపల్లి (తాడేపల్లిగూడెం గ్రామీణ)


గూడెం మండలం కుంచనపల్లిలోని బైపాస్ సమీపంలో గల వేగేశ్న సూర్యనారాయణ రాజు వ్యవసాయ క్షేత్రంలో రెండు కుక్కలు, పిల్లి, బాతు తమ వైరాన్ని మరిచి ఎంతో అన్యోన్యంగా తిరుగుతున్నాయి. క్షేత్రంలోకి అడుగు పెట్టినవారు ఎవరైనా వాటి స్నేహాన్ని చూసి ఆశ్చర్యపోవాల్సిందే. అంతలా ఒకదానికొకటి స్నేహహస్తాన్ని అందించుకుంటున్నాయి.



క్రీడల్లో మేటి..

రామారావుపేట (తాడేపల్లిగూడెం అర్బన్), న్యూస్‌టుడే: ఒక అంశంలో ప్రతిభ చూపాలంటే ఎంతో ఏకాగ్రత పట్టుదల అవసరం. ఏకకాలంలో పరుగు, బాస్కెట్‌బాల్‌లో రాణిస్తూ పట్టణానికే వన్నె తెస్తున్నాడీ యువకుడు. ఎవరి సహకారం లేకున్నా ఉన్న సౌకర్యాలనే సోపానాలుగా మలచుకొని రక్షణ దళంలో స్థానం సాధించాలనే ఆకాంక్షతో ముందుకు సాగుతున్నాడు.

తాడేపల్లిగూడెం పట్టణం రామారావుపేటకు చెందిన మహ్మద్ ఆవేజ్ ఆర్థిక ఇబ్బందులతో డిగ్రీని మధ్యలోనే ఆపేశాడు. జీవితంలో ఏదైనా సాధించాలనే తపనతో క్రీడల్లో పట్టు సాధించాడు. వ్యాయామ ఉపాధ్యాయుడు చింతకాయల సత్యనారయణ ఆధ్వర్యంలో పరుగు, బాస్కెట్‌బాల్ క్రీడల్లో శిక్షణ తీసుకుని రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరుస్తున్నాడు. రాష్ట్ర స్థాయిలో జరిగిన పరుగు, బాస్కెట్‌బాల్ పోటీల్లో ఇప్పటివరకు 12 పతకాలు సాధించి అందరి మన్నన పొందాడు.



పతకాలతో ఆవేజ్


హర్డిల్ దూకుతూ...


రంగవల్లులకు ఆహ్వానం

ధనుర్మాసం ఆరంభంతోనే ముంగిట ముగ్గులతో ప్రతి ఇంటికీ శోభ వస్తుంది. తాము తీర్చిదిద్దిన ముగ్గులను పత్రికలో అందరూ చూడాలని భావిస్తున్నారా..! అయితే మీకిదే 'ఈనాడు' ఆహ్వానం. మీరు చేయాల్సిందల్లా మీరు ముగ్గు వేస్తుండగా దిగిన చిత్రం, మీ పేరు, ఊరు వివరాలను దిగువ పేర్కొన్న వాట్సాప్ నంబర్‌కు పంపితే సరి.

96186 78906



శ్రీవాణి, తాడేపల్లిగూడెం



దుర్గ, తాడేపల్లిగూడెం



పి.రాజశ్రీ, హౌసింగ్‌బోర్డు కాలనీ, తాడేపల్లిగూడెం



భార్గవి, కడియద్ద

తాడేపల్లిగూడెం

నేడు 5కె పరుగు

వల్లూరుపల్లి (పెంటపాడు), న్యూస్‌టుడే: 'జన్మభూమి- మా ఊరు' కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం ఆరు గంటలకు మండల కార్యాలయం వద్ద స్వచ్ఛభారత్, 6.30 గంటలకు ఎస్టీవీఎన్ హిందూ ఉన్నతపాఠశాల నుంచి దర్శిపర్రు మీదుగా వల్లూరుపల్లి వరకు 5కె పరుగు నిర్వహిస్తామని ఎంపీడీవో జీవీకే మల్లికార్జునరావు తెలిపారు. ముఖ్య అతిథిగా దేవాదాయశాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు పాల్గొంటారన్నారు. స్థానిక డీఆర్ గోయెంకా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, పోస్టుబేసిక్, ఎస్టీవీఎన్ పాఠశాలల విద్యార్థులు పాల్గొంటారని వివరించారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

కంప్యూటర్ పరికరాల చోరీ

పెంటపాడు, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ పోస్టుబేసిక్ పాఠశాలలో గురువారం రాత్రి కంప్యూటర్ పరికరాలు చోరీకి గురైన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గుర్తు తెలియని వ్యక్తులు కంప్యూటర్ గది తాళాలు పగలగొట్టి ఒక మానిటర్, సీపీయూ, కీ బోర్డును అపహరించారని ప్రధానోపాధ్యాయుడు రాజేష్ శనివారం స్థానిక పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఎస్సై వి.సుబ్రహ్మణ్యం కేసు దర్యాప్తు చేస్తున్నారు.

✺ అలంపురం వద్ద జాతీయ రహదారిపై నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్రవాహనం నడుపుతున్న వ్యక్తిపై కేసు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేశామని ఎస్సై తెలిపారు.

అగ్నిప్రమాదంలో తాటాకిల్లు దగ్ధం

అలంపురం (పెంటపాడు), న్యూస్‌టుడే: అలంపురంలో శనివారం మధ్యాహ్నం జరిగిన అగ్నిప్రమాదంలో బత్తుల కుమారస్వామికి చెందిన రెండు గదుల తాటాకిల్లు దగ్ధమైంది. ఈ ఘటనలో గృహోపకరణాలు పూర్తిగా కాలిపోయాయి. గూడెం అగ్నిమాపక దళ సిబ్బంది మంటలను అదుపు చేసింది. షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం సంభవించిందని భావిస్తున్నారు. ఆస్తి నష్టం రూ.లక్ష ఉంటుందని అంచనా. వీఆర్వో అనూషా సంఘటన స్థలాన్ని సందర్శించి వివరాలు నమోదు చేసుకున్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

మంత్రి మాణిక్యాలరావు

తాడేపల్లిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయని దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు అన్నారు. పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏబీవీపీ) ఆధ్వర్యంలో శనివారం నియోజకవర్గ స్థాయి కబడ్డీ టోర్నమెంట్ పోటీలను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి హాజరై క్రీడలను ప్రారంభించారు. తెలుగువారితో ముడిపడి ఉన్న క్రీడ కబడ్డీ అని, ఆటలు ఆడటం ద్వారా ఆరోగ్యం, ఉల్లాసం కలుగుతుందని న్నారు. ఏబీవీపీ అధ్యక్షుడు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు నిర్వహించడం యువత పట్ల ఉన్న క్రీడా ఆసక్తికి నిదర్శనం అన్నారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని మంత్రి కబడ్డీ ఆడారు. కృష్ణమూర్తి మాట్లాడుతూ స్వామివివేకానంద జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని క్రీడలను ఏర్పాటు చేయడం జరిగిందని, 8వ తేదీన పోటీల్లో విజేతలకు గమిని ఫంక్షన్ హాల్‌లో జరిగే కార్యక్రమంలో బహుమతులను అందిస్తామన్నారు. జూనియర్, సీనియర్ విభాగాల్లో 18 జట్లు పాల్గొనగా వెంకటరామన్నగూడెం ఉద్యాన కళాశాల జట్టు విజయం సాధించింది. జూనియర్ విభాగంలో పెంటపాడు పాలిటెక్నిక్ కళాశాల జట్టు విజయం సాధించింది. కార్యక్రమంలో భాజపా కన్వీనర్ నరిశే సోమేశ్వరరావు, ఏబీవీపీ ఉపాధ్యక్షుడు పృథ్వీ, ఆనంద గోపాల్, నాగేంద్ర, బాపూజీ తదితరులు పాల్గొన్నారు.



కబడ్డీ ఆడుతున్న మంత్రి మాణిక్యాలరావు

విద్యార్థులకు ఆటల పోటీలు

తాడేపల్లిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గోనె సంచి, నిమ్మకాయ చెంచా ఆట, బాలికలకు ముగ్గుల పోటీలు శనివారం నిర్వహించారు. పోటీలను ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు రామరాజు ప్రారంభించారు. ఎన్‌సీసీ అధికారి గణపతిరావు పాల్గొన్నారు.



విద్యార్థులను ఆటలాడిస్తున్న దృశ్యం

త్వరితగతిన సంపద సృష్టి కేంద్రాల నిర్మాణం

పడాల (తాడేపల్లిగూడెం గ్రామీణ), న్యూస్‌టుడే: చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాల షెడ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని డీఎల్పీవో చిన్నారావు సూచించారు. మండలంలోని పడాలలో షెడ్డు నిర్మాణం కోసం ఎంపిక చేసిన స్థలాన్ని ఆయన శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా చిన్నారావు మాట్లాడుతూ జిల్లాలో 75 కేంద్రాలు పూర్తయ్యాయని, మిగిలినవి పురోగతిలో ఉన్నాయని తెలిపారు. షెడ్డు నిర్మాణాలను నిర్మించి వినియోగంలోకి తీసుకురావటం వల్ల గ్రామాల్లో పరిశుభ్ర వాతావరణం నెలకొంటుందని వివరించారు. ఏపీవో ప్రసాద్, మండల పారిశుద్ధ్య పర్యవేక్షకుడు రవికిరణ్ పాల్గొన్నారు.

సినిమా

తాడేపల్లిగూడెం


వెంకట్రామ	ఎంసీఏ
శేషమహల్	ఒక్క క్షణం
రంగమహల్	2 కంట్రీస్
చలపతి	అమెజాన్ అడ్వెంచర్
శ్రీపద్మజ	ఇది మా ప్రేమ కథ
లక్ష్మీనారాయణ సినీమేక్స్	హలో
లక్ష్మీనారాయణ స్క్రీన్స్2	ఇన్‌సూడియస్

గణపవరం

మహాలక్ష్మి	ఎంసీఏ
కుమారి	ఒక్క క్షణం

110 మందికి పరీక్షలు

పరిమెళ్ల (పెంటపాడు), న్యూస్‌టుడే: పరిమెళ్లలో ఎన్టీఆర్ వైద్యసేవ పథకం ప్రచార కార్యక్రమంలో భాగంగా మదర్‌వన్నిని ఆసుపత్రి సిబ్బంది ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 110 మంది రోగులు పరీక్షలు చేయించుకున్నారు. వైద్యుడు పి.సత్యనారాయణ పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఎన్టీఆర్ వైద్యసేవ, ఉద్యోగుల ఆరోగ్య పథకం, ఆరోగ్య సురక్ష పథకాలకు సంబంధించి తమ ఆసుపత్రిలో ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహిస్తామని పీఆర్వో ఎస్.అశోక్ వివరించారు. కార్యక్రమంలో సిబ్బంది సునీత, వీణ పాల్గొన్నారు.



ఆరుగొలను గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ

ఆరుగొలను (తాడేపల్లిగూడెం గ్రామీణ), న్యూస్‌టుడే: గూడెం మండలం ఆరుగొలనులోని ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనంద్‌బాబు శనివారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల తరగతి గదులను, వసతిగృహాలను, భోజన హాలును పరిశీలించారు. విద్యార్థులు ఎలా చదువుతున్నారు? పాఠ్యాంశాలను ఉపాధ్యాయులు అర్థమయ్యే రీతిలో బోధిస్తున్నారా? లేదా వంటి వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదుల భవనం శిథిలావస్థకు చేరుకుని శ్లాబు పెచ్చులూడిపోవటంతో త్వరితగతిన మరమ్మతులు నిర్వహించాలని ఆదేశించారు. పాఠశాల భవనం, ఉపాధ్యాయుల నివాస గృహాలు శిథిలావస్థకు చేరుకోవటంతో పెచ్చులూడుతున్నాయని ప్రిన్సిపల్ ఎంవీ. సూర్యారావు, ఉపాధ్యాయులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కొత్త భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇజ్రాయేలు, సోమ్లా నాయక్, చంద్రశేఖర్, సత్యనారాయణ, శ్రీరామమూర్తి, వెంకటేశ్వరరావు, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.




వసతి గృహాన్ని పరిశీలిస్తున్న ఆనంద్‌బాబు

యువత కోడిపందేలకు దూరంగా ఉండాలి

దండగర్ర, కడియద్ద (తాడేపల్లిగూడెం గ్రామీణ), న్యూస్‌టుడే: యువత కోడిపందేలకు దూరంగా ఉండాలని గ్రామీణ సీఐ ఎన్.రాజశేఖర్ సూచించారు. మండలంలోని దండగర్ర, కడియద్ద గ్రామాల్లో శనివారం రాత్రి స్థానికులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ సంప్రదాయం పేరుతో కోడి పందేలు, గుండాట, పేకాట వంటి జూద క్రీడల్లో పాల్గొని జీవితాలను దుర్భరం చేసుకోవద్దని హితవు పలికారు. సంక్రాంతికి ముగ్గుల పోటీలు, కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, షటిల్ బ్యాడ్మింటన్ వంటి పోటీలను నిర్వహించుకోవాలని పేర్కొన్నారు. గ్రామీణ ఎస్సై బాదం శ్రీనివాసరావు మాట్లాడుతూ కోడి పందేలను కాకుండా సంప్రదాయ ఆటలను ప్రోత్సహించాలని తెలిపారు. గ్రామాల్లో ఎవరైనా కోడి పందేలు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సర్పంచి టీవీ.రమణ అధ్యక్షత వహించారు. ఆర్ఐ బొడ్డేపల్లి దుర్గాప్రసాద్, ఏఎస్సై కృష్ణాజీ పాల్గొన్నారు.

పెంటపాడు, న్యూస్‌టుడే: సంక్రాంతి పురస్కరించుకుని కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ అల్లాడి రమణ హెచ్చరించారు. స్థానిక మండల కార్యాలయంలో సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, గ్రామస్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ గతంలో కోడిపందేలు నిర్వహించిన గ్రామాల్లో 144 సెక్షన్ అమలు చేస్తామన్నారు. కోడిపందేల నిరోధానికి ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. ఎస్సై వి.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సంక్రాంతి పండగ వరకు పోలీస్ చట్టం 30 అమలు చేస్తామన్నారు. ప్రదర్శనలు, సభల నిర్వహణకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు పాశం బుల్లి వెంకటరమణారావు, ఎంపీడీవో మల్లికార్జునరావు, ఎక్సైజ్ ఎస్సై శ్రీనివాసబాబు, ఈవోపీఆర్డీ రమణారావు పాల్గొన్నారు.



అనుమానాస్పద స్థితిలో యువతి మృతి

రామారావుపేట (తాడేపల్లిగూడెం అర్బన్), న్యూస్‌టుడే: ఉరి వేసుకుని అనుమానాస్పద స్థితిలో యువతి మృతి చెందిన ఘటన శనివారం అర్ధరాత్రి తాడేల్లిగూడెం పట్టణంలో చోటుచేసుకుంది. పట్టణ పోలీసుల కథనం మేరకు గూడెం మండలం కలవలపల్లి గ్రామానికి చెందిన ముప్పిడి లక్ష్మి(26) (తబిత) పట్టణంలోని వైభవ్ ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తోంది. ఆసుపత్రి పైఫ్లోర్‌లో సిబ్బందికి కేటాయించిన గదుల్లోనే నివాశం ఉంటోంది. ఎప్పటిలాగానే విధులు పూర్తయిన అనంతరం గదిలోకి చేరుకున్న ఆమె ఎవరూ లేని సమయం చూసి గాలి పంకాకు ఉరి వేసుకుని మృతి చెందింది. ఆసుపత్రి సిబ్బంది పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు సంఘటన స్థలాన్ని సందర్శించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పట్టణ ఎస్సై ఆంజనేయులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



లక్ష్మి(పాతచిత్రం)

తణుకు

15మంది బైండోవర్

ఇరగవరం, న్యూస్‌టుడే: సంక్రాంతి నేపథ్యంలో కోడిపందేలు, ఇతర జూదాలు నిర్వహించకుండా ముందస్తు చర్యల్లో భాగంగా 15మందిని బైండోవర్ చేసినట్లు తహశీల్దార్ జి. మమ్మీ శనివారం తెలిపారు. అలాగే గ్రామాల్లో నిఘా పెట్టాలని సిబ్బందిని ఆదేశించారు.

తులసీ దళాలతో అర్చన

ఇరగవరం, న్యూస్‌టుడే: గోటేరు, తూర్పువిప్పర్రు, అయినపర్రు,రేలంగిలో వేంచేసి ఉన్న వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తులసీ దళాలతో అర్చన చేశారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. అలాగే కె. ఇల్లిందలపర్రు ఉమా చోడేశ్వరస్వామి ఆలయంలో అభిషేకాలు నిర్వహించారు.

రంగవల్లులకు.. ఆహ్వానము


ముగ్గులు... మహిళల సృజనకు వేదికలు. ధనుర్మాసం వచ్చిందంటే చాలు ఇంటి ముంగిట వేసే రంగవల్లుల్లో ప్రావీణ్యాన్ని చూపించాలని ప్రతీ ఒక్కరు ఆరాటపడుతుంటారు. అలా మీరు వేసిన ముగ్గును ముద్రణలో చూడాలని అనుకుంటున్నారా..! ఆ అవకాశం మీకు 'ఈనాడు' కల్పిస్తోంది. చేయాల్సిందల్లా.. ఇంటి ఆవరణలో మీరు వేసిన ముగ్గుతోపాటు ఫొటో దిగి.. మీ పేరు, ఊరు, మండలం జతపరిచి వాట్సాప్‌లో కింది ఇచ్చిన నంబరుకు పంపించడమే. ఫొటో ప్రచురణ తుది నిర్ణయం నిర్వాహకులదే.

వాట్సాప్ నంబరు

96186 78906



మీసాల మౌనిక తణుకు



లక్ష్మీకుమారి, సజ్జాపురం



సి.హెచ్.దీప్తి అత్తిలి



వి. లక్ష్మీ తణుకు



హర్షిత, తణుకు



మాటూరి లక్ష్మీ అపర్ణ, అత్తిలి

సంక్షేమ ఫలాలు అర్హులకు చేరేలా కృషి చేయాలి

తణుకు, న్యూస్‌టుడే: ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులకు చేరేలా అందరూ కృషి చేయాలని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కేఎస్ జవహర్ అన్నారు. జన్మభూమి-మాఊరులో భాగంగా శనివారం పురపాలక సంఘ పరిధి 5, 6, 7, 8 వార్డుల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం కుల, మతాలకు అతీతంగా అర్హులకు ఇళ్లు, పింఛన్లు, చంద్రన్న బీమా, ఆరోగ్య పథకాలను పారదర్శకతతో అమలుచేస్తోందన్నారు. ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ తణుకు పట్టణానికి 6,500 గృహాలు మంజూరయ్యాయని, మొదటి విడతగా 2,920 నిర్మించి.. లబ్ధిదారులకు అందజేస్తామన్నారు. అంతకు ముందు అంగన్‌వాడీ, ఆరోగ్య, పశుసంవర్ధక శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంగళ్లను పరిశీలించారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు చేశారు. సజ్జాపురం ప్రాంత అభివృద్ధికి ఆర్థికంగా సహకరిస్తున్న పారిశ్రామికవేత్త మల్లిన రామచంద్రరావును సన్మానించారు. నూతనంగా మంజూరైన పింఛన్లు, రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. మున్సిపల్ ఛైర్మన్ పరిమి వెంకన్నబాబు, ఏఎంసీ ఛైర్మన్ తోట సూర్యానారాయణ, మాజీ ఛైర్మన్ డాక్టర్ దొమ్మేటి వెంకటసుధాకర్, కౌన్సిలర్లు తణుకు రేవతి, ఉండ్రాజవరపు హేమలత, పెరవలి రామకృష్ణ, గోవిందరాజు పాల్గొన్నారు.



అంగళ్లను పరిశీలిస్తున్న మంత్రి జవహర్, ఎమ్మెల్యే ఆరిమిల్లి



సభలో పాల్గొన్న ప్రజలు

ఆధార్ అనుసంధానం కాని వారికి కూడా సరకులు

కాకిలేరు, గోటేరు, అయినపర్రు, ఓగిడి (ఇరగవరం), న్యూస్‌టుడే: ఆధార్ అనుసంధానం కాని రేషన్ కార్డు దారులకు కూడా సరకులు అందేలా చూస్తామని తహశీల్దార్ జి. మమ్మీ చెప్పారు. కాకిలేరు, అయినపర్రు, గోటేరు, ఓగిడి గ్రామాల్లో శనివారం జన్మభూమి-మాఊరు సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ గ్రామాల వారీగా జాబితాలు తయారు చేసి, అర్హులైన వారికి సరకులు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గోటేరులో ఇళ్ల స్థలాలు ఇవ్వాలని పేదలు కోరగా.. స్థల సేకరణ చేశామని, త్వరలోనే ఇస్తామని పేర్కొన్నారు. అనంతరం ముగ్గుల పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. విద్యార్థులకు ఉపకార వేతనాలు, చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. సర్పంచులు గరగ నాగ వెంకట్రావు, పట్టెం కనకరత్నం, బొంతా పల్లమ్మ, కానురు సుధ, ఎంపీపీ గొర్తి లక్ష్మి, జడ్పీటీసీ సభ్యుడు చుక్కా సాయిబాబు, మండల ప్రత్యేక అధికారి ధనుంజయరావు తదితరులు పాల్గొన్నారు.



కాకిలేరులో చంద్రన్న కానుకలు అందజేస్తున్న దృశ్యం



ఎస్కేఎస్డీ విద్యార్థినుల ప్రదర్శన

కళాశాలల్లో..

తణుకు పాతూరు, న్యూస్‌టుడే: జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎస్సీబీఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. రింగ్, భరతనాట్యం, నాటికలు, దేశభక్తి గీతాలు వంటి పలు అంశాలలో పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ బి.రామలక్ష్మి, జి.ప్రభాకరరావు పాల్గొన్నారు.

☛ స్థానిక ఎస్కేఎస్డీ మహిళా జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్ల ఆధ్వర్యంలో పట్టణంలోని 5, 6 వార్డుల్లో ప్రదర్శన నిర్వహించి, ప్రజలకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థిని జి.నిహారిక జన్మభూమి కార్యక్రమ ప్రాధాన్యాన్ని వివరించారు. ప్రిన్సిపల్ మల్లిన రాజేంద్రప్రసాద్, డి.కుమారస్వామి పాల్గొన్నారు.

తెదేపా హయాంలోనే గ్రామాల అభివృద్ధి

పాలి, వరిఘేడు (అత్తిలి), న్యూస్‌టుడే: తెదేపా హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని అత్తిలి ఎంపీపీ కేతా సత్యనారాయణ అన్నారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు మండలంలోని పాలి, వరిఘేడు గ్రామాల పంచాయతీ కార్యాలయాల వద్ద శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా రేషన్ కార్డులు, పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు.

1 నుంచి జీఎస్టీ నూతన వేబిల్లు విధానం

తణుకు, న్యూస్‌టుడే: దేశ వ్యాప్తంగా వచ్చే నెల ఒకటి నుంచి జీఎస్టీ నూతన వేబిల్లు విధానం అమల్లోకి వస్తుందని వాణిజ్య పన్నుల శాఖ అసిస్టెంట్ కమిషనర్ కేఎస్ఆర్ ఆంజనేయులు తెలిపారు. నూతన వేబిల్లు విధానంపై స్థానిక రోటరీ క్లబ్‌లో వ్యాపారులు, ఎకౌంటెంట్లకు శనివారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈనెల 15 నుంచి 31 వరకు కొత్త విధానం ప్రయోగాత్మకంగా ఆన్‌లైన్‌లో అమల్లో ఉంటుందని, వచ్చే నెల నుంచి పక్కాగా అమలవుతుందని వెల్లడించారు. అనంతరం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో వాణిజ్య పన్నుల శాఖ అసిస్టెంట్ సహాయ కమిషనర్ రమాదేవి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు గమిని రాజా, ఎకౌంటెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకట్రావు, తణుకు 1,2 సర్కిళ్ల ఏసీటీవోలు వీరభద్రరావు, స్వామి, రమేష్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వాణిజ్య పన్నుల శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఆంజనేయులు

ఆలయ హుండీ ఆదాయం లెక్కింపు

దువ్వ (తణుకు పాతూరు), న్యూస్‌టుడే: తణుకు మండలం దువ్వలో వేంచేసి ఉన్న దానేశ్వరి అమ్మవారి ఆలయ హుండీ ఆదాయాన్ని శనివారం లెక్కించారు. 52 రోజులకు గాను రూ. 5,72,178 సమకూరినట్లు ఆలయ ఈవో సురేష్‌నాయుడు తెలిపారు. దేవాదాయ శాఖ తనిఖీదారు ఆర్. బాలాజీరాంప్రసాద్ లెక్కింపును పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ శిరిగిశెట్టి కల్కిమూర్తి, సూరయ్య, రాము, వీరాస్వామి, ఆలయ పర్యవేక్షకులు పులపర్తి రాంబాబు పాల్గొన్నారు.



హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న దృశ్యం

తణుకు	
వెంకటేశ్వర	హలో
శ్రీచిత్ర	జుమంజీ
నరేంద్ర	అమెజాన్ ఎడ్వెంచర్
మినీ నరేంద్ర	మోహినిపిశాచి-2
ప్రత్యూష	ఎంసీఏ
ప్రత్యూష మినీ	రాజాదిగ్రేట్
ప్రత్యూష డిజిటల్	శ్రీ చిలుకూరి బాలాజీస్వామి
లక్ష్మి	ఒక్క క్షణం
లక్ష్మి మినీ	టూ కంట్రీ
అత్తిలి	
వెంకట్రామ	ఎంసీఏ
కనకదుర్గ	ఒక్క క్షణం

వెంకన్న ఆలయంలో ప్రత్యేక పూజలు

పైడిపర్రు (తణుకు), న్యూస్‌టుడే: ధనుర్మాసం సందర్భంగా పైడిపర్రులో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత బాలవేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పల్లకి సేవ చేసి, స్వామిని ప్రత్యేకంగా పూలతో అలంకరించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్య స్వామిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి

అత్తిలి, న్యూస్‌టుడే: అత్తిలిలో కొలువై ఉన్న శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామిని హైకోర్టు న్యాయమూర్తి బి.శివశంకరరావు శనివారం దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. తొలుత ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అత్తిలి ఎస్సై వీఎస్ వీరభద్రరావు బందోబస్తు నిర్వహించారు.


అత్తిలి సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో హైకోర్టు న్యాయమూర్తి శివశంకరరావు

చిరు ప్రాయం.. ఆలోచన అమోఘం!

❖ గణిత విజ్ఞాన ప్రదర్శనలో ప్రతిభ ❖ జాతీయ స్థాయికి ఎంపిక


నెల్లూరులో రాష్ట్రస్థాయి బహుమతి అందుకుంటూ

తణుకు పాతూరు, న్యూస్‌టుడే: చిట్టి బుర్రల్లో గట్టి ఆలోచనలు తలెత్తుతున్నాయి. వాటిని ఆచరణలో పెట్టి అబ్బురపరుస్తున్నారు. ఇటీవల పాలకొల్లు మండలం ఉల్లంపర్రులో ఓ ప్రైవేటు పాఠశాలలో నిర్వహించిన జిల్లాస్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనలో పట్టణంలోని రూట్స్ పాఠశాల విద్యార్థులు కె.రాజేష్, ఎం.పంచముఖి రూపొందించిన గణిత శాస్త్ర బోధనోపకరణాల నమూనా జిల్లాస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి.. రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు ఎంపికైంది. ఈనెల 3 నుంచి 5 వరకు నెల్లూరులో నిర్వహించిన బాలల వైజ్ఞానిక గణిత, పర్యావరణ ప్రదర్శనలో కూడా గెలుపొంది.. ఈనెల 7 నుంచి 12 వరకు హైదరాబాద్‌లో నిర్వహించే సదరన్ ఇండియా జాతీయ స్థాయి విజ్ఞాన ప్రదర్శనకు ఎంపికైంది. గణితంలోని క్లిష్టమైన అంశాలకు సులువుగా సమాధానాలు రాబట్టే విధానాలను వారు ప్రదర్శించారు.

నమూనా ఉపయోగాలు ఇలా..

సాధారణంగా ఎక్కువ మంది గణిత థీరమ్స్‌ను బట్టీపడుతుంటారు. అలాకాకుండా వాటిని అర్థం చేసుకుని.. ఎక్కువ కాలం గుర్తుంచుకునే విధానాన్ని విద్యార్థులు రూపొందించారు. ఉదాహరణకు వృత్తంలో ఉండే ప్రాపర్టీస్, గణాంకాలలో ఉండే మీడియన్, మోడ్ సూత్రాన్ని అర్థవంతంగా విశ్లేషించడం వల్ల అందులో ఉన్న ప్రతీ అంశం సులభంగా అవగతమవుతుంది. ఇలా విద్యార్థులు తమ ఉమ్మడి ఆలోచన ద్వారా గణిత శాస్త్రాన్ని సులభంగా బోధించే పద్ధతులను విశదీకరించారు.


నమూనాలను చూపుతున్న విద్యార్థులు

ఆనందంగా ఉంది

నాతోటి విద్యార్థితో కలిసి నమూనా రూపొందించడం ఆనందంగా ఉంది. ఇది ప్రతీ విద్యార్థికి ఉపయుక్తంగా ఉంటుంది. ఉపాధ్యాయులు అందించిన సలహాలు బాగా ఉపయోగపడ్డాయి. భవిష్యత్తులో ఐఏఎస్ అధికారి కావాలనేది నా ఆశయం.

-కె.రాజేష్, విద్యార్థి

గణితమంటే ఇష్టంతో..

నాకు గణితమంటే ఇష్టం. దీంతో సలభమైన సూత్రాలను రూపొందించాలనే ఆలోచన కలిగింది. నాకు వచ్చిన ఆలోచననే నమూనా రూపంలోకి తీసుకువచ్చా. భవిష్యత్తులో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ కావాలనేది నా లక్ష్యం.

-ఎం.పంచముఖి, విద్యార్థి

జాతీయ సమైక్యతా శిబిరానికి ఎంపిక

కె.ఇల్లిందలపర్రు (ఇరగవరం), న్యూస్‌టుడే: గుంటూరు జిల్లా బాపట్లలో ఈనెల 8నుంచి 19 వరకు నిర్వహించే జాతీయ సమైక్యతా శిబిరానికి కె.ఇల్లిందలపర్రు ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు ఎన్‌సీసీ క్యాడెట్లు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు భరణీకుమార్ శనివారం తెలిపారు. బొబ్బిలి వెంకట కిశోర్, బొర్రా రాంబాబు, కారెం దొరబాబు ఎంపికైనట్లు ఎన్‌సీసీ కమాండింగ్ అధికారి(నరసాపురం) కెప్టెన్ కేసీఎస్ రావు సమాచారం అందించినట్లు వెల్లడించారు. ఆయా విద్యార్థులను పలువురు అభినందించారు.


ఎంపికైన ఎన్‌సీసీ విద్యార్థులతో అధికారులు, ఉపాధ్యాయులు

ధర్నా విజయవంతానికి పిలుపు

తణుకు, న్యూస్‌టుడే: సీపీఎస్ రద్దుపై ఈనెల 9న తణుకులో నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని ఏపీ ఎన్జీవో తణుకు తాలుకా అధ్యక్షుడు కేఎన్‌వీ నరసరాజు పిలుపునిచ్చారు. సన్నాహక కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎన్జీవో హోమ్‌లో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీపీఎస్‌ను రద్దు చేసే వరకు ప్రభుత్వ ఉద్యోగులు ఉద్యమించాలన్నారు. అనంతరం ట్రెజరీ అధికారి దాసరి కృష్ణంరాజుకు ధర్నా పత్రాలను అందజేసి, ఆహ్వానించారు. కార్యక్రమంలో సంఘ కార్యదర్శి కేవీ సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడు పి.శ్రీనివాసులు, యూటీఎఫ్ నాయకులు పి.విష్ణుమూర్తి, టీజే జయకుమార్, ఏపీటీఎఫ్, ఎస్టీయూ నాయకులు వి.రామమోహన్, కె.సతీష్‌కుమార్, వైవీఎస్‌బీ రాయుడు, కె.ఉమామహేశ్వరరావు, జె.వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కోడి పందేలు నిర్వహించకుండా చర్యలు


పోలీసులకు సూచనలు చేస్తున్న తహశీల్దార్ సత్యవతి

తణుకు, న్యూస్‌టుడే: హైకోర్టు ఆదేశాల మేరకు కోడిపందేలు, జూదాలు వంటివి నిర్వహించకుండా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ సత్యవతి పోలీసులకు సూచించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తణుకు మండల, పట్టణ పోలీసులు, రెవెన్యూ అధికారులతో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పట్టణ ఎస్సై డి.ఆదినారాయణ, పోలీసు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

సజ్జాపురం (తణుకు), న్యూస్‌టుడే: సంక్రాంతి సందర్భంగా కోడిపందేలు నిర్వహిస్తే చర్యలు తప్పవని పట్టణ ఎస్సై డి.ఆదినారాయణ హెచ్చరించారు. పట్టణంలో గతంలో ఏర్పాటు చేసిన బరుల వద్ద యువతకు అవగాహన కల్పించారు. అనంతరం హెచ్చరికలతో కూడిన బ్యానర్లు ఏర్పాటు చేశారు. ముందస్తు చర్యగా 15 మందిని బైండోవర్ చేసినట్లు ఎస్సై వెల్లడించారు.

అత్తిలి, న్యూస్‌టుడే: సంక్రాంతి పండుగ నేపథ్యంలో కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అత్తిలి ఎస్సై వీరభద్రరావు హెచ్చరించారు. ఈమేరకు తహశీల్దారు జి.కనకరాజు, జేఏసీ సభ్యులతో శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించి.. చర్చించినట్లు చెప్పారు. అత్తిలిలోని గంటావారిపుంత, కేఎస్ గట్టు గ్రామాల్లోని పాత బరుల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పందేల నిమిత్తం ఎవరైనా బరులు సిద్ధం చేసినా, స్థలాలు ఇచ్చినా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలి


దువ్వలో అధ్యయన సామగ్రిని అందజేస్తున్న ఎంపీపీ అనంతలక్ష్మి, జడ్పీటీసీ సభ్యుడు బులిదొరరాజు

తణుకు పాతూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వం అందించే అధ్యయన సామగ్రిని ఉపయోగించుకుని పదో తరగతిలో నూరుశాతం ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు, విద్యార్థులు కృషి చేయాలని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు జిల్లాపరిషత్ ఆధ్వర్యంలో రూపొందించిన అధ్యయన సామగ్రిని శనివారం ఆయన అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు బందెల శ్రీకాళహస్తీశ్వరుడు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పురపాలక ఛైర్మన్ పరిమి వెంటేశ్వరరావు, ఏఎంసీ ఛైర్మన్ తోట సూర్యనారాయణ, కలగర వెంకటకృష్ణ, వంటెద్దు రాజా పాల్గొన్నారు.

❖ తణుకు మండలం తేతలి, దువ్వ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన పదో తరగతి విద్యార్థులకు అధ్యయన సామగ్రిని శనివారం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కట్టా అనంతలక్ష్మి, జడ్పీటీసీ సభ్యుడు ఆత్మకూరి బులిదొరరాజు, మాజీ సభ్యుడు సూర్యారావు, దువ్వ సర్పంచి ధనాల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నేడు 5కే పరుగు

ఉండి, న్యూస్‌టుడే: జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం 6.30 నుంచి 7.30 గంటల మధ్య 5కే పరుగు నిర్వహిస్తున్నట్లు భీమవరం డీవైఈవో మద్దూరి సూర్యనారాయణమూర్తి తెలిపారు. ఉండి ఉన్నత పాఠశాలలో జరిగే ఈకార్యక్రమానికి అధికారులు, 9, 10 తరగతులు విద్యార్థులు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు.

దుప్పట్లు, పండ్లు పంపిణీ

జక్కరం (కాళ్ల), న్యూస్‌టుడే: జక్కరం గ్రామంలోని వృద్ధులకు కోలనపల్లి గ్రామానికి చెందిన వేగేశ్న వెంకటరామరాజు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు రామ్మూర్తిరాజు సుమారు 50 మంది వృద్ధులు, కార్మికులకు దుప్పట్లు, పండ్లు, బిస్కెట్లు శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో కురిశేటి మనోజ్, శ్రీనివాసఅప్పారావు, చేకూరి భోగరాజు, అల్లు శ్రీనివాస్, చుండూరి అంజిబాబు పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలి

ఆకివీడు, న్యూస్‌టుడే: గ్రామీణ క్రీడలను ప్రభుత్వం ప్రోత్సహించాలని వైకాపా నాయకుడు అంబటి రమేష్ అన్నారు. సంక్రాంతి యువజనోత్సవాల్లో భాగంగా డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈనెల 10 నుంచి ప్రారంభం కానున్న రాష్ట్ర స్థాయి ఆటల పోటీలకు సంబంధించిన గోడపత్రాన్ని శనివారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోడి పందేలు, పేకాట వంటి జూదాలకు వ్యతిరేకంగా డైఫీ గత 35ఏళ్లు గా క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. పోటీలో ప్రథమ విజేతకు బంగారు పతకం అందిస్తామని నిర్వాహక కమిటీ కన్వీనర్ ఎం.లెనిన్ బాబు చెప్పారు. కార్యక్రమంలో డైఫీ నాయకులు డోకల రవితేజ, ధనుష్, సుందరయ్య, గేదెల అప్పారావు, రాంబాబు, శివ తదితరులు పాల్గొన్నారు.


ఆటల పోటీల గోడపత్రాన్ని ఆవిష్కరిస్తున్న వైకాపా నాయకుడు రమేష్, డైఫీ నాయకులు

ఆకట్టుకున్న ప్రదర్శనలు

ఉండి, న్యూస్‌టుడే: ఉండి పంచాయతీ కార్యాలయ ఆవరణలో స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థులు కోలాట నృత్యం, పిరమిడ్, స్వచ్ఛభారత్, దేశభక్తి ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. అనంతరం కబడ్డీ పోటీలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు ముదునూరి శివరామరాజు ఆధ్వర్యం వహించారు. సర్పంచి ముదునూరి విజయ, గ్రామ కార్యదర్శి పద్మావతితో పాటు ఉపాధ్యాయులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ సేవలు ప్రారంభం

కోపల్లె, వేంపాడు (కాళ్ల), న్యూస్‌టుడే: మండలంలోని కోపల్లె, వేంపాడు గ్రామాల్లో భీమవరం ఆదిత్య విద్యాసంస్థల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు వారం రోజులపాటు సేవలు అందించనున్నట్లు ఆ విద్యాసంస్థల డైరెక్టరు ఎం.శ్రీనివాస్ తెలిపారు. శనివారం ఆయా గ్రామాల్లో సేవల ప్రారంభ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ అనురాధ, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్తలు సత్యనారాయణ, సురేష్, సర్పంచులు నాజాన ధనాజీరావు, దాసరి ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

10 నుంచి క్రికెట్ పోటీలు

మోగల్లు (పాలకోడేరు), న్యూస్‌టుడే: మోగల్లులో అల్లూరి సీతారామరాజు స్మారక క్రికెట్ పోటీలు ఈనెల 10 నుంచి 15వ తేదీ వరకు నిర్వహిస్తామని డీవైఎఫ్ఐ నాయకుడు కె.క్రాంతిబాబు ప్రకటనలో శనివారం తెలిపారు. ఈనెల 9 లోపు 95333 22223 చరవాణి నెంబర్‌లో సంప్రదించి జట్ల పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

అగ్ని ప్రమాద బాధితులకు ఇళ్లు మంజూరు చేయాలి

ఉండి, న్యూస్‌టుడే: అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన ఉండిలోని బుడగ జంగాలుల కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేసి ఆదుకోవాలని ఆసంఘం జిల్లా అధ్యక్షుడు ఇంగువ చిన సత్యనారాయణ డిమాండ్ చేశారు. అగ్ని ప్రమాద బాధితులకు దుప్పట్లు, బియ్యం, నిత్యావసర సరకులను శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘ జిల్లా కార్యదర్శి ప్రసాదం ఏడుకొండలు, సంయుక్త కార్యదర్శి టేకు నరసింహమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

రచయితల సంఘం కాలమానిని ఆవిష్కరణ

ఆకివీడు, న్యూస్‌టుడే: జిల్లా రచయితల సంఘం 2018 కాలమానిని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కాకర్ల రాజరాజేశ్వరి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనేక ప్రక్రియల్లో రచనలు చేసి, సమాజాన్ని ప్రభావితం చేసిన 40 మంది కవులు, రచయితలతో కూడిన కాలమానిని సందేశాత్మకంగా ఉందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం, తెలుగుభాష అభ్యున్నతికి దోహదపడేలా నేటి తరం కవులు, రచయితలు కృషి చేయాలని సంఘ అధ్యక్షుడు పెంకి విజయ్ కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోపీ, ప్రసాద్, నాగబాబు, పెద్దిరాజు, సత్యరమేష్, మేరీ సుజాత, రవివర్మ, సింహాద్రి పాల్గొన్నారు.

ముగ్గురి బైండోవర్

పాలకోడేరు, న్యూస్‌టుడే: సంక్రాంతి సందర్భంగా కోడిపందేలు, పేకాట వంటి జూదాలు నిర్వహించకుండా బైండోవర్ కేసులు నమోదు చేస్తున్నట్లు పాలకోడేరు ఎస్సై వెంకటేశ్వరరావు తెలిపారు. గొల్లలకోడేరు గ్రామానికి చెందిన ముగ్గురిని బైండోవర్ చేసినట్లు వెల్లడించారు.

చతికిలబడటమా.. అరికట్టడమా!

- సంక్రాంతి జూదాల నియంత్రణపై అధికారుల, ఉరుకులు పరుగులు
- హైకోర్టు ఆదేశాలతో పటిష్ఠ చర్యలకు శ్రీకారం

ఆకివీడు, న్యూస్‌టుడే: కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామంటూ గత కొన్నేళ్లుగా అధికారులు చేస్తున్న హెచ్చరికలు చివరకు సంప్రదాయం పేరుతో చతికిలబడుతున్నాయి. ఈ ఏడాది ఎట్టి పరిస్థితుల్లో పందేలు జరగడానికి వీలు లేదని రాష్ట్ర హైకోర్టు సూచన మేరకు జిల్లా స్థాయి యంత్రాంగం నుంచి వస్తున్న ఆదేశాలతో సంక్రాంతికి వారం రోజుల ముందు నుంచే మండల స్థాయి అధికారులు ఉరుకులు, పరుగులు పెడుతున్నారు. ఎక్కడికక్కడ కింది స్థాయి సిబ్బందితో సమావేశాలు నిర్వహిస్తూ జూదాలపై కఠినంగా వ్యవహరించాలని సూచిస్తున్నారు. అలాగే ముందస్తు బైండోవర్లు, హెచ్చరికలు చేస్తున్నారు. చట్టాన్ని ధిక్కరించవద్దంటూ ప్రధాన కూడళ్లలో ఫెక్సీలు ఏర్పాటు చేస్తున్నారు.

సంప్రదాయం ముసుగులో జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆకివీడు తహశీల్దార్ నాగార్జునరెడ్డి, ఎస్సై సుధాకర్‌రెడ్డి హెచ్చరించారు. ఈమేరకు సిబ్బందితో శనివారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి.. బరులు ఏర్పాటు చేసే ప్రదేశాలను గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నిర్వాహకులు ప్రస్తుతం ఎలా ఉన్నా.. సంక్రాంతికి రెండు రోజుల ముందు పరిస్థితులను మార్చేస్తారని గుర్తు చేశారు. ఈ సారి తమ వైపు నుంచి ఎటువంటి వైఫల్యం లేదనే విషయాన్ని న్యాయస్థానానికి తెలియజెప్పేందుకు మల్లగుల్లాలు పడుతున్నారు. ముగ్గురు సభ్యులతో ప్రత్యేక బృందంగా ఏర్పడి మండలంలోని అన్నీ గ్రామాల్లో తిరుగుతూ పరిస్థితులను అంచనా వేస్తున్నారు.

నిర్వాహకులకు కౌన్సెలింగ్

సంక్రాంతి పేరుతో కోడిపందేలు, పేకాట, గుండాటలు ఆడితే కఠినంగా వ్యవహరిస్తామని నరసాపురం డీఎస్పీ టి.ప్రభాకర్‌బాబు తెలిపారు. ఆకివీడు వచ్చిన ఆయన ఎస్సై సుధాకర్‌రెడ్డితో కలిసి కోడిపందేల నిర్వాహకులకు కౌన్సెలింగ్ చేశారు.


పేట్రిక్ నగర్‌లో పందెం నిర్వహించే ప్రాంతంలో ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డులను పరిశీలిస్తున్న అధికారులు

గతేడాది నమోదైన కేసులు ఇలా

గతేడాది ఆకివీడు పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల వివరాలు ఇలా ఉన్నాయి. 2017 జనవరి నుంచి 2018 జనవరి 5వ తేదీ వరకు 20పేకాట స్థావరాలపై దాడులు చేసి, 141 మందిని అరెస్టు చేసి రూ.17.50 లక్షలు , అలాగే కోడి పందేలు ఆడుతున్న 14 ప్రాంతాల్లో 70 మంది నుంచి రూ.1.37లక్షలు స్వాధీనం చేసుకుని నిందితులను కోర్టులో ప్రవేశపెట్టారు. ఇక బైండోవర్ల విషయానికొస్తే ఇప్పటి వరకు 14 మందిని చేసినట్లు ఎస్సై సుధాకర్‌రెడ్డి వెల్లడించారు.

పేదల సంక్షేమం, గ్రామాల అభివృద్దే లక్ష్యం కావాలి: మంత్రి పితాని

సిద్దాపురం (ఆకివీడు గ్రామీణ), న్యూస్‌టుడే: ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలని.. అనంతరం పేదల సంక్షేమం, గ్రామాల అభివృద్ధే లక్ష్యం కావాలని మంత్రి పితాని సత్యనారాయణ అన్నారు. సిద్ధాపురం పంచాయతీ కార్యాలయం ఆవరణలో శనివారం నిర్వహించిన 'జన్మభూమి- మాఊరు' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మూడున్నరేళ్లుగా ప్రభుత్వం చేస్తున్న కృషి ఫలితంగా అర్హులకు సంక్షేమ ఫలాలు దక్కుతున్నాయని చెప్పారు. గ్రామాల్లో నిరంతరాయంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా కృషి చేయాలని పేర్కొన్నారు. కొల్లేరు సమస్య పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని తెలిపారు. అనంతరం నూతనంగా మంజూరైన రేషన్‌కార్డులు, పింఛన్లను లబ్ధిదారులు అందజేశారు. సిద్ధాపురం ప్రధాన రహదారి నిర్మాణం, తదితర సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే శివరామరాజు వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర హస్త కళల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ పాలి ప్రసాద్, డీసీసీబీ ఛైర్మన్ ముత్యాల వెంకటేశ్వరావు(రత్నం), ఏఎంసీ ఛైర్మన్ మోటుపల్లి రామవరప్రసాద్, జన్మభూమి ప్రత్యేక అధికారి ఆదిశేషు, జడ్పీటీసీ సభ్యురాలు మన్నె లలితాదేవి, సర్పంచి తోట శివాజి, ఎంపీటీసీ సభ్యురాలు గురివెల్లి వెంకటలక్ష్మి, భూపతిరాజు తిమ్మరాజు తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మంత్రి పితాని సత్యనారాయణ

ఉండి మండలంలో..

చిలుకూరు, వెలివర్రు (ఉండి), న్యూస్‌టుడే: శివారు ప్రాంతాల ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరందించేందుకు అవసరమైన నిధులు కేటాయిస్తామని ఎమ్మెల్యే శివరామరాజు తెలిపారు. వెలివర్రు, చిలుకూరు గ్రామాల్లో సర్పంచులు సానబోయిన వెంకట దుర్గారావు, రుద్రరాజు బంగార్రాజుల అధ్యక్షతన జన్మభూమి -మాఊరు గ్రామ సభలు శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎంపీపీ దలియా లక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు కరిమెరక వెంకట సత్యతులసీ, ఏఎంసీ వైస్ ఛైర్మన్ జుత్తిగ నాగరాజు, నీటి సంఘం అధ్యక్షుడు ముదునూరి వెంకట సోమరాజు, సర్పంచుల ఛాంబర్ మండల అధ్యక్షుడు జుత్తిగ శ్రీనివాస్, వెలివర్రు దేవస్థానం ఛైర్మన్ సతీష్‌రాజు పాల్గొన్నారు. కొత్త రేషన్‌కార్డులు, చంద్రన్న కానుకలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

కాళ్ల మండలంలో..

మాలవానితిప్ప, ఎస్సీబోస్‌కాలనీ (కాళ్ల), న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని శాసనసభ్యుడు శివరామరాజు అన్నారు. మండలంలోని మాలవానితిప్ప, ఎస్సీబోస్‌కాలనీ గ్రామాల్లో 'జన్మభూమి-మా ఊరు' సదస్సులు శనివారం నిర్వహించారు. ఆయా గ్రామాల సర్పంచులు మంతెన యశోద, మేడిది ప్రభుదాసు అధ్యక్షతన జరిగిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ ఆరేటి వెంకటరత్నప్రసాద్, జడ్పీటీసీ సభ్యురాలు శ్రీవెంకటరమణ, కోఆప్షన్ సభ్యుడు జాన్, తెదేపా మండల అధ్యక్షుడు జీవీ నాగేశ్వరరావు, ఉండి డీసీ ఛైర్మన్ ఫణిబాబు, కలవపూడి సహకార సంఘం అధ్యక్షుడు రాంబాబు పాల్గొన్నారు.

గొల్లలకోడేరులో..

గొల్లలకోడేరు (పాలకోడేరు), న్యూస్‌టుడే: జన్మభూమి-మాఊరు కార్యక్రమం గొల్లలకోడేరులో శనివారం నిర్వహించారు. మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. నూతనంగా మంజూరైన రేషన్ కార్డులు, పింఛన్లు, గృహ లబ్ధిదారులకు పత్రా లు అందజేశారు. పంచాయతీ కార్యాలయ ఆవరణలో రంగవల్లుల పోటీలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాలను ఎమ్మెల్యే శివరామరాజు ప్రారంభించారు.

అధ్యయన సామగ్రి అందజేత

పెదకాపవరం (ఆకివీడు గ్రామీణ), న్యూస్‌టుడే: 'జన్మభూమి- మా ఊరు' కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఏడు ఉన్నత పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు అధ్యయన సామగ్రిని శనివారం అందజేసినట్లు ఎంఈవో ఎ.రవీంద్ర తెలిపారు.

గొల్లలకోడేరులో ఫ్లెక్సీల వివాదం

గొల్లలకోడేరు, (పాలకోడేరు), న్యూస్‌టుడే: గొల్లలకోడేరులోని రహదారులు భవనాలశాఖ మార్గానికి సమీపంలో వైకాపా, తెదేపా వర్గీయులు ఏర్పాటు చేసిన భారీ ఫ్లెక్సీలపై రెండ్రోజులుగా గ్రామంలో వివాదం నెలకొంది. ఈ విషయమై వైకాపా ఉండి నియోజకవర్గ కన్వీనర్ నరసింహరాజు పాలకోడేరు ఎస్సై వెంకటేశ్వరరావుతో శనివారం మాట్లాడారు. ఎటువంటి వివాదం లేకుండా చూడాలని కోరారు. అయితే ఫ్లెక్సీల వివాదంపై తమకు ఎటువంటి ఫిర్యాదు అందలేదని ఎస్సై తెలిపారు.



ఆకివీడు

విజయ	ఎంసీఏ (మిడిల్‌క్లాస్ అబ్బాయి)
విజయమినీ	హలో!
వెంకటలక్ష్మి	ఒక్క క్షణం
సంగీత	జూలియట్ ఇడియట్

భీమవరం

విజయలక్ష్మీ	ఆక్సిజన్
మహాలక్ష్మి	జుమాంజీ
పద్మాలయఏ/సి	ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయ్)
శ్రీపద్మాలయమినీ	హలో
కిషోర్	ఒక్క క్షణం
కిషోర్‌మినీ	టైగర్ జిందాహై
అన్నపూర్ణ	2 కంట్రీస్

ఉండి

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

మోగల్లు, కోరుకొల్లు, మైప, గరగపర్రు, గొల్లలకోడేరు (పాలకోడేరు), న్యూస్‌టుడే: మోగల్లు విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలోని గ్రామాల్లో ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిచిపోనుంది. సాధారణ మరమ్మతులలో భాగంగా అంతరాయం ఏర్పడుతుందని ఏఈ రాంబాబు తెలిపారు.

డీఈవో ఆదేశాల మేరకు ప్రత్యేక తరగతులు

ఆకివీడు, న్యూస్‌టుడే: ఏలూరు డీఈవో ఆదేశాల మేరకు ఆదివారం ప్రత్యేక తరగతులు నిర్వహించనున్నట్లు ఎంఈవో రవీంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా ఆకివీడు పంచాయతీ కార్యాలయం వద్ద ఉదయం 7 గంటలకు 5కే పరుగు ప్రారంభమవుతుందని చెప్పారు.

స్పందించి.. సాంత్వన చేకూర్చి!

పాలకోడేరు, న్యూస్‌టుడే:

మోగల్లు రొయ్యల పరిశ్రమ సమీపంలోని సాగునీటి కాలువలో గుర్రపుడెక్క, తూడు పేరుకుపోవడంతో నీటి ప్రవాహానికి తీవ్ర ఆటంకంగా మారిన వైనంపై గతనెల 21న 'ఈనాడు'లో ప్రచురితమైన వాట్సాప్ చిత్రానికి జల వనవరుల శాఖ అధికారులు స్పందించారు. తూడు, గుర్రపు డెక్కను తొలగించారు.









కుముదవల్లి మంచినీటి చెరువులో నీరు అడుగంటి రంగుమారింది. దీంతో గ్రామస్థుల పడుతున్న తాగునీటి ఇబ్బందులపై గతనెల 22న 'ఈనాడు'లో ప్రచురితమైన వాట్సాప్ చిత్రానికి పంచాయతీ కార్యదర్శి అప్పారావు స్పందించారు. రంగుమారిన నీటిని తొలగించి కొత్తనీటితో చెరువును నింపారు.

సమస్య: గరగపర్రు శివారులోని చిలుకూరు మురుగునీటి కోడులో తూడు, గుర్రపుడెక్క పేరుకుపోవడంతో యండగండి శివారులోని వరిచేలు ముంపుబారిన పడుతున్నాయి. అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక రైతులు కోరుతున్నారు.

అధికారి: మురుగునీటి బోదెలో తూడు, గుర్రపుడెక్క తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం.

- కె.లీలాశివప్రసన్న , డ్రెయినేజీ శాఖ ఏఈ





సమస్య: విస్సాకోడేరు ఉన్నత పాఠశాల సమీపంలోని కచ్చా కాలువ పూడిపోవడంతో ఆ ప్రాంతంలో దుర్వాసన వెదజల్లుతోంది. నిత్యం విద్యార్థులు, వాహనదారులు ప్రయాణించే ఈ మార్గంలోని కాలువను అభివృద్ధి చేయాలని స్థానికుడు కోరారు.

అధికారి: కచ్చా కాలువ అభివృద్ధికి చర్యలు తీసుకుంటాం. పూడిక తొలగించి మురుగు నీరు నిల్వకుండా చర్యలు తీసుకుంటాం. **- బి.జార్జిప్రసాద్, విస్సాకోడేరు పంచాయతీ కార్యదర్శి**

సమస్య: మోగల్లు శివారు లక్ష్మీనారాయణపురం సమీపంలో పంటబోదెలలోకి నీరు చేరకపోవడంతో సాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. గత 10 రోజులుగా ఇంజిన్‌తో పంటబోదెలోకి నీటిని తోడుకుని దళ్వా సాగు చేస్తున్నాం. పూర్తిస్థాయిలో నీటిని అందించాలని స్థానిక రైతు కోరారు.

అధికారి: మోగల్లు శివారు ప్రాంతానికి నీరు చేరేలా రేలంగి కాలువకు నీటి విడుదలను పెంచుతాం. రెండ్రోజులలో పూర్తిస్థాయిలో నీటిని అందించేందుకు కృషి చేస్తాం. **-జలనవరుల విభాగం ఇన్‌చార్జి డీఈ**



మీకు వాట్సాప్ ఉందా.. స్పందించండి

మీరు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలపై స్పందించండి. యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లేందుకు ఈనాడు వేదికగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా సమస్యను ఫొటో తీసి, పరిస్థితిని క్లుప్తంగా వివరించి.. వాట్సాప్ ద్వారా మీ పేరుతో సహా పంపడమే.

దిగువ నంబర్లకు పంపొచ్చు..

ఆకివీడు: 94401 04042

ఆకివీడు గ్రామీణ: 94412 15569

పాలకోడేరు: 98499 59923

కాళ్ళ: 80085 74524

మరమ్మతులతో ఆగిన బస్సు

సీసలి (కాళ్ల), న్యూస్‌టుడే: భీమవరం నుంచి ప్రయాణికులతో విజయవాడ వెళుతున్న ఆర్టీసీ బస్సు సీసలిలో మరమ్మతులకు గురై ఆగిపోయింది. ఇంజిన్లో సాంకేతిక ఇబ్బందులు తలెత్తడంతో దాదాపు గంటల సేపు బస్సు నిలిచిపోయింది. ఈ ఘటనతో దాదాపు 30 మంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. చివరకు వారంతా మరో బస్సులో విజయవాడ వెళ్లారు.

రంగవల్లులకు.. ఆహ్వానము

ముగ్గులు... మహిళల సృజనకు వేదికలు. ధనుర్మాసం వచ్చిందంటే చాలు ఇంటి ముంగిట వేసే రంగవల్లుల్లో ప్రావీణ్యాన్ని చూపించాలని ప్రతీ ఒక్కరు ఆరాటపడుతుంటారు. అలా మీరు వేసిన ముగ్గును ముద్రణలో చూడాలని అనుకుంటున్నారా..! ఆ అవకాశం మీకు 'ఈనాడు' కల్పిస్తోంది. చేయాల్సిందల్లా.. ఇంటి ఆవరణలో మీరు వేసిన ముగ్గుతోపాటు ఫొటో దిగి.. మీ పేరు, ఊరు, మండలం జతపరిచి వాట్సాప్‌లో కింది ఇచ్చిన నంబరుకు పంపించడమే. ఫొటో ప్రచురణ తుది నిర్ణయం నిర్వాహకులదే.

వాట్సాప్ నంబరు

96186 78906



ఏటుకూరి సరస్వతి, అర్ధమూరు

ఊక ట్రాక్టర్ డ్రైవర్‌పై కేసు నమోదు

విస్సాకోడేరు (పాలకోడేరు), న్యూస్‌టుడే: విస్సాకోడేరు జాతీయ రహదారిపై ట్రాఫిక్ సమస్యలు సృష్టించిన ఊక ట్రాక్టర్ డ్రైవర్‌పై శనివారం కేసు నమోదు చేసినట్లు పాలకోడేరు ఎస్సై వి.వెంకటేశ్వరరావు తెలిపారు. భీమవరం నుంచి పాలకొల్లు వెళుతున్న సమయంలో విస్సాకోడేరులో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లఘించడంతో పాటు, మిగిలిన వాహనదారులకు సమస్యలు సృష్టించినందుకు కేసునమోదు చేశామన్నారు.

తాగునీటి సమస్యతో ప్రజల అవస్థలు

వాండ్రం (ఉండి), న్యూస్‌టుడే: పెరుగుతున్న కాలుష్యంతో స్వచ్ఛమైన మంచినీరు దొరక్క నియోజకవర్గంలోని వివిధ గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వైకాపా ఉండి నియోజకవర్గ ఇన్‌ఛార్జి నరసింహరాజు ఆరోపించారు. వైకాపాతోనే రాజన్న రాజ్యం సాధ్యమని చెప్పారు. గడపగడపకూ వైకాపా, రచ్చబండ, నవరత్నాల ప్రచార కార్యక్రమాలు శనివారం వాండ్రంలో నిర్వహించారు. అల్లూరి వెంకట్రాజు, గులిపల్లి అచ్చారావు, కరిమెరక రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

పాలకోడేరు, న్యూస్‌టుడే: వేంద్ర డెల్టాపేపర్ మిల్లుకు చెరకు పిప్పితో వెళుతున్న ఓ లారీ శుక్రవారం అర్ధరాత్రి పాలకోడేరు శివారులో రహదారి పక్కనే ఉన్న రెండు విద్యుత్తు స్తంభాలను ఢీకొంది. దీంతో అవి విరిగిపోయాయి. ఆసమయంలో తీగలు తెగి సరఫరా నిలిచిపోయింది. డ్రైవర్ మద్యం మత్తే ప్రమాదానికి కారణమని విద్యుత్తు శాఖ ఏఈ రాంబాబు, స్థానికులు తెలిపారు. విరిగిపోయిన స్తంభాలకు సమీపంలో సుమారు 20 కుటుంబాల వారు గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారు. లారీ ఏమాత్రం అదుపుతప్పి వాటిమీదకు దూసుకెళితే పెనుప్రమాదం సంభవించేందని చెప్పారు. లారీ డ్రైవర్‌చే రూ.12వేలు వసూలు చేసి, కొత్త విద్యుత్తు స్తంభాలు ఏర్పాటు వేయించి.. సరఫరాను పునరుద్ధరించినట్లు ఏఈ చెప్పారు.

మహిళలు తలచుకుంటే కోడి పందేలకు కళ్లెం

చిలుకూరు (ఉండి), న్యూస్‌టుడే: అక్క చెల్లెళ్లు, మాతృమూర్తులు తలచుకుంటే కోడి పందేలకు కళ్లెం పడుతుందని మండల తహశీల్దార్ వై.దుర్గాకిశోర్ అన్నారు. చిలుకూరు పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచి రుద్రరాజు బంగార్రాజు అధ్యక్షతన జూదాలకు అడ్డుకట్టపై అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. సంప్రదాయం పేరుతో పందేల నిర్వహణ చట్టరీత్యా నేరమని తహశీల్దార్ తెలిపారు. ఎస్‌ఐ మంతెన రవివర్మ మాట్లాడుతూ సంక్రాంతికి ఉండిలో నాలుగు మండలాల స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అలాగే సంప్రదాయ ఆటల పోటీల నిర్వహణకు గ్రామ కమిటీలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు సత్యతులసీ, నీటి సంఘం అధ్యక్షుడు సోమరాజు, ఏఎస్‌ఐ ఇశ్రాయేలు, డిప్యూటీ తహశీల్దార్ శ్యామ్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



చిలుకూరులో మాట్లాడుతున్న ఎస్‌ఐ రవివర్మ

కాళ్ల మండలంలో...

కాళ్ల, న్యూస్‌టుడే: కోడిపందేలు, గుండాట, పేకాట వంటి జూద క్రీడలతో జిల్లాకు చెడ్డపేరు వస్తోందని నరసాపురం డీఎస్పీ టి.ప్రభాకరబాబు అన్నారు. కాళ్ల పోలీసుస్టేషన్ ఆవరణలో శనివారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎక్కడైనా పండుగ పేరు చెప్పి కోడిపందేలు, జూదక్రీడలు నిర్వహిస్తే వెంటనే తమకు సమాచారమివ్వాలని విజ్ఞప్తి చేశారు. అలాగే రహదారి ప్రమాదాలను నివారించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఎక్కడైనా గుంతలుంటే వెంటనే తమకు తెలియజేయాలన్నారు. ఇటీవల మద్యం దుకాణాల వద్ద అల్లర్లు ఎక్కువగా జరుగుతున్నాయని, అరికట్టేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఇందుకోసం శాఖాపరంగా కృషిచేస్తున్నట్లు వివరించారు. సమావేశంలో కాళ్ల ఎస్సై ఎం.రాజ్‌కుమార్, సిబ్బంది, వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు పాల్గొన్నారు.

ఏలూరుపాడులో..

ఏలూరుపాడు (కాళ్ల), న్యూస్‌టుడే: కోడిపందేల వల్ల కలిగే నష్టాలను విద్యార్థులు తమ తల్లిదండ్రులకు వివరించాలని కాళ్ల ఎస్సై ఎం.రాజ్‌కుమార్ అన్నారు. మండలంలోని ఏలూరుపాడు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జూదలపై విద్యార్థులు తమ తల్లిదండ్రులతో పాటు స్థానికంగా ఉండే చుట్టుపక్కల వారికి కూడా అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎక్కడైనా కోడిపందేలు, పేకాట, గుండాట నిర్వహిస్తే తమకు సమాచారమివ్వాలని ఎస్సై కోరారు.

పాలకోడేరులో..

పాలకోడేరు, న్యూస్‌టుడే: మండలంలో కోడిపందేలు నిర్వహించకుండా చేపట్టాల్సిన చర్యలపై స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా తహశీల్దార్ రత్నమణి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో పి.వెంకటరత్నం, ఆర్‌ఐ సురేష్, ఎస్సై వి.వెంకటేశ్వరరావు, రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.